# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 264 - సోమవారం - 25 మే 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, హైదరాబాద్

## అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం?

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి దగ్గరయ్యాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. 4



## ఏపీని సినీ పరిశ్రమకు రాజధానిగా తీర్చిదిద్దుతాం

4



## కాషాయం ముసుగులో రాజకీయ దాడులు

4





# మోదీ కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ

### ఏపీకి అదనపు మంత్రి పదవులపై జోరుగా చర్చ

### టీడీపీకి మరో కీలక బాధ్యత దక్కే అవకాశాలు

### పురందేశ్వరి పేరు వినిపిస్తున్న ఢిల్లీ వర్గాలు

### పనితీరు ఆధారంగా కొందరు మంత్రులకు ఉద్వాసన సంకేతాలు

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే-3 ప్రభుత్వం మూడో ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ముఖ్యంగా కేంద్రంలో కీలక మిత్రపక్షంగా ఉన్న టీడీపీకి ఈసారి మరింత ప్రాధాన్యం దక్కే అవకాశాలపై ప్రచారం జరుగుతోంది. 2

## మోదీ కేబినెట్‌లో పురందేశ్వరికి ఛాన్స్?

- ఏపీకి ప్రాధాన్యత ఇవ్వనున్న కేంద్ర నాయకత్వం
- కేబినెట్ హోదాపై ఢిల్లీ వర్గాల్లో జోరుగా ప్రచారం
- అనుభవం, ఎన్టీఆర్ వారసత్వం కలిసొస్తున్నాయని చర్చ
- సామాజిక సమీకరణాలు కూడా కలిసి వచ్చే అవకాశాలు

4



## ఏపీలో విశాఖ కేంద్రంగా

# కొత్త జోన్




### జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ అమల్లోకి

### దక్షిణ మధ్య రైల్వే పరిధి భారీగా కుదింపు

### విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు విశాఖ జోన్‌లోకి

### ఉద్యోగుల కేటాయింపు పూర్తి.. పరిపాలనా మార్పులకు శ్రీకారం

తెలుగు రాష్ట్రాల కేంద్రంగా రైల్వే శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. విశాఖ రైల్వే జోన్ పరిధిపై స్పష్టత రావడంతో దక్షిణ మధ్య రైల్వే పరిధి కుదింపుపై అధికారిక ప్రక్రియ వేగం అందుకుంది. డివిజన్ల పునర్విభజన, సరిహద్దుల మార్పులు, ఆదాయం, రైళ్ల నిర్వహణ అంశాలపై రైల్వే శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న అనేక డివిజన్లు ఇకపై కొత్తగా ఏర్పాటు చేస్తున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి వెళ్లనున్నాయి. జూన్ 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నట్లు అధికారులు వెల్లడించారు. 2

- విజయవాడ, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి)



# ఎబోలాపై అప్రమత్తం!

- కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం!
- విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై దృష్టి!
- అన్ని జిల్లాల వైద్యశాఖాధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

2

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో ఎబోలా కేసులు, మరణాల సంఖ్య పెరుగుతుండటంతో రాష్ట్రంలో అవసరమైన అన్ని రక్షణ చర్యలు చేపట్టామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు వైద్యారోగ్య శాఖ పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్‌తో సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

- విజయవాడ, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి)






## చేయని నేరానికి పోలీసుల వేధింపులు?!

- మహిళ 'సెల్ఫీస వీడియో.. ఆపై ఆత్మహత్య

తాను చేయని నేరానికి పోలీసులు స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారంటూ తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి, ఆపై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుంటూరు జిల్లా తెనాలిలో తీవ్ర కలకలం రేపింది. 2

## థార్ కేసు

### స్టేషన్ బెయిల్ లేకుండా జైలుకు నిందితులు

2

- డ్రగ్స్, స్టెరాయిడ్స్, ఇనుప రాడ్లు స్వాధీనం
- అర్ధరాత్రి రౌడీయిజంతో నగరంలో కలకలం
- పైరవీలు పనిచేయలేదంటున్న స్థానికులు



## నిప్పుల కొలిమిగా ఏపీ

- రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు
- తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- మరో మూడు రోజుల పాటు తీవ్ర ఎండల హెచ్చరిక
- 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు.. ప్రజలకు అప్రమత్త సూచనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతుండటంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదివారం నమోదయ్యాయని, మరో మూడు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. ఆదివా రం తూర్పు గోదావరి జిల్లా చిట్యాలలో అత్యధికంగా 48.3 డిగ్రీల సెల్సి యస్ ఉష్ణోగ్రత నమోదై ఈ వేసవిలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. 2



## భలే మాట!



రాజకీయ నాయకులు: ఇదెక్కడి బొద్దింకరా బాబూ.!?





# చేయని నేరానికి పోలీసుల వేధింపులు?!

## మహిళ 'సెల్ఫీస వీడియో.. ఆపై ఆత్మహత్య

**విజయవాడ, మే 24 (మనసులో మాట ప్రతినిధి) :** తాను చేయని నేరానికి పోలీసులు స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారంటూ తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి, ఆపై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుంటూరు జిల్లా తెనాలిలో తీవ్ర కలకలం రేపింది. ఒక తప్పుడు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తనను వేధించడమే ఈ ఘోరానికి కారణమని తిరుపతమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం గడ్డి మందు తాగిన ఆమె, గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతమ్మ అనే మహిళ కొన్ని సంవత్సరాల క్రితం తెనాలి కొత్తపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో తన భర్తతో కలిసి వాచ్‌మెన్‌గా పనిచేసేది. అయితే, ఆ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో ఉండే ఒక మహిళ.. తిరుపతమ్మకు తాను బంగారం ఇచ్చానంటూ తెనాలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయంలో బంగారం రికవరీ చేయాలనే నెపంతో వన్‌టౌన్ పోలీసులు తిరుపతమ్మను స్టేషన్‌కు పిలిపించారు. పోలీసుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ వీడియో! తాను ఎలాంటి తప్పు చేయలేదని, బంగారం తీసుకోలేదని మొత్తుకున్నా పోలీసులు వినకుండా తీవ్రంగా వేధించారని తిరుపతమ్మ ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో కన్నీరు పెట్టుకుంది. మేము చేయని నేరానికి మమ్మల్ని కావాలనే ఇరికించారు. పోలీసుల ద్వారా మిమ్మల్ని కొట్టించారు. అసలు మేము ఏ నేరం చేయలేదు. ఆమె బంగారం ఆమెకి విడిపించి ఇచ్చాం. అయినా కానీ మేము చెప్పింది ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు మమ్మల్ని ఆదరించే వాళ్లు, మమ్మల్ని సపోర్ట్ చేసే వాళ్లే లేరు. పోలీసులంతా వాళ్ల మాటే వింటున్నారు. సామాన్యుల మాట పోలీసుల కూడా వినరు. పోలీస్ స్టేషన్లో కూడా న్యాయం జరగదు. అందుకే మేము ఈ నిర్ణయం తీసుకుంటున్నాం. మేము బతకాలనుకోవడం లేదు. మా పరువు తీసిందే కాక ఆమె మాపే నిందలేసింది. నేరాన్ని అంగీకరించాలని నిన్న పొద్దున నుంచి కొడుతూనే ఉన్నారు పోలీసులు. ఏం చేయాలో మాకు అర్థం కాలేదు. ఆ దెబ్బలు తట్టుకోలేక బంగారం తీసుకెళ్లినట్లు ఒప్పుకున్నాం. ఒప్పుకున్నందుకు అప్పుడు వదిలేశారు మమ్మల్ని. ఈ పూట మళ్లీ రమ్మన్నారు. మాకు తన్నులు తినే ఓపిక లేదండి ఇంక. మేము చేయని తప్పును వాళ్లు బలవంతంగా కొట్టైనా చేయాలని వాళ్లు అనుకుంటున్నారు. మేము చేయని నేరాన్ని చేశామని ఒప్పుకోలేము. మాకు ఎటువంటి న్యాయం జరగదు. ఎందుకంటే మావైపు ఏ పెద్దవాళ్లు లేరు. మేము మాట్లాడిన పెద్ద వాళ్లు కూడా వాళ్ల పక్షానే మాట్లాడుతున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టించి నింద మాపై మోపారు. ఆమె చేసిన తప్పులన్నీ నా మీద వేసి వాళ్ల భర్త దగ్గర తప్పుకోవాలనుకుంది. ఆమె బంగారం తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చి వడ్డీకి తిప్పిద్ది. వాళ్ల అమ్మకు బ్రోతల్ హౌస్ వాళ్లతో సంబంధాలున్నాయి. ఇవన్నీ నేను బయటపెడతాననే అనుమానంతో వాళ్ల మొగుడికి నాపై లేనిపోనివన్నీ చెప్పి.. ఇరికించారు. కలెక్టర్ గారు మాకు న్యాయం చేయండి. ఈ వీడియో మీకు చేరే సమయానికి మేము ప్రాణాలతో ఉండం. ఎస్సై దుర్భాషలాడారు. ఆ ఉద్యోగంలో ఉండి ఆడవాళ్లతో అలా మాట్లాడవచ్చా. డబ్బున్న వాళ్లకున్న విలువ పేదోళ్లకి లేదు. ఆమెకి వాళ్ల మరిదికి అఫైర్ ఉంది. అయినా కానీ ఆ విషయాన్ని నేను బయటపెట్టలేదు. ఆమెకి గుంటూరులో కూడా ఒకయాన ఉన్నాడు. ఆయన దగ్గరకి కూడా వెళ్లిద్ది. కానీ ఇవేం నేను వాళ్ల కాపురం పోతుందని బయటపెట్టలేదు. ఈ రోజు మా పరువు తీసి, మమ్మల్ని ఇంతలా కొట్టిన తర్వాత నేను బయటపెట్టాను. మాకు చావుకు న్యాయం జరగాలి కలెక్టర్ గారు – తిరుపతమ్మ. చేయని నేరానికి సమాజంలో తలదించుకోవాల్సి రావడం, పోలీసుల ఒత్తిడిని తట్టుకోలేక ఆమె శనివారం గడ్డి మందు (పురుగుల మందు) తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున సుమారు 3:00 గంటల సమయంలో తిరుపతమ్మ ప్రాణాలు విడిచింది. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఒక సామాన్య మహిళ పోలీసుల వేధింపుల వల్లే ప్రాణాలు కోల్పోయిందంటూ బాధితురాలి కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# కాషాయం ముసుగులో రాజకీయ దాడులు

## పచ్చ పార్టీ సన్యాసుల దాడులకు భయపడను

## భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టీకరణ



**తిరుపతి, మే 24:** కాషాయం ముసుగులో కొందరు సన్యాసులను ఉసిగొల్పుతూ రాజకీయ దాడులకు పాల్పడుతున్నారని టీటీడీ మాజీ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. పచ్చ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు సన్యాసులు తన ఇంటి ముట్టడికి యత్నించడం దురదృష్టకరమని ధ్వజమెత్తారు. అయితే ఇలాంటి బెదిరింపులు, దాడి ప్రయత్నాలకు తాను భయపడే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, టీటీడీలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి అంశాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్రలు జరుగుతున్నాయని ఆక్షేపించారు. నిజమైన జగద్గురువులు, పీఠాధిపతుల పట్ల తనకు గౌరవం ఉందని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం కాషాయం ధరించి వస్తున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు.

# నిప్పుల కొలిమిగా ఆంధ్రప్రదేశ్

- రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు
- చిట్యాలలో 48.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- మరో 3 రోజులు తీవ్ర ఎండల హెచ్చరిక
- 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు..
- ప్రజలకు అప్రమత్త సూచనలు



**విజయవాడ, మే 24 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. దీంతో వివిధ జిల్లాల్లో పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏపీలో ఆదివారం ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో 3 రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. ఆదివారం చిట్యాల (తూర్పుగోదావరి) 48.3ళీజ ఇది ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రతగా నమోదు అయ్యింది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 45ళీజ - 47ళీజ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలున్నాయి. అలాగే విజయనగరం, మన్యం, కాకినాడ, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో లి 43ళీజ - 45ళీజ, రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం, అల్లూరి, విశాఖ,అనకాపల్లి జిల్లాల్లో లి 40ళీజ - 43ళీజ ఉండే అవకాశాలున్నాయి. ఈ రోజు 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ద్రోణి ప్రభావంతో మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, మిగిలిన రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉదయం11-4 మధ్య వీలైనంత వరకు బయటకు రావద్దని, ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్ కింద నిలబడకూడదని అధికారులు సూచించారు.

# ఏపీని సినీ పరిశ్రమకు రాజధానిగా తీర్చిదిద్దుతాం!

- తెలుగు సినిమా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఏపీలోనే భారీ స్థాయిలో షూటింగ్‌లు నిర్వహిస్తాం
- సినీ రంగానికి సింగిల్ విండో విధానం తీసుకొస్తాం
- థియేటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ : బాలకృష్ణ



**విజయవాడ, మే 24 :** తెలుగు రాష్ట్రాల్లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. ఆదివారం విజయవాడలో ఏపీ చలనచిత్ర టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఏపీని తెలుగు సినీ పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "ఇది ఒక కొత్త అధ్యాయం ప్రారంభం" అని పేర్కొన్నారు. 1975లో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రారంభమైందని, రాష్ట్ర విభజన తర్వాత రాజధానిలేని పరిస్థితుల్లో 2017లో ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తాను, ఇంకా మంత్రి కందుల దుర్గేష్ కలిసి సినీ రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో చలనచిత్ర పరిశ్రమకు ఏపీ ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు సినిమాలకు వచ్చే కలెక్షన్లలో సుమారు 70% ఆదాయం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తోందని బాలకృష్ణ తెలిపారు. తాను నటించిన 'అఖండ' సినిమా షూటింగ్‌ను రంపచోడవరంలో నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో అద్భుతమైన సహజ సిద్ధమైన లొకేషన్లు ఉన్నాయని చెప్పారు. "నేను చేసినన్ని సినిమాలు ఏపీలో మరెవ్వరూ చేసి ఉండరు" అంటూ వ్యాఖ్యానించారు. సినిమా షూటింగ్‌లకు సంబంధించిన అన్ని అనుమతులు ఒకే చోట లభించేలా సింగిల్ విండో విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి త్వరలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం షూటింగ్‌లు తగ్గిపోవడంతో సినీ రంగానికి చెందిన అనేక యూనియన్లు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాయని బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. "సినిమా ఎలా ఉండాలో ఆలోచించే పరిస్థితి పోయి, పరిశ్రమను బ్రతికించాల్సిన పరిస్థితి వచ్చింది" అని అన్నారు. టెక్నాలజీ రాకముందు సినిమాలు త్వరగా పూర్తయ్యేవని, ఇప్పుడు సాంకేతికత పెరిగినప్పటికీ నిర్మాణం ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. చాలామంది పంపిణీదారులు థియేటర్లకు తాళాలు వేసుకునే పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జోడెడ్ల ప్రభుత్వం సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కట్టుబడి ఉంది. తెలంగాణ ప్రభుత్వ సహకారం కూడా కోరుతున్నాం. ఏపీలో తెలుగు చలనచిత్ర పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని బాలకృష్ణ అన్నారు. ఎక్కువ సినిమాలు నిర్మించి, థియేటర్లకు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# వైఫల్యానికి మారుపేరు కూటమి సర్కార్ : బొత్స

**విజయనగరం, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపుల కోసం ఎన్నికల కమీషన్ తీసుకు వచ్చిన ప్రత్యేకమైన ఓటరు నమోదు ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పట్ల వైసీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) సూచించారు. ఎస్ ఐ ఆర్ వల్లనే పొరుగు రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలు మారిపోయాయని ఆయన అన్నారు. ఓటరు లిస్ట్ లో ప్రతి ఓటరు పేరు నమోదై ఉండేలా క్షేత్ర స్థాయి వైసీపీ బూతు లెవెల్ ఏజెంట్లు దృష్టి సారించాలని సత్తిబాబు ఆదేశించారు. ఎస్ఐఆర్ అనేది చాలా కీలకమైనదని, వైసీపి నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. రాజాంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ తలే రాజేష్ నిర్వహణలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ కమిటీలను సమర్ధవంతంగా నియిమించాలని బొత్స నాయకులకు సూచించారు. పార్టీలో సంస్థాగతంగా బలమైన నిర్మాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఓటర్ జాబితా సమీక్ష జరుగుతుందని, ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఉండేలా వైసీపీ శ్రేణులు జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స కూటమి ప్రభుత్వ పాలనా తీరును ఎండగట్టారు. కూటమి పాలనలో కొందామంటే ఎరువులు లేవు, అమ్ముదామంటే పంటలకు గిట్టుబాటు ధర లేదని ఆరోపించారు. ఈ మోసకారి ప్రభుత్వం పేదల కోసం ఆలోచించడం లేదని ఆవేదన విమర్శించారు. మాయ, మోసం,దగాతో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల పాలనలో ఒక్క స్కూల్ కట్టారా అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడులు ప్రారంభమైతే పుస్తకాలు,యూనిఫామ్ లు కూడా ఇవ్వలేరన్నారు. ఈ రెండేళ్లలో ప్రతీ చోటా ప్రైవేట్ స్కూల్స్ ఎక్కువగా వెలిశాయని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ ను నిర్వీర్యం చేయడం వలనే ప్రైవేట్ స్కూల్స్ ఇబ్బడిముబ్బడిగా పెరిగాయని బొత్స ఆరోపించారు. ఉత్తరాంధ్రకు చెందిన ఎమ్మెల్యే కి వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇచ్చినా ఈ ప్రాంత రైతులకు ఏం ఉపయోగం లేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని, యూరియా ఇవ్వలేని దిక్కుమాలిన దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఆరోపించారు.రాష్ట్రంలో అన్ని శాఖలు నిద్రావస్థలో ఉన్నాయని, హోమ్ శాఖ మాత్రం తప్పుడు కేసులు పెట్టడానికి, ఇతరులను అవమానించడం మాత్రమే వ్యాపకంగా పెట్టుకుని పని చేస్తోందని బొత్స విమర్శించారు. ఉపాధి హామీ పథకం డబ్బులను గ్రామాల్లో అధికారులు, టీడీపీ, ఆపై కూటమి నాయకులు సగం సగం పంచుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని బొత్స వ్యాఖ్యానించారు. ప్రజలు పడుతున్న బాధలపై అన్ని వేదికలపై వైసీపీ శ్రేణులు చర్చించాలని సూచించారు.

# విజయవాడ థార్ కేసు

## నిందితులు ఇద్దరికీ రిమాండ్!

## స్టేషన్ బెయిల్ లేదు..

## రాజకీయ పైరవీలు సాగలేదు!

## నడిరోడ్డుపై రౌడీయిజం చేసిన యువకులు జైలుకు



**విజయవాడ, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** విజయవాడలోని పటమట హైటెన్షన్ రోడ్డుపై రెండు రోజుల క్రితం అర్ధరాత్రి థార్ కార్లతో రణరంగం సృష్టించిన కేసులో చట్టం తన పంజా విసిరింది. డ్రగ్స్ మత్తులో, ఒకే అమ్మాయి కోసం స్నేహితులే శత్రువులుగా మారి సామాన్య ప్రజల ప్రాణాలను గుప్పిట్లో పెట్టించిన ఇద్దరు యువకులను కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. ఈ కేసులో పటమట పోలీసులు నిందితుల స్థానాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఏ-1గా బొల్లా ఓంకార్‌ను గుర్తించారు. అదుపులోకి తీసుకున్న వెంటనే నిర్వహించిన వైద్య పరీక్షల్లో డ్రగ్ టెస్ట్ పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో నార్కోటిక్ చట్టాల కింద కూడా కేసులు నమోదు చేశారు. ఏ-2గా రోహిత్ లింగమనేనిని పోలీసులు నవోదు చేశారు. ఘటన అనంతరం పరారయ్యేందుకు ప్రయత్నించినా చివరకు పోలీసులకు చిక్కాడు. అతడి కారులో జిమ్ బాడీ కోసం వినియోగించే స్టెరాయిడ్స్, ఈ-సిగరెట్లు లభ్యమైనట్లు సమాచారం. దీంతో పలు సెక్షన్ల కింద అదనపు కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. నిందితుల కార్లను తనిఖీ చేసిన పోలీసులకు విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి. ఒక కారులో హాకీ స్టిక్స్, ఇనుప రాడ్లు బయటపడగా, మరో కారులో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు లభ్యమయ్యాయి. చదువుకోవాల్సిన వయసులో యువకులు మత్తు పదార్థాలు, హింసాత్మక ప్రవర్తన వైపు మళ్లడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కేసులో ఒక నిందితుడికి రాజకీయ అండ ఉందన్న ప్రచారం జరిగినప్పటికీ పోలీసులు ఎక్కడా వెనక్కి తగ్గలేదని స్థానికులు చెబుతున్నారు. నడిరోడ్డుపై రౌడీయిజం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో చట్టంపై నమ్మకం పెరిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిన్నటి వరకు అర్ధరాత్రి రోడ్లపై కార్లతో హల్‌చల్ చేసిన యువకులు ఇప్పుడు జైలు గోడల మధ్య ఊచలు లెక్కబెడుతున్నారు. కేసు దర్యాప్తును పోలీసులు మరింత వేగంగా కొనసాగిస్తున్నారు.

# ప్రతిపక్షానివి పసలేని ఆరోపణలు

- ముున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ
- నెల్లూరులో విద్యపై మంత్రి నారాయణ దృష్టి
- 20 కోట్లతో అంతర్జాతీయ స్థాయి పాఠశాల
- 15 వేల మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యంగా అడుగులు
- టీచర్ పోస్టుల భర్తీలో ప్రతిపక్షాల ఆరోపణలపై మండిపడ్డ మంత్రి



**నెల్లూరు, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** విద్యావ్యవస్థలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలవాలన్నది యువనేత నారా లోకేశ్ సంకల్పమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు.నెల్లూరు సిటీలో 15 వేల మంది నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. నెల్లూరులోని పరమేశ్వరి నగర్‌లో మంత్రి నారాయణ ఆదివారం పర్యటించారు . వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ పూల్‌తో కూడిన అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆశయాలకు అనుగుణంగా విఆర్సీ తరహాలోనే మరో 14 పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో సిద్ధం చేస్తున్నామన్నారు.అవన్నీ పూర్తయితే 15 వేల మంది పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. డిసెంబర్ నాటికి ఎండ్ టు ఎండ్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,అమృత్ పనులు పూర్తి చేసి, నగరాన్ని దుమ్ములేని నగరంగా మారుస్తామని హామీ ఇచ్చారు. గత పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు.పరిపాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేశారనిఆరోపించారు.ప్రస్తుతం చంద్రబాబు పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలతో పబ్బం గడుపుతోందని మండిపడ్డారు. పారదర్శకంగా జరుగుతున్న ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చూసి ప్రతిపక్షాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేద విద్యార్థుల పట్ల మంత్రి నారాయణ చూపుతున్న ప్రత్యేక చొరవను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రశంసించారు. సొంత నిధులు, సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న తీరు అభినందనీయమన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో స్కూల్ నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఇరుగాళ్లమ్మ సంఘం లోని మండలపరిషత్ పాఠశాలను పరిశీలించారు.అక్కడ నుంచి 14 వ డివిజన్ బాలాజీనగర్ చేరుకొని గ్రీనరీ,బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించారు.ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న స్థానిక కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత అశోక్ డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ ,రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,42వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ ఖలీల్ అహ్మద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ అహ్మద్, పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి షేక్ కాలేషా, డివిజన్ కోఆర్డినేటర్ షేక్ ఉమర్, నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంతియాజ్,రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నౌషాద్,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**గోరంట్ల, మే 24 :** యాదవులు టీడీపీకి మూల స్తంభాలని, ఆ సామాజిక వర్గానికి చెందిన ఎందరో ఉద్దండ నేతలు పసుపు జెండా ఎగురవేయడంలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ ఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. యాదవుల ఆర్థిక వృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో యాదవులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంమల్లాపల్లి గ్రామ సమీపంలో 50 సెంట్ల స్థలంలో యాదవ కల్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం జరిగిన భూమి పూజలో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీసీల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీని అన్న ఎన్టీఆర్ స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్నింటా బీసీలకు అగ్రతాంబూలం వేస్తున్నారన్నారు. బీసీల్లో కీలక సామాజిక వర్గమైన యాదవులు టీడీపీకి ఆది నుంచి మూల స్తంభాలుగా నిలిచారన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, బీద రవిచంద్రయాదవ్ వంటి ఎందరో నేతలు పసుపు జెండా గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. అన్ని రకాల పదవుల కేటాయింపుల్లోనూ యాదవ సామాజిక వర్గానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. యాదవుల ఆర్థిక వృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో యాదవులకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు అవకాశమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీకృష్ణ మందిరాలకు టీటీడీ నుంచి నిధులు కేటాయించే విధంగా టీటీడీ చైర్మన్ ను మంత్రుల ద్వారా తాను కోరుతానని ఎక్కడ గుడి కట్టుకోవాలని టిటిడి ఆర్థిక సహాయం చేసే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు రాష్ట్రంలో యాదవుల కల్యాణ మండపాలు నిర్మాణానికి ముఖ్యమంత్రితో చర్చించి క్యాబినెట్ మీటింగ్లో ఆమోదం పొందే విధంగా కృషి చేస్తామన్నారు ముఖ్యంగా తిరుమలలో మొట్టమొదటి దర్శనం యాదవులకు కల్పించారని శరభయ్య యాదవ్ విగ్రహాన్ని తిరుమలలో పెట్టాలని డిమాండ్ చేశామన్నారు తెలుగుదేశం పార్టీకి యాదవులు పెట్టిన కోటలో ఉన్నారని కావున ఈ గవర్నమెంట్ ఈ ప్రభుత్వంలోని యాదవులకు మంచి జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి ,ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి యాదవ్, కార్మిక కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, సీపీఐ నాయకులు వేమయ్య యాదవ్, పలువురు డైరెక్టర్లు, యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘లేపాక్షి’కి సాంకేతిక హంగులు

- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- ‘తరంగా’తో షోరూమ్‌లపై పర్యవేక్షణ
- ‘కళాక్షి’ వాట్సాప్ లింక్‌తో డోర్ డెలివరీ
- హస్త కళాకారులకు గౌరవప్రద జీవనం కల్పిస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత






**విజయవాడ, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** హస్త కళారూపాలు కేవలం వస్తువులు మాత్రమే కాకుండా ఆయా ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. హస్త కళాకారులకు గౌరవప్రదమైన జీవనం కల్పిస్తూ, హస్త కళలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సాంకేతికతను వినియోగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేపాక్షి షోరూమ్‌ల నిర్వహణను మరింత ఆధునికీకరించేందుకు ‘తరంగా’ పేరుతో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించారు. అలాగే ‘కళాక్షి’ పేరుతో వాట్సాప్ ఆధారిత ఏఐ టూల్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 19 లేపాక్షి షోరూమ్‌లు ఉండగా, వాటిలో ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్ మినహా మిగతావన్నీ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఇకపై అన్ని షోరూమ్‌ల నిర్వహణను రాష్ట్ర స్థాయి నుంచే పర్యవేక్షించేలా ‘తరంగా’ వ్యవస్థ పనిచేయనుంది. ఈ కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా స్టాక్ వివరాలు, అమ్మకాలు, సిబ్బంది పనితీరు, డిమాండ్ ఉన్న కళారూపాలు వంటి అంశాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించనున్నారు. ఏ షోరూమ్‌లో స్టాక్ తక్కువగా ఉన్నా వెంటనే అలెర్ట్‌లు వెళ్లే విధంగా ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. స్టాక్ పూర్తిగా తగ్గితే ఎరుపు రంగు అలెర్ట్, నిల్వలు తగ్గుతున్నప్పుడు ఆరెంజ్ అలెర్ట్ కనిపించేలా సాంకేతిక వ్యవస్థను సిద్ధం చేశారు. అదే సమయంలో వినియోగదారులకు ఇంటి వద్దకే హస్త కళారూపాలు అందించేలా ‘కళాక్షి’ వాట్సాప్ లింక్‌ను రూపొందించారు. ఈ ఏఐ టూల్ ద్వారా వినియోగదారులు తెలుగులో లేదా ఇంగ్లీషులో తమకు కావాల్సిన కళారూపం పేరు టైప్ చేస్తే, ఆ కళారూపం వివరాలు, తయారీ విధానం, సంస్కృతిక నేపథ్యం, తయారు చేసిన కళాకారుల సమాచారం వెంటనే అందుబాటులోకి వస్తుంది. వాట్సాప్ ద్వారానే హస్త కళలకు ఆర్డర్లు ఇవ్వగలిగే విధంగా ఈ వ్యవస్థ పనిచేయనుంది. దీంతో వినియోగదారులకు డోర్ డెలివరీ సౌకర్యం కలగడంతో పాటు హస్త కళాకారులకు నేరుగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సంప్రదాయ హస్త కళలకు విస్తృత ప్రాచుర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా హస్త కళాకారులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.



# రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనాలు

## 97వేల మందికి దర్శనం కల్పించిన టిటిడి

**తిరుమల, మే 24:** తిరుమల శ్రీవారి ఆలయంలో గత నాలుగు రోజులుగా భక్తుల రద్దీ భారీగా కనిపిస్తోంది. టోకెన్లు లేని సాధారణ భక్తులకు స్వామి వారి దర్శనం కోసం దాదాపు 24 నుండి 30 గంటల సమయం పడుతోంది.శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో సుదీర్ఘంగా వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రద్దీ కారణంగా భక్తులు అసౌకర్యానికి గురికాకుండా టీటీడీ తగిన ఏర్పాట్లు చేస్తోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోయాయి. రద్దీ పెరగడంతో క్యూలైన్లు క్యూ కాంప్లెక్స్ దాటి బాటగంగమ్మ గుడి వరకు సుదీర్ఘంగా విస్తరించాయి. వేసవి సెలవులు కావడంతో భక్తులు తిరుమలకు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో ఉన్న వారికి తాగునీరు, అన్నప్రసాదాలు అందించేలా సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.శనివారం ఒక్క రోజే ఏకంగా 97,561 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారంనాడు కూడా అదేస్థాయిలో భక్తులు దర్శించారు. 57,780 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారికంగా వెల్లడించింది. భక్తులు తమ దర్శన సమయాన్ని, క్యూలైన్ల వివరాలను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.

# అత్యవసరం అయితేనే ఇళ్ల నుంచి బయటకు రండి

## విపత్తు నిర్వహణ సంస్థ

**అమరావతి, మే 24 :** రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎండలు తీవ్రరూపం దాల్చాయి. మరో మూడు రోజులపాటు రాష్ట్రంలో ఈ తరహా ఎండల తీవ్రత ఉంటుందని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. అత్యవసరం అయితే తప్ప ఉదయం 11.00 నుంచి సాయంత్రం 4.00 గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు స్పష్టం చేసింది. వడగాల్పుల తీవ్రత అత్యధికంగా ఉందని.. దాంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. ఈ రోజు వివిధ ప్రాంతాల్లో ఎండల తీవ్రతను వివరించింది. తూర్పుగోదావరి జిల్లాలోని చిట్యాలలో 48.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1 డిగ్రీలు, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# చోరీ ముఠా గుట్టురట్టు

## 13 కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్ట్

## రూ.75 లక్షల బంగారం, 6.5 కిలోల వెండి స్వాధీనం

**తూర్పుగోదావరి, మే 24 :** అనపర్తి పరిసర ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం 13 చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురు సభ్యులను అదుపులోకి తీసుకుని భారీగా బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మహేంద్రవాడ చోరీ కేసు దర్యాప్తులో జిల్లేళ్ల రాకేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా ముఠా గుట్టు బయటపడింది. ఆ తర్వాత చెల్లూరి జగదీష్, చెల్లూరి వీరేంద్ర, టి.సత్యనారాయణలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.75.85 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, 6.5 కిలోల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అనపర్తి, కడియం, మండపేట, తణుకు, తాడేపల్లిగూడెం, పెనుగొండ పోలీస్ స్టేషన్లలో వీరిపై కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.





# అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం?

## 60 రోజుల కాల్పుల విరమణపై కీలక చర్చలు

## హర్మూజ్ జలసంధి తెరవడానికి ఇరాన్ సిద్ధం

**న్యూఢిల్లీ, మే 24:** అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి దగ్గరయ్యాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని సమాచారం. ఒప్పందంలో భాగంగా ఇరాన్ చమురు విక్రయాలకు అనుమతులు, హర్మూజ్ జలసంధి పునరుద్ధరణ, అణు కార్యక్రమంపై నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆక్సియోస్ కథనం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని ఎలాంటి సుంకాలు లేకుండా తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించినట్లు సమాచారం. అక్కడ నౌకల రాకపోకలకు అడ్డంకిగా ఉన్న మైన్‌లను తొలగించేందుకు కూడా సిద్ధమైందని పేర్కొంది. దీనికి బదులుగా అమెరికా ఇరాన్ ఓడరేవులపై అమలు చేస్తున్న దిగ్బంధనాన్ని ఎత్తివేయనుంది. అలాగే ఇరాన్ చమురు విక్రయాలపై ఉన్న కొన్ని ఆంక్షలను సడలించడంతో పాటు స్తంభింపజేసిన నిధులను విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన అణు కార్యక్రమం అంశంపై మాత్రం ఇరు దేశాల మధ్య ఇంకా భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి. అణ్వాయుధాల తయారీ చేపట్టబోమని, యురేనియం శుద్ధిని నిలిపివేస్తామని ఇరాన్ హామీ ఇవ్వాలని అమెరికా కోరుతున్నట్లు సమాచారం. కానీ ప్రాథమిక చర్చల్లో అణు కార్యక్రమం అంశం లేదని ఇరాన్ అధికారులు చెబుతున్నారు. ఇరు దేశాలు ముందుగా ప్రాథమిక అవగాహనకు రావాలని, ఆ తర్వాతే క్లిష్ట అంశాలపై చర్చలు జరుగుతాయని న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈ ఒప్పందంపై ప్రపంచం త్వరలోనే శుభవార్త వినే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా చర్చలు చాలావరకు కొలిక్కి వచ్చాయని, తుది రూపు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ మాట్లాడుతూ.. సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ కీలక అంశాలపై ఇంకా పూర్తి ఒప్పందం కాలేదన్నారు. ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ త్వరలోనే మరో విడత చర్చలు నిర్వహించాలని ఆశిస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. ఇదే సమయంలో అమెరికా మళ్లీ యుద్ధానికి దిగితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఇరాన్ చీఫ్ నెగోషియేటర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ హెచ్చరించడం పరిస్థితుల తీవ్రతను స్పష్టం చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ శాంతి చర్చలపై ఆసక్తి నెలకొంది. ఒకవేళ ఈ ఒప్పందం కుదిరితే మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గడంతో పాటు అంతర్జాతీయ చమురు మార్కెట్లపై కూడా ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్‌పై ఉదయనిధి ఫైర్

## వెన్నుపోటు పొడిచిన పార్టీని నమ్మొద్దు

## విజయ్ ప్రభుత్వానికి మద్దతుపై డీఎంకే ఆగ్రహం



**చెన్నై, మే 24:** సీఎం విజయ్ మైనారిటీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వడంపై తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. డీఎంకే యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికార ఆశతో డీఎంకేను నమ్మించి వెన్నుపోటు పొడిచిందంటూ కాంగ్రెస్ నాయకత్వంపై మండిపడ్డారు. డీఎంకే కార్యకర్తలు ఇకపై కాంగ్రెస్‌ను నమ్మొద్దని, వారిని దరిదాపుల్లోకి కూడా రానివ్వొద్దని పిలుపునిచ్చారు. డీఎంకే కార్యకర్తల మద్దతు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వం వల్లే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారని ఉదయనిధి అన్నారు. ప్రజలు స్టాలిన్ మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకున్నందుకే కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వచ్చాయని తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని పదవుల కోసం తమకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు వెళ్లిపోవడం రాజకీయ ద్రోహమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రజలు కాంగ్రెస్ తీరును గమనిస్తున్నారని, అతి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఉదయనిధి పేర్కొన్నారు. ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలవడానికి డీఎంకే కార్యకర్తల కృషే కారణమని గుర్తుచేశారు. రాజకీయాల్లో కృతజ్ఞత, మర్యాద ఉండాలని, కానీ కాంగ్రెస్ నాయకుల్లో అవి కనిపించడం లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు కూడా కాంగ్రెస్ విధానాలే కారణమని ఉదయనిధి ఆరోపించారు. ఇప్పటివరకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వల్లే కాంగ్రెస్ ఓడిపోతుందని భావించామని, కానీ ఇప్పుడు చూస్తుంటే కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలే ప్రజలను దూరం చేస్తున్నాయని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన స్థానాలు కూడా స్టాలిన్ నాయకత్వం వల్లే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. జెన్ జెడ్ యువత రాజకీయాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని ఉదయనిధి సూచించారు. తొలిసారి ఓటు వేసే యువతకు రాజకీయ చైతన్యం కల్పించడం చాలా అవసరమన్నారు. డీఎంకే యువజన విభాగం నేతలు గ్రామస్థాయిలో యువతతో కలసి పనిచేయాలని, ప్రజలకు నిజమైన రాజకీయ పరిస్థితులను వివరించాలని పిలుపునిచ్చారు. తమిళనాడులో కాంగ్రెస్ తీసుకున్న తాజా నిర్ణయం రానున్న రోజుల్లో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. డీఎంకే-కాంగ్రెస్ మధ్య విభేదాలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తుండటంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది.

డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



# మోదీ కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ

- ఏపీకి అదనపు మంత్రి పదవులపై జోరుగా చర్చ
- టీడీపీకి మరో కీలక బాధ్యత దక్కే అవకాశాలు
- పురందేశ్వరి పేరు వినిపిస్తున్న ఢిల్లీ వర్గాలు
- పనితీరు ఆధారంగా కొందరు మంత్రులకు ఉద్వాసన సంకేతాలు



**న్యూఢిల్లీ, మే 23:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే-3 ప్రభుత్వం మూడో ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ముఖ్యంగా కేంద్రంలో కీలక మిత్రపక్షంగా ఉన్న టీడీపీకి ఈసారి మరింత ప్రాధాన్యం దక్కే అవకాశాలపై ప్రచారం జరుగుతోంది. ఈ మార్పులు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఏపీ నుంచి టీడీపీకి చెందిన రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. తాజా విస్తరణలో మరికొందరికి అవకాశం దక్కవచ్చనే చర్చ ఢిల్లీ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. ముఖ్యంగా రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేరు బలంగా వినిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో మహిళా ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో అనుభవజ్ఞురాలైన పురందేశ్వరికి కేబినెట్ హోదా కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. టీడీపీకి మరో సహాయ మంత్రి పదవి లేదా కేబినెట్ ర్యాంక్ కేటాయించే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన సీనియర్ ఎంపీలకు ఈసారి అవకాశం దక్కవచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర సహకారం పెంచుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో కేంద్రంలో ఏపీకి ఎక్కువ ప్రాతినిధ్యం లభిస్తే నిధుల సమీకరణకు అనుకూలంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఏపీలో తన బలం పెంచుకోవాలని చూస్తోంది. టీడీపీని సంతృప్తి పరచడంతో పాటు రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలకు కూడా ప్రాధాన్యం కల్పించే వ్యూహంతో ముందుకెళ్తోందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో పనితీరు సరిగా లేని కొందరు కేంద్ర మంత్రులను తప్పించి కొత్త ముఖాలకు అవకాశం కల్పించే అవకాశం ఉందనే ప్రచారం కూడా జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న ఏపీ మంత్రుల పనితీరుపై ప్రధాని సంతృప్తిగానే ఉన్నప్పటికీ రాష్ట్ర రాజకీయ సమీకరణాల దృష్ట్యా అదనపు ప్రాతినిధ్యంపై ఆలోచన జరుగుతోందని సమాచారం. జూన్ మొదటి వారంలో కేంద్ర మంత్రివర్గ మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రచారం సాగుతోంది. అయితే ఎవరికి అవకాశం దక్కుతుంది.. ఎవరికి పదోన్నతి లభిస్తుంది అన్న అంశాలపై అధికారిక ప్రకటన వెలువడే వరకు స్పష్టత వచ్చే అవకాశం లేదు.

# మోదీ కేబినెట్‌లో పురందేశ్వరికి ఛాన్స్?

- ఏపీకి ప్రాధాన్యత ఇవ్వనున్న కేంద్ర నాయకత్వం
- కేబినెట్ హోదాపై ఢిల్లీ వర్గాల్లో జోరుగా ప్రచారం
- అనుభవం, ఎన్టీఆర్ వారసత్వం కలిసొస్తున్నాయని చర్చ
- సామాజిక సమీకరణాలు కూడా కలిసి వచ్చే అవకాశాలు



**న్యూఢిల్లీ, మే 23:** ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం పెరగనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి కేబినెట్ హోదాతో మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం ఢిల్లీలో జోరుగా వినిపిస్తోంది. మోదీ 3.0 ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటులోనూ, బీజేపీ ఓటు బ్యాంకు విస్తరణలోనూ పురందేశ్వరి కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమెకు పూర్తి స్థాయి కేబినెట్ ర్యాంక్ ఇవ్వాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పురందేశ్వరి ఎంపికకు ప్రధానంగా మూడు అంశాలు కలిసి వస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మానవ వనరుల అభివృద్ధి, వాణిజ్య, పరిశ్రమల శాఖల్లో సహాయ మంత్రిగా పనిచేసిన అనుభవం ఆమెకు బలంగా మారిందని చెబుతున్నారు. అలాగే ఎన్టీఆర్ కుమార్తెగా తెలుగు ప్రజల్లో ఉన్న గుర్తింపు కూడా బీజేపీకి రాజకీయంగా ఉపయోగపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. క్లీన్ ఇమేజ్‌తో పాటు పార్లమెంటులో ఆమె ప్రదర్శిస్తున్న వాగ్ధాటి, హిందీ, ఇంగ్లీష్ భాషలపై ఉన్న పట్టు జాతీయ స్థాయిలో ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏపీలో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కీలకంగా మారిన నేపథ్యంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన పురందేశ్వరికి కేబినెట్ పదవి ఇస్తే ఆ వర్గంలో బీజేపీకి మరింత మద్దతు పెరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అమరావతి నిర్మాణం, రైల్వే జోన్ వంటి పెండింగ్ అంశాలపై కేంద్ర స్థాయిలో సమన్వయం పెరగాలంటే పురందేశ్వరి వంటి నేత కేబినెట్‌లో ఉండటం ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఆమెకు మంత్రి పదవి దక్కకుండా చేసే రాజకీయ, సాంకేతిక అంశాలు కూడా ఉన్నాయని చర్చ సాగుతోంది. ప్రస్తుతం టీడీపీ నుంచి ఇద్దరు మంత్రులు, బీజేపీ నుంచి ఇప్పటికే ఒక మంత్రి కేంద్ర కేబినెట్‌లో కొనసాగుతున్నారు. మరిన్ని పదవులు ఏపీకే కేటాయిస్తే ఇతర రాష్ట్రాల నుంచి అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే పురందేశ్వరికి కేబినెట్ హోదా దక్కుతుందా లేదా అన్నది ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తీసుకునే తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉందని తెలుస్తోంది.

# ఆఫ్రికాలో ఎబోలా విజృంభణ

## భారతీయులకు కేంద్రం హెచ్చరిక

## అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు వద్దన్న సూచన



**న్యూఢిల్లీ, మే 24:** ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశాల్లో భారీగా వ్యాపిస్తుండటంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యంగా డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు అత్యవసర పరిస్థితులు తప్ప ప్రయాణాలు చేయొద్దని భారతీయులకు సూచించింది. ఆ దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాపిస్తుండటంతో ఆరోగ్య శాఖ అప్రమత్త చర్యలు చేపట్టింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఎబోలా వ్యాప్తిపై కీలక ప్రకటన చేసింది. ఆఫ్రికాలో పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొంటూ "పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్"గా ప్రకటించింది. అంతర్జాతీయ స్థాయిలో అప్రమత్తత అవసరమని స్పష్టం చేసింది. అలాగే ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కూడా ఎబోలా వ్యాప్తిపై అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండా ప్రాంతాల్లో బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్ ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ వైరస్ చాలా వేగంగా ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. రక్తం, వాంతులు, చెమట, వీర్యం, ఇతర శరీర ద్రవాల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పులు, డయేరియా, కొన్ని సందర్భాల్లో రక్తస్రావం వంటి లక్షణాలు కనిపించే అవకాశముందని తెలిపారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య శాఖ సూచిస్తోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అనారోగ్యంతో ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. విదేశీ ప్రయాణాలు చేసే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇక భారతదేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులను నిశితంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే పర్యాటకులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. ఎబోలా విజృంభణ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంస్థలు అప్రమత్తమవుతున్నాయి. వైరస్ మరింత వ్యాపించకుండా నియంత్రణ చర్యలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నామని, అవసరమైన చర్యలు తీసుకుంటామని భారత ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# పాకిస్తాన్‌లో ఘోర పేలుడు

## రైలును ఢీకొన్న కారులో భారీ విస్ఫోటనం

## 24 మంది మృతి.. 50 మందికిపైగా గాయాలు

**క్వెట్టా, మే 24:** పాకిస్తాన్ దేశంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా నగరంలోని చమాన్ పాతక్ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది పాక్ ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులే ఉన్నట్లు సమాచారం. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఆర్మీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న రైలు స్టేషన్ సమీపంలోని సిగ్నల్ దాటుతున్న సమయంలో పేలుడు పదార్థాలతో నిండిన ఒక కార్ ఒక్కసారిగా ట్రాక్‌పైకి దూసుకొచ్చింది. అనంతరం ఆ కార్ రైలును ఢీకొట్టడంతో భారీ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతతో రైలు బోగి పూర్తిగా ధ్వంసమైంది. సమీపంలో పార్క్ చేసిన పలు వాహనాలు కూడా నాశనమయ్యాయి. పేలుడు ధాటికి కార్ల గాజు ముక్కలు, ఇనుప భాగాలు గాల్లోకి ఎగిరి సమీప భవనాలపై పడ్డాయి. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో ప్రజలు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఘటనాస్థలంలో పొగలు కమ్ముకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనను అధికారులు ఆత్మాహుతి దాడిగా అనుమానిస్తున్నారు. పేలుడు వెనుక ఉగ్రవాద కోణంపై దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను మూసివేసి ప్రజల రాకపోకలను నిలిపివేశారు. ఘటన అనంతరం క్వెట్టాలోని అన్ని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది సెలవులను రద్దు చేసి వెంటనే విధులకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం సూచించింది. నగరవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రమాదం నేపథ్యంలో కొన్ని రైళ్లను అధికారులు రద్దు చేశారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు రావొద్దని, ఘటనాస్థలానికి దూరంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనతో పాకిస్తాన్‌లో మరోసారి భద్రతా పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



# మైదా పిండితో చేసిన ఆహారాలను అధికంగా తింటున్నారా..? అయితే జాగ్రత్త..!

ఈ ఆధునిక యుగంలో చాలా మంది ఇంట్లో తయారు చేసిన ఆహారాల కన్నా బయట ఫుడ్స్‌నే ఎక్కువగా తింటున్నారు. అయితే అక్కడి వరకు బాగానే ఉన్నా చాలా మంది జంక్ ఫుడ్‌ను తింటున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడిన ప్రజలు ఆ ఫుడ్స్‌ను తినకుండా ఉండలేకపోతున్నారు. గతంలో జంక్ ఫుడ్‌ను చాలా తక్కువగా తినేవారు. కానీ ప్రస్తుతం సోషల్ మీడియా పుణ్యమా అని ఫుడ్ రీల్స్‌ను చూసి చాలా మంది జంక్ ఫుడ్ ఎక్కడ లభిస్తుందో తెలుసుకుని మరీ తింటున్నారు. అయితే ఈ రకమైన ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి తీవ్రమైన హాని చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు. బయట మనం తినే అధిక శాతం ఆహారాల్లో చాలా వరకు మైదా కలుస్తుందని, ఇది మన ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఆహారాలను తినడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని వారు హెచ్చరిస్తున్నారు.

**అనేక ఆహారాల తయారీకి..**

మైదా పిండి మనకు చాప కింద నీరులా అనేక రోగాలను కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మైదా పిండితో తయారు చేసిన వంటకాలు రుచిగానే ఉంటాయి. కానీ వాటిని తరచూ తినడం మంచిది కాదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా వరకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలతోపాటు బయట లభించే అనేక రకాల ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. మైదా పిండి అంటే రీఫైన్ చేయబడిన పిండి అని అర్థం. ఇందులో ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పిండిని ఎక్కువగా రోటీలు, పూరీ, చపాతీ, బేకరీ ఐటమ్స్ వంటి ఆహారాల్లో ఉపయోగిస్తున్నారు. అందుకనే ఈ ఆహారాలు టేస్టీగా ఉంటాయి. కానీ పోషక విలువలు అసలు ఉండవు. కనుక అలాంటి ఆహారాలను తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మైదా పిండి తెల్లగా ఉంటుంది. ఎందుకంటే గోధుమ పిండిని బాగా ప్రాసెస్ చేసి రీఫైన్ చేసి దాన్ని తయారు చేస్తారు. కనుకనే మైదా పిండి తెల్లగా వస్తుంది.

**గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ..**

ఇక మైదా పిండి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా అధికంగా ఉంటుంది. ఇది ఏకంగా 71 వరకు ఉంటుంది. అంటే ఈ పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయన్నమాట. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆరోగ్యవంతమైన వారు కూడా మైదా పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలం పాటు అధికంగా ఉంటాయి. కనుక దీర్ఘకాలంలో ఈ పిండి డయాబెటిస్ వచ్చేలా చేస్తుంది. అలాగే మైదా పిండిని తినడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీని వల్ల అధికంగా బరువు పెరుగుతారు. ఇక ఈ పిండిని అధికంగా తింటే క్యాన్సర్ కు కారణం అవుతుందని కూడా హెచ్చరిస్తున్నారు.

**ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు..**

మైదా పిండిని రుమాలీ రోటీ, నాన్, కేకులు, రొట్టెలు, కాల్చిన ఆహారాలు, బిస్కెట్లు, స్నాక్స్, పాస్తా, నూడుల్స్, సమోసాలు వంటి ఆహారాల్లో ఉపయోగిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే మైదా పిండి కలిసే ఆహారాల జాబితా చాంతాడంత అవుతుంది. కనుక మీరు ఆహారాలను ఎక్కువగా బయట తింటుంటే మైదా లేని వాటిని తినడం మంచిది. లేదంటే అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. హొటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, రహదారుల పక్కన చిరు వ్యాపారులు, బేకరీల్లో తయారు చేసే ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. కనుక ఇలాంటి చోట్ల ఆహారాలను మీరు తింటుంటే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది తెల్లని విషంగా మారిందని, తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలగజేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఫుడ్స్‌ను తినడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగిపోతాయి. దీని వల్ల మెటబాలిజం మందగిస్తుంది. అధికంగా బరువు పెరుగుతారు. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణం అవుతుంది. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఇలా మైదా పిండి అన్ని రకాలుగా మనకు కీడు చేస్తుంది, కనుక దీన్ని ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# మీ నాలుక ఏ రంగులో ఉంది..?

## దాన్ని బట్టి మీకున్న వ్యాధి ఏమిటో ఇలా సులభంగా గుర్తించండి..!'

మనం తినే ఆహారానికి సంబంధించి వాసనను చూపే శక్తి ముక్కుకు ఉంటుంది. వాసన చూడగానే కొన్ని వంటకాలను తినాలనిపిస్తుంది. ఇక నాలుక ద్వారా ఆ వంటకాలను రుచి చూస్తాం. అయితే నాలుక అనేది కేవలం రుచిని తెలపడం మాత్రమే కాదు, ఇంకా అనేక పనులు చేస్తుంది. మనకు కలిగే అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులకు సంబంధించిన లక్షణాలను అది ముందుగానే తెలియజేస్తుంది. అందుకనే డాక్టర్ల వద్దకు వెళ్లినప్పుడు వారు ముందుగా నాలుకను చూస్తారు. దీంతో మనకు ఉన్న రోగాలను వారు సులభంగా గుర్తించగలుగుతారు. మనకు వచ్చే అనేక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ముందుగా నాలుకపైనే మనకు తెలుస్తాయి. కొన్ని రకాల వ్యాధులు ఉన్నప్పుడు నాలుక రంగు మారడం లేదా నాలుకపై పూత, పుండ్లు రావడం, తెల్లగా లేదా ఇతర రంగుల్లో పూత వేసినట్లు కనిపించడం వంటివి నాలుకపై దర్శనమిస్తుంటాయి. వాటిని బట్టి డాక్టర్లు మనకు వచ్చిన వ్యాధిని నిర్ధారించి అందుకు అనుగుణంగా చికిత్స ఇస్తారు. అయితే నాలుక ఉన్న పరిస్థితిని బట్టి మనం కూడా కొన్ని రకాల వ్యాధులను ముందుగానే తెలుసుకోవచ్చు.

**నాలుకపై తెల్లని పూత ఉంటే..**

నాలుక చాలా వరకు లైట్ పింక్ రంగులో ఉంటుంది. ఎలాంటి రోగం లేదా అనారోగ్య సమస్య లేకుండా ఆరోగ్యవంతంగా ఉన్నవారి నాలుక ఇలా లేత పింక్ రంగులో దర్శనమిస్తుంది. ఇలా నాలుక ఉంటే ఎలాంటి రోగాలు లేవని, ఆరోగ్యంగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. అయితే ఇలా నాలుక ఉన్నప్పుడు దానిపై కాస్త తెల్లని పూత ఉన్నా ఫర్వాలేదు. ఆరోగ్యంగానే ఉన్నారని గుర్తించాలి. ఇక నాలుకపై తెల్లని రంగు పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు నోటి సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. నోరు శుభ్రంగా లేకపోయినా, దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉన్నా లేదా శరీరం డీహైడ్రేషన్ బారిన పడినా ఇలా నాలుకపై తెల్లని పూత అధికంగా కనిపిస్తుంది. అలాగే ఫ్లూ వంటి సమస్యలు ఉన్నా ఇలాగే అవుతుంది. కనుక నాలుకపై తెల్లని పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు డాక్టర్‌ను సంప్రదించి తగిన అనారోగ్య సమస్యను గుర్తించి అందుకు అనుగుణంగా డాక్టర్ చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో నాలుకపై ఉండే తెల్లని పూత తొలగిపోతుంది. అలాగే అనారోగ్య సమస్య కూడా తగ్గుతుంది.

**పసుపు రంగులో కనిపిస్తే..**

నాలుక మీద పసుపు రంగులో కనిపిస్తుంటే మీ శరీరంలో పోషకాలు నశించాయని, పోషకాల లోపం ఉందని అర్థం చేసుకోవాలి. ఎలాంటి పోషక పదార్థం లోపించినా సరే నాలుక ఇలాగే కనిపిస్తుంది. కనుక ఏ లోపం ఉందనేది గుర్తించేందుకు గాను డాక్టర్‌ను సంప్రదించి పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆ పోషక పదార్థ లోపాన్ని తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి. సాధారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరు సరిగ్గా లేకపోయినా, లివర్ లేదా జీర్ణాశయ సంబంధిత సమస్యలు ఉన్నా నాలుక అలా మనకు పసుపు రంగులో దర్శనమిస్తుంది. లేదా పోషకాల లోపం వల్ల కూడా ఇలా జరుగుతుంది. కనుక దీనికి సరైన కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. ఇక నాలుక గోధుమ రంగులో ఉందంటే మీరు కెఫీన్‌ను అధికంగా తీసుకుంటున్నారని గుర్తించాలి. కెఫీన్ సాధారణంగా టీ, కాఫీలలో ఉంటుంది. కనుక మీరు రోజూ అతిగా టీ, కాఫీలను తాగుతుంటే ఆ అలవాటును మానుకోవాలి. లేదంటే తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

**నలుపు లేదా నీలి రంగులో ఉంటే..**

ఇక నాలుక మీద నలుపు రంగులో కనిపిస్తుంటే మీరు ఎంతో అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే సాధారణంగా క్యాన్సర్ ఉన్నవారికి నాలుక ఇలా నలుపు రంగులో కనిపిస్తుంది. పొగ తాగేవారికి ఇలా ఎక్కువగా నాలుక దర్శనమిస్తుంది. అలాగే జీర్ణాశయ అల్సర్లు, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారిలో, నోట్లో సరిగ్గా శుభ్రత పాటించకపోయినా, నాలుకపై బ్యాక్టీరియా మరీ అధికంగా ఉన్నా కూడా నాలుక నలుపు రంగులో కనిపిస్తుంది. కనుక ఇలాంటి వారు చాలా జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. ఇక నాలుక మరీ ఎరుపు రంగులో కనిపిస్తుంటే విటమిన్ బి12 లోపం ఉందని గుర్తించాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తింటుంటే ఈ సమస్య తొలగిపోతుంది. అలాగే నాలుక నీలం లేదా పర్పుల్ రంగులో ఉంటే వెంటనే అప్రమత్తం అవ్వాలి. ఎందుకంటే గుండె సమస్యలు ఉన్నవారికి నాలుక ఇలా ఈ రంగులో కనిపిస్తుంది. గుండె తగినంత రక్తాన్ని లేదా ఆక్సిజన్‌ను పంపించలేకపోతే ఇలా జరుగుతుంది. కాబట్టి ఈ రంగులో నాలుక ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే అలర్ట్ అయి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా నాలుక రంగును బట్టి మనకు ఉన్న అనారోగ్య సమస్యలు, రోగాలను చాలా సులభంగా గుర్తించవచ్చు.





# ప్రీ డయాబెటిస్ అంటే ఏమిటి..? దీన్ని ఎలా గుర్తించాలి..?

## ఇది డయాబెటిస్‌గా మారకుండా ఉండాలంటే ఏం చేయాలి..?



రక్తంలో చక్కెర స్థాయిలు నిర్దిష్టమైన మోతాదు కన్నా ఎల్లప్పుడూ ఎక్కువగా ఉంటే అలాంటి స్థితిని డయాబెటిస్ అంటారన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే డయాబెటిస్ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి టైప్ 1 డయాబెటిస్ కాగా రెండోది టైప్ 2 డయాబెటిస్. క్లోమ గ్రంథి పనిచేయకపోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి కాదు. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు ఎల్లప్పుడూ అధికంగా ఉంటాయి. దీన్ని టైప్ 1 డయాబెటిస్ అంటారు. అలాగే క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసినా శరీరం దాన్ని సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఈ స్థితిని టైప్ 2 డయాబెటిస్ అంటారు. అయితే చాలా మంది ప్రీ డయాబెటిస్ అనే పదాన్ని కూడా తరచూ వింటుంటారు. అయితే వాస్తవానికి ప్రీ డయాబెటిస్ అంటే ఏమిటి..? దీన్ని ఎలా గుర్తించాలి..? దీంతో ఏం జరుగుతుంది..? అన్న విషయాలు చాలా మందికి తెలియవు. ఈ క్రమంలోనే దీనిపై వైద్య నిపుణులు సమగ్రమైన సమాచారం అందిస్తున్నారు.

**ప్రీ డయాబెటిస్ అంటే..?**

ప్రీ డయాబెటిస్ అంటే డయాబెటిస్ రావడానికి ముందు స్టేజి అన్నమాట. ప్రీ డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు మరీ అధికంగా ఉండవు. నిర్దిష్ట మోతాదు కన్నా కాస్త ఎక్కువగా ఉంటాయి. ఈ దశను పట్టించుకోకపోతే డయాబెటిస్ స్టేజిలోకి వెళ్తారు. ఇక అప్పుడు జీవితాంతం మందులను వాడాల్సి ఉంటుంది. కనుకనే ప్రీ డయాబెటిస్‌లో ఉన్నప్పుడే తగిన జాగ్రత్తలను తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. సాధారణంగా ఆరోగ్యవంతులైన వ్యక్తుల రక్తంలో చక్కెర స్థాయిలు ఉదయం ఆహారం తినకముందు 80 నుంచి 110 మధ్య ఉంటాయి. కానీ ప్రీ డయాబెటిస్ ఉన్నవారిలో ఈ స్థాయిలు కాస్త ఎక్కువగా ఉంటాయి. అంటే 110 నుంచి 120 లేదా 130 మధ్య చక్కెర స్థాయిలు ఉంటాయన్నమాట. దీన్ని ప్రీ డయాబెటిస్‌గా వ్యవహరిస్తారు. ఇక తిన్న తరువాత కూడా 140 నుంచి 150 వరకు ఉండాల్సిన చక్కెర స్థాయిలు 160 నుంచి 170 వరకు ఉంటాయి. దీన్ని కూడా ప్రీ డయాబెటిస్ అంటారు.

**టెస్టులు తప్పనిసరి..**

ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి సాధారణంగా వైద్యులు మందులను ఇవ్వరు. కొన్ని రోజుల పాటు డైట్ పాటించాలని, వ్యాయామం చేయాలని చెబుతారు. సాధారణంగా ఈ స్టేజిలో ఉన్నవారు సరైన డైట్‌ను పాటిస్తూ వ్యాయామం చేస్తుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ స్టేజికి రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు. మందులను వాడకుండా నివారించవచ్చు. కానీ ప్రస్తుతం చాలా మందికి ప్రీ డయాబెటిస్ స్టేజిలో ఉన్నట్లు కూడా తెలియడం లేదు. కనుకనే 35 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరు కచ్చితంగా సంవత్సరానికి 2 లేదా 3 సార్లు షుగర్ టెస్టులు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. దీని వల్ల ప్రీ డయాబెటిస్ స్టేజిని సులభంగా గుర్తించవచ్చు. అందుకు అనుగుణంగా జాగ్రత్తలను తీసుకుంటే డయాబెటిస్ స్టేజి రాకుండా అడ్డుకోవచ్చు. దీంతో షుగర్ లేని జీవితాన్ని గడపవచ్చు.

**ఈ చిట్కాలను పాటించాలి..**

అయితే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నవారికి కొందరికి పలు షుగర్ లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. అతిగా దాహం వేయడం, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడం, రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేవాల్సి రావడం వంటి కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపించినా కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే షుగర్ టెస్టు చేయించుకోవాలి. దీంతో ప్రీ డయాబెటిస్ స్టేజిలో ఉన్నదీ లేనిదీ సులభంగా తెలిసిపోతుంది. అందుకు అనుగుణంగా జాగ్రత్తలను పాటిస్తే డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక ఈ స్టేజిలో ఉన్నవారు రోజూ ఉదయం పరగడుపునే ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే రాత్రి పూట కొవ్వు లేని పాలలో కొద్దిగా పసుపు కలుపుకుని కూడా తాగవచ్చు. భోజనానికి ముందు ఒక టీస్పూన్ మెంతులను ఉదయం, సాయంత్రం తినాలి. లేదా రాత్రి పూట మెంతులను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఈ విధంగా ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నవారు పలు సూచనలు పాటిస్తే డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. షుగర్ లేని జీవితాన్ని ఆనందంగా గడపవచ్చు.



# స్థిరంగా బంగారం.. వెండి

**హైదరాబాద్, మే 24 :** గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నప్పటికీ.. ఈరోజు మాత్రం ధరలు నిలకడగా ఉండటంతో కొనుగోలుదారులు కొంత ఊరట వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వివాహాలు, శుభకార్యాల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో బంగారం కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే ఇటీవల ధరలు భారీగా పెరగడంతో సాధారణ వినియోగదారులు ఆందోళనకు గురయ్యారు. ఇప్పుడు ధరలు స్థిరపడటంతో మార్కెట్‌లో కొనుగోళ్లు మళ్లీ ఊపందుకుంటున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,060గా కొనసాగుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,45,800గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,210గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,45,950గా ఉంది. వెండి ధరలు కూడా ఈరోజు పెద్దగా మార్పులేకుండా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,95,000గా ఉంది. చెన్నైలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. ఇక ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో కిలో వెండి ధర రూ.2,85,000గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ మారకం విలువ, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ ఉద్రిక్తతలు వంటి అంశాలు బంగారం ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గుచూపుతున్నప్పుడు బంగారానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే బంగారం, వెండి ధరలు రోజువారీగా మారుతూ ఉంటాయి కాబట్టి కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా స్థానిక మార్కెట్ ధరలను ఒకసారి పరిశీలించడం మంచిదని వ్యాపారులు సూచిస్తున్నారు.

# తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్?

**న్యూయార్క్, మే 24 :** ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్న ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ త్వరలోనే ప్రపంచ చరిత్రలో తొలి ట్రిలియనీర్‌గా అవతరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతరిక్ష పరిశోధనల రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఆయన సంస్థ స్పేస్‌ఎక్స్ భారీ స్థాయిలో ప్రజా వాటాల విక్రయానికి సిద్ధమవుతుండటంతో మస్క్ ఆస్తుల విలువ అమాంతం పెరగనుందని అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల దృష్టి మొత్తం స్పేస్‌ఎక్స్‌పైనే కేంద్రీకృతమైంది. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా ద్వారా ప్రపంచ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తున్న మస్క్.. అంతరిక్ష రంగంలోనూ స్పేస్‌ఎక్స్‌తో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ఉపగ్రహ ప్రయోగాలు, పునర్వినియోగ రాకెట్లు, అంతరిక్ష ప్రయాణాలు, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవల విస్తరణ వంటి రంగాల్లో ఈ సంస్థ అసాధారణ వేగంతో ఎదుగుతోంది. ముఖ్యంగా స్టార్‌లింక్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ స్పేస్‌ఎక్స్ విలువను మరింత పెంచుతోందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్థిక విశ్లేషకుల అంచనాల ప్రకారం స్పేస్‌ఎక్స్ మార్కెట్ విలువ సుమారు 1.75 లక్షల కోట్ల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉంది. ఒకవేళ ప్రజా వాటాల విక్రయం సమయంలో సంస్థ విలువ 2 లక్షల కోట్ల డాలర్లను తాకితే.. మస్క్ వ్యక్తిగత సంపద 1 ట్రిలియన్ డాలర్లను దాటే అవకాశముందని చెబుతున్నారు. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.96 లక్షల కోట్లకు పైగానే ఉంటుంది. ప్రస్తుతం టెస్లా, స్పేస్‌ఎక్స్, కృత్రిమ మేధస్సు సంస్థలు, సాంకేతిక రంగంలోని ఇతర పెట్టుబడులతో మస్క్ సంపద ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో ఉంది. అంతరిక్ష రంగాన్ని పూర్తిగా మార్చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న మస్క్.. భవిష్యత్తులో చంద్రుడు, మంగళగ్రహ మిషన్లపై భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మానవాళిని ఇతర గ్రహాలపై స్థిరపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఆయన ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇదే సమయంలో స్పేస్‌ఎక్స్ ప్రజా వాటాల విక్రయం విజయవంతమైతే కంపెనీ విలువ మరింత పెరిగే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ఆర్థిక విస్తరణ వల్ల మస్క్ మాత్రమే కాదు.. స్పేస్‌ఎక్స్‌లో పనిచేస్తున్న పలువురు కీలక అధికారులు కూడా బిలియనీర్ల జాబితాలో చేరనున్నట్లు సమాచారం. సంస్థ అధ్యక్షురాలు శ్రీ గ్విన్ షాట్‌వెల్, ప్రధాన ఆర్థిక అధికారి బ్రెట్ జాన్సన్, బోర్డు సభ్యుడు ల్యూక్ నొసెక్ తదితరుల సంపద కూడా భారీగా పెరగనుంది. ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేరుకోని స్థాయికి మస్క్ చేరుకునే అవకాశముండటంతో వ్యాపార, సాంకేతిక రంగాల్లో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఒక సాధారణ సాంకేతిక వ్యాపారవేత్తగా ప్రారంభమైన ఎలాన్ మస్క్ ప్రయాణం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే స్థాయికి చేరుకోవడం విశేషంగా మారింది.



# వచ్చే వారం నాలుగు రోజులే ట్రేడింగ్




**ముంబై, మే 24 :** భారతీయ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లు, రోజువారీ ట్రేడింగ్ చేసే వ్యాపారులు వచ్చే వారం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మే 25 నుంచి మే 31 మధ్య స్టాక్ మార్కెట్లు కేవలం నాలుగు రోజులు మాత్రమే పనిచేయనున్నాయి. మే 28వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా దేశంలోని ప్రధాన స్టాక్ మార్కెట్ సంస్థలు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారిక సెలవు ప్రకటించాయి. ఇప్పటికే ప్రతి వారం శని, ఆదివారాల్లో మార్కెట్లు మూసివేస్తుండటంతో మే 30, 31 తేదీల్లో కూడా ట్రేడింగ్ జరగదు. దీంతో వరుసగా మూడు రోజుల పాటు మార్కెట్ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ కారణంగా ట్రేడర్లు, డెరివేటివ్ వ్యాపారులు, స్వల్పకాలిక పెట్టుబడిదారులు తమ వ్యూహాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈ మూడు రోజుల విరామం ప్రభావం ఈక్విటీ మార్కెట్లకే పరిమితం కాదు. డెరివేటివ్స్, కరెన్సీ ట్రేడింగ్, కమోడిటీ సెగ్మెంట్లలో కూడా ఎలాంటి లావాదేవీలు జరగవు. సాధారణంగా గురువారాల్లో ముగిసే వీక్లీ డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు ఈసారి సెలవు కారణంగా ఒక రోజు ముందుకు జరగనుంది. దీంతో మే 28కు బదులుగా మే 27వ తేదీ బుధవారం నాడే వారాంతపు ఎక్స్‌పైరీ పూర్తయ్యే అవకాశముందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆప్షన్స్ ట్రేడింగ్, ఫ్యూచర్స్ ఒప్పందాల్లో ఒడిదుడుకులు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా తక్కువ ట్రేడింగ్ రోజుల కారణంగా మార్కెట్‌లో అస్థిరత పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు కూడా దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక గత వారం దేశీయ మార్కెట్లు సానుకూల ధోరణిలో కొనసాగాయి. దేశీయ సూచీలు లాభాలతో ముగియడంతో పెట్టుబడిదారుల్లో కొంత ఉత్సాహం కనిపించింది. నిఫ్టీ 50 సూచీ గత వారాంతంలో సుమారు 1.50 శాతం పెరిగి 23,719 పాయింట్ల వద్ద ముగియగా, సెన్సెక్స్ సుమారు 1.55 శాతం లాభపడి 75,415 పాయింట్ల వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాల్లో కొనుగోళ్లు పెరగడం మార్కెట్‌కు మద్దతుగా నిలిచింది. అయితే వచ్చే వారం ట్రేడింగ్ రోజులు తగ్గిపోవడంతో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా షార్ట్ టర్మ్ ట్రేడర్లు అధిక రిస్క్ తీసుకోకుండా మార్కెట్ ధోరణిని గమనిస్తూ ముందుకు సాగాలని చెబుతున్నారు. ప్రపంచ మార్కెట్ల ప్రభావం, అంతర్జాతీయ ముడి చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం వంటి అంశాలు వచ్చే వారం దేశీయ మార్కెట్ దిశను నిర్ణయించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మెటాలో చైనా ఉద్యోగుల ఆధిపత్యంపై వివాదం




**ముంబై, మే 24 :** అమెరికాకు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ మెటాలో చైనా ఉద్యోగుల ప్రభావం ఎక్కువగా ఉందంటూ మాజీ ఇంజినీర్ జెరెమీ బెర్నియర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చకు దారితీశాయి. ఇటీవల కంపెనీలో ఉద్యోగుల తొలగింపుల తర్వాత స్పందించిన ఆయన.. ముఖ్యంగా ప్రకటనలు, సాంకేతిక విభాగాల్లో చైనా దేశానికి చెందిన ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉందని పేర్కొన్నారు. సంస్థలో జరిగే అధికారిక సమావేశాలు ముగిసిన తర్వాత పలువురు చైనా ఉద్యోగులు తమ మాతృభాష అయిన మాండరిన్‌లోనే మాట్లాడుకుంటూ ఉంటారని బెర్నియర్ వెల్లడించారు. దీనివల్ల ఇతర దేశాలకు చెందిన ఉద్యోగులు చర్చల నుంచి దూరమైన భావనకు గురవుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగులు పనిచేసే సంస్థల్లో అందరికీ సమాన అవకాశాలు, కలుపుగోలుతనం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విదేశాల్లో ఉన్నవారు తమ మాతృభాషలో మాట్లాడుకోవడం సహజమని కొందరు నెటిజన్లు చైనా ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు, అంతర్జాతీయ సంస్థల్లో అన్ని దేశాల ఉద్యోగులు సౌకర్యంగా పనిచేసే వాతావరణం అవసరమని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

# జియో ఐపీవోకు మళ్లీ బ్రేక్




**న్యూఢిల్లీ, మే 24:** దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోలలో ఒకటిగా భావిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ఐపీవో మరోసారి వాయిదా పడినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా వాయిదాలు ఎదుర్కొంటున్న ఈ ప్రక్రియపై సంస్థ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేకపోతున్నట్టు తెలుస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, ప్రపంచ మార్కెట్ల అస్థిరత వంటి అంశాలు ఈ నిర్ణయంపై ప్రభావం చూపుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న ఒడిదుడుకులు, విదేశీ మూలధన ప్రవాహాల తగ్గుదల కారణంగా ఐపీవో విడుదలకు ఇది సరైన సమయం కాదనే అభిప్రాయం సంస్థలో వ్యక్తమవుతున్నట్టు సమాచారం. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ సంస్థ ఈ ఐపీవో ద్వారా భారీ స్థాయిలో పెట్టుబడులు సమీకరించాలని భావించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు పెట్టుబడిదారుల స్పందనపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా మారే వరకు వేచి చూడాలనే ఆలోచనలో సంస్థ ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఐపీవో ప్రక్రియను పూర్తిగా నిలిపివేయలేదని, త్వరలోనే భారతీయ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డుకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు కంపెనీ వర్గాలు సంకేతాలు ఇచ్చాయి.

# చైనాలో విస్కీ క్రేజ్



**బీజింగ్, మే 24:** చైనాలో శతాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయ మద్యం అలవాట్లు ఇప్పుడు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు చైనీయుల జీవనశైలిలో భాగమైన సాంప్రదాయ మద్యం "బైజియు" స్థానంలో, ప్రస్తుతం అక్కడి యువత పాశ్చాత్య పానీయాల వైపు అడుగులు వేస్తోంది. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో నివసించే యువత, ఐటీ రంగానికి చెందిన ఉద్యోగులు, కార్పొరేట్ వర్గాలు విస్కీని ఒక ఆధునిక జీవనశైలికి, సామాజిక హోదాకు ప్రతీకగా భావిస్తూ ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దీంతో గత నాలుగేళ్లలోనే చైనా విస్కీ మార్కెట్ విలువ ఊహించని విధంగా సుమారు 2.3 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ. 19,000 కోట్లకు పైగా) చేరుకుంది. ప్రస్తుతం అక్కడి రాత్రి వేళ వినోద కేంద్రాలు, లగ్జరీ రెస్టారెంట్లు, ప్రీమియం బార్లలో విస్కీ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ మద్యం కంపెనీలు చైనాలోనే నేరుగా విస్కీ తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. అయితే, చైనా సంస్కృతితో ముడిపడి ఉన్న బైజియు ఆదరణ గ్రామీణ ప్రాంతాలు, వృద్ధుల్లో ఇంకా తగ్గలేదు. అయినప్పటికీ, విస్కీ నుంచి ఎదురవుతున్న గట్టి పోటీని తట్టుకునేందుకు స్థానిక బైజియు కంపెనీలు కూడా అప్రమత్తమయ్యాయి. యువతను ఆకట్టుకోవడానికి తక్కువ మత్తు శాతం, కొత్త ఫ్లేవర్లు, ఆధునిక ప్యాకేజింగ్‌తో కొత్త వ్యూహాలతో ముందుకొస్తున్నాయి. ప్రస్తుతం చైనా మద్యం మార్కెట్లో సాంప్రదాయానికి, ఆధునికతకు మధ్య ఆసక్తికరమైన పోటీ కొనసాగుతోంది.

# రూపాయి మారక విలువలో జోక్యం లేదు



**న్యూఢిల్లీ, మే 24 :** రూపాయి మారకపు విలువల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రత్యక్ష జోక్యం చేసుకోవడం లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ప్రపంచ మార్కెట్ ధోరణులు, పెట్టుబడుల ప్రవాహాల ఆధారంగానే కరెన్సీల మారక విలువలు నిర్ణయించబడతాయని ఆయన తెలిపారు. కరెన్సీ ట్రేడింగ్ ప్రక్రియలో ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోదని పేర్కొన్నారు. దేశీయ ఎగుమతులను ప్రోత్సహించేందుకు కేంద్రం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. అదే సమయంలో అవసరం లేని దిగుమతులను నియంత్రించేందుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశీయ పరిశ్రమలు, పెట్టుబడులను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# దివీస్ ల్యాబ్‌కు భారీ లాభాలు

**హైదరాబాద్, మే 24 :** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ దివీస్ ల్యాబొరేటరీస్ మార్చితో ముగిసిన త్రైమాసికంలో అంచనాలకు మించి ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. ఈ కాలంలో సంస్థ నికర లాభం రూ.751 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది సుమారు 13 శాతం వృద్ధిగా నమోదైంది. కంపెనీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. వార్షిక ప్రాతిపదికన 9.5 శాతం వృద్ధితో సంస్థ ఆదాయం రూ.2,831 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. ఔషధాల ఎగుమతులు, కీలక ఉత్పత్తుల అమ్మకాలు పెరగడం సంస్థ పనితీరుకు బలం చేకూర్చినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ ప్రతి షేరుకు రూ.30 తుది డివిడెండ్ ప్రకటించింది. దీంతో సంస్థ షేర్ హోల్డర్లకు మంచి లాభం దక్కనుంది.






# ఈడెన్‌లో ఢిల్లీ జయభేరి!

- కోల్ కతా పై 40 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం
- కే ఎల్ రాహుల్ మెరుపు అర్ధ సెంచరీ, అక్షర్ పటేల్ బాదుడు
- చేతులెత్తేసిన కోల్ కతా బ్యాటర్లు.. రహానే ఒంటరి పోరాటం
- రాణించిన లుంగీ ఎంగిడి, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్

**ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆదివారం జరిగిన ఐ పీ ఎల్ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ లో కే ఎల్ రాహుల్ మెరుపులతో భారీ స్కోరు సాధించిన ఢిల్లీ.. ఆ తర్వాత బౌలింగ్ లోనూ సమష్టిగా రాణించి కోల్ కతాను కట్టడి చేసింది. సొంతగడ్డపై కోల్ కతా బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేయడంతో ఆ జట్టుకు పరాజయం తప్పలేదు.**




**కోల్‌కతా, మే 25 :** కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన కోల్ కతా నైట్ రైడర్స్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ కే ఎల్ రాహుల్ ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 30 బంతుల్లో 60 పరుగులు చేసి జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. అతనికి జతగా అక్షర్ పటేల్ 25 బంతుల్లో 39 పరుగులు, డేవిడ్ మిల్లర్ 19 బంతుల్లో 28 పరుగులతో రాణించి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. కోల్ కతా బౌలర్లలో సౌరభ్ దూబే 4 ఓవర్లలో 28 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి తలా ఒక వికెట్ పడగొట్టారు.

## రహానే పోరాటం వృథా..

204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ కు ఏ దశలోనూ సరైన భాగస్వామ్యాలు దక్కలేదు. అజింక్యా రహానే ఒక్కడే 39 బంతుల్లో 63 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. మిడిలార్డర్ లో రోవ్ మన్ పావెల్ 21 బంతుల్లో 29 పరుగులు, మనీశ్ పాండే 16 బంతుల్లో 25 పరుగులతో కాసేపు పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో కోల్ కతా 18.4 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారు. లుంగీ ఎంగిడి 3.4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 4 ఓవర్లలో 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి కోల్ కతా పతనాన్ని శాసించారు. మిచెల్ స్టార్క్ 3 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.





# ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్



**ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్ స్థానాన్ని పదిలపర్చుకుంది. లీగ్ దశ ముగిసే సమయానికి ఐ పి ఎల్ 2026 ప్లే ఆఫ్స్ ఆడే నాలుగు జట్లు కూడా ఖరారైపోయాయి. రాజస్థాన్ జట్టు తన ప్లే ఆఫ్స్ టిక్కెట్ ను అధికారికంగా ఖరారు చేసుకుంది.**




- ఖరారైన టాప్-4 జట్లు!
- వాంఖడేలో రాయల్స్ విధ్వంసం..
- 30 పరుగుల తేడాతో ముంబైని మట్టికరిపించిన రాయల్స్
- జోఫ్రా ఆర్చర్ అల్ రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
- 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన రాజస్థాన్
- ఖరారైన టాప్ 4 జట్లు.. ఆర్సీబీ, జిటీ, ఎస్ఆర్‌హెచ్, ఆర్ఆర్




**ముంబై, మే 24 (మనసులో మాట):** వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ కీలక మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఓపెనర్ ధ్రువ్ జురెల్ 26 బంతుల్లో 38 పరుగులు చేసి జట్టుకు మంచి ప్రారంభాన్ని అందించాడు. జోఫ్రా ఆర్చర్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో కేవలం 15 బంతుల్లో 32 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దాసున్ షనక కూడా 15 బంతుల్లో 29 పరుగులతో రాణించాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 2 వికెట్లు, దీపక్ చాహల్ 4 ఓవర్లలో 43 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. విల్ జాక్స్ కు 2 ఓవర్లలో 12 పరుగులిచ్చి 1 వికెట్ దక్కింది.

## సూర్యకుమార్ యాదవ్ పోరాటం వృథా..

206 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోరాడింది. సూర్యకుమార్ యాదవ్ 42 బంతుల్లో 60 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. హార్దిక్ పాండ్యా కేవలం 15 బంతుల్లో 34 పరుగులు, విల్ జాక్స్ 18 బంతుల్లో 33 పరుగులతో వేగంగా ఆడినా జట్టును గెలిపించలేకపోయారు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ లో కూడా అదరగొట్టి 4 ఓవర్లలో కేవలం 17 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. బ్రిజేష్ శర్మ 4 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 వికెట్లు, నాండ్రే బర్గర్ 4 ఓవర్లలో 43 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.

## టాప్ 4 జట్లు ఖరారు..

ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్ లలో 8 విజయాలతో 16 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకుని తన ప్లే ఆఫ్స్ స్థానాన్ని అధికారికంగా ఖరారు చేసుకుంది. పాయింట్ల పట్టికలో మిగిలిన జట్లు 15 పాయింట్లు అంతకంటే తక్కువగా ఉన్నందున రాజస్థాన్ అర్హత పొందింది. టాప్ 4 జట్లుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (18 పాయింట్లు), గుజరాత్ టైటాన్స్ (18 పాయింట్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (18 పాయింట్లు), రాజస్థాన్ రాయల్స్ (16 పాయింట్లు) ఖరారైపోయాయి. నెట్ రన్ రేట్ ఆధారంగా బెంగళూరు ఒకటో స్థానంలో, గుజరాత్ రెండో స్థానంలో, హైదరాబాద్ మూడో స్థానంలో, రాజస్థాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి.

## ప్లే ఆఫ్స్ షెడ్యూల్

ఐపిఎల్ 2026 ప్లే ఆఫ్స్ షెడ్యూల్ సాధారణ ఐపిఎల్ ప్రకారం మే 26 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ షెడ్యూల్ తేదీలు, వేదికలు ఊహాజనితమైనవి కానీ ఆకృతి సాధారణ ఐపిఎల్ ప్రకారం ఉంది.

- మే 26 (మంగళవారం) - క్వాలిఫైయర్ 1: ఒకటో స్థానం జట్టు (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) వర్సెస్ రెండో స్థానం జట్టు (గుజరాత్ టైటాన్స్). **వేదిక:** అహ్మదాబాద్.
- మే 27 (బుధవారం) - ఎలిమినేటర్: మూడో స్థానం జట్టు (సన్‌రైజర్స్ హైదరాబాద్) ఒం నాలుగో స్థానం జట్టు (రాజస్థాన్ రాయల్స్). **వేదిక:** అహ్మదాబాద్.
- మే 29 (శుక్రవారం) - క్వాలిఫైయర్ 2: క్వాలిఫైయర్-1 లో ఓడిన జట్టు వర్సెస్ ఎలిమినేటర్ విజేత జట్టు. **వేదిక:** చెన్నై.
- మే 31 (ఆదివారం) - ఫైనల్: క్వాలిఫైయర్-1 విజేత జట్టు వర్సెస్ క్వాలిఫైయర్ 2 విజేత జట్టు. **వేదిక:** చెన్నై.



మనసులో మాట



# హల్లల్లల్లోతో ఊపేస్తున్న పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, తొలి రెండు పాటలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచగా.. తాజాగా విడుదలైన 'హల్లల్లల్లో' పాట సోషల్ మీడియాలో కొత్త సంచలనంగా మారింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే వైరల్ అయిన ఈ గీతం.. పూర్తి వీడియో విడుదలైన వెంటనే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, షార్ట్ వీడియో వేదికల్లో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. మెగా అభిమానులతో పాటు సంగీత ప్రియులను కూడా ఈ పాట విశేషంగా ఆకట్టుకుంటోంది. "హల్లల్లల్లో... హల్లో హల్లల్లల్లో..." అంటూ సాగే ఈ మాస్ రొమాంటిక్ పాటలో రామ్ చరణ్ ఎనర్జీ, స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ నేపథ్యంలో రూపొందించిన ఈ పాటలో ఆయన రా అండ్ రస్టిక్ లుక్ అభిమానులను ఫిదా చేస్తోంది. ముఖ్యంగా హీరోయిన్ జాన్వీ కపూర్తో రామ్ చరణ్ కెమిస్ట్రీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇద్దరి మధ్య కనిపించిన స్క్రీన్ ప్రెజెన్స్ పాటకు మరింత ప్రత్యేకత తీసుకొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పాటకు ప్రముఖ రచయిత అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా.. గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో ప్రత్యేకమైన ఫీల్‌ను తీసుకొచ్చారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రూపొందించిన డ్యాన్స్ స్టెప్పులు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన కొన్ని హుక్ స్టెప్పులు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ ఛాలెంజ్‌లుగా మారాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. 'చికిరి చికిరి', 'రయ్ రయ్ రా రా' పాటలతో పాటు ట్రైలర్‌కు వచ్చిన స్పందన సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ముఖ్యంగా ఈ సినిమా క్లైమాక్స్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్‌గా నిలుస్తుందని చిత్రబృందం పదే పదే చెబుతుండటం ఆసక్తిని పెంచుతోంది. భావోద్వేగాలు, మాస్ యాక్షన్, గ్రామీణ నేపథ్యం కలిసిన పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. సినిమా ప్రమోషన్స్ విషయంలో కూడా మేకర్స్ భారీ స్థాయిలో ప్రణాళికలు అమలు చేస్తున్నారు. భోపాల్‌లో జరిగిన 'పెద్ది కీ ఆవాజ్' కార్యక్రమానికి అభిమానుల నుంచి అద్భుత స్పందన లభించింది. త్వరలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాల్లో భారీ ప్రమోషనల్ ఈవెంట్లు నిర్వహించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారనే వార్తలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ, జగపతిబాబు, సాయికుమార్, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్ ప్రదర్శనలు నిర్వహించనున్నారు.




# ఏడేళ్ల ప్రేమ..

## పెళ్లి తర్వాత జీవితం గురించి అవికా గోర్ ఆసక్తికర వ్యాఖ్యలు

చిన్న వయసులోనే టెలివిజన్ ప్రపంచంలో స్టార్‌డమ్ సంపాదించి, తర్వాత తెలుగు సినీ ప్రేక్షకులకు దగ్గరైన నటి అవికా గోర్ తాజాగా తన వ్యక్తిగత జీవితం, ప్రేమ వివాహం, కెరీర్ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల విడుదలైన "అగ్లీ స్టోరీ" సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, ఓ ఇంటర్వ్యూలో తన జీవితంలోని ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. బాలనటిగా "బాలికా వధు" సీరియల్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అవికా.. ఆ పాత్ర తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. తాను ముంబైలో పెరిగినా, రాజస్థానీ భాష అసలు తెలియదని, అయినప్పటికీ ఆ పాత్ర కోసం ఎంపిక కావడం తన అదృష్టమని తెలిపారు. ఆ సీరియల్ విజయం తన కెరీర్‌కు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. తర్వాత కేవలం 15 ఏళ్ల వయసులోనే "ఉయ్యాల జంపాల" సినిమాతో తెలుగు తెరకు పరిచయం కావడం పూర్తిగా అనుకోకుండా జరిగిందని అవికా చెప్పారు. అసలు తాను హీరోయిన్ అవుతానని, ముఖ్యంగా తెలుగు సినిమాల్లో నటిస్తానని ఎప్పుడూ ఊహించలేదని తెలిపారు. కానీ వచ్చిన అవకాశాలను నమ్మకంతో స్వీకరించడంతో తన ప్రయాణం అద్భుతంగా సాగిందని చెప్పారు. ఇక తన ప్రేమ వివాహం గురించి మాట్లాడుతూ.. తమ ఇద్దరి పరిచయం దాదాపు ఏడేళ్ల నాటిదని వెల్లడించారు. ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్న తర్వాతే పెళ్లి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తమ ప్రేమ విషయాన్ని ఇంట్లో చెప్పిన తర్వాత తన తల్లి చాలా తక్కువ సమయంలోనే అంగీకరించారని, కుటుంబ సభ్యుల మద్దతు తమ బంధాన్ని మరింత బలపరిచిందని తెలిపారు. పెళ్లి తర్వాత జీవితం గురించి మాట్లాడిన అవికా.. దాంపత్య జీవితం ఎంతో సంతోషంగా సాగుతోందని చెప్పారు. ఒకరిపై మరొకరికి గౌరవం ఉండటం తమ బంధానికి ప్రధాన బలం అని పేర్కొన్నారు. వ్యక్తిగత ఎదుగుదలకు పరస్పరం మద్దతు ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల ప్రభావం తమ సంబంధంపై అసలు ఉండదని, నిజమైన జీవితాన్ని నిజాయితీగా జీవించడానికే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. తన భర్త కార్పొరేట్ రంగంలో సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారని, ప్రముఖ విద్యాసంస్థలో చదివారని అవికా వెల్లడించారు. ప్రస్తుతం ఆయన బ్యాంకాక్‌లో ఉద్యోగం చేస్తున్నారని, తాను కూడా ఎక్కువ సమయం అక్కడే గడుపుతున్నానని చెప్పారు. అయితే సినిమా షూటింగ్స్ కోసం తరచూ భారత్‌కు వస్తూ ఉంటానని తెలిపారు. తమ కెరీర్లు పూర్తిగా వేర్వేరు అయినప్పటికీ, ఒకరి పనిని మరొకరు గౌరవించుకుంటామని అవికా చెప్పారు. ముఖ్యంగా తన భర్త తనను కేవలం నటిగా కాకుండా, వ్యక్తిగా అర్థం చేసుకుంటారని తెలిపారు. తన వృత్తి వల్ల కాకుండా, తన వ్యక్తిత్వాన్ని ప్రేమించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. కెరీర్ విషయానికి వస్తే.. ఏ సినిమా విజయం సాధిస్తుందో, ఏది ఆశించిన ఫలితం ఇవ్వదో ముందుగా చెప్పడం చాలా కష్టమని అవికా అభిప్రాయపడ్డారు. తన జీవితంలో చాలా విషయాలు అనుకోకుండా జరిగాయని, అందుకే భవిష్యత్తు గురించి ఎక్కువగా ఆలోచించడం మానేశానని తెలిపారు. భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశంపై కూడా అవికా స్పందించారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వెళ్లిన మహిళలను చూసి తాను కూడా ఆశ్చర్యపోలేదని చెప్పారు. ఒకవేళ అలాంటి అవకాశం వస్తే దాన్ని పూర్తిగా తిరస్కరించనని పేర్కొన్నారు. జీవితంలో ఏం జరుగుతుందో ముందుగా చెప్పలేమని, అందుకే ప్రతి అవకాశాన్ని సానుకూలంగా స్వీకరించాలని భావిస్తున్నానని అవికా గోర్ తెలిపారు.

# బన్నీ సలహా.. ప్రభాస్‌పై కాజల్ ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సహనటుల గురించి చెప్పిన ఆసక్తికర విషయాలు ఇప్పుడు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా అల్లు అర్జున్ ఇచ్చిన ఓ విలువైన సలహా తన నటనలో ఎంతో మార్పు తీసుకువచ్చిందని, ప్రభాస్‌తో నటించిన అనుభవం చాలా ప్రత్యేకమని కాజల్ చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సినిమా సెట్లలో అందరితోనూ మంచి అనుబంధం ఉండేదని తెలిపిన కాజల్.. సహనటుల నుంచి వచ్చే సూచనలను తాను ఎప్పుడూ స్వాగతిస్తానని పేర్కొన్నారు. కొన్నిసార్లు వాళ్లు చెప్పిన చిన్న చిన్న విషయాలే నటనలో పెద్ద మార్పు తీసుకువస్తాయని అన్నారు. అలాంటి ఒక ముఖ్యమైన సూచన తనకు అల్లు అర్జున్ నుంచి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. తాను సహజంగానే చాలా చురుకైన వ్యక్తినని, దర్శకుడు "కట్" అని చెప్పగానే వెంటనే ఆ సన్నివేశంలోని భావోద్వేగం నుంచి బయటకు వచ్చేసేదాన్నని కాజల్ తెలిపారు. అయితే అల్లు అర్జున్ మాత్రం "కెమెరా పూర్తిగా ఆగే వరకు ఆ భావోద్వేగాన్ని అలాగే కొనసాగించాలి" అని చెప్పారని వెల్లడించారు. అలా చేస్తే ఎడిటింగ్ సమయంలో సన్నివేశం మరింత సహజంగా కనిపిస్తుందని బన్నీ వివరించాడని చెప్పారు. ఆ సలహా తనకు ఎంతో ఉపయోగపడిందని, ఇప్పటికీ అదే పద్ధతిని పాటిస్తున్నానని కాజల్ వెల్లడించారు. ఇక సహనటుల ఎత్తు గురించి మాట్లాడిన కాజల్.. తనతో నటించిన హీరోలు చాలా పొడవుగా ఉండేవారని సరదాగా చెప్పారు. అందుకే తాను సాధారణంగా ఎక్కువ ఎత్తైన హీల్స్ ధరించేదాన్ని కాదని తెలిపారు. ఎక్కువగా ఒకటి లేదా రెండు అంగుళాల హీల్స్ మాత్రమే వేసుకునేదాన్నని పేర్కొన్నారు. అయితే ప్రభాస్‌తో కలిసి నటించిన సమయంలో మాత్రం తనకు మంచి కంఫర్ట్ ఫీలింగ్ ఉండేదని కాజల్ అన్నారు. "డార్లింగ్" సినిమా సమయంలో ప్రభాస్ ఎత్తు కారణంగా తాను నాలుగు నుంచి ఆరు అంగుళాల వరకు ఉన్న హీల్స్ కూడా ధరిచానని చెప్పారు. స్టిలెటోస్ వేసుకుని సౌకర్యంగా నటించగలిగానని గుర్తు చేసుకున్నారు. ప్రభాస్‌తో పని చేయడం చాలా హ్యాపీ అనుభవమని తెలిపారు. గ్లామర్ గురించి కూడా కాజల్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గ్లామర్ అంటే కేవలం అందాల ప్రదర్శన కాదని, నటనలోని సొగసు కూడా అంతే ముఖ్యమని అన్నారు. చీరలోనైనా, పూర్తి చేతుల దుస్తుల్లోనైనా ఒక నటి ఎంతో ఆకర్షణీయంగా కనిపించవచ్చని చెప్పారు. సొగసుకు, అసభ్యతకు మధ్య చాలా సున్నితమైన గీత ఉంటుందని, తాను ఎప్పుడూ ఆ గీత దాటేలా ప్రవర్తించనని స్పష్టం చేశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి చూసేందుకు ఇబ్బంది కలిగించేలా ఎప్పుడూ పాత్రలు చేయనని కూడా కాజల్ పేర్కొన్నారు. నటిగా గ్లామర్ కంటే నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని, అదే తనకు ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం కాజల్ చేసిన ఈ వ్యాఖ్యలు మరోసారి అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746

# మనసులో మాట
KANCHARLA
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 25 మే, 2026 పేజీలు : 16


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన హోం మంత్రి అనిత



ఎస్ .రాయవరం, మే 24,(మనసులో మాట):ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీద ఆదివారం అందజేశారు. అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించుకున్నామని ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని దరఖాస్తు చేసుకోవడంతో మంత్రి అనిత సిఫార్సు మేరకు మండలంలో ఐదుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయి. దీంతో వాటిని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు ,టిడిపి సీనియర్ నాయకులు ఎన్ .వెంకట రాజు, పల్లెల బుజ్జి ,అల్లు నరసింహమూర్తి, పుట్టా సుధాకర్, ప్రత్తిపాటి సత్యనారాయణ , తన్నీరు ఎరకయ్య ,మండల తెలుగు యువత అధ్యక్షులు కోడ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.




## గుర్తించకపోతే దోస్తీలు తాడోపేడో అంటున్న బిజెపి జనసేన నాయకులు.

### పదవులు టిడిపికేనా..నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత లేకపోవడంతో అసంతృప్తి జ్వాలలు

**పలాస, మే 24 మనసులో మాట: శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్య పార్టీలైన జనసేన, బీజేపీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రాజుకుంటోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీతో కలిసి పనిచేసి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చి 23 నెలలు గడిచినా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత లేక బిజెపి, జనసేనకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మిత్రపక్షాల నేతలు, కార్యకర్తలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో, కమిటీల నియామకంలో గుర్తింపు లేకపోవడంతో "పొత్తు ధర్మం కరువు. విజయానికి వాడుకొని మొండి చెయ్యి చూపారు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి ,జనసేన అసంతృప్తికి పలాస నియోజకవర్గమే ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.**

కూటమి ప్రభుత్వంలో సమాన భాగస్వామ్యం ఉంటుందని ఆశించినప్పటికీ, పలాస నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులన్నీ టీడీపీకే ప్రాధాన్యత ఇవ్వడంతో జనసేన, బీజేపీ శ్రేణుల్లో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠంతో పాటు పలాస, మందస, బాలిగాం, వజ్రపు కొత్తూరు పీఏసీఎస్ త్రీ మెన్ కమిటీల్లోనూ తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతినిధులే నియమితులయ్యారు. టిడిపి జనసేన బిజెపి మూడు ముక్కలాటగా పదవుల పంపకాల్లో



నిలిచిపోయిందని బాహాటంగా చర్చించుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల ఎంపికలో సమతుల్యత లోపించిందని, తెలుగుదేశం పార్టీలో అత్యంత అవినీతి ఆరోపణలు ఉన్న వ్యక్తులకే పదవులు కట్టబెట్టారని మిత్రపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు. "ఎన్నికల సమయంలో గ్రామగ్రామాన తిరిగి కూటమి అభ్యర్థుల విజయం కోసం ఐకమత్యంతో కలిపి పనిచేశాం. పదవులు వచ్చేసరికి పదవుల్లో ప్రాధాన్యత లేదంటూ జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతలు తమ పార్టీల అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్లు వెల్లడిస్తున్నారు.పలాస నియోజకవర్గంలో అగ్నికుల క్షత్రియులు, కళింగులు, యాదవులు, వాడ బలిజ, దళితులు, గిరిజనులు, రజకులు తదితర అణగారిన వర్గాలకు చెందిన ఎంతోమంది నేతలు జనసేన, బీజేపీల్లో దశాబ్దాలుగా క్రియాశీలంగా పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో తమ వర్గాలకు రాజ్యాధికారంలో తగిన వాటా దక్కుతుందని ఆశించారు. కానీ జిల్లా వ్యాప్తంగా మార్కెటింగ్ కమిటీలు, సహకార సంఘాలు, ఆలయ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల్లో మిత్రపక్షాలకు, -మిగతా2లో

## "గొల్లపల్లి లింకు ఛానల్"
## కాలువ పూడికతీతకు నిధులు మంజూరు
### పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, (మనసులో మాట):బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి పట్టణం, గొల్లపల్లి గ్రామ రైతుల సాగునీటి అవసరాల కోసం పంట కాలువ పూడికతీత పనులను ఆదివారం గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించడం జరిగింది. భైరసాగరం హైలెవెల్ కెనాల్ నుంచి వెంగళరాయుడు చెరువుకు

2లో

## పశువుల అక్రమ రవాణకు పాల్పడితే పి.డి.యాక్ట్ : ఎస్పీ



విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 24 :జిల్లాలో ఎవరైనా పశువుల అక్రమ రవాణ లేదా గోవధకు పాల్పడితే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో అక్రమ పశువుల రవాణా, గోవధ, జంతు హింసకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, చట్టాలను కఠినంగా అమలు చేయడం, జంతు సంక్షేమా న్ని పరిరక్షించడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. 2లో

## కేరళ ముఖ్యమంత్రి సతీషన్‌తో ప్రసాద్ నాయుడు భేటీ

**నర్సీపట్నం రూరల్, మే 24, ( మనసులో మాట):** కొత్తగా బాధ్యతలు చేపట్టిన కేరళ ముఖ్యమంత్రి "సతీషన్‌తో నర్సీపట్నం ప్రాంతానికి చెందిన ఆల్ ఇండియా జ్యోతిబాపూలే ఓబీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం

3లో



## కోటబొమ్మాళిలో రూ.10.51 కోట్లతో
### ఎంఎస్ఎంఈ పార్క్ : అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, మే 24 (మనసులో మాట):** టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు గ్రామంలో ఎమ్మెస్ఎంఈ పార్కుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నాడు వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం వెల్లడించారు. చీపుర్లపాడు వద్ద రూ.10.51 కోట్లతో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్క్ సోమవారం ఉదయం10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.



## మినీ మహానాడు వేదికను పరిశీలించిన హోం మంత్రి వంగలపూడి అనిత

**ఎస్ .రాయవరం, మే 24 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ మండల స్థాయి మినీ మహానాడు నిర్వహించాలని తెలుగుదేశంపార్టీ అధిష్ఠానంఆదేశించడంతో ఎస్. రాయవరం మండలంలో ఏర్పాటు చేసే మినీ మహానాడు వేదికను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం పరిశీలించారు. మండలంలోని పెదగుమ్ములూరు గ్రామంలో కె.కె సూట్ కళ్యాణ మండపంను పరిశీలించి స్థానిక నాయకులకు పలుసూచనలు చేశారు. ప్రత్యామ్నాయంగా ధర్మవరం అగ్రహారంలోని తులసి కళ్యాణ మండపంను కూడా పరిశీలించాలని మండల నాయకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ,మాజీ ఎంపీపీ వై వినోద్ రాజు ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పిఏసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, పల్లెల బుజ్జి, అల్లు నరసింహమూర్తి, కృష్ణంరాజు వెలగా శ్రీను, అల్లు మోహన్, పత్తిపాటి సత్యనారాయణ, పుట్టాసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాడంగి గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

**బొబ్బిలి, (మనసులో మాట), మే 24:** బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం నిర్వహించే చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్య సభ్యులు, ఉపాధ్యాయులు అయిన వై రవిబాబు విద్యార్థిని విద్యార్థులకు సులభంగా అర్థమైన విధంగా డిజిటల్ రూపంలో స్పోకెన్ ఇంగ్లీష్ బోధించడంతో పాటు బాడంగి గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడం జరుగుతుంది.



## నర్సీపట్నం సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తులు

**నర్సీపట్నం రూరల్, మే 24, ( మనసులో మాట) :** నర్సీపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) పి షియాజ్ ఖాన్, అడిషనల్ సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) ఎం రోహిత్ నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలులోని ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఖైదీలతో మాట్లాడి వారి సాధక బాధకాలు, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రెగ్యులర్‌గా వస్తున్నారా? మంచి భోజనం అందిస్తున్నారా? ఇక్కడ వసతులు ఏ విధంగా ఉంటున్నాయి అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఎన్ని నెలలుగా సబ్ జైల్లో ఉంటు న్నారు? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు వాదిం చడానికి లాయర్‌ను పెట్టుకునే స్తోమత లేని వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కి తెలియజేస్తే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందించే ఆహారాన్ని న్యాయమూర్తులు స్వయంగా రుచి చూచి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో రగులుతున్న అసంతృప్తి జ్వాల..

- మొదటిపేజీ తరువాయి

పలాసలో ఈ సామా జికవర్గాలకు ప్రాధాన్యత కాన రావట్లేదు... మందస మం డలంలో అత్యధి కంగా కళింగ సామాజిక వర్గం ఉన్నప్పటికీ, కనీసం పీఏసీఎస్ అధ్యక్ష పదవి కూడా ఆ వర్గానికి దక్కకపోవడం విమర్శలకు తావిస్తోంది. దీంతో ఆయా వర్గాల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. నామినేటెడ్ పద వుల ఎంపికలో తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు దువ్వాడ కృష్ణమూర్తి నాయుడు కుటుంబానికి కీలక ప్రాధా న్యత దక్కకపోవడం ఆశ్చర్యార్థకం...ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి చేరిన దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ హేమ బాబు చౌదరి లకు ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఓటమికి కృషిచేసినా వారికీ టిడిపిలో పదవుల్లోనూ ప్రాధాన్యతలోనూ స్థానం దక్కకపోవడం గమనార్హం.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒక దశలో పలాస అసెంబ్లీ టికెట్ జనసేనకు ఖాయమైంది. అయితే చివరి నిమిషంలో కింజరాపు కుటుంబీకులు చక్రం తిప్పారు. దీంతో పలాసకు రావలసిన టికెట్ పాలకొండకు కేటాయించగా, పలాస టికెట్ గౌతు శిరీషకు దక్కింది. ఆ సమయంలో నిర్వహించిన అన్ని అంతర్గత సర్వేలు టీడీపీకి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, 'టీడీపీ ఓటు బ్యాంకుం జనసేన ఓటు బ్యాంకుం బీజేపీ సాంప్రదాయ ఓటు బ్యాంకు' మూడూ ఏకమవడంతో గౌతు శిరీష భారీ మెజార్టీతో విజయం సాధించారు. విజయా నికి కీలకంగా కృషిచేసిన జనసేన, బీజేపీ నేతలకు నామినేటెడ్ పదవులు స్థానం కల్పించలేదని పలువురు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడిచినా ప్రభుత్వ కార్యక్రమాల్లో, వివిధ కమిటీల నియామకంలో మిత్రపక్షాలకు ప్రాధాన్యత లేదని జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. "ఎన్నికలప్పుడు మా రెండు పార్టీల కార్యకర్తలను కలిపేసాకులుగా వాడుకొని గెలిచాక వదిలేశారు. పథకాల మంజూరులోనూ మా కార్యకర్తలకు, మా సిఫార్సులకు విలువ లేదు" అని జనసేన, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలం ఏమిటో చూపించాలని జనసేన, బీజేపీ పార్టీలు నిర్ణయానికి వచ్చినట్లు కనబడుతుంది. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో బీజేపీ నాయకులు , పాలవలస వైకుంఠ రావు కోర్రాయి బాలకృష్ణ రౌతు. చిరంజీవి, సీనియర్ న్యాయవాది పైల రాజరత్నం నాయుడు, తెలుకల సురేష్, పలాస నియోజకవర్గం ఇన్చార్జ్ ఎర్రగశేట్ల. కృష్ణమోహన్ నేతృత్వంలో పట్టున్న వార్డులను గుర్తించి దృష్టి సారించారు. 'ఏ వార్డులో ఎవరిని బరిలోకి దించితే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి' అనే అంశంపై ఇప్పటికే అంతర్గతంగా వ్యూహరచన తో వార్డుల్లో సర్వే చేస్తున్నారు. జనసేన పార్టీ పలాస ఇన్‌చార్జ్ డాక్టర్ వేగులాడ దుర్గారావు నేతృత్వంలో 'చాప కింద నీరులా' వార్డుల్లో గెలుపు గుర్రాల కోసం కసరత్తు చేస్తోంది. టీడీపీతో పొత్తు వల్ల గ్రామ స్థాయిలో పార్టీ అభివృద్ధి చెందడం లేదని, 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయామనే అపవాదు తమ పార్టీపైనా పడుతోందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. "కలిసి నడిచాం... గెలిచాక వదిలేశారు. పొత్తు ధర్మం పాటించి దోస్తీ మేరా దోస్తీలా కొనసాగితే సరే... లేదంటే రానున్న ఎన్నికల్లో ఒంటరిగానే ఉరకలు పెట్టాల్సి వస్తుంది. పలాసలో బిజెపి టిడిపి టిడిపి జనసేన తలోదారిలో ప్రయాణిస్తే పార్టీల విజయానికి కష్టతరంగా మారే పరిస్థితి నెలకొనవచ్చు." శ్రీకాకుళం జిల్లాలో, ప్రత్యేకించి పలాస నియోజకవర్గంలో జనసేన, బీజేపీ శ్రేణుల నుంచి వినిపిస్తున్న గోడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీల అభ్యర్థులు పోటీ చేయకపోతే తమ పార్టీల మనుగడకే నష్టమని, మరో రెండేళ్లలో పరిస్థితి చక్కదిద్దకపోతే 2029 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు మనసు మార్చుకునే ప్రమాదం ఉందని ఆ రెండు పార్టీల సీనియర్ నేతలు అంతర్గతంగా చర్చలు సాగిస్తున్నారు. పలాస ఎమ్మెల్యే బిజెపి జనసేన మిత్రపక్షాలు పొత్తు నేతలతో అంతర్గత చర్చలు మంతనాలు జరుపుతారో లేదో వేచి చూడాలి మరి...

## డేటా కేబుల్ పరిశ్రమ పేరుతో భూ దోపిడి: సీపీఎం

**విజయనగరం, మే 24 (మనసులో మాట) :** రిలయన్స్ కేబుల్ డేటా సెంటర్ పేరుతో రైతులు భూములు కొల్లగొట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం మరో భూ దోపిడీకి పాల్పడుతుందని, రైతులు భూములు లాగేసుకుని దోపిడిదార్లకు కట్టబెడుతుం టే సిపిఎం చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం స్థానిక ఎల్ బి జి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో భోగా పురం విమానాశ్రయం పేరుతో 2700 ఎకరాలు, గుర్లలో స్టీల్ ప్లాంట్ పేరుతో 1200 ఎకరాలు, జిల్లాలో ఐటీ హబ్‌లు పేరుతో 20,000 ఎకరాలు, హెచ్ పి సి ఎల్ గ్యాస్ కంపెనీలు, ఎం ఎస్ ఎం ఈ పార్కులు పేరుతో వేల ఎకరాలు సేకరించిన భూముల్లో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఎం తమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారనేది ప్రభుత్వం, పాలకులు చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చెయ్యలేదు సరికదా ఉన్న పరిశ్రమలు మూసేసి, మరల ఇప్పుడు డేటా కేబుల్ సెంటర్ పేరుతో మరో 854 ఎకరాలు భూమిని డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో సేకరించి ఇచ్చేందుకు ప్రతిపాదనల సిద్ధం చేయడం, జీఓ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే భోగాపురం విమానాశ్రయం ప్రాంతంలో 430 ఎకరాలు భూమికి పరిహారం ఇవ్వలేదన్నారు. మరో 300 ఎకరాలు పైన ఉన్న పి ఓ టి భూముల సమస్య పరిష్కారం చేయలేదన్నారు. జిందాల్ పరిశ్రమ విషయంలో నేటికి రైతులకు పరిహారం ఇవ్వలేదని, అక్కడి భూములు కొల్లగొట్టేందుకు గెద్దా



లా ఉన్నారన్నారని ఆరోపించారు. ఇప్పుడు మరల మూడు మండలాల్లో డేటా కేబుల్ సెంటర్ ఏర్పాటు పేరుతో రైతులు భూములు లాగేసుకుని పెట్టుబడిదార్లుకు ఊడిగం చేసేపని కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. భూములు ఇవ్వడమే కాకుండా డేటా కేబుల్ సెంటర్ ఏర్పాటుకు రాయితీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి 25 శాతం తక్కువ ధరకు ఇవ్వడం, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, విద్యుత్ సుంకాలు రద్దు, విద్యుత్ రాయితీ, ట్రాన్స్ మిషన్ రాయితీలు ఇచ్చి అప్పనంగా పరిశ్రమ పెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పరిశ్రమకు భూమిలిచే రైతులకు మాత్రం ఎటువంటి పరిహారమూ ఉండదని, రా యితీలు ఉండవని, ఇది అన్యాయమని అన్నారు. పెట్టుబడిదారులకు ప్రజలు ఆస్తిని అప్పనంగా ఇచ్చే యడం తప్ప మరొకటి కాదన్నారు. కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం భూ దోపిడీకి పాల్పడుతుంటే సిపిఎం చూస్తూ ఊరుకోదని, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు,టి వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

### "గొల్లపల్లి లింకు ఛానల్"

## కాలువ పూడికతీతకు నిధులు మంజూరు

- మొదటిపేజీ తరువాయి

వెళ్ళే కాలువలో (గొల్లపల్లి లింకు ఛానల్) పూడికతీతకు ఓఎం నిధులు నుంచి రూ4.0 లక్షలు మంజూరు చేయించి, ఆదివారం ఎమ్మెల్యే బేబీనాయన కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గొల్లపల్లి రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగా ఈ కాలువలో పూడికలు తీయిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ కురుమెళ్ళ మధు, చెరువు కమిటీ సభ్యులు, బొబ్బాది తవిటినాయుడు, పిరిడి ఈశ్వర్రావు, వజ్జి కామేష్, కాకల వెంకటరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిమ్మాడ/ టెక్కలి, మే 24 (మనసులో మాట) :** నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు తన చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న టెక్కలి మండలానికి చెందిన నలుగురు బాధితులకు మొత్తం రూ. 2,42,587/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. పి. తులసి లక్ష్మి – రూ. 64,579, ఎం. మహాలక్ష్మి – రూ. 61,529, ఎస్. విమలకుమారి – రూ. 66,280, పి. శివసాయి – రూ. 50,019/- చెక్కులు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వైద్య ఖర్చుల భారాన్ని మోయలేక తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు వారి పరిస్థితిని అర్థం చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంత త్వరగా సాయం అందేలా చేసి వారి ఇళ్లలో వెలుగులు నింపారని అభినందించారు. కన్నీటిలో ఉన్నప్పుడు ఆదుకున్న మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం అని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు మంత్రి అచ్చెన్నాయుడు దేవుడిలా అండగా నిలిచారని స్థానికులు కొనియాడారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గణపతి శర్మ

**నిమ్మాడ / టెక్కలి, మే 24 (మనసులో మాట) :** కొత్తమ్మ తల్లి ఆలయ ప్రధాన అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్. గణపతి శర్మను కూటమి ప్రభుత్వం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమించిన నేపథ్యంలో, బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి అచ్చెన్నా యుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు గణపతి శర్మను శాలు వాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కాలినడకన తిరుమల కొండకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, మే 24 (మనసులో మాట) : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం తిరుమల చేరుకున్నారు. తన తనయుడు శివాన్ ఎర్రంనాయుడు తొలి తలనీలాలు అర్పించేందుకు తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు.. కాలినడకన కొండ పైకి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం 2 గంటలకు కొండపైకి చేరుకున్నారు. వెంకటేశ్వర స్వామి పై అత్యంత భక్తి విశ్వాసాలు ఉన్న రామ్మోహన్ నాయుడు.. ఆయన సతీమణి శ్రీశ్రావ్య తో కలసి 1000మెట్లకు పైగా బొట్లు పెడుతూ, హారతి ఇస్తూ కొండపైకి వెళ్లారు. అలిపిరి మెట్ల మార్గం గుండా కేంద్ర మంత్రి కొండపైకి చేరగా.. ఆయన సతీమణి శ్రావ్య మొత్తం 3500 మెట్లకు బొట్టు, హారతి పెడుతూ తమలో ఉన్న ఆధ్యాత్మిక భావాన్ని చాటుకున్నారు. తనయుడు శివాన్ ఎర్రంనాయుడు తొలి తలనీలాలు అర్పించిన అనంతరం సోమవారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు.





# వార్డుల విభజన ప్రజాభి సేకరణతో జరగాలి.. వైసిపి నాయకుల డిమాండ్..

**తలా తోక లేని విధంగా వార్డు విభజన..: ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**అనకాపల్లి టౌన్ మే 24 మనసులో మాట** : అనకాపల్లిలో అశాస్త్రీయంగా వార్డుల విభజన జరిగిందని వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపించారు. అశాస్త్రీయ వార్డు విభజనను వ్యతిరేకిస్తూ అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మనసాల భరత్ కుమార్ ఆదేశాలతో ఆదివారం వైసిపి పార్టీ కార్యాలయం నుండి జీవీఎంసీకి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 80 వార్డు ఇంచార్జ్ కేం నాయుడు, 81 బొడ్డేడ శివ, 82వ వార్డు అల్లు త్రినాథ్, 83 జాజుల రమేష్, 84 కోరుకొండ రాఘవ, ఉగ్గిన అప్పారావు లు మాట్లాడుతూ వార్డుల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా తూతూ మంత్రంగా వార్డులు విభజన చేశారని వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపించారు. ఐదు వార్డులు ఆరు వార్డులు చేసే ప్రక్రియలో అనకాపల్లిలో వార్డు విభజన తల ఒక దగ్గర మొండెం ఒక దగ్గర అన్నట్టుగా సాగిందని నాయకులు ఆరోపించారు. శాస్త్రీయంగా, రౌండ్ ద క్లాక్ గా ప్రజాభిప్రాయం మేరకు ఈ వార్డు విభజన జరగాలని వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. కార్పొరేటర్ల వలన ఆశతో ఇద్దరు కూటమి నాయకుల ప్రయత్నాలు ఇవి అన్నారు .వార్డులను ఎలా చేసిన రాబోయే స్థానిక ఎన్నికలలో వైసిపి అన్ని వార్డుల్లోనూ విజయకేతనం ఎగురవేయడం ఖాయమన్నారు. అనంతరం అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం అక్కడ ఉన్న సచివాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొణతాల మురళీ కృష్ణ, ఉగ్గిన శ్రీనివాసరావు,ఎన్. మధు,మొగలపల్లి సుబ్బారావు, కొండూరు రవీంద్ర, బుద్ద భాస్కర్ రావు,సమ్మంగి కనకారావు,దాడి మాధురి నాయుడు, మారిశెట్టి శ్రీనివాస రావు, ఆడారీ శ్రీనివాసరావు,దొడ్డి హరిబాబు, మద్దాల సురేష్, ఆకుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై సమావేశం





**గాజువాక (మనసులోమాట)మే24** : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు బీసీ రోడ్డు అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై పార్టీ నాయకులు, బిఎల్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు తిప్పల నాగిరెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు , పార్టీ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గొందేసి మహేశ్వర రెడ్డి, మార్టుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, పాతపాటి ఆర్ఎస్వీ ప్రసాద్ రాజు, రాజాన వెంకట రావు, కోమటి శ్రీనివాసరావు, ఎస్ఎండీ గౌస్, నీలి రవి, జీలకర్ర నాగేంద్ర, ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెద్దిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, బోగాది సన్యాసిరావు, కొణతాల రాము, పొగిరి హరీష్, షౌకత్ అలీ, గొందేసి శ్రీనివాసరెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, పూర్ణానంద శర్మ, బొడ్డ గోవింద్, గొందేసి వెంకటరమణా రెడ్డి, దామోదర్, మరిసె అప్పలరాజు, గొందేసి నాగిరెడ్డి, వాడపల్లి రామచంద్ర రాజు, గొడబ మనోజ్ కుమార్, మనపురం శ్రీనివాస్ పట్నాయక్, అండిబోయిన అప్పారావు, కటికల కల్పన, ఎన్నేటి రమణ, మజిరెడ్డి చిన్నరాజు నాయుడు, చేకూరి హరీష్ వర్మ, తాటికొండ జగదీష్, సంపంగి ఈశ్వర రావు, ఎల్లిపోగుల వరలక్ష్మి, ఎన్నేటి సూర్య కుమారి, గొందేసి పెంటారెడ్డి, ప్రగడ జాన్ ప్రసాద్, గుండాసు రాజు, గొందేసి రామిరెడ్డి, కరణం లక్ష్మి, దాడి సంతోష్, గాలి అప్పన్న ఆనంద్, పేరం రామకృష్ణారెడ్డి, నేలపాటి శ్యాంబాబు, కొసిరెడ్డి గణేష్, బోడి వెంకటేష్, ఇల్లపు శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, కొయ్య భారతి, మామిడి శ్రీను, గుర్రం శ్రీను, తిప్పల అప్పల స్వామి, చిప్పల అప్పారావు, ఎలమంచిలి అప్పారావు యాదవ్, నంబారు రాజు, మామిడి శ్రీను, పల్లా పెంటారావు, బొడ్డ సన్యాసిరావు, భోగి జనార్దన్ రావు, నేలపాటి సత్యవతి, జుత్తు లక్ష్మీ, ఒమ్మి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ముఖ్యమంత్రి సతీషన్‌తో ప్రసాద్ నాయుడు భేటీ

- మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ వచ్చిన ఆయనను కేరళ హౌస్‌లో కలిసి ప్రసాద్ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ సంక్షేమ పథకాలు, – విద్య, ఉద్యోగావకాశాలు, సామాజిక భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి సృష్టిపై ప్రత్యేక ఆలోచనలు తదితర అంశాలపై చర్చించారు. ఆర్థికంగా వెనుకబడిన ఓబీసీ కుటుంబాలకు ప్రయోజనం అందించే విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర స్థాయిలో సమన్వయాన్ని మెరుగుపరిచి, ప్రతిపాదిన పథకాలపై సమగ్ర సమీక్ష చేయాలనే అంశంపై మాట్లాడారు. ఓబీసీ సంక్షేమ పథకాలపై ఆడిట్ చేసి, తక్షణమే అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పోతల ప్రసాద్ నాయుడు ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో బేటీ ఓబీసీ సంక్షేమానికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. పై అంశాలపై ముఖ్యమంత్రికూడా సానుకూలంగా స్పందించారని ప్రసాద్ నాయుడు తెలిపారు.



# మజ్జిగ చలివేంద్రం కొనసాగింపు అభినందనీయం

**విజయనగరం, మే 24 (మనసులో మాట) :** విజయనగరంలో మజ్జిగ చలివేంద్రాన్ని 50 రోజులుగా కొనసాగించడం పట్ల మాజీ ఎంపీ డాక్టర్ డి.వి.జి. శంకర్రావు అభినందించారు. అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న మున్సిపల్ నడక మైదానంలో క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రమణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి వి జి శంకర్రావు మాట్లాడుతూ మండుటెండలకు నడక సభ్యులతో పాటు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మండు వేసవిలో మజ్జిగ చలివేంద్రం ద్వారా 50 రోజులుగా ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో గొప్ప విషయమని, వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని కోరారు. రానున్న పది రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, నడక సభ్యులతో పాటు ప్రజలందరూ ఎండలో తిరగకుండా శరీరానికి చలువ చేసే ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), క్లబ్ కార్యదర్శి కోట్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సానికి నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలి :

## శ్రీకాకుళం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు పిన్నింటి సాయి కుమార్



**ఎచ్చర్ల, మే 24, (మనసులో మాట):** నిన్న సాయంత్రం అనుకోకుండా వీచిన ఈదురు గాలులు అకాల వర్షంతో బొప్పాయి, మామిడి, అరటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిపై శ్రీకాకుళం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు & ఎచ్చెర్ల నియో జకవర్గం వైసీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్ వారి కార్యాలయంలో మాట్లా డుతూ.. రైతు ఆరుగాలం శ్రమించి పంట చేతికోస్తుందన్న సమయంలో ప్రకృతి కోపానికి బలైపోవడం నిత్య కృత్యంగా మారిపోయిందని అన్నారు. శుక్రవారం జరిగిన ఈదురు గాలుల బీభత్సం వలన ఏర్పడిన నష్టంపై ప్రభుత్వం తక్షణమే రెవిన్యూ యంత్రాంగంతో పంట నష్టం అంచనా వేసి ఇన్సూరెన్స్ & ఇన్పుట్ సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా సమయంలో అధికారులు పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరక్కుండా చూడాలని కోరారు.

# పశువుల అక్రమ రవాణకు పాల్పడితే పి.డి.యాక్ట్ : ఎస్పీ

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 24 :**జిల్లాలో ఎవరైనా పశువుల అక్రమ రవాణ లేదా గోవధకు పాల్పడితే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు.



జిల్లాలో అక్రమ పశువుల రవాణా, గోవధ, జంతు హింసకు సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, చట్టాలను కఠినంగా అమలు చేయడం, జంతు సంక్షేమాన్ని పరిరక్షించడం లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇటువంటి చర్యలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, డ్రోన్ నిఘా వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను కూడా వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. గోవులను అక్రమంగా తరలించడం, హింసించడం, అనుమతులు లేకుండా వధశాలలు నిర్వహించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరం అని, ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలో చెక్ పోస్టులను బలోపితం చేశామని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో అక్రమ రవాణాకు అవకాశం ఉన్న అన్ని దారులలో అధికారులు, సిబ్బందితో నిఘా పెట్టామని, వాహన తనిఖీలను చేపడుతున్నామన్నారు. రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు పశువుల అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 11 కేసులు నమోదు చేసి, 25 మందిని అరెస్టు చేయడంతోపాటు, 12 వాహనాలను, 156 పశువులను సీజ్ చేసామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను గోశాలలకు తరలిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా పశువుల రవాణా గాని గోవధ జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100/112కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి జిల్లాలో శాంతి భద్రతల సామాజిక సామరస్యాన్ని కాపాడాలని కోరారు.

# కలెక్టరేట్‌లో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట, మే 24 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100లి (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం ఆపాలి



**రాజాం, మే 24,మనసులో మాట:** ప్రైవేట్ కాంట్రాక్టర్లల ప్రయోజనాలకోసమే స్మార్ట్ కిచెన్ సెంటర్లు రాజాంలో జరిగిన సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ ,రామ్మూర్తి నాయుడు రాజాంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకంలో స్మార్ట్ కిచెన్ల పేరుతో ఈ పథకాన్ని కొత్త విద్య సంవత్సరములో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే ఆలోచన ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల నీ దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు 155 కిచెన్ సెంటర్ ఏర్పాటు,55 లక్షలు ఒక్కొక్క సెంటర్ ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల ప్రభుత్వ పాఠశాలలు పై 32 లక్షల విద్యార్థి లు 85 వేల మంది కార్మికులు 26 ఏళ్లుగా పనిచేస్తున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం వేడి వేడి ఆహారానికి తుట్లు పెడుతూ 20 నుండి 30 కిలోమీటర్లు వరకు స్మార్ట్ కిచెన్ ద్వారానే ఆహార పంపిణీ కి సిద్ధం అవ్వడం అన్యాయం

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ నుండి ప్రభుత్వం తప్పుకోవాలని ఆలోచిస్తుందని ప్రభుత్వ బాధ్యత లేకుండా ప్రైవేటు సంస్థలకు ఈ పథకం అప్పగించడం వల్ల స్మార్ట్ కిచెన్ల వల్ల ఒకచోట వంట చేసి ఇతర ప్రాంతాల్లో స్కూలుకు బాక్సుల్లో ఆహార పదార్థాలు పంపించడం వల్ల పిల్లలు వేడి వేడి ఆహారానికి దూరం అవుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికే ప్రైవేట్ సంస్థలైన అక్షయపాత్ర ,ఇస్కాన్ వంటి ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న చోట పిల్లలు చల్లారి పోయిన చప్పటి భోజనం తినలేక పడేస్తున్నారని. విశాఖ ,తూర్పుగోదావరి, తిరుపతి ,నెల్లూరు ,కృష్ణ ,గుంటూరు జిల్లాలో ఇస్కాన్ ,అక్షయపాత్ర వంటి సంస్థలు తయారు చేస్తున్న ఆహారం నాసిరకంగా ఉండటమే కాక ఉల్లి ,వెల్లుల్లి లేకపోవడం ఉప్పు ,కారాలు తక్కువ ఉండడం వల్ల ఆ భోజనం చప్పగా ఉంటున్నదని పిల్లలు ఆ భోజనం తినలేకపోవడంతో చెత్తకుప్పల్లో పడేస్తున్నారని ,సుప్రీంకోర్టు సైతం పాఠశాలలోనే వేడివేడిగా పిల్లలకు ఆహారం వండి పెట్టాలని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలను మన రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తూ న్నాధి

1) మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ కుఇవ్వద్దు
2) ప్రైవేటీకరణ చెయ్యొద్దు పిల్లలకు వేడివేడి భోజనం దూరం చేయొద్దు
3) వంటమ్మలకి ఉపాధితీయొద్దు
4) పిల్లలకు మెనూ చార్జి 20 రూపాయలు ఇవ్వాలి
5) వేతనాలు కేరళ వలే పెంచాలి కేరళలో 13500 ఇస్తున్నారు ఆ విధంగా మన రాష్ట్రంలో ఇవ్వాలి
6) యూనిఫామ్ ఇవ్వాలి
7) ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి
8) మౌలిక వసతులు కల్పించాలి
9) బడ్జెట్ కేటాయింపులు పెంచాలి గ్యాస్ ప్రభుత్వ ఇవ్వాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు చిన్నమ్మడు చంద్ర కళా, రామలక్ష్మి, వనమ్మ, రాశీబాయి, రాజు మొదలగు వారుపాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 24:** జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. అర్జీదారులు గమనించాల్సిన దరఖా స్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలని. సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలని కోరారు. గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధిం చిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఎస్ఎంఎస్ సౌకర్యం కల్పించిందని, పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా మీ కోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించనున్నట్లు, ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దా ర్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికా ర్డులతో ఈ క్లినిక్‌కు హాజరవ్వనున్నట్లు తెలిపారు. రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# ఏప్రిల్‌లో 51చోరీ కేసులను క్రైమ్ పోలీసులు ఛేదించారు..

## 60 మంది అరెస్టు, రూ.1,04,62,906ల సొత్తు, నగదు రికవరీ.. రికవరీ మేళాలో పోలీసు కమీషనర్





**విశాఖపట్నం, మనసులోమాట, మే 24:** నగరంలో దొంగతనాలు, బైక్ ఇతర చోరీలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ముఠాల ఆటకట్టించడంలో నగర క్రైమ్ పోలీసులు ప్రతిభ చూపారని, నేర నియంత్రణకు నిందితులను పట్టుకొని అరెస్టులు చేయడంతో సత్ఫలితాలిస్తున్నాయని పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రాపర్టీ రికవరీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మే నెలలో నగర పరిధిలో 68 చోరీ కేసులు నమోదయ్యాయని, వాటిలో 51 చోరీ కేసులను విజయవంతంగా చేదించామని, ఈ కేసులలో 60 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా చోరీ సొత్తులో రూ. 33,67,906 విలువ గల వస్తువులతో పాటు రూ. 70,95,000 విలువ గల 473 మొబైల్ ఫోన్ లను కలుపుకుని మొత్తం రూ. 1,04,62,906 విలువ గల సొత్తును రికవరీ చేయడం జరిగిందని, రికవరీ చేసిన వస్తువులను మేళా ద్వారా బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో రికవరీ చేసుకున్న సొత్తులో 924.14 గ్రాముల బంగారం, 4529.96 గ్రాముల వెండి, రూ. 3,12,230 నగదు, 12 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు, 270 కేజీల కాపర్ వైర్ ఉన్నాయన్నారు. అలాగే నగర వ్యాప్తంగా ఏప్రిల్ నెలలో నూతనంగా 502 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నగర ప్రజలు వారి ఇళ్ల దగ్గర సీసీ కెమెరాలు లేనిచో ఏర్పాటు చేసుకోవాలని సీపీ సూచించారు. ఏప్రిల్ నెలలో 190 క్రైమ్ అవేర్నెస్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అదే విధంగా నేర నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, రాత్రి వేళలో గస్తీ నిర్వహణను మరింత పటిష్టం చేశామని, డ్రోన్ ల ద్వార నేరస్తులను పట్టుకునే పనిలో నగర పోలీసులు ఉన్నారని సీపీ తెలిపారు. నగర అధికారులు రూపొందించిన చాట్ బాట్ ద్వారా ఇప్పటివరకు రూ. 70.95 లక్షల విలువ గల 470 మొబైల్ ఫోన్ లను తిరిగి పోగొట్టుకున్న వారికి అందించడం జరిగిందని, నగర పరిధిలో ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే 9490617916 నెంబర్ కు చాట్ బాట్ ద్వారా లేదా సిఈఐఅర్ పోర్టల్ ద్వారా తమ ఫిర్యాదులు నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. చోరీ కేసులు ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రైమ్ పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు. సమావేశంలో క్రైమ్ డిసిపి కె. లతా మధురి, క్రైమ్ ఏసీపీ భవ్య, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన సక్రమంగా లేదు

**శాస్త్రీయ విభజన కోసం రాజకీయపార్టీలు,ప్రజాసంఘాలు,మేధావులు ,స్వచ్ఛంద సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయాలి.**

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి.**



**పాలకొండ, మే 24,మనసులోమాట:**స్థానిక పాలకొండ నగర పంచాయతీ కమిషనర్ వార్డుల పునర్ విభజన ముసాయిదా నోటిఫికేషన్ పై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడులు తీవ్ర అభ్యంతరాలు తెలియజేస్తూ వార్డుల పునర్విభజనలో భౌగోళిక సమతూల్యత, పరిపాలన సౌలభ్యం, ప్రజల ప్రాథమిక అవసరాలు కనుగుణంగా ప్రతిపాదిత ముసాయిదా లేదని కనుక పై విధంగా సవేమాసం ఏర్పాటు చేసి సమగ్ర శాస్త్రీయ వార్డులు విభజన ద్వారా స్థానిక ప్రజల అవసరాలు తీర్చడానికి,వార్డు అభివృద్ధికి దృష్టి సారించి పని చేయడానికి ఉపయోగ పడతాదని తెలియజేయడం జరిగింద ప్రస్తుత వార్డుల విభజన ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందిని ఉదాహరణకు ఒకటో వార్డు పరిధిలోని ఎన్ఎస్ఎన్ కాలనీ ఓటర్లను రెండ,నాలుగు, ఇరవై వార్డ్‌లోన వారికి నచ్చిన పద్ధతుల్లో అశాస్త్రీయంగా విభజించడం జరిగింది.గత వార్డులు విభజన సమయంలో ఎవరు ఇంటి నుండి ఓటరు పేరుతో ప్రారంభంను ప్రచురించి మరియు ముగింపు కూడా స్పష్టమైన విధానాన్ని పాటించారు. ప్రస్తుత వార్డులు విభజనలో ఏ వార్డుకు ఓటర్స్ ఎంతమంది, ఎంతమంది జనాభా కలిగి ఆ ప్రాంతంలో ఉన్నారో అనే అంశాలు పొందుపరిచారు. నేటి ముసాయిదాలో ఆ అంశాలు పొందుపరచ లేదు.దీనివలన ఆయా వార్డు పరిధిలో గల ఓటర్స్ అవసరాలను తీర్చుకోవడానికి ఎవరిని అడగాలో తెలియని అయోమయ పరిస్థితికి నెట్టి అభివృద్ధి కుంటి పడే అవకాశాలుఉన్నాయి.ఓటరు,వ్యక్తి లేదా ఆ వార్డు పరిధిలో గల సమూహము అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.ఎన్నికైన ప్రజా ప్రతినిధి జవాబుదారిగా లేకుండా తప్పించుకునే వెసులుబాటు ప్రతిపాదిత ముసాయిద కల్పిస్తుంది.వార్డుల విభజనలో సమగ్ర రూపం లేదని కావున నగర పంచాయతీ పరిధిలో గల రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు,మేధావులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి,శాస్త్రీయ పద్ధతుల్లో అందరి అభిప్రాయంతో వార్డుల పునర్ విభజన ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ తమ విజ్ఞాపన పత్రంలో కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగినది.

విజ్ఞాపన పత్రం అందించిన వారిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కూరంగి గోపి నాయుడు, పార్టీ సభ్యులు బుడితి భారతి పాలకొండ నగర పంచాయతీ ప్రస్తుత ఏడో వార్డు శ్రీ సాయి దుర్గ నాలుగో లేన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సమాధాన 2026 సామరహో



విశాఖపట్నం, మనసులోమాట, మే 24: జిల్లా న్యాయ సేవా సంస్థ ఆద్వర్యంలో సమాధాన సామరహో 2026 ఘనంగా నిర్వహిస్తున్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు నిమిత్తం దేశవ్యాప్తంగా మధ్యవర్తిత్వ న్యాయం కోసంసమ న్యాయ కార్యక్రమాలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 23 వరకు విశాఖ జిల్లా కోర్టులో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నకు లీగల్ హెల్ప్ లైన్ నంబర్ 15100 కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ తరుపున పిఎల్‌విలు ఆర్, శివ సత్యనారాయణ,అబ్దుల్ మునీర్ ముషాద్ , భవానీ వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఆదివారం ఎన్ ఎ డి,, బాజీ జంక్షన్, రైల్వే స్టేషన్ సింహాచలం, గోపాలపట్నం బంక్, నాయుడు తోట, వేపగుంట, గోపాలపట్నం రైతు బజార్ ప్రాంతాలలో జరిగిన సమాధాన సామారహో కార్యక్రమంలో ఈ ఓ జి ప్రసాద్, ఆర్ సత్య నారాయణ, దిలీప్ కుమార్, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి



**గంట్యాడ,మే 24 (మనసులో మాట):** గంట్యాడ మండలం నీలావతి గ్రామానికి చెందిన కాట చినబాబు అనే యువకుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. మృతుని తండ్రి వీరాస్వామి ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు చినబాబు బీ.టెక్. చదువుకుని, ఉద్యోగం కోసం కాకినాడలో కో చింగ్ పూర్తిచేసి మే 22వ తేదీన స్వగ్రామమైన నీలావతికి వచ్చాడు. శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత చిన్నబాబు తన ఇంటి ప్రక్కన ఉన్న కాట గున్నమ్మ వారి ఇంటిలో నిద్రపోవడానికి వెళ్లి అక్కడ ఉన్న టేబుల్ ఫ్యాన్ ప్లగ్ వైరును కరెంటు స్విచ్ బోర్డుకు పెడుతున్న సమయంలో కరెంట్ షాక్ కొట్టి తగిలిపడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే అతని తల్లిదండ్రులు విజయనగరం ప్రభుత్వ ఆ సుపత్రికి తీసుకుని వెళ్లి జాయిన్ చేయగా డాక్టర్ పరీక్షించి చినబాబు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని తండ్రి వీరాస్వామి ఇచ్చిన రిపోర్టుపై గంట్యాడ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్ ఐ. రమణ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## జనగణన ఇండ్ల జాబితా సర్వే ఎంతో కీలకం : ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి

**గంట్యాడ, మే 24 ( మనసులో మాట):** జనగణన ఇండ్ల జాబితా సర్వే ఎంతో కీలకమని, అందువల్ల ఎన్యూమరేటర్లు అత్యంత పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదివారం గంట్యాడ మండలంలోని వసాది, బోనంగి గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి సూచించారు. ఈ సందర్భంగా జనగణన ఇండ్ల జాబితా సర్వే ప్రగతి పై జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్ష చేశారు. ఇప్పటివరకు సర్వే ఎంత మేరకు జరిగిందన్న విషయమై అడిగి తెలుసుకున్నారు. మే నెలాఖరులోగా జనగణన ఇండ్ల జాబితా సర్వే ను పూర్తి చేయాలని ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి ఆదేశించారు. కార్యక్రమంలో జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



## కిరాణా ముసుగులో పెట్రోల్ అమ్మకాలు

**నిద్రమత్తులో రెవెన్యూ అధికారులు**

**చర్యలకు జాప్యం ఎందుకు?**

**సూటిగా అడుగుతున్న పెట్రో వినియోగదారులు**

**అనంతగిరి మే 24( మనసులో మాట):**అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో కిరాణా మసుగులో పెట్రోల్ డీజిల్ అమ్మకాలు ఏరులై పారుతున్న కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న చాప కింద నీరుల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత రెవిన్యూ శాఖ అధికారి చర్యాలకు చోద్యం చూపడం పలు అనుమనాలు వెలువెత్తుతున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ యుద్ధాల కారణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొలతలు ఏర్పడి సకాలంలో వినియోగదారులకు అందుబాటులో లేకపోవడం వినియోగదారులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోపక్క అక్రమ వ్యాపారస్తులు కిరాణా ముసుగులో పెట్రోల్ డీజిల్ అదిక ధరలకు దర్జాగా అమ్ముకుంటున్నారు ఈ అమ్మకాలు ప్రవహించే వరదల నిత్యం కొనసాగుతుంది మండల నలుమూలల్లో వాహనదారులు అధిక శాతం కావడంతో దీంతో ఆసరాగా తీసుకున్న వ్యాపారస్తులు ఆగడాలు- పెచ్చుమిరి విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ అక్రమ పెట్రోల్ అమ్మకాలు జరుగుతుంటే అక్రమ అమ్మకాలు కిరాణా ముసుగులో జరుగుతుంటే అరికట్టవలసిన అధికారులు మామూలు ముసుగులో జోగి అక్రమ పెట్రో అమ్మకాల వారిపై చర్య తీసుకోక పోవడం ఎంతవరకు సమంజసమని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాంకు భీమ్సేన్ వార్ నేతలు వినతి పత్రం



విశాఖపట్నం, మనసులోమాట, మే 24: దళితుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం కి వినతిపత్రం అందజేసినట్టు భీమ్సేన్ బార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం కంచరపాలెంలోని కార్యాలయంలో రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల దళితులపై వివక్ష, ప్రత్యక్ష దాడులు పెరిగిపోతున్నాయని, కారకులైన వారిపై ఎటువంటి చర్యలు పోలీసులు చేపట్టకపోవటం జరుగుతుందన్నారు. కాబట్టి దళితులపై జరిగే దౌర్జన్యాలను అరికట్టలేని, నివారించలేని ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని సభ్యులను కోరమన్నారు. దళితులకు అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్లలో కంప్లైంట్ ఇస్తే తిరిగి వారి పైనే కేసులు పెట్టి, అరెస్టు వారంట్లు ఇచ్చి బెదిరింపులకు పాల్పడుతున్న పోలీస్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసినట్టు చెప్పారు. అలాగే విమ్మార్డీఏలో దళితులపై వివక్షతో సోషల్ వెల్ఫేర్ పేరుతో పొందాల్సిన లబ్ధిదారులకు ఏదో ఒక సాకుతో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి చేకూర్చడంలో మొండి చేయి చూపుతున్నారన్నారు. వివక్ష పూరితంగా వారికి రావలసిన షాప్స్ క్యాన్సిల్ చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పాలసీ ని ఇంప్లిమెంట్ చేయడం లేదని సభ్యులు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అలాగే వి ఎం ఆర్ డీ ఏ నిర్మిస్తున్న గవర్నమెంట్ షాప్స్ లో దళితుల కోటా క్రింద ఇవ్వాల్సిన షాపులను పాడుకున్న దళిత అభ్యర్థులకు అలాట్మెంట్ అయినా కూడా తిరిగి, దానిని కేటాయించకుండా దొంగ సాకులతో వివక్షతో వారికి కేటాయించిన షాపులను ఇవ్వకుండా ఎగవేస్తున్నారన్నారు. పై విషయాలపై ఎస్సీ కమిషన్ తగు చర్యలు తీసుకుని, లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరినట్టు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# అనకాపల్లిలో క్రీడలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## ఇంజనీరింగ్ అధికారుల మాయాజాలం చూస్తే సిగ్గు పడాల్సిందే ..

- స్టేడియం మరమ్మత్తుల నిధులతో నూతన ఇండోర్ స్టేడియం నిర్మించవచ్చు
- స్టేడియం అందుబాటులో లేక క్రీడాకారులు, విద్యార్థుల ఇక్కట్లు
- క్రీడా అభివృద్ధికి కృషి చేసిన ఉద్దండులు పుట్టిన గడ్డ





అనకాపల్లి రూరల్, మే 24 (మనసు లో మాట): గ్రామీణ జిల్లాకు ప్రధాన కేం ద్రం అయినా అనకాపల్లిలో ఉన్న ఇండోర్ స్టేడియం అందుబాటులో లేక క్రీడాకా రులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం గతరెండు సంవత్సరాలుగా మర మ్మత్తుల పేరుతో నిరుపయోగంగా ఉంది. రెండున్నర సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం సుమారు 2. 43 (రెండు కోట్ల 43 లక్షలు) నిధులతో ఆధునికరణ పనులు ప్రారంభించింది. గత రెండు సంవత్సరాల కాలంగా పనులు సాగుతూ వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారుల మాయాజాలం క్రీడాకారులకు శాపంగా మారింది. ఈ ఇండోర్ స్టేడియం మరమ్మతులకు కేటాయించిన నిధులతో మరొకటి అదనంగా నూతన ఇండోర్ స్టేడియం నిర్మించుకోవచ్చు. వైసిపి నిధులు కేటాయించడంతో కూటమే ప్రభుత్వం అవమానంగా భావించి, ఇండోర్ స్టేడియం జోలికి పోలేదు. ఇదే విషయంపై వెంటనే వినియోగం లోకి తేవాలని ఇటు క్రీడాకారులు అటు ప్రజా సంఘాలు నిరసన తెలిపిన ఫలితం శూన్యం. ప్రజాపప్రతినిధులుపట్టించుకోకపోవడంతో ఇంజనీరింగ్ అధికారులు నాణ్యతకు తిలో దికాలిచ్చి, నాసిరకం పనులతో తూతూ మంత్రంగా పనులు జరిగాయని క్రీడాకా రులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల ఆడిందే ఆట పాడిందే పాట చందంగా మొక్కుబడిగా వ్యవహరించడం పట్ల పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.కారిపోతుందని నెపంతో పైన ఉన్న రేకులను పూర్తిగా తొలగించి కొత్త వాటిని వేశారు వాటిలోనూ నాసిరకు వాడారు దీంతో చినుకు పడితే కారిపోయి స్టేడియం నీటితో నిండిపోతుంది. అలాగే గతంలో ఫ్లోరింగ్ నిమిత్తం ఇతర రాష్ట్రాల నుంచి క్వాలిటీ నాణ్యత గల ప్రత్యేక కలపను తీసుకు వచ్చి క్రీడలకు అనుకూలమైన ఫ్లోరింగ్ నిర్మించారు. ప్రస్తుతం నాణ్యత లేని కలపను వాడాలని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తీసిన కలప ఏమైందో అధికారులకే తెలియాలి. అలాగేతీసిన రేకులు ఏమయ్యాయి ఇంజనీరింగ్ అధికారులకే తెలియాలి. స్నానపు గదులు, మరుగుదొడ్లు కు మంమ్మతులు చేశారు. నీటి టాప్‌లు లేవు, మరుగుదొడ్లకు డోర్లు మచ్చుకైనా పెట్టనే లేదు. ఎలాగా వినియోగించుకోవాలో ఇంజనీరింగ్ అధికారులకి తెలియాలి.

అలాగే విద్యుత్ విభాగంలో ఉన్న పాత ప్యానల్స్ వ్యవస్థను తీసేసి కొత్త వాటిని ఏర్పాటు చేయకుండా అసంపూర్ణంగా వదిలేసి మామా అనిపించారు. విద్యుత్ ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది. నాసిరకం రంగులు వాడడంతో ప్రారంభించక ముందే పాతబడిపోయాయి. ఇండోర్ స్టేడియం లోనికి గాలి రాకుండా అద్దాలు ఉండేవి వాటిని పూర్తిగా తీసేసి వదిలేసారు దీంతో గాలి లోపలికి వచ్చేస్తుంది ఇటువంటి పరిస్థితుల్లో లోపల క్రీడలు నిర్వహణకు గాలి అడ్డంకిగా ఉంది. కొత్తగా లైటింగ్ వ్యవస్థను చాలా ఎత్తులో ఏర్పాటు చేశారు. లైట్లు మరమ్మతులకు గురైతే సరిచేయడానికి వీలు లేని విధంగా ఏర్పాటు



చేయడం విశేషం. ఇలా ఇంజనీరింగ్ అధికారుల అవినీతి చెప్తా చెబుతూ పోతే నీరసం వస్తుంది. పైపెచ్చు తాజాగా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వద్దకు ఇంజనీరింగ్ అధికారులు వెళ్లి మరో 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తే స్టేడియం లోకి వస్తుందని నమ్మ పలకడంతో నిధులు విడుదలకు అంగీకరించారు. వీటితో ఏమి చేస్తారో వారికే తెలియాలి. ఎన్ని నిధులు ఖర్చు చేసిన ఏ పని పూర్తి స్థాయిలో చేయకపో వడం ఇంజనీరింగ్ అధికారుల వ్యవహార శైలి మెచ్చుకుంటూ క్రీడాకారులు, సమాజ సేవకులు, తేడా కోచ్‌లు, పట్టణ వాసులు సత్కరించుకోవాల్సిందే. ఈ స్థాయిలో అవినీతి జరుగుతున్న జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రధాన కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ అన్నీ తెలిసినప్పటికీపట్టించుకోకపోవడం క్రీడాకారుల దురదృష్టం. స్థానిక జోన్ కార్యాలయంకు వెళ్లి ఇంజనీరింగ్అధికారుల నుంచి ఇండోర్ స్టేడియం వివరాలు సేకరిద్దామంటే మాకు సంబంధం లేదు. విశాఖ నుంచి అన్ని పనులు జరుగుతున్నాయి అని నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. క్రీడలకు పుట్టినిల్లు అయినా అనకాపల్లిలో క్రీడాకారులు, క్రీడ అభిమానులు, క్రీడలు నిర్వహించే నిర్వహకులకు, ఆర్థిక సహాయం చేసే వారికి కొదవలేదు. దశాబ్దాలుగా అనకాపల్లిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించిన చరిత్ర అనకాపల్లి సొంతం. అనకాపల్లి కేంద్రంగా క్రీడాకారులు, శిక్షకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సేవలు అందించిన ఘన చరిత్ర ఉంది. బొత్స సింహాచలం మాస్టారు, జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడకు గుర్తింపును తీసుకొచ్చిన దొడ్డి అప్పారావు మాస్టారు, కేఎన్‌వి సత్యనారాయణ (పైసా) మాస్టారు, విశేష కృషితో క్రీడలు పేరు చెబితే అనకాపల్లి గుర్తుకు వస్తుంది. మాణిక్యాలరావు వంటి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని అనకాపల్లికి కీర్తి, ప్రతిష్టలు తెచ్చారు. అనకాపల్లి క్రీడలకు పెట్టింది పేరు క్రీడలకు ఆదరణ ఎక్కువ, క్రీడాకారులు ఎక్కువ, అభిమానులకు కొదవలేదు. ఇండోర్ స్టేడియంలో తరచూ శిక్షణ శిబిరాలు కూడా జరుగుతా ఉంటాయి. అనకాపల్లి వాసులకు బహులార్ధ ప్రయోజనాలు కలుగుతున్నాయి.

రాను రాను క్రీడలకు ఆదరణ తగ్గుతున్న పరిస్థితుల్లో వేసవి సెలవులు రానే వచ్చాయి. ఈ సెలవులలో పిల్లలు సహజంగా క్రీడలపట్ల ఆసక్తి, మక్కువ చూపుతారు. ఇటువంటి తరుణంలో ఇండోర్ స్టేడియం అవసరం ఎంతైనా ఉంది. అలాగే అనకాపల్లి పట్టణం లో క్రీడలకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, లేనిచో క్రీడాకారులు చెడు అలవాట్లకు, చెడు ప్రవర్తనకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి, జాతీయ స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం సర్వసాధారణం. మున్సిపల్ హై స్కూల్ మైదానం నిబంధనల ప్రకారం వేరే కార్యక్రమాలకు అనుమతించకూడదు. అయినప్పటికీ అధికారులను ప్రసన్నం చేసుకుంటే ఏ కార్యక్రమానికైనా గత కొన్ని సంవత్సరాలుగా ఇచ్చేస్తున్నారు.

అనకాపల్లి గత ఘన చరిత్రను పరిశీలిస్తే జీవీఎంసీ మున్సిపల్ హై స్కూల్ టైంలో సూరి మాస్టారు, అలాగే ఎంఆర్సి రెడ్డి, వడియార్ మాస్టారు, దొడ్డ అప్పారావు ఏం ఏ స్కూల్ నరసింహమూర్తి మాస్టారు, కాలేజీ సింహాచలం మాస్టారు, ఒలింపిక్స్ లో పాల్గొన్న మాణిక్యాలరావు, ఏషియన్ గేమ్స్‌కి నేషనల్ గేమ్స్‌కి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు రేణుక, రామలక్ష్మి, బదిరి, అప్పలనాయుడు, ఎంఎంఎస్ అప్పారావు, ఇండియన్ రైల్వే ప్లేయర్ దాడి ఓం శివ, కాండ్రేగుల హరి కిషోర్, ఎల్లపు గోవింద, పీలా రమణారావు, షటిల్ క్రీడాకారులు రవి, భీమరశెట్టి అరుణ్ కుమార్, ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్, హాకీ , ఫుట్ బాల్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారు. రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ సంఘానికి సుదీర్ఘ కాలంపాటు భీమరశెట్టి ఆదినారాయణ వంటి వారు సేవలు అందించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడంలో ఈ జిల్లాలోనే మొట్టమొదటి స్థానం సాధించిన ఘన చరిత్ర సంతరించుకుంది.రాను రాను క్రీడాభివృద్ధికి వసతులు, సౌకర్యాలు పెరుగుతుండగా, అనకాపల్లిలో మాత్రము అందుకు భిన్నంగా ఉందని క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ప్రజా సంఘాలు మదన పడుతున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, స్థానిక ఎంపీ సీఎం రమేష్ తక్షణమే కలుగజేసుకొని ఇండోర్ స్టేడియంను వినియోగంలోకి తేవాలి అలాగే విచ్చలవిడి అవినీతితో ప్రజాధనం దుర్వినియోగం, క్రీడాకారులను, పిల్లలను క్రీడలకు దూరం చేసిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, తక్షణమే వినియోగంలోకి తేవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

---



# విజయవంతంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్

**విజయనగరం టౌన్, మే 24 (మనసులో మాట):** ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా నగరంలో పలు ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తకుప్పలు పరిశుభ్రమవుతున్నాయి. కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది, బృంద కార్మికులు సామూహికంగా చెత్త కుప్పల ప్రక్షాళనకు నడుం బిగించారు. పలు ప్రాంతాల్లో చాలా కాలంగా వ్యర్థ పదార్థాలు గుట్టలుగా ఏర్పడడంతో దుర్గంధ వాతావరణం వెదజల్లేది. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం పిలుపు తో ఎల్లో, రెడ్ స్పాట్లను శుభ్రపరచడంతో పాటు, గుట్టలుగా ఏర్పడ్డ చెత్తాచెదారాలను తొలగించి, ఆయా ప్రాంతాలు పరిశుభ్ర వాతా వరణంగా తీర్చిదిద్దుతున్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ స్ఫూర్తితో ఇదే ఒర వడిని కొనసాగించి ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ బాలస్వామి ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు మరింత చైత న్యవంతులై శుభ్రతా కార్యక్రమా లను అలవర్చుకోవాలని సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం అమలులో భాగంగా నగరంలో ఉన్న అతి కొద్ది బ్లాక్ బస్టర్ స్పాట్లను కూడా ప్రజారోగ్య సిబ్బంది పరిశుభ్రపరిచారు. కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో 25వ డివిజన్‌లో ఉన్న బ్లాక్ స్పాట్‌ను ప్రక్షాళన చేశారు. ఇప్పటికీ ఎల్లో, రెడ్ స్పాట్ల పరిశుభ్రత కార్యక్రమాలు ఊపందుకున్నాయి. సంపూర్ణ బ్లాక్ స్పాట్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్ కోరారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి బండారు దత్తాత్రేయ..

## " ప్రజల నా కథే ఆత్మకథ " పుస్తకావిష్కరణ సభలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు...



విశాఖపట్నం, మనసులోమాట, మే 24: చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి బండారు దత్తాత్రేయ అని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆదివారం మద్దిలపాలెం సమీపంలోని కాకతీయ కన్వెన్షన్ హాల్లో బండారు దత్తాత్రేయ రచించిన " ప్రజల నా కథే ఆత్మకథ " పుస్తకావిష్కరణ సభలో హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ పుస్తకావిష్కరణ విశాఖలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల కథే నా ఆత్మకథ అనే పుస్తకం ప్రజలలో మమేకమై వారి నాడి నుండి దత్తాత్రేయ తీసుకువచ్చింది అన్నారు. సాధారణ మనిషి అసాధారణ శిఖరం చేర గలరని ఈ పుస్తకం చదివితే తెలుస్తుందన్నారు. తండ్రి చిన్న నాడు చనిపోయిన, ఏనాడు దత్తాత్రేయ గమనం ఆగలేదన్నారు. పరిస్థితులు మనిషిని ఆపవని, ఆత్మవిశ్వాసం కోల్పోయినప్పుడే అలా జరుగుతుందని ఆయన జీవితం చదివిన వారికి తెలుస్తుందన్నారు. అధికారాన్ని కాకుండా విలువలను నమ్మిన వ్యక్తి దత్తాత్రేయ అన్నారు. దివిసీమ ఉప్పెనలో అనేక మృత దేహాలు చెట్లపై వేలాడుతున్న, వాటి మధ్య నిలబడి దత్తాత్రేయ సేవలు గణనీయమైనవున్నారు. సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన దత్తాత్రేయ ప్రయాణం, పార్లమెంట్ వరకు చేరిందన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయనలో అహంకారం లేదన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉంటారని, శాశ్వత శత్రుత్వం ఉండదని స్పష్టం చేశారు. పేదవారికి పక్కా ఇల్లు అందించడానికి వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన పథకాన్ని ఆనాటి ప్రధాని వాజ్ పాయ్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ పథకాన్ని అమలు చేసి మధురవాడలో వాంబే గృహాలు నిర్మించడంలో దత్తాత్రేయ కృషి ఉందన్నారు. అలాగే సిరిపురం విఐపి రోడ్డు అభివృద్ధి వెనక ఆయన ఉన్నారని గుర్తు చేశారు. వాజ్పాయ్ మంత్రివర్గంలో రైల్వే శాఖ సహాయ మంత్రిగా దత్తాత్రేయ ఉన్నారని, అరకు పర్యాటకుల కోసం అద్దాలతో ఇప్పుడు వచ్చిన కోచ్ లు దత్తాత్రేయ చేసిన కృషి కారణమన్నారు. ఈ ఎస్ ఐ ఆసుపత్రులు దత్తాత్రేయ హయాంలో వచ్చినవే అన్నారు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలని, అందరికీ ప్రేరణ కలిగిస్తుందని చెప్పారు.

విశిష్ట అతిథి ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఈ పుస్తకావిష్కరణ ఇప్పటికే హైదరాబాదులో జరిగిందని తెలిపారు. ఆనాడు వాజ్పేయి నాయకత్వంలో ఏమి జరిగింది, మోడీ ఆధ్వర్యంలో ఏమి జరిగిందో దేశంలోని మార్పులు తెలియజేస్తున్నాయన్నారు. దివి సీమ ఉప్పెన సమయంలో దత్తాత్రేయ సేవలు మరువలేని అన్నారు. తొలిసారిగా బిజెపి దత్తాత్రేయను సంఘటన మంత్రిగా నియమించిందన్నారు. ఆర్ఎస్ఎస్ లో ప్రచారకగా ఉంటూ బిజెపిని నడిపించారన్నారు. అలాగే సికింద్రాబాద్ నుండి 91లో పార్టీ నుండి పోటీ చేసి ఎంపీగా గెలుపొందారని గుర్తు చేశారు. కార్యకర్తలను పార్టీ నిర్మాణ శైలిలో తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. దత్తాత్రేయ జీవన శైలి గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసినప్పటికీ పూర్తి జీవితాన్ని ప్రచారక్ గా దత్తాత్రేయ కొనసాగారన్నారు. పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి దత్తాత్రేయ అని కొనియాడారు. ఎన్ని పదవులు ఆచరించినప్పటికీ ఆయన సింపుల్ సిటీ పాటిస్తారని కొనియాడారు. మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరి నేత బండారు దత్తాత్రేయ అన్నారు. దత్తాత్రేయ ఆశీస్సులు కోసమే ఈ సభకు రావడం జరిగిందన్నారు. తన తండ్రితో దత్తాత్రేయకు ఉన్న అనుబంధాన్ని అమర్నాథ్ తెలిపారు. రాజకీయం అనేది బడుగు బలహీనవర్గాలు, సామాన్య ప్రజల కోసం అని దత్తాత్రేయ భావించి పని చేశారన్నారు. దత్తాత్రేయ పుస్తకం ప్రస్తుత తరానికి ఒక గైడ్ లా ఉపయోగపడుతుందని చెప్పారు.

### అందరూ కోరుకునే వ్యక్తి దత్తాత్రేయ.. గంటా శ్రీనివాసరావు

మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరివారు, అందరూ కోరుకునే వ్యక్తి దత్తాత్రేయ అన్నారు. ప్రధాని వాజ్పేయి, దత్తాత్రేయతో కలిసి పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన నిరాడంబరంగా ఉండడం దత్తాత్రేయ ప్రత్యేకత అన్నారు. దత్తాత్రేయ ప్రారంభించిన అలాయ్ బలయ్ విజయవంతమై, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాయ్ బలయ్ లాంటి కార్యక్రమం ఉత్తరాంధ్రలో కూడా చేస్తే బాగుంటుందని అమర్నాథ్ సూచించారని, రాజకీయాలకతీతంగా అందరి సహకారంతో అటువంటి కార్యక్రమం చేపడతామని ప్రకటించారు.

### సామాన్యులలో అసమాన్యుడు దత్తాత్రేయ.. లీడర్ రమణమూర్తి

**లీడర్ సంపాదకులు వీవీ రమణమూర్తి మాట్లాడుతూ**

సామాన్యులలో అసమాన్యుడు దత్తాత్రేయ అని అన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీలకతీతంగా నాయకులు హాజరైన వేదిక ఇదే అన్నారు. బ్రహ్మచర్యం తీసుకోవడానికి నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి దత్తాత్రేయ వెళ్లారని గుర్తు చేశారు. అప్పుడు దివిసీమ ఉప్పెన జరిగినప్పుడు దత్తాత్రేయ అక్కడి నుండి వచ్చి చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. మహా మహా నాయకులు దివిసీమ ఉప్పెనలో సేవలందించిన, దత్తాత్రేయ సేవలను మాత్రమే అక్కడి ప్రజలు గుర్తించడం విశేషం అన్నారు. దత్తాత్రేయ లాంటి నాయకులు ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. తన జీవితమంతా దత్తాత్రేయ ప్రజల కోసమే పని చేశారని అన్నారు. బాధితులు తన వద్దకు వస్తే అవసరమైతే ప్రధాని అయిన, ప్రెసిడెంట్ అయినా డైరెక్ట్ గా ఫోన్లో మాట్లాడి దత్తాత్రేయ పరిష్కరించే వారని కొనియాడారు.

### ప్రజలతో మమైకం, ప్రేమ ఆప్యాయత పుస్తకంలో కనిపిస్తుంది..మాజీ గవర్నర్, పుస్తక రచయిత బండారు దత్తాత్రేయ

మాజీ గవర్నర్, పుస్తక రచయిత బండారు దత్తాత్రేయ ఆత్మీయ సందేశం ఇస్తూ ప్రజలతో మమేకమైన ప్రేమ ఆప్యాయత తన పుస్తకంలో కనిపిస్తుందన్నారు. రాజకీయాలు చాలా పవిత్రమైనవి అని, వ్యాపారం కాదన్నారు. అలాగే అది వృత్తి కాదని, ప్రజల సేవ అని నమ్మిన వాడినన్నారు. వాస్తవానికి తాను ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లో ఉన్నానని, ఈనాడు రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదన్నారు. దివిసీమ ఉప్పెన సంఘటన రాజకీయాల ద్వారా ప్రజాసేవ చేయాలనే ప్రేరణ తనకు కలిగించింది అన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణ ఉపయోగపడిందని చెప్పారు. రాజకీయాల్లో ద్వేషం ఈర్ష పగ అనేవి ఉండకూడదని, ప్రజా సేవ చేయాలని ఆలోచన ఉండాలని సూచించారు. రాజకీయాల్లో నైతిక విలువలు రాను రాను పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత నేటి తరానికి అవసరం అని స్పష్టం చేశారు. 2047లో వికసిత్ భారత్ ద్వారా ప్రపంచంలోని అన్ని రంగాల్లో ముందు ఉండాలని ప్రధాని మోడీ భావిస్తున్నారని తెలిపారు. ఇందులో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి ఉండడమే అలయ్ బలయ్ లక్ష్యమని, వచ్చే ఏడాది ప్రారంభించే ఆ కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని తెలిపారు. సభ నిర్వాహకులు చెరువు

రామకోటయ్య మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ ప్రజల మనిషి అన్నారు. దత్తాత్రేయ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు స్థానిక సమస్య ఆయన దృష్టికి వచ్చినప్పుడు, తాను మంత్రిని అన్న విషయం మర్చిపోయి అరగంటలో అధికారులతో మాట్లాడి పరిష్కరించారని తెలిపారు. రోజుకు 14 కిలోమీటర్లు దత్తాత్రేయ నడిచేవారని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని రామకోటయ్య గుర్తు చేశారు. పరిపూర్ణ వ్యక్తి బండారు దత్తాత్రేయ అని కొనియాడారు. ఇంకా ఈ సభలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, కొడతాల రామకృష్ణ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, కొయ్య ప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మళ్లీశ్వరి, బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, విజయ నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కుమార్, మాస్టారు సత్యారావు, పరమేశ్వరరావు, బి ఎం ఎస్ నేత జగదీష్, రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.



## పండగ వాతావరణంలో మహానాడు జరుపుకోవాలని

కోటవురట్ల (మనసులో మాట) మే24:టీడీపీ శ్రేణులు పండగ వాతావరణంలో మహానాడును జరుపుకోవాలని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కోటవురట్ల సినిమా హాల్ రోడ్డు కళ్యాణ మండపం, పాములవాక పట్టాలమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న కళ్యాణ మండపంలో రెండు చోట్ల ఈనెల 27, 28 తేదీల్లో వర్చువల్ విధానంలో జరిగే మహానాడును విజయవంతం చేయాలని కోరారు. కోటవురట్లలో మహానాడు జరిగే కళ్యాణ మండపాన్ని ఆదివారం పరిశీలించారు. పార్టీ శ్రేణులకు మహానాడు నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1840 క్లస్టర్లలో మహా నాడు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో భారీ స్థాయిలో మహా నాడు నిర్వహించాలని ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు పాటించాలని ఇచ్చిన పిలుపు మేరకు హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం కోటవురట్ల మండలానికి చెందిన ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హోం మంత్రి అనిత పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స తీసుకున్న కోటవురట్లకు చెందిన జవ్వాది శ్రీనుకు రూ.30, 000, పందూరుకు చెందిన అద్దేపల్లి రాజబాబుకు రూ.57,529 సీఎం రిలీఫ్ ఫండ్ తన సిఫార్సుపై మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండలం టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు, జానకి శ్రీను పాల్గొన్నారు.



## పిల్లల బంగారు భవిష్యత్తుకు మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే

**అనకాపల్లి టౌన్ మే 24 మనసులో మాట**

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధనతో మీ బంగారు భవిష్యత్ ఆధారపడి ఉందని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రి అన్నారు. మేజర్ పంచాయితీ కొత్తూరు, సత్యనారాయణ పురం, పిసినికాడల పరిధిలోని రామాపురం, కృష్ణాపురం, రామభద్రపురం, వుడా కాలనీ, సుబ్రహ్మణ్యం కాలనీ, టిడ్కో కాలనీలో ఆదివారం ఉపా ధ్యాయులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులందరికీ ఆరోగ్యకరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇస్తున్నామన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకి మేము హామీ ఇచ్చే విధంగా విద్యా బోధన చేస్తున్నామన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెను మత్స కృష్ణశీరాజు, ఉపాధ్యాయులు ఆలీ, శారద, అన సూర్యా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ కేటగిరీలో 15 మండలాలు

**మధ్యాహ్న వేళ బయటకు రావద్దు.. కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి**



**పార్వతీపురం మనసులో మాట, మే 24:** జిల్లాలో తీవ్ర ఎండల పరిస్థితులపై జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర్ రెడ్డి ప్రజలకు అప్రమత్తత సూచనలు జారీ చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ విడుదల చేసిన హీట్ ఇండెక్స్ ఫోర్‌కాస్ట్ అడ్వైజరీ ప్రకారం జిల్లాలోని 15 మండలాలు “డేంజర్ కేటగిరీ”లో ఉన్నాయని తెలిపారు. ఈ మండలాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 54 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ మండలాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు మరియు అనారోగ్య సమస్యలు ఉన్నవారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. రైతులు, కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, తరచూ నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తప్ప ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నేడు చెరువుల పరిరక్షణ ర్యాలీ

**పార్వతీపురం మనసులో మాట, మే 24::** జిల్లాలో మన చెరువులను కాపాడేందుకు, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ నెల 25 సోమవారం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ బంధం వారివీధి నుంచి పట్టణ ప్రధాన రహదారి మీదుగా అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చెరువు దగ్గర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, చెరువుల లో పూడిక తీసి నీటి నిల్వ పెంచడం, చెరువులను సం రక్షిత ప్రాంతాలుగా ప్రకటిం చడం తదితర విషయాలపై అవహగాహన ర్యాలీ నిర్వహించి ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ గారికి ప్రజల తరపున వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. కావున ఈ ర్యాలీలో రైతన్న యువత మహిళలు, సమాజ సేవకులు మన ఊరి చెరువు కోసం ఒక్క రోజు సమయం కేటాయించి భాగస్వాములై విజయ వంతం చేయాలని కోరారు.

**కథనం 2**



# ప్రైవేట్ పాఠశాలల దోపిడి

- విద్యను వ్యాపారంగా మార్చేశారు...
- తల్లిదండ్రుల జేబీలు లూటీ...అధిక ఫీజులు వసూల్...
- ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన...
- పుస్తకాల నుంచి, ఏకరూప దుస్తులు
- బూట్లు అన్ని పాఠశాలల్లోనే...అధికారుల పర్యవేక్షణ కరువు...
- అధికారుల మౌనం పై పలు అనుమానాలు...
- “అందని ద్రాక్షల” పేద విద్యార్థుల 25% ఉచిత విద్య...

**మల్కాపురం: మే 24 (మనసులో మాట) ప్రతి ఏడాది జూన్ నెల వచ్చిందంటే ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు వసూళ్ల సమయం వచ్చింది అని చెప్పాలి, ముఖ్యంగా విశాఖపట్నంలో పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల జేబీలు లూటీ చేస్తున్న మాట వాస్తవం.**

### ఎల్ కేజీ, యూకేజీ, నుంచే దోపిడి

ముఖ్యంగా విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం ములగాడ మండలంలో శ్రీహరిపురం ,మల్కాపురం తదితర ప్రైవేట్ పాఠశాలల్లో, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలంటే భయపడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతాలలో ఎల్కేజీ, యూకేజీ తరగతుల్లో ప్రవేశాలకు 20 వేల నుంచి 25 వేల రూపాయలు వరకు వసూలు చేస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు. పై ఫీజులతో పాటు మరికొన్ని పాఠశాలల్లో ప్రతి నెల 500 రూపాయలు పైగా ఫీజులను వసూలు చేస్తున్న ఇవి నిలువరించవలసిన ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల మౌనం పై, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల జిల్లా విద్యాశాఖ అధికారుల సత్సంబం ధాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### 6,7వ తరగతులకు ప్రవేశాలు లేవు

కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఆరవ తరగతి ఏడవ తరగతి ప్రవేశాలు లేవు అంటూ, అన్ని భర్తీ అయిపోయాయంటూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు చెప్పడం కొసమెరుపు, అసలు పై తరగతులకు అధిక డిమాండ్ ఉన్న ఈ తరగతులకు ఖాళీలు ఉన్న, లేవని యాజమాన్యాలు చెప్పడం, వీటి వెనుక అంతరార్థం ఏమిటో తెలియక పిల్లల తల్లిదండ్రుల లో మరింత ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం ఆరవ తరగతి ఏడవ తరగతికి, సంవత్సరానికి 40 వేల నుంచి 50 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

### ప్రభుత్వ నిబంధనలు బేకాతర్

పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలన్నీ, ప్రభుత్వం నిబంధనలను తుంగలోకి తొక్కి ఎక్కడ పాటించకుండా పాఠశాలల్లోనే పుస్తకాలతో పాటు యూనిఫామ్, పాదరక్షలు అన్ని పాఠశాలలలో లభించే విధంగా షాహ్య ప్రపంచంలో ఉన్న బుక్ స్టాల్స్ యాజమాన్యంతో కుమ్మక్కై విద్యార్థులకు కావలసినవాటిన్ని పాఠశాలలోనే లభించేటట్లు ఏర్పాటు చేసి బుక్ స్టాల్ యాజమాన్యం ఇచ్చే కాసులకు ఆశ పడి, విద్యార్థులు చదువుతో వ్యాపారం చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు. కొన్ని పాఠశాలలు అయితే ఏకంగా నోట్ పుస్తకాలపై తమ పాఠశాల పేర్లను ముద్రించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

### విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు

విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై, ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో మల్కాపురం, శ్రీహరిపురం, తదితర ప్రాంతాల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు తమకిష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ పిల్లల తల్లిదండ్రుల వద్ద నుంచి అధిక మొత్తంలో వివిధ రూపాలలో వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు బెంబేలెత్తిపోతున్నారు . ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టవలసిన జిల్లా విద్యాశాఖ అధికారులు తోపాటు, మండల విద్యాశాఖ అధికారులు, పర్యవేక్షణ లేకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లలకు 25% ఉచిత విద్య ఎక్కడ

ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచితంగా పేద పిల్లలకు విద్యను అందించే విధంగా ప్రభుత్వ నిబంధనలు అమలు కాకపోవడం పేద విద్యార్థులకు అందని ద్రాక్షల పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో చేత విద్యార్థులకు చదువుల సరస్వతి దూరమవుతుంది.





# తెలుగుదేశం పార్టీకి మహానాడే పెద్ద పండుగ

## మహానాడు గోడపత్రిక ఆవిష్కరించిన హోంమంత్రి అనిత

**నక్కపల్లి, మే 24 (మనసులో మాట):** రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు జరుపుకునే అతి పెద్ద పండుగ మహానాడు అని రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆమె ఇంటి వద్ద ఆదివారం మహానాడుకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రధానమంత్రి పిలుపుమేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఆన్లైన్లో మహానాడు ను జరుపుకుంటున్నట్లు చెప్పారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా మహానాడు కార్యక్రమాన్ని ఆన్లైన్లో జరుపుకున్న వైనాన్ని ఆమె గుర్తు చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మిగతా మంత్రుల కాన్వాయ్ లలో 50% వాహనాలు తగ్గించడం జరిగిందన్నారు. ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం వల్ల క్లస్టర్ స్థాయి నాయకత్వం బలపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1840 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమం నిర్వహించడానికి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించినట్లు ఆమె చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా పది క్లస్టర్లలో రోజుకి 6 గంటల పాటు మహానాడు కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండోసారి పొలిట్ బ్యూరో సభ్యురాలుగా నియమించడం అదృష్టమని అలాగే యుగ పురుషుడు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో పని చేయడం పూర్వజన్మ సుకృతమని మంత్రి అనిత భావోద్వేగానికి గురయ్యారు. పాయకరావు పేటలో జరిగిన 11ఏళ్ల దళిత ఆడబిడ్డ ఘటనకు సంబంధించి వైసీపీ నాయకులు రాజకీయం చేయడం తగదన్నారు. ఎవరినిపేక్షించేది లేదని దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర హోంశాఖా మంత్రి అనిత అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేసుకునే పండుగ మహానాడు

### మొల్లి పెంటిరాజు (విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి, డైరెక్టర్ - ఏపీజీ&బీసీ)



**గాజువాక (మనసులోమాట )మే 24:**గాజువాక నియోజకవర్గం, 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షత 75వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పల రాజు వహించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుత ప్రధాన కార్యదర్శి, ( ఏపీజీడిబీసీ - డైరెక్టర్ ) మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మహానాడు పండుగ లాంటిదని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఈ కార్యక్రమం జరుగుతుందని, దీనికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి క్లస్టర్ పరిధిలో పార్టీ నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావుఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పొదుపు చర్యల్లో భాగంగా మహానాడు - 2026 కార్యక్రమం మా 75 వార్డు పరిధిలో నెల్లిముక్కు, జీవీఎంసీ కళ్యాణమండపం నందు ఈనెల 27, 28 తేదీలలో జరుపనున్నాము.ఈ కార్యక్రమం వార్డు కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నామని, ముఖ్యంగా మహానాడు తీర్మానాలలో భాగంగా నియోజకవర్గంలో 75 వార్డు నుండి, పెదగంట్యాడలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటును స్వాగతిస్తున్నామని ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, స్టీల్ ప్లాంట్ను ప్రైవేటుపరం కాకుండా రక్షించి, ఆర్థికంగా సహాయం అందించడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, గత 7 సంవత్సరాలుగా స్టీల్ ప్లాంట్లో ఎటువంటి నియామకాలు జరగలేదు కావున, ఆర్ కార్డు నెంబర్ కలిగిన నిర్వాసితులకు వెంటనే స్పెషల్ రిక్రూమెంట్ ద్వారా నియామకాలు జరపాలని, కాంట్రాక్టు పనులలో స్థానికేతరలను తొలగించి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పెదగంట్యాడ పారిశ్రామి ప్రాంతంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి,పెదగంట్యాడ ప్రాథమిక ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా విస్తరించుటకు, యారాడలో 570 ఎకరాల్లో ఏదైతే ఐటి హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు, గ్రేటర్ పరిధిలో 120 నుంచి 150 వార్డులు పెంచిన చర్యలు తీసుకోవాలని, తీర్మాన ప్రతిపాదనలను తెలియజేశారు.75 వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఈ తీర్మానాలను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావుకి తెలియజేసింది అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతోనికి సహకరించాలని,అలాగే, క్రియాశీలక సభ్యులు, నాయకులు, నియోజకవర్గ, జిల్లా, మండల స్థాయి నాయకులందరూ పాల్గొని, మహానాడు - 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పులి రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, గాజువాక నియోజవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, జిల్లా కార్యదర్శి కనితి సన్యాసమ్మ, కో క్లస్టర్ పిట్ట పావని రెడ్డి, దొమ్మేటి సోమినాయుడు, మొల్లి నరసింహ రాజు, సాలీనా ఈశ్వరరావు, పిన్నింటి భాస్కర్, శివ శంకర్, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, టేకేటి అప్పారావు, యలమంచిలి అప్పలనాయుడు, మొల్లి అప్పారావు, నీలాపు అప్పలరెడ్డి,పిట్టా పావని రెడ్డి,నక్క గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు సంతలో పోలీసుల విస్తృత అవగాహన

## సైబర్ నేరాలు, గంజాయిపై కఠిన హెచ్చరికలు



కొయ్యూరు మే 24 (మనసులో మాట): కొయ్యూరు వారపు సంతలో స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మంప సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి సంతకు వచ్చిన మారుమూల గ్రామాల గిరిజన ప్రజలకు, వ్యాపారులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, రోడ్డు భద్రతా నియమాలు, గంజాయి అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులకు ఫోన్లలో వచ్చే ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని, ఏదైనా అనుమానాస్పద లింకులు వస్తే క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఏ విధమైన వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, బాధితులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని స్పష్టం చేశారు. అనంతరం, మహిళలపై జరుగుతున్న నేరాల నిరోధాన్ని కాంక్షిస్తూ కొయ్యూరు సంత ప్రాంగణం నుండి దొడ్డవరం జంక్షన్ వరకు పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.



# కరువు నివారణ చర్యలపై అధికారుల కార్యాచరణ సమావేశం

**మాకవరపాలెం మే 24(మనసులో మాట):** మాకవరపాలెం మండలంలో కరువు నివారణ చర్యలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2026 జూన్ నెల నుంచి ఏర్పడే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు శాఖల వారీగా అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్ సూచించారు.వ్యవసాయ శాఖ అధికారి డి. అప్పారావు మాట్లాడుతూ, నీటి ఎద్దడిని తట్టుకునే పంట రకాలను రైతులకు సూచించడం, సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం, నేలను తేమగా ఉంచే పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

పశుసంవర్ధక శాఖ అధికారి మణిదీప్ మాట్లాడుతూ, పశువులకు త్రాగునీటి కొరత లేకుండా నీటి తొట్టెలను నింపి ఉంచడం, పశు గ్రాసం కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

గ్రామీణ త్రాగునీటి సరఫరాపై ఏఈ శివకుమార్ మాట్లాడుతూ, బోర్ల అనుమతులు మరియు నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ అహ్మద్ మాట్లాడుతూ, అధిక ఎండల సమయంలో ప్రజలు ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, గ్రామాల్లో వైద్య సిబ్బంది ద్వారా ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కరువును సమర్థంగా ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు తమ కార్యాచరణ ప్రణాళికలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏఎస్వో, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ దిక్కు లేని వారికి ఆశ్రయం కల్పిస్తున్న ఏయుటిడి నిరాశ్రయుల వసతి గృహం



నర్సీపట్నం రూరల్, మే 24, ( మనసులో మాట): ఏ దిక్కు లేని వారికి, మనస్పర్థలతో ఇల్లు వదిలి వచ్చేసిన వారికి నేనున్నానంటూ పెద్ద బొడ్డేపల్లిలోని ఏయుటిడి నిరాశ్రయుల వసతి గృహం ఆశ్రయం కల్పిస్తుంది. ఇంట్లో మనస్పర్థలు కారణంగా ఇల్లు వదిలి వచ్చేసి, ఆకలితో అలమటిస్తూ ఒంటరిగా తిరుగుతున్న పాత లక్ష్మీపురం గ్రామానికి చెందిన జాన బోయిన సత్తిబాబును స్థానికులు గుర్తించి నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించారు. వసతి గృహంలో ఆయనకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం మేనేజర్ శ్రీనివా సరావు మాట్లాడుతూ, వసతి గృహంలో చేరిన సత్తిబాబు గురించి ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నామని, త్వరలోనే అతని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ... ఒరిగిన విద్యుత్ స్తంభం



### వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో తప్పిన పెను ప్రమాదం

నర్సీపట్నం రూరల్, మే 24, ( మనసులో మాట) : నర్సీపట్నం పట్టణం నడిబొడ్డున కృష్ణా బజార్ జామియా మసీదు ఎదురుగా శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో, విద్యుత్ స్తంభం విరిగి ఒరిగిపోయింది. ఈ ఘటనతో స్తంభానికి అనుసంధానమైన విద్యుత్ వైర్లు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో స్థానికులు భయాందోళనలకు గురి అయ్యారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అసలే వేసవి కాలం కావడంతో విద్యుత్ సరఫరా లేక ఆ ప్రాంత నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించచారు.

# పలాస జిల్లాపై మాట తప్పేరెందుకు?

ముష్వల నగేష్ ఘటనపై
నారా లోకేష్ ఇచ్చిన హామీ ఏమయింది?
మద్యం దోపిడీకి అడ్డుకట్టేది?
జవాబు చెప్పే ధైర్యం ఉందా?.. దమ్ముంటే ప్రజల ముందు జవాబు చెప్పండి.. ఎమ్మెల్యేకు ప్రముఖ సామాజికవేత్త న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) సవాల్..

**పలాస మే 24 మనసులో మాట:** ప్రముఖ సామాజిక వేత్త, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు, పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) పలాసలో మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే గౌతు శిరీషను ఉద్దేశించి పలు కీలక ప్రశ్నలు సంధించారు. "పలాస ఎమ్మెల్యేకు సూటి ప్రశ్నలు" అంటూ ఆయన చేసిన ప్రకటన ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది అని అన్నారు.

"పలాస జిల్లాపై మాట తప్పేరెందుకు? ముష్వల నగేష్ ఘటనపై నారా లోకేష్ ఇచ్చిన హామీ ఏమయింది? మద్యం దోపిడీకి అడ్డుకట్టేది? ఈ ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యం ఉందా? దమ్ముంటే ప్రజల ముందుకు వచ్చి జవాబు చెప్పండి" అంటూ శ్రీధర్ బాబా సవాల్ విసిరారు.

### పలాస జిల్లా ఏర్పాటుపై వెనకడుగు ఎందుకు?:

"ఎన్నికలకు ముందు, తర్వాత కూడా పలాసను జిల్లా చేస్తామని మీరు బహిరంగ సభల్లో, పత్రికా సమావేశాల్లో పదేపదే ప్రకటించారు. పలాస జిల్లా ఏర్పాటు ఖాయమని ప్రజలకు హామీ ఇచ్చారు. మరి ప్రభుత్వం చివరి నిమిషంలో నిర్ణయం మార్చుకున్న తర్వాత పలాస జిల్లా కోసం మీరు అసెంబ్లీలో ఎందుకు గళం విప్పలేదు? శాసనసభ వేదికగా పలాస గొంతును ఎందుకు వినిపించలేదు? లక్షలాది మంది పలాస ప్రజల ఆకాంక్షను ఎందుకు పట్టించుకోలేదు? పలాస జిల్లా కావాలని కోరుకుంటున్న ప్రతి ఒక్కరికీ మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది" అని శ్రీధర్ బాబా ప్రశ్నించారు.



**"నేను సూటిగా అడుగుతున్న ఈ ప్రజా సమస్యలపై ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యం మీకు ఉందా? దమ్ముంటే ప్రజల ముందుకు వచ్చి జవాబు చెప్పండి" అంటూ శ్రీధర్ బాబా మీడియా ముందు వెల్లడించారు.**

### ముష్వల నగేష్ కుటుంబానికి న్యాయం ఏది?:

"మత్స్యకార బిడ్డ, ఇంజనీరింగ్ విద్యార్థి ముష్వల నగేష్ అనుమానాస్పద మృతి రాష్ట్ర వ్యాప్తం గా సంచలనం సృష్టించింది. యువగళం పాద యాత్రలో నారా లోకేష్ గారు నేరుగా నగేష్ కుటుంబాన్ని పరామర్శించి 'టీడీపీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో న్యాయం చేస్తాం' అంటూ బహిరంగంగా హామీ ఇచ్చారు. 100 రోజులు కాదు, ఏడాది దాటి పోయింది. ఇప్పటికీ ఆ కుటుంబానికి న్యాయం జరగలేదు. దోషులు బయటే తిరుగుతున్నారు. ఇచ్చిన మాట ఏమైంది? నగేష్ తల్లిదండ్రుల కన్నీళ్లకు సమాధానం ఏది?" అని ఆయన నిలదీశారు.

### మద్యం సిండికేట్ దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు?:

"పలాస నియోజకవర్గంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ప్రతి బాటిల్‌పై ₹20 అదనంగా వసూలు చేస్తున్నారు. ఇక గ్రామాల్లో యథేచ్ఛగా నడుస్తున్న బెల్ట్ షాపుల్లో అయితే ₹50 వరకు ఎంఆర్‌పీకి మించి దోచుకుంటు న్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని శ్రమజీవులు, మత్స్యకారులు, కూలీల రక్తాన్ని ఈ మద్యం సిండికేట్ జలగలా పీలుస్తోంది. ఈ అక్రమ దందా మీ దృష్టికి రాలేదా? వస్తే ఎందుకు చర్య లు తీసుకోవడం లేదు? ఈ దోపిడీ వెనుక ఉన్న పెద్దలు ఎవరు? మద్యం సిండికేట్‌లో భాగస్వా మ్యం లేకపోతే మౌనం దాల్చడంలో ఆంతర్యం ఏమిటి? ఈ దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు వేస్తారు?" అని శ్రీధర్ బాబా సూటిగా అడిగారు.

## ఎం.వి.ఆర్ ట్రస్ట్ ద్వారా దైవదర్శనాలు

### ముత్యాల వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయం బిజెపి నాయకులు



అనకాపల్లిరూరల్, మే 24 (మనసులోమాట): ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామిక వేత్త, బిజెపి నాయకులు (ఎం వి ఆర్) తన ట్రస్టు ద్వారా పేద ప్రజలకు భారీ ఎత్తున తీర్థ యాత్రలు ద్వారా దైవదర్శనాలు భాగ్యం కల్పించడం ప్రశంసనీయమని దిబ్బపాలెం గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు కొనియాడారు. అనకాపల్లి మండలం,దిబ్బపాలెం గ్రామంలో ముత్యాల వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత తీర్థ యాత్ర సేవ కార్యక్రమంలో భాగంగా దిబ్బపాలెం ప్రజలు, భక్తులను ఉత్తరాంధ్రలో పేరొందిన అన్నవరం,సింహాచలం, రుషికొండ వెంకటేశ్వరస్వామి వారి దైవ క్షేత్రాలకు బస్సులలో తీసుకువెళ్లారు. తన సొంత నిధులతో ప్రజలు అందరికి పుణ్య క్షేత్రాలు దర్శనం కల్పించాలి అని సంకల్పంతో ఎంవిఆర్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయని, ఇలా గత కొన్ని సంవత్సరాలుగా నిరాఘటంగా సేవలు అందించడం ఆయనకే సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకులు కాండ్రేగుల సూర్యారావు, కాండ్రేగుల నాగేశ్వరరావు,మల్ల వెంకట్రావు, నూకరత్నం పేర్కొన్నారు. ఆదివారం దిబ్బపాలెం గ్రామం ప్రజలు తీర్థయాత్ర సేవకి బయల్దేరారు. స్థానిక భక్తులు కోరిక మేరకు వెంటనే తీర్థయాత్ర కోసం ఉచిత బస్సు ను ఏర్పాటు చేయడం పట్ల ముత్యాల వెంకటేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అనకాపల్లి, ఎలమంచిలి నియోజకవర్గాల ఇన్చార్జి గైపూరి రాజు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు సత్తి మణికంఠ, గణేష్, సభ్యులు పాల్గున్నారు.



## నర్సీపట్నంలో జనసేన ఆధ్వర్యంలో జనవాణి

### కార్యక్రమంలో 8 వినతుల స్వీకరణ

నర్సీపట్నం రూరల్, మే 24, ( మనసులో మాట) :నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు వినతులు స్వీకరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అధికంగా విద్యుత్, శానిటేషన్, పింఛన్ తదితర సమస్యలపై 8 వినతులు వచ్చాయని తెలిపారు. వచ్చిన సమస్యలన్నిటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చిన ప్రతీ వినతికి న్యాయం చేస్తానని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, 9వ వార్డు జనసేన ఇన్చార్జ్ జాజుల రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లిలో మిత్రమా కుశలమా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ...

**అనకాపల్లి రూరల్, మే 24 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం రాజా థియేటర్ ఎదురుగా ఉన్న జీవీఎంసీ హై స్కూల్ వద్దమిత్రమా కుశలమా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం పెద హైస్కూల్‌లో చదువుకున్న 1985-1986 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించారు. మిత్రమా కుశలమా అధ్యక్షులు డొంక సాయినాథ్, సెక్రెటరీ డి గణేష్, ట్రెజరర్ డికోటేశ్వరరావు, బోని శ్రీనివాస రావు తదితరులు మాట్లాడుతూ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పెద హైస్కూలులో పదో తరగతి వరకు విద్యను అభ్యసించడం గర్వంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు అందరము కలిసి సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలోఉమామహేశ్వరరావు, మహాదేవశాస్త్రి, వంకాయల కామేశ్వరరావు, వైశ్రీనివాసరావు, పి లక్ష్మీనారాయణ, వజ్రపు త్రినాథ్ తదితరులు మిత్రమా కుశలమా సభ్యులుపాల్గొన్నారు.



## శ్రీ మోదకొండమ్మ వారి పాదాలకు జలాభిషేకం

వి మాడుగుల మే 24 ( మనసులో మాట): మండల కేంద్రమైన మాడుగుల రాజుల కోట శతకం పట్టు వద్ద ఉన్న శ్రీ మోదకొండమ్మ వారి పాదాలకు ఆదివారం భక్తులు జలాభిషేకం నిర్వహించారు. మండుతున్న ఎండలు శాంతించాలని, ప్రజలంతా ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామంలో ఉన్న మహిళలు బిందువులతో నీటిని తీసుకువచ్చి అమ్మవారి పాదాలకు పసుపు నీళ్లతోనో మంచినీళ్లతోనూ జలాభిషేకం నిర్వహించారు శ్రీ మోదకొండమ్మ వారి జాతర జూన్ నెల రెండున నిర్వహించనున్నారు అంతవరకు గ్రామంలో ఉన్న అమ్మవారి పాదాలకు భక్తులు ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు.



# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి: మంత్రి అచ్చెన్నాయుడు

**నిమ్మాడ/ టెక్కలి, మే 24 (మనసులో మాట) :** వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించారు. టెక్కలి తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా వినతులు స్వీకరించారు. కొందరు ప్రజలు తాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ, తదితర శాఖల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

### భూ సమస్యల పరిష్కారానికి భరోసా

ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతుల్లో అత్యధికంగా భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పేదల భూములు ఇతరుల పేర్లకు మార్పిడి అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ అధికారులతో మాట్లాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత

అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పాలన అందిస్తామని పునరుద్ఘాటించారు. "సమస్య ఏదైనా సరే, నేరుగా నా దృష్టికి తీసుకురండి" అని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం అగ్రహారం లో మంచి నీటికి ఇక్కట్లు

**ఎస్. రాయవరం, మే 24,(మనసులో మాట):** ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారంలోని వివేకానంద కాలనీ, కొత్తూరు (ధర్మవరం)గ్రామంలోకి రక్షిత మంచినీరు సరిపడా అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షిత మంచినీరు అందించే విధంగా రక్షిత మంచినీరు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని ధర్మవరం అగ్రహారం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ధర్మవరం అగ్రహారం గ్రామంలో ప్రస్తుతం రక్షిత మంచినీరు సరఫరా చేస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకు 2000 సంవత్సరంలో ప్రారంభించారని,ఆ ట్యాంకు అప్పటి జనాభా కు తగ్గట్టుగా రోజు కు 90 వేల లీటర్లు నీరు సరఫరా చేసే అంచనా తో నిర్మించారన్నారు.ట్యాంకు నిర్మించి 26 సంవత్సరాలు అవుతుందని,అప్పటికి ఇప్పటికీ జనాభా పెరిగినప్పటికి అవసరాలకుసరిపడాత్రాగునీరుసరఫరాచేయలేదనితెలిపారు.ఆదివారం వివేకానంద కాలనీ లో ఇంటింటికి వెళ్లి మంచి నీటి కుళాయిలు పరిశీలించడం జరిగింది, నీరు రాక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు ఎం అప్పలరాజు తెలిపారు.ప్రజలు త్రాగునీరు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ని అధికారులు వెంటనే పరిగణనలోకి తీసుకుని శాశ్వతంగా పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,జీ.అప్పలరాజు,బి.విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రైతు బజార్లో ఉచిత వైద్య శిబిరం

**విజయనగరం టౌన్, మే 24 (మనసులో మాట) :** వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు విజయనగరం ఆర్ అండ్ బి రైతు బజార్లో రైతులకు, వినియోగదారులకు ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం మహిళా విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ గాడి ప్రసాద్ నేతృత్వంలో డాక్టర్ స్నేహలత, డాక్టర్ తనుశ్రీలు వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం మహిళా విభాగం అధ్యక్షురాలు గిరిజా ప్రసన్న , కోశాధికారి దివ్యలు మాట్లాడుతూ వేసవి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం చెప్పిన నిబంధనలు ప్రజలందరూ పాటించాలని , విజయనగరం జిల్లా కలెక్టర్ సూచన చేసిన విధంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని పేర్కొన్నారు.కేవలం తెలుపు లేదా లేత రంగుల పలుచటి కాటన్ దుస్తులనే ధరించాలని. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా తలకు రుమాలు లేకుండా ప్రయాణించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి లీలావతి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ముళ్ళపూడి సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు.

# పెదబయలులో శ్రీ శ్రీ శ్రీ మోదమ్మ జాతర

### మూడు రోజులపాటు నిర్వహణ





**పెదబయలు మే 24 మనసులో మాట:** గిరిజనుల ఇలవేల్పు అయిన పెదబయలు శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం అయ్యాయి ఈ నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ జాతర ఉత్సవాలను ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిమంకరి బొంజుబాబు ఆధ్వ ర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనం తరం.. అమ్మవారి ఉత్సవ విగ్రహం, అమ్మవారి పాదాలు, ఘటాలను డప్పు వాయిద్యాలు, బాణా సంచా కాలుస్తూ ఊరేగింపుగా శతకం పట్టు వద్దకు తీసుకు వచ్చారు. ఉదయం 9 గంటలకు ప్రారంభశీ అయింది.ఈ ఊరేగిం పు. అనంతరం అమ్మవారిని శతకంపట్టు వద్ద కొలు వు దిశారు . మూ డు రోజుల పాటు ఇక్కడ ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని ఘటాలను గ్రామ పురవీధుల్లో ఊరే గిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. చివరి రోజైన మంగ ళవారం ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు తీర్చు కుంటారు. అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటల నుంచి అమ్మ వారిని తిరిగి ప్రధాన ఆలయానికి శ్రీ మోదకొండమ్మ తల్లితీసుకురా వడానికి భారీ ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారిని ఆలయంలో యథాస్థానానికి చేర్చే సమయంలో కాల్చే భారీ మందు గుండు సామగ్రి (బాజసంబా) జాతరలోనే ప్రత్యేక ఆకర్షణగా నిల వస్తుంది. ఈ మూడు రోజుల ఉత్సవాలను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులుకోరారు.

**తాగునీరు, పారిశుధ్య పనులు:** మూడు రోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాల కోసం పెదబయలు గ్రామాన్ని ఐదు సెక్టార్లుగా విభజించినట్లు ఎంపీడీవో ఏడీ శ్యాంసుందర్ తెలిపారు.

## డివిజన్ల పునర్విభజన శాస్త్రీయ పద్దతిలో జరగలేదు : వైసీపీ



**విజయనగరం టౌన్, మే 24 (మనసులో మాట) :** విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లో డివిజన్ల పునర్విభ జన శాస్త్రీయ పద్దతిలో జరగలేదని వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర్ కమిటీ ఆధ్వర్యంలో నగర కమిటీ అధ్యక్షులు, విజ యనగరం నగరపాలక సంస్థ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, సీనియర్ కార్పొరేటర్ SVV ఎస్.వి.వి. రాజేష్ డివిజన్లో విభజన శాస్త్రీయ పద్ధతిలో జరగలేదని అభ్యంతరం తెలియజేస్తూ, నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శాస్త్రీయ పద్ధతిలో విభజన జరిగేటట్లు చూడాలని కోరారు.



## ఈదురు గాలులతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**నక్కపల్లి, మే 24 (మనసులో మాట):** పాయకరావుపేట నియోజకవర్గంలో ఈదురుగాలులతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంతోపాటు చెట్లు కూలి మరణించిన మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలంలోని రేబాక, రమణయ్యపేట, ముకుందరాజుపేట, చీడిక, కొత్తూరు, జి. జగన్నాధపురం, డొంకాడ, గుల్లిపాడు, చిన్నదొడ్డిగల్లు తదితర గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈదురుగాలతో అరటి, జీడి, మామిడి, బొప్పాయి కొబ్బరి పంటలకు సంభవించిన నష్టంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు పరిహారం చెల్లించాలన్నారు. అదేవిధంగా ఈదురుగాలుల సంభవించిన గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేల మట్టం కావడం వలన విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని వీసం రామకృష్ణ కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నిక



**మునగపాక మే 24, మనసులో మాట:** అనకాపల్లి జిల్లా,మునగపాక లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా 9 వ మహాసభలు జయప్రదం ముగిసాయి. ఈ సందర్భంగా ఇరవై ఎనిమిది మంది తో నూతన జిల్లా కమిటీ, ఎనిమిది మంది తో నూతన ఆఫీసు బేరర్స్ ను , సంఘం జిల్లా అధ్యక్షులుగా కర్రి అప్పారావు ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.అప్పలరాజును, కోశాధికారిగా గండి నాయన బాబును మహాసభలు ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలులో పలు తీర్మానాలు ఏకీగ్రీవంగా ఆమోదించడం జరిగింది. వెంటనే జిల్లాలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని, రైతుల వ్యవసాయ మోటార్లు కు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని, పోలవరం ఎడమ కాలువ, సుజల స్రవంతి ప్రోజెక్ట్ లు వెంటనే నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని తీర్మానాలు ద్వారా కోరారు. భవిష్యత్తులో జిల్లాలో రైతాంగం సమస్యలు పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన కమిటీ పని చేస్తుందని తెలిపారు.

## ఆర్.భీమవరంలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు నేడు శంకుస్థాపన

### సీఎం చంద్రబాబు వర్చువల్గా శంఖుస్థాపన

బుచ్చియ్యపేట, మే 24 (మనసు లో మాట): మండలంలోని ఆర్.భీమవరంలో ఏపీఐ ఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఎంఎ స్ఎంఈ పార్కును సోమవారం సీఎం చంద్ర బాబు వర్చువల్గా శంఖుస్థాపన చేయనున్నారని ఏపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. ఆదివారం ఆయన ఎంఎస్ఎంఈ పార్కులో జరుగుతునున్న అభివృద్ధి పనులను లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు ఎంపిక చేసా రన్నారు. సంబంధిత స్థలంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయ న్నారు. ఈ శంఖుస్థాపన కార్యక్ర మంలో ఎమ్మెల్యే రాజు, ఇతర ప్రతినిధులు, అధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని స్థానిక ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్



ఎంఈ పార్కులను శరవేగంగా అభివృద్ధి చేస్తోం దని, ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చోడవరం నియోజకవర్గానికి సంబంధించి ఆర్. భీమవరంలో ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చెస్తున్న చోడవరం శాసన సభ్యులకు అభినందనలని, ఇలాంటి చిన్నతరహా పరిశ్రమలు ద్వారా నిరువుద్యోగులకు, వలస కూలీలకు, కార్మికలకు ప్రయోజనం కలగుతుందన్నారు.

## దివ్యాంగుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం





పలాస మే 24 మనసులో మాట. దివ్యాం గులు ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని విభిన్న ప్రతిభావంతుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్ అన్నారు. మందస మండల కేంద్రంలో దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకల మోహన్ రావు లు మాట్లాడుతూ దివ్యాంగులకు యు డి ఐ డి సర్టిఫికెట్ల జారీ సమయంలో కలుగుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులను ఆదుకోవాలని కోరారు. వివాహంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క దివ్యాంగులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని అన్నారు. దివ్యాంగుల సర్టిఫికెట్లు రీవెరిఫికేషన్ వల్ల సదరం సర్టిఫికెట్లు దివ్యాంగులకు అందడం లేదని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పై వారి నుంచి వినతని సేకరించారు. దివ్యాంగుల నూతన కార్యవర్గం: గౌరవ అధ్యక్షులు ముంజేటి దేవదాసు అధ్యక్షుడు అందాల అవేష్ ఉపాధ్యక్షుడు జుత్తు హైమావతి ప్రధాన కార్యదర్శి శిష్టు ఝాన్సీ కార్యవర్గ సభ్యులు పి పాపారావు మామిడి జానకరావు సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కొందరు దృష్టి పాత్ర బ్రాహ్మణ కుల సంఘ అధ్యక్షుడు సింహాచల మహంతి బిజెపి టౌన్ అధ్యక్షుడు హడ్డి గౌడ్ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు

# పశువుల అక్రమ రవాణాకు బ్రేక్

## పది ఆవు దూడల రక్షణ • ఒకరి అరెస్ట్



**నెల్లిమర్ల, మే 24, మనసులో మాట న్యూస్;** భోగాపురం మండలంలోని రాజాపులోవ జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీ పశువుల అక్రమ రవాణా బయటపడింది. విజయనగరం నుంచి విశాఖపట్నం వైపు వెళున్న ఒక వ్యాన్‌ను అనుమానాస్పదంగా గమనించిన ఎస్ఐ పాపారావు మరియు ఆయన సిబ్బంది, వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.

**కిరాతకంగా తరలింపు:**

తనిఖీల్లో భాగంగా వ్యాన్‌లో పది ఆవు దూడలను అత్యంత దారుణంగా, కదలడానికి వీలు లేకుండా తాళ్లతో బిగుతుగా కట్టి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువుల పట్ల క్రూరంగా వ్యవహరిస్తూ, అక్రమంగా తరలిస్తున్న ఈ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి వ్యాన్ డ్రైవర్ శంకరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**నిరంతర నిఘా...**

ఈ ఘటనపై భోగాపురం సీఐ కూన దుర్గా ప్రసాద్ స్పందిస్తూ.. మండలంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రాజాపులోవ జంక్షన్ మరియు నాతవలస ప్రాంతాల్లో నిరంతరం వెహికల్ చెకింగ్ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి 24/7 రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలతో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తామని సీఐ పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియను ఎస్ఐలు పాపారావు మరియు సూర్యకుమారి పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.

# వార్డుల విభజనలో గందరగోళ పరిస్థితిని నివారించండి

## అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సీపి అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు డిమాండ్



**అనకాపల్లి ప్రతినిధి, మే 24 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లోని వార్డుల విభజనలో ఉన్న గందరగోళ పరిస్థితిని తొలగించే చర్యలు చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కమిషనర్ లక్ష్మీ తులసికి పలువురు వైఎస్ఆర్సీపి నేతలు వినతిపత్రం అందజేశారు. ముందుగా రింగ్ రోడ్డు లోని పార్టీ కార్యాలయం నుంచి వైకాపా కార్యకర్తలతో జీవీఎంసీ కార్యాలయానికి తరలి వెళ్లారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడారు పట్టణంలో పారదర్శకత లేకుండా ఐదు వార్డులను ఆరు వార్డులకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఏ ప్రాతిపదికన ఎటువంటి ప్రజాభిప్రాయం లేకుండా వార్డుల సంఖ్యను పెంచడం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విమర్శలు లేకుండా వార్డులను రౌండ్ ద క్లాక్ సిస్టం లో ఐదు వార్డులుగా విభజించడం జరిగిందన్నారు. ఇక్కడ ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి వారం రోజుల్లో వార్డులు విభజన ప్రక్రియ పూర్తి అయినట్లు ప్రకటించటం సమంజసం కాదన్నారు. ఇందులో ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనుక కుట్ర ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజల అభిప్రాయాన్ని సేకరించి వార్డుల విభజనను పారదర్శకంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొడ్డేడ శివ, జాజుల రమేష్, కేం నాయుడు, అల్లు త్రినాథ్, కోరుకొండ రాఘవ, కొణతాల మురళీకృష్ణ, బుద్ధ భాస్కరరావు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనగణన ఇండ్ల జాబితా సర్వే ఎంతో కీలకం

### ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి

గంట్యాడ, మే 24 ( మనసులో మాట) : జనగణన ఇండ్ల జాబితా సర్వే ఎంతో కీలకమని, అందువల్ల ఎన్యూమరేటర్లు అత్యంత పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదివారం గంట్యాడ మండలంలోని వసాది, బోనంగి గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి సూచించారు. ఈ సందర్భంగా జనగణన ఇండ్ల జాబితా సర్వే ప్రగతి పై జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి సమీక్ష చేశారు. ఇప్పటివరకు సర్వే ఎంత మేరకు జరిగిందన్న విషయమై అడిగి తెలుసుకున్నారు. మే నెలాఖరులోగా జనగణన ఇండ్ల జాబితా సర్వే ను పూర్తి చేయాలని ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి ఆదేశించారు. కార్యక్రమంలో జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం: కొయ్యూరు పోలీసులు



కొయ్యూరు మే 24 (మనసులో మాట): కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు స్థానిక సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... డౌనూరు చెక్‌పోస్ట్ దాటిన తర్వాత, ఎర్రకొండమ్మ తల్లి గుడి సమీపంలో ఈ మృతదేహం కనుగొనబడింది. ప్రాథమిక సమాచారం, పరిస్థితులను బట్టి చూస్తే, సదరు వ్యక్తి వడదెబ్బ కారణంగా మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది. సగం పండిన జుట్టు, మాసిన, సగం పండిన గెడ్డం కలిగి ఉన్నాడు. సదరు వ్యక్తి బ్లూ కలర్ ఫుల్ హ్యాండ్స్ షర్ట్, లైట్ గ్రీన్, తెలుపు, నలుపు రంగు గడుల లుంగీ ధరించి ఉన్నాడని, మృతదేహం వద్ద ఒక నల్ల రంగు కంబలి లభించిందని అధికారులు వివరించారు. పై వివరాలు, ఆనవాళ్లు గల వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే, ఇతనికి సంబంధించిన బంధువుల సమాచారం తెలిస్తే వెంటనే కొయ్యూరు ఎస్.ఐ (9440904 241) లేదా సి.ఐ (9440904218) నంబర్లకు సంప్రదించాలని కోరడమైనది. ఈ సమాచారాన్ని ప్రజలందరూ గమనించి, వివిధ వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా మాధ్యమాలలో షేర్ చేయడం ద్వారా మృతుని కుటుంబ సభ్యులను గుర్తించడానికి సహకరించాల్సిందిగా సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ విజ్ఞప్తి చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి

## సిఐటియు డిమాండ్

**నెల్లిమర్ల, మే 24, మనసులో మాట;** పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లిమర్ల మొయిద జంక్షన్ వద్ద ఆటో కార్మికులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. రామారావు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డివిరుస్తోందన్నారు. కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల వల్ల సామాన్యుల బతుకు రోజు రోజుకీ భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలోకి వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులు, ద్విచక్ర వాహనదారులు, చిన్న వ్యాపారులు, రైతులు ఈ పెంపుతో మోయలేనంత భారాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ధరల పెంపుపై టిడిపి, జనసేన పార్టీలు మౌనం వహించడం దారుణమని, ప్రజల తరపున ప్రశ్నించాల్సిన బాధ్యతను విస్మరించాయని ఆయన విమర్శించారు. కేంద్రం వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ మూర్తి, నరసింహ రావు, అప్పారావు పాల్గొన్నారు.



## అల్లుకుంది.. అన్నగారిలా..!



తిరుపతి నుంచి చెర్లోపల్లికి వెళ్లే మార్గంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల వెనుక ఉన్న గేటు సమీపంలో రహదారి పక్కన 30 అడుగులకు పైగా ఎత్తు ఉన్న మోడుకు తిప్పతీగ అల్లుకుపోయింది. ఒక కోణంలో చూస్తే అది ఎన్టీఆర్ విగ్రహంలానే కనిపిస్తోంది. దీంతో అటుగా వెళ్లే వారు దీన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు.

-తిరుపతి, మనసులో మాట

# మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

### ఎస్ఐ సన్యాసినాయుడు



**నెల్లిమర్ల, మే 24, మనసులో మాట;** మహిళల భద్రత, సామాజిక భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డెంకాడ ఎస్ఐ సన్యాసినాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చొల్లంగిపేట గ్రామంలో మహిళల భద్రత మరియు నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు పోలీస్ శాఖ అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.

**అత్యవసర సేవల వినియోగం:**

ఆపద సమయంలో మహిళలు ఎటువంటి సంకోచం లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా డయల్ 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయడం ద్వారా లేదా మహిళా హెల్ప్‌లైన్ 181 కి సమాచారం అందించడం ద్వారా తక్షణమే పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన 'శక్తి' యాప్‌ను ప్రతి మహిళ తమ స్మార్ట్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పలు కీలక అంశాలను గ్రామస్తులకు వివరించారు. మాదకద్రవ్యాల నివారణలో భాగంగా 'సంకల్పం 2.0' అవగాహనలో భాగంగా గంజాయి రవాణా, దాని దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయికి దూరంగా ఉండాలని యువతకు సూచించారు.

ఆన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.

**బెట్టింగ్ కార్యకలాపాలు:**

ముఖ్యంగా చిన్నపిల్లలు, విద్యార్థులు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, వాహనదారులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఆయన అవగాహన కల్పించారు.సమాజంలో మహిళలు గౌరవంగా, భయరహితంగా జీవించేలా చూడటమే పోలీసుల లక్ష్యమని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సన్యాసినాయుడు కోరారు.





# పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

## విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం/ చీపురుపల్లి, మే 24, (మనసులో మాట) : జిల్లాలో ఇటీవల వీచిన భారీ ఈదురు గాలులు వల్ల అరటి, బొప్పాయి వంటి పంటలు బాగా దెబ్బతిన్నాయని దాని వల్ల అనేక మంది రైతులకు పంట నష్టం వాటిల్లిందని విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావుతో కలిసి చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని పీకే పాలవలస, కలిసెట్టిబడి, మెట్టబడి ప్రాంతాల్లో బొత్స పర్యటించారు.**

ఇటీవల సంభవించిన భారీ ఈదురు గాలుల వల్ల ఈ ప్రాంతాల్లో వంద ఎకరాలకు పైగా అరటిపంట పూర్తిగా నేలమట్టమైందన్న సమాచారం మేరకు ఈ ఇరువురు నేతలు క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. బాధిత రైతులను కలిసి పంట నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అధికారులు కేవలం యాభై ఎకరాల నష్టానికే అంచనాలు వేయడం రైతుల పట్ల వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కన్నీటి కడగండ్లను కూడా ఈ కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల భీమా విషయంలో ఈ ప్రభుత్వం పూర్తిగా బాధ్యతారాహిత్యంగా తప్పించుకుంటోందని ఆరోపించారు. పంటల బీమాకు కేవలం రైతులతోనే ప్రీమియం కట్టించడం సరికాదని అన్నారు. ప్రభుత్వం కూడా ఇన్సూరెన్స్ భారం భరిస్తే అకాల వర్షాలు, ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు అండగా నిలవగలుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతిన్నప్పుడు ప్రభుత్వమే నేరుగా నష్టపరిహారం చెల్లించిందని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వంతో పోరాడి రైతులకు నష్టపరిహారం అందే వరకు అండగా ఉంటానని చిన్న శ్రీను హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం రైతులను పరామర్శించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవుపోలవరం తీరంలో పర్యాటకుల సందండి



ఎస్. రాయవరం, మే 24,(మనసులో మాట): వేసవికాలం ఆదివారం కావటంతో మండలంలోని రేవుపోలవరం సముద్రతీరం పర్యాటకులు సందండితో హోరెత్తింది. భగభగమండుతున్న ఎండతీవ్రత తోస్వేద తీరేందుకువివిధ ప్రాంతాలునుండి సముద్రతీరానికి వేలాదిమంది పర్యాటకులు తరలివచ్చారు. తీరంలో ప్రకృతి అందాలను ఆశ్వాదిస్తూ సముద్రతీరంలో జలాకాలాడుతూ సరదాగా గడపటంతో పాటు వేసవితాపంనుండి ర్యాటకులు స్వేద తీరారు.తీరంలో పెంటకోట మెరైన్ పోలీసుల గస్తీ నిర్వహించారు.

---

# జీవో నంబర్ 30 రద్దు చేయాలి

## భోగాపురంలో రైతుల ఆందోళన.. నిరసన ● దీక్షకు 110వ రోజు



### ప్రభుత్వానికి హెచ్చరిక

నిరసనకారులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి, వివాదాస్పద జీవోను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఒకవేళ ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకుండా, భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తే.. రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తాము ఆందోళన బాట పట్టక తప్పదని ప్రభుత్వం గుర్తించాలని వారు స్పష్టం చేశారు.సుదీర్ఘ కాలంగా దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడం పట్ల రైతులు తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేవరకు పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదని వారు భీష్మించుకు కూర్చున్నారు.

**నెల్లిమర్ల,మే 24,మనసులో మాట :** తమ భూములను ప్రైవేటు కంపెనీల పరం చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 30ని వెంటనే రద్దు చేయాలని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. భోగాపురం జాతీయ రహదారిని ఆనుకొని రైతులు చేపట్టిన నిరసన దీక్షా శిబిరం ఆదివారంతో 110వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు భారీగా తరలివచ్చి ప్రభుత్వం తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

### మా భూమి.. మా ప్రాణం

తమ కష్టార్జితమైన పంట భూములను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, తామంతా రోడ్డున పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వాలు రైతు సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకుంటున్నాయి, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మా పచ్చని పంటలను, భూములను లాక్కోవడం ద్వారా మా ఉనికిని దెబ్బతీస్తున్నారు" అని వారు మండిపడ్డారు.

---

పాపికొండలు విహారయాత్ర..

# పర్యాటక బోటుకు తప్పిన పెను ప్రమాదం

## 38 మంది పర్యాటకులను మరో బోటులో పంపిన అధికారులు



**దేవీపట్నం, మే 24,మనసులో మాట :** పోలవరం జిల్లాలో పాపికొండలు విహారయాత్రకు ఆదివారం ఉదయం బయలుదేరనున్న ఏపీటీడీసీ బోటులో నీరు చేరడాన్ని గుర్తించిన సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. పోలవరం జిల్లా దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద పర్యాటక అభివృద్ధి సంస్థకు చెందిన బోటుకు ముందు భాగంలో స్వల్ప పగులు చోటుచేసుకుని నీరు లోపలికి చేరింది. 40 మంది సామర్థ్యమున్న ఈ బోటు నిత్యం పర్యాటకులతో తిరుగుతుంటుంది.పాపికొండలు విహార యాత్రకు ఏపీటీడీసీ బోటులో వెళ్లేందుకు 38 మంది ఆన్‌లైన్‌లో టికెట్లు బుకింగ్ చేసుకున్నారు. వారంతా ఆదివారం ఉదయం గండిపోశమ్మ ఆలయం వద్ద బోటు పాయింట్‌కు చేరుకున్నారు. ఉదయం బయలుదేరడానికి రెండు గంటల ముందు బోటు ఊగకుండా బరువెక్కడాన్ని (నీటిలో కిందకు దిగి ఉండడం) సిబ్బంది గమనించారు. బోటు లోపల భాగంలో ఉన్న కానులను పరిశీలించగా క్రమంగా నీరు చేరుతున్న విషయాన్ని గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బోటులోకి చేరిన నీటిని బయటకు తోడిపోశారు. సమాచారాన్ని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోటును నిలిపివేసి 38 మంది పర్యాటకులను విజయగంగ బోటులో పాపికొండల విహారయాత్రకు పంపించారు.



# 28న గుడివాడలో ముత్యాలమ్మ పండగ

**చీడికాడ, మే 25,(మనసులో మాట):** మండలంలో కోణం పంచాయతీ గుడివాడలో ఈనెల 28న ముత్యాలమ్మ తల్లి పండగ మహోత్సవం జరుగుతుందని కమిటీ సభ్యులు జరిపారు వారు ఆదివారం మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ పండగను మే నెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు పండగ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో అమ్మవారికి పూజలు జరుగుతాయి అన్నారు మధ్యాహ్నం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమవుతాయి అన్నారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు



# ఎమ్మెల్యే విజయకుమార్‌ను కలిసిన అనూరాధ

మునగపాక మనసులో మాట మే 24: విశాఖపట్నం కనక మహలక్ష్మి దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా నియమితులైన మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన కడియం అనూరాధ ఆదివారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ను మర్యాదపూర్వకంగా కలిసారు. తనపై నమ్మకంతో కనకమహలక్ష్మి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా నియమించడంపై ఎమ్మెల్యే విజయకుమార్ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇన్చార్జ్ దొడ్డి రమేష్ పాల్గొన్నారు.





# ఓటరు లిస్ట్‌లో ప్రతీ ఓటరు పేరు ఉండేలా చూసుకోవాలి

## ఎస్ఐఆర్ వల్లే పక్క రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు మారిపోయాయి ● శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

రాజాం/విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి,మే24: ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపుల కోసం దేశ ఎన్నికల కమిషన్ తీసుకు వచ్చిన ఒక ప్రత్యేకమైన ఓటరు నమోదు ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పట్ల వైసీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. ఎస్ఐఆర్ వల్లే పొరుగు రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలు మారిపోయాయని ఉద్ఘాటించారు. ఓటరు లిస్ట్‌లో ప్రతీ ఓటరు పేరు నమోదై ఉండేలా క్షేత్ర స్థాయి వైసీపీ బూ తు లెవెల్ ఏజెంట్లు దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ అనేది చాలా కీలకమైన దని, వైసీపి నాయకులు, కార్యకర్తలు దాని పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని బొత్స తెలిపారు. కాగా ఆదివారం రాజాంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ తలే రాజేష్ నిర్వహణలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్స వం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మండలి వివక్ష నేత బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా, జిల్లా వైసీపీ అధ్యక్షులు, జెడ్పీ ఛైర్పర్సన్, భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనువాసరావు (చిన్న శ్రీను) గౌరవ అతిథిగా హాజరయ్యారు. నూతన కార్యాలయం ప్రారం భోత్సవం అనంతరం జరిగిన వైసీపీ శ్రేణుల సభా కార్యక్రమంలో ఈ ఇరు వురు నేతలు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. పార్టీ కమిటీలను సమర్ధవంతంగా నియిమించా లని బొత్స నాయకులకు సూచించారు. పార్టీని సంస్థగతంగా బలమైన నిర్మాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఓటర్ జాబితా సమీక్ష జరుగుతుందని, ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఉండేలా వైసీపీ శ్రేణులు జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స కూటమి ప్రభుత్వ పాలనా తీరును ఎండగట్టారు. ఈ కూటమి పాలనలో కొందా మంటే ఎరువులు లేవు, అమ్ముదామంటే



పంటలకు గిట్టుబాటు ధర లేదని గర్జించారు. ఈ మోసకారి ప్రభుత్వం పేదల కోసం ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాయ, మోసం, ధగాతో మళ్ళీ రాజకీయాలు చేస్తున్నారని బొత్స విమర్శించారు. ఈ రెండేళ్ల పాలనలో ఎక్కడైనా ఒక్క స్కూల్ కట్టారా అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్కూల్స్ ఓపెన్ అయితే పుస్తకాలు, యూనిఫామ్ లు కూడా ఇచ్చేది లేదని ఆరోపించారు. ఈ రెండేళ్లలో ప్రతీ చోటా ప్రైవేట్ స్కూల్స్ ఎక్కువగా వెలిశాయని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ ను నిర్వీర్యం చేయడం వలనే ఈ ప్రైవేట్ స్కూల్స్ ఇబ్బడిముబ్బడిగా వెలిశాయని బొత్స ఆరోపించారు. ఇదిలా ఉంటే, ఉత్తరాంధ్రకు చెందిన ఎమ్మెల్యే కి వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇచ్చినా ఈ ప్రాంత రైతులకు ఏం ఉపయోగం లేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని, యూరియా ఇవ్వలేని దిక్కుమాలిన దుస్థితి లో ఈ కూటమి ప్రభుత్వం ఉందని బొత్స నిప్పులు చెరిగారు. రాష్ట్రం లో అన్ని శాఖలు నిద్రావస్థలో ఉన్నాయని, హోమ్ శాఖ మాత్రం తప్పుడు కేసులు పెట్టడానికి, ఇతరులను అవమానించ డానికి మాత్రమే వ్యాపకంగా పెట్టుకుని పని చేస్తోందని బొత్స ఘాటుగా విమర్శించారు. ఉపాధి హామీ పథకం డబ్బులను గ్రామాల్లో అధికారులు, టీడీపీ, ఆపై కూటమి నాయకులు సగం సగం పంచుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించు కోవడం లేదని బొత్స వ్యాఖ్యానించారు. ప్రజలు పడుతున్న బాధలపై అన్ని వేదికలపై వైసీపీ శ్రేణులు చర్చించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు చిన్న శ్రీను మాట్లాడుతూ వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపారు. రాజాం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం కేవలం ఒక భవనం మాత్రమే కాదు..పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సేవా కేంద్రంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేసే పార్టీ అని ఘంటా పథం గా చెప్పారు. కార్యకర్తల కష్టమే తమ పార్టీకి బలం అని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పట్ల ఆత్మీయ అభిమానం చూపిస్తూ, పార్టీ బలోపేతానికి అహర్నిషలు శ్రమిస్తున్న ప్రతీ కార్యకర్తకు చిన్న శ్రీను ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పట్ల అంకిత భావం, పార్టీ అధినేత వైఎస్ జగన్ పట్ల ఆత్మీయ అభిమానం ఉన్న కార్యకర్తలకు ఈ కార్యాలయం ఒక ఆత్మీయ వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా, ఏ బాధ కలిగినా తాము అండగా ఉంటాం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, ప్రత్యర్థులతో ఇటువంటి అల్లర్లుకు వివాదాలకు పాల్పడకుండా, ప్రజలకు సేవలు అందిస్తూ వారికి చేదోడు గా ఉంటూ వారి నుంచి గౌరవం పొందుకోవాలని చిన్న శ్రీను సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాటం చేస్తూ, ప్రతి కుటుంబానికి అండగా నిలబడే విధంగా వైసీపీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమష్టిగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పరిశీలకులు, రాజాం నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హర్యానా రాష్ట్రం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్



## ప్రజల కథే నా ఆత్మ కథ పుస్తకం ఆవిష్కరించిన ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు

**గాజువాక (మనసులోమాట )మే 24:** విశాఖపట్నం మద్దెలపాలెం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో మాజీ కేంద్ర మంత్రి మరియు హర్యానా రాష్ట్రం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి,తన ప్రస్థానం ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తగా ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధ్యక్షులుగా, కేంద్ర కార్మికశాఖ మంత్రిగా, హర్యానా రాష్ట్ర గవర్నర్ గా ఎదిగారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు నాయకులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తెలంగాణలో అలెయ్ బలెయ్ అనే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అటువంటి గొప్ప నాయకుడు ప్రజల కథే నా ఆత్మకథ అనే పుస్తకాన్ని రచించారని తెలిపారు. ఆ యొక్క పుస్తకాన్ని ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంబంపాటి హరిబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారని తెలిపారు. బిజేపి నాయకులు చెరువు రామకోటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి బీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ ఎంపి జీవీఎల్ నరసింహరావు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ,కొయ్య ప్రసాద్ రెడ్డి,గాజువాక నాయకులు నాగేశ్వరరావు, మనోహర్,కృష్ణారెడ్డి, రాజశేఖర్ , వివిధ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. ఇదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు





## పెదపూడి కేంద్రంగా
# అక్రమ మట్టి రవాణా

- మట్టి మాఫియాకు రెండు ప్రధాన శాఖల మద్దత్తు
- దొంగలూ దొంగలూ ఊళ్ళు పంచుకున్నట్లు.. మాఫియా, అధికారులు కుమ్మక్కై..
- అసలు ప్రభుత్వ వ్యవస్థల్లోనే అవినీతి తాండవిస్తుంటే.. మరొకరిని నిందిస్తే లాభమేమిటి..

### ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**పెదపూడి, (మనసులో మాట) మే 24:**

కాకినాడ జిల్లా పెదపూడి కేంద్రంగా మట్టి మాఫియా చెలరేగిపోతోంది. అడిగే వాడు లేడు. అడ్డగించే వాడు లేడు. కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ యంత్రాంగం 'నిద్ర' నటిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతున్నా సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు 'అవునా, నిజమా..మాకు తెలియదే..' అని అమాయకంగా మొహం పెట్టడం తప్పిస్తే..ప్రభుత్వ అధికారిననే విచక్షణ కోల్పోవడం అవినీతి ఏ స్థాయిలో రాజ్యమేలుతోందో చెప్పడానికి ఇదొక ప్రత్యేక ఉదాహరణ. పెదపూడి కేంద్రంగా మట్టి అక్రమ రవాణా నిరాటంకంగా నిరంతరాయంగా కొనసాగుతోంది. రైతుల పంట పొలాల్లోని ..మిగతా 2లో



నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా
## ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

- ప్రజలకు అందుబాటులో అధికారులు
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా ..మిగతా 2లో

పలు అభివృద్ధి
## పనులకు
శంకుస్థాపనలు



- ఎంపీ పురందేశ్వరి ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి (మనసులో మాట) మే 24:**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ..మిగతా 2లో



నేడు రాజమహేంద్రవరంలో
## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన..

- ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధికారిక పర్యటన నిమిత్తం ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక హోటల్ షెల్టన్ వద్ద రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ..మిగతా 2లో

## నల్లమిల్లీ..నీది రాహుల్ ని
# విమర్శించే స్థాయేనా?!

- రాహుల్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో
- నీకు నిజంగా దమ్ముంటే 'సర్'పై బహిరంగ చర్చకు రా
- 'సర్' పేరుతో మైనార్టీలు, దళితులు, క్రిస్టియన్లు ఓట్లు తొలగించేందుకు కుట్ర చూస్తున్న బీజేపీ ప్రభుత్వం
- రూ 10 లక్షలు విలువ గల సూట్, మేకప్ లేనిదే బయటకు రాని ప్రధాని మోదీ
- ఎమ్మెల్యే నల్లమిల్లిపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోడ వెంకట్ ఫైర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 24:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు బోడ వెంకట్ అన్నారు. రాజమహేంద్రవరం కంబాల చెరువు వద్ద గల బెలూన్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోడ వెంకట్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమల్లి రామకృష్ణారెడ్డి తండ్రి నల్లమిల్లి మూలారెడ్డి రాజకీయ ప్రస్థానం పంచాయతీ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రారంభం అయ్యిందని గుర్తు చేశారు. నల్లమిల్లి మూలారెడ్డి వారసుడిగా వచ్చిన రామకృష్ణారెడ్డి రాజకీయ అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. నరేంద్ర మోడీ ప్రపంచంలోనే మహా శక్తివంతమైన నేత అని అంటున్నారని, ఆయనది స్వదేశీ విధానం రాహుల్ గాంధీ ..మిగతా 2లో

## తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు

- ప్రతి క్లస్టర్లో పండగ వాతావరణం లో మహానాడు
- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ (మనసులో మాట) మే 24**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు అని, నాలుగు దశాబ్దాల తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమా కొండబాబు అన్నారు . రాజకీయ వ్యూహాలకు వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ..మిగతా 2లో

## నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా
# ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూసంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూసంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే డివిజన్ స్థాయిలో డివిజనల్ పరిపాలన అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాల్లో నేరుగా అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అదే విధంగా, ప్రజలు 'మీకోసం.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం 95523 00009 నెంబరుకు ఫిర్యాదులు పంపి పౌర సేవలు పొందవచ్చని వెల్లడించారు.

## నేడు రాజమహేంద్రవరంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ సోమవారం రాజమహేంద్రవరంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా, పుష్కర ఘాట్ల వద్ద జరుగుతున్న వివిధ పనులను ఉప ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారన్నారు. అదే విధంగా పుష్కరాల ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనపై వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. గోదావరి నది పవిత్రతను కాపాడుతూ, కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన తక్షణ, దీర్ఘకాలిక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారని అన్నారు. నగర పరిధిలో చేపట్టాల్సిన పలు ఇతర అభివృద్ధి పనుల్లో కూడా ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. రాజమండ్రి ప్రాధాన్యతను, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనుందని మంత్రి దుర్గేష్ అన్నారు.

## తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించడం జరుగుతుందని, ఇందన పొదుపులో భాగంగా మహానాడు 2026 ను ప్రతి నియోజకవర్గం నందు క్లస్టర్ వారీగా నిర్వహించకోవడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసన సభ్యుడు వనమాడి కొండబాబు ఆదివారం తెలిపారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నందు మే 27, 28 వ తేదీలలో క్లస్టర్ వారీగా పది ప్రాంతాల నందు నిర్వహించు మహానాడు ఏర్పాట్లను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి సిటీ ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు అని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం మే 28 వ తేదీ సందర్భంగా ప్రతి ఏటా మే 27, 28, 29 తేదీలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో జరిగే అతి పెద్ద రాజకీయ వేడుక తెలుగుదేశం పార్టీ నిర్వహించే వార్షిక ఉత్సవమే మహానాడు అని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇందన పొదుపు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మహానాడు 2026 ను మే 27, 28 వ తేదీలలో ప్రతి నియోజకవర్గము నందు క్లస్టర్ వారీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# పెదపూడి కేంద్రంగా అక్రమ మట్టి రవాణా

(మొదటి పేజీ తరువాయి)



మెరక మట్టిని ట్రాక్టర్లతో రహదారులు, పుంతల్లో నుంచి తీసుకువచ్చి, అక్కడ నుండి లారీలతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నలుమూలలకు తరలించేస్తున్నారు. రియల్ ఎస్టేట్లు, పామ్ ఆయిల్ తోటలు, ఇటుక బట్టీలకు పెదపూడి నుండి లారీలతో మట్టి తరలిపోతోంది. ప్రభుత్వానికి ఒక్క రూపాయి పన్ను కూడా చెల్లించకుండానే కోట్లాది రూపాయల మట్టి అక్రమంగా తరలించేస్తున్న ఘనత మట్టి మాఫియాకే దక్కింది. మైన్స్, రెవెన్యూ, పోలీసు, రవాణా, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో అక్రమ మట్టి రవాణాన్ని అరికట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ క్షేత్ర స్థాయిలో బాధ్యత మాది కాదంటే మాది కాదు అన్నట్లుగా ఆయా శాఖల అధికారులు వ్యవహరించడం విడ్డూరమే మరి. రెండు ప్రధాన శాఖలకు ఒక్కొక్క మట్టి రవాణా పాయింట్ నుండి రూ.15 వేల నుంచి రూ.30 వేలు వంతున ముడుపులు చెల్లిస్తున్నట్లు మట్టి మాఫియా వ్యాపారులు బాహటంగానే చెబుతున్నారంటే ఈ మాఫియాకు అండగా ఉంటున్నదెవరో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అందువల్లే అక్రమ మట్టి రవాణా సాగిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు లేకుండా పోయినట్లు ప్రజల నుంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. మట్టి రవాణా వ్యవహారంపై ఏదైనా ఒక శాఖ అధికారిని ప్రశ్నిస్తే... "మట్టి రవాణా జరుగుతోందా?.. ఎక్కడ సార్?".. అంటూ ఆశ్చర్యంగా ముఖం పెట్టి ప్రశ్నించడం ఆయా అధికారుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. 20 నుండి 30 రోజులు జరిగే ఈ మట్టి తవ్వకాలు రవాణాతో సుమారు రూ.50 కోట్ల వ్యాపారం సాగుతున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. పగలు పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు సాగిస్తూ, రాత్రి వేళల్లో భారీగా లారీలతో మట్టి తరలింపు జరుగుతున్న విషయం బహిరంగ రహస్యమే. అక్రమ మట్టి రవాణా కాసులు కురిపించడంతో మట్టి మాఫియా పై చర్యలు లేకుండా పోతోందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పెదపూడి కేంద్రంగా జరుగుతున్న మాఫియా దందాపైనా, ఆయా శాఖల వ్యవహారాల పైన ఏసీబీ అధికారులు, జిల్లా విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నల్లమిల్లీ..నీది రాహుల్ ని విమర్శించే స్థాయేనా?!

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ విధానం అని అన్నారని వివరించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామని.. నార్వే దేశంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేంద్ర మోదీని ఆ దేశ విలేకరి భారతదేశాన్ని మేము ఎందుకు నమ్మాలి అని ప్రశ్నించారని.. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అక్కడ నుంచి నరేంద్ర మోదీ వెళ్లిపోయారని అన్నారు. నరేంద్ర మోదీ ఏ విధంగా స్వదేశీ నేత అవుతారో రామకృష్ణారెడ్డి చెప్పాలని డిమాండు చేశారు. ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయాలని పిలుపునిచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ..బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు ఎంత పొదుపు చేశారో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడా 10 స్థానాల రావడం లేదని అన్నారని, తమిళనాడులో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన బీజేపీకి ఎన్ని సీట్లు వచ్చాయన్నారు. అలాగే కేరళ, తెలంగాణా రాష్ట్రాలలో బీజేపీకి ఎన్ని సీట్లు వచ్చాయని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన బీకేపీకి ఎన్ని సీట్లు వచ్చాయని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అన్నారు. అనేక రాష్ట్రాలలో ముఖ్యమంత్రులతో పనిచేసిందని అన్నారు. బీజేపీ ఏ పార్టీతో పొత్తు లేకుండా అధికారంలోకి వచ్చిన దాఖలు ఎక్కడా లేవని విమర్శించారు. అలాంటి బీజేపీ నాయకుడైన మీరు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదని హితవు పలికారు. సర్ పేరుతో బీజేపీ ప్రభుత్వం దళితులు, మైనార్టీలు, క్రిస్టియన్లు ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దమ్ముంటే సర్ పై బహిరంగ చర్చకు రావాలని డిమాండు చేశారు. అన్ని ఆధారాలతో తాను చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నావని సవాల్ చేశారు. రూ 10 లక్షలు విలువ గల సూట్ మేకప్ లేనిదే ప్రధాని నరేంద్ర మోదీ బయటకు రారని అన్నారు. దేశ మాజీ ప్రధానుల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ సామాన్యుడిలా నిరాడంబరంగా సమాజంలో తిరుగుతారని వివరించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ మూలాలు మర్చిపోరాదని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు. జ్యేష్ఠ సతీష్ బాబు మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి అనే మనిషి బీజేపీలో ఉంటూ ఆయన మనసంతా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి జేష్ఠ సతీష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, చింతాడ వెంకటేశ్వరరావు, చామర్తి లీలావతి, గన్నిన రామ రాయుడు, ఎజ్జవరపు సత్యనారాయణ, తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపనలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా రంగంపేట, బిక్కవోలు గ్రామాల్లో మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి జెండాను ఎగరవేశారు. అదేవిధంగా రంగంపేటలో రూ.50 లక్షలతో చేపట్టే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దుప్పలపూడిలో రూ.2కోట్లతో నిర్మించిన దుప్పలపూడి కాపవరం రోడ్డును, బిక్కవోలులో రూ. 66లక్షలతో చేపట్టే రోడ్డును, కాండ్రేగులలో రూ. కోటి, సహపురంలో రూ. 50లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి డబ్బులు ఇంజన్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. తెదేపా, కూటమి పాలనలోనేలోనే నియోజకవర్గంలో అభివృద్ధి ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో

# డ్రగ్ డిటెక్షన్ తనిఖీ

- జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో డ్రగ్ టెస్టింగ్ కిట్స్
- జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు

**జగ్గంపేట (మనసులో మాట) మే 24**



ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ మాదిరి ప్రతిరోజు జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో డ్రగ్ డిటెక్షన్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం అన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు నిరంతరం డ్రగ్ డిటెక్షన్ తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. వాహనదారులు,వ్యక్తులపై డ్రగ్ డిటెక్షన్ తనిఖీ తప్పనిసరిగా జరుగుతుందన్నారు. జగ్గంపేట పోలీస్ స్టేషన్లో డ్రగ్ టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉన్నాయని ఎవరైనా అనుమానితంగా ఉంటే ఆ కిట్ల ద్వారా డ్రగ్స్ వాడారా లేదా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ వాడటం సరఫరా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. డ్రగ్స్ వాడిన, సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని భవిష్యత్తు కోసం ఆలోచించాలని హితవు పలికారు. డ్రగ్స్ సరఫరా వాడకంపై ప్రత్యేక నిఘా ఉందన్నారు. డ్రగ్స్ వాడకం సరఫరా పై సమాచారం తెలిస్తే ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ 112, నార్కోటిక్ హెల్ప్ లైన్ 1972 నెంబర్లను సంప్రదించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తిరుపతిరావు పేర్కొన్నారు.

# నేడు పీజీఆర్ఎస్ వేదిక మార్పు

- ఆనం కళా కేంద్రంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ వెల్లడి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**



నగర పాలక సంస్థ కార్యాలయంలో నేడు (సోమవారం) నిర్వహించనున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆనం కళా కేంద్రానికి మార్చినట్లు కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో వెల్లడించారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందజేయడానికి ఆనం కళాకేంద్రానికి రావలసిందిగా సూచించారు. తదుపరి సోమవారం (జూన్ 1) నుంచి పీజీఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని కమిషనర్ తెలిపారు.

# తుమ్మలోవ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**



నగరంలోని తుమ్మలోవ పాలాసుపత్రి సమీపంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బంది, నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో నగర పాలక సంస్థకు చెందిన బ్లీచింగ్ పౌడర్ నిల్వలు, ప్లాస్టిక్ డస్ట్‌బిన్లు పూర్తిగా



అగ్నికి ఆహుతైనట్లు అధికారులు ఎమ్మెల్యే వాసుకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. అలాగే ఘటనకు గల పూర్తి కారణాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు ఎమ్మెల్యే వాసు సూచించారు.

# 'ఉప ముఖ్యమంత్రీ.. మా పారిశుద్ధ్య కార్మికుల గోడు వినండి'

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు

**రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 24:**



గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం నగర పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పారిశుద్ధ్య కార్మికుల గోడు వినాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి పట్టణ అధ్యక్షుడు తాటిపాక మధు కోరారు. ఆదివారం ఉదయం స్థానిక వెంగమాంబ కమ్యూనిటీ హాల్లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ విస్తృత స్థాయి సమావేశం మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, కోశాధికారి రెడ్డి రమణలు హాజరయ్యారు. ముందుగా యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాకి శారద భవిష్యత్తు ప్రణాళికను ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. తొలుత తాటిపాక మధు మాట్లాడుతూ 2021 నుండి అప్కాస్లో ఔట్ సోర్సింగ్ వర్కర్ గా పనిచేస్తూ మరణించిన కుటుంబీకులు గత మూడు నెలల నుండి పనికి వెళ్తున్నారని, అయితే ఇప్పటి వరకు జీతాలు మంజూరు కాలేదన్నారు. ఇప్పుడు కొత్తగా వారికి సొసైటీ ద్వారా ఉద్యోగం ఇచ్చి 15000 జీతం ఇచ్చే విధంగా కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మరణించిన కార్మికుడు అప్కాశలో పనిచేసి రూ.21 వేలు సంపాదిస్తే అతను వారసుడికి రూ.15 వేలు ఇవ్వడం ఇది న్యాయం కాదని ఆయన కోరారు. అదే విధంగా రిక్షా కార్మికులు అనేక సంవత్సరాలకు పనిచేస్తున్నా కేవలం 9000 జీతం మాత్రమే ఇస్తున్నారని వారికి 21,000 జీతం ఇవ్వాలని మధు డిమాండు చేశారు. 60 సంవత్సరాలు పూర్తయిన కుటుంబీకులకు ఉద్యోగాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, వారికి వెంటనే ఇవ్వాలని మధు తెలిపారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, కోశాధికారి రెడ్డి రమణ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికుల సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండు చేశారు. బయట వ్యక్తులకు సొసైటీలకు ఇవ్వకుండా మా పారిశుద్ధ్య కార్మికుల సొసైటీలకే పని అప్పగించాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గూడుపు గిరి, కార్యదర్శి కాకి శారద, సుగుణ, వరలక్ష్మి, రమణ దుర్గా ప్రసాద్, వీరబాబు తదితరులు ప్రసంగించారు.

# అదానీ గ్రూప్స్ చైర్మన్ గౌతమ్ అదానీ జన్మదినం

- స్నేహ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో మెగా రక్తదాన శిబిరం

**జగ్గంపేట (మనసులో మాట) మే 24**

అదానీ గ్రూప్స్ చైర్మన్ గౌతమ్ అదానీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అదానీ ఫౌండేషన్, స్నేహ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ లో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు.స్నేహ ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయ ప్రాంగణం, అంబేద్కర్ నగర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా జీనుమణి బాబు,దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ "గౌతమ్ అదానీ జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. రక్తదానం అత్యంత విలువైన సేవ. ఆసుపత్రులలో నెలకొన్న రక్త కొరతను తీర్చడానికి ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. అదానీ ఫౌండేషన్ వారిని, సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ అభినందించారు.స్నేహ ఎంటర్‌ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ మాట్లాడుతూ*, "గౌతమ్ అదానీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని అదానీ ఫౌండేషన్‌తో కలిసి ఈ మెగా రక్తదాన శిబిరం



నిర్వహించడం మాకు గర్వకారణం.ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. సామాజిక బాధ్యతతో భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. రక్తదాతలకు రెడ్ క్రాస్ సర్టిఫికెట్, 50 వేల రూపాయల ఇన్సూరెన్స్, ఆదాని ఫౌండేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు.అదానీ సిమెంట్ స్టేట్ హెడ్ నారాయణ శెట్టి శ్రీనివాస్, స్టేట్ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు మాట్లాడుతూ, "గౌతమ్ అదానీ జన్మదినం సందర్భంగా స్నేహ ఎంటర్‌ప్రైజెస్ చేపట్టిన ఈ మంచి కార్యక్రమంలో మేము భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. పాలకుర్తి సురేష్ సేవా దృక్పథం అభినందనీయం" అని అన్నారు.



## కాలువ పూడికతీత పనులకు సహకరించాలి

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 24 :**

కాలువలు ఆక్రమిస్తే తవ్వేస్తామని, కాలువ పూడిక తీత పనులకు రైతులు సహకరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఆదివారం పెంటపాడు మండలం పడమర విప్పర్రు లో రూ.37 లక్షలు అంచనాతో ఏడున్నర కిలోమీటర్ల మేర చేపట్టిన బక్లెస్ డ్రెయిన్ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బక్రీద్ బ్రెయిన్ తో పాటు పందికోడు ప్రక్షాళనకు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే ధర్మరాజు, పశ్చిమ డైరెక్టర్ నీటి సంఘం అధ్యక్షుడు మురళి కృష్ణంరాజు దృష్టికి తీసుకెళ్ళమన్నారు. కాలువలను ఆక్రమిస్తే రైతులకే నష్టమని, తనతో పాటు మిగతా రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. పదకోడును ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఏలూరు కాలువ పనులను సైతం మురళి కృష్ణంరాజు చేపట్టినట్లు తెలిపారు. కాలువలోని మట్టిని తీసుకెళ్లేందుకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఈ విషయమై అధికారులతో తాను మాట్లాడతానని తెలిపారు. నీటి సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృషి మేరకు 7.5 కిలోమీటర్లు బక్లెస్ డ్రెయ్యాన్ పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఈ పనులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. ఆయన వెంట తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, కూటమి నాయకులు పసల చంటి, పసల కొండ, పసల శ్రీకృష్ణ, చాపల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఈజ్ వెల్ సేవలు అభినందనీయం

**కాకినాడ (మనసులో మాట) మే 24**

సామాజికవేత్త కిషోర్ సారధ్యంలో ప్రతి ఆదివారం కాకినాడ నగరంలో పలు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆల్ ఈజ్ వెల్ సేవలు అభినందనీయమని బోటు క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ చెప్పారు . బోటు క్లబ్ ఉద్యానవనం లో ఆల్ ఈజ్ వెల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాకినాడ నగరంలో వందలాది మొక్కలు నాటి వాటి పెంచిన ఘనత ఆల్ ఈజ్ వెల్ సభ్యులుదని తెలిపారు.అదే విధంగా ఉద్యానవనాలలో చెత్త,గోడలకు అంటించిన పోస్టర్లను తొలగించడం వంటి అనేక కార్యక్రమాలను ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు .కాకినాడ నగరానికి ఆల్ ఈజ్ వెల్ సంస్థ ఒక గొప్ప వరమని అడబాల ఈ సందర్భంగా కొనిఆడారు.



# త్వరలో 'మన వార్డులో మన ఆదిరెడ్డి'

- జూన్ 12 నుంచి వారానికి రెండు రోజులు
- వార్డుల వారీగా పర్యటనలు
- కార్యకర్త ఇంట్లో రాత్రికి బస... వారితో ముఖాముఖి... అధికారులతో సమీక్షలు
- కూటమి క్యాడర్‌కు మరింత బలం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూటమి క్యాడర్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 'మన వార్డులో మన ఆదిరెడ్డి' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రకటించారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వారానికి రెండు రోజులు రెండు వార్డుల్లో పర్యటిస్తూ అధికారులతో సమీక్షలు, కార్యకర్తలతో ముఖాముఖి, కార్యకర్త ఇంట్లో బస, శానిటేషన్ పరిశీలనలు నిర్వహిస్తానని వెల్లడించారు. తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెషన్ హాల్లో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో సిటీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన తూర్పు గోదావరి జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని నియోజకవర్గాల ర్యాంకింగ్‌లో రాజమహేంద్రవరం సిటీ మొదటి ఆరు స్థానాల్లో నిలిచిందని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారని ఈ సందర్భంగా వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓటు శాతం కంటే మరో 8 శాతం ఓట్ షేర్ పెరగడం కూటమి ప్రభుత్వం చేసిన పనులపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు.

**ఓట్ షేర్ పెరగడానికి కారణం కూటమి క్యాడరే..**

కేవలం అభివృద్ధి కార్యక్రమాల వల్లే ఓట్ షేర్ పెరిగిందని తాను భావించడం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల క్యాడర్ కష్టపడి పనిచేయడం, నాయకత్వం సమన్వయంతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఒక్కడి వల్ల రాజకీయ వ్యవస్థ నడవదని, కూటమి క్యాడర్ కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. కార్యకర్తల కష్టం, కమిట్మెంట్‌ను గుర్తించి వారికి మరింత దగ్గరయ్యే ఉద్దేశంతోనే కొత్త కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

**"మన వార్డులో మన ఆదిరెడ్డి" కార్యక్రమం విశేషాలు..**

జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వారానికి రెండు రోజులు రెండు వార్డుల్లో పర్యటిస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా... రెండు వార్డుల మధ్య ప్రాంతంలో సమీక్ష సమావేశం, పోలీసు, మున్సిపల్, శానిటేషన్, రెవెన్యూ, వాటర్, విద్యుత్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తు అవసరాలను గుర్తిస్తామన్నారు. డ్రెయినేజీ, రోడ్లు, నీటి సమస్యలు, శానిటేషన్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అధికారులు మాత్రమే కాకుండా కార్యకర్తల మాట కూడా వినిపించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.

**కార్యకర్తలతో ముఖాముఖి `సంస్థాగత బలోపేతమే లక్ష్యం..**

"కార్యకర్త కింద ఉండకూడదు, నాయకుడిగా ఎదగాలి" అనే భావనతో కార్యకర్తలతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి పార్టీల్లో ఎవరు గుర్తింపు కోల్పోయారో, ఎవరికీ అవకాశాలు ఇవ్వాలో ప్రత్యక్షంగా తెలుసుకుని వచ్చే మూడు సంవత్సరాల్లో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్ర స్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి కూటమిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

**కార్యకర్త ఇంట్లోనే బస చేస్తా..**

'మన వార్డులో మన ఆదిరెడ్డి' కార్యక్రమంలో భాగంగా కార్యకర్త లేదా నాయకుడి ఇంట్లో రాత్రి



బస చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. రాత్రి కార్యకర్తలతో భోజనం చేసి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకుంటానన్నారు. ఉదయం శానిటేషన్ డ్రైవ్, వాటర్ సప్లై పరిస్థితులపై పరిశీలన నిర్వహిస్తానని చెప్పారు. రాజమహేంద్రవరం చరిత్రలో ఏ ప్రజాప్రతినిధి కూడా చేపట్టని విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రాంతాన్ని బట్టి వ్యాపారులు, మహిళలు, డాక్టర్లు తదితర వర్గాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. "మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు మహిళలతో ప్రత్యేక చర్చలు చేపడతామని చెప్పారు.

**ఎన్నికల కోసం కాదు - క్షేత్ర స్థాయిలో ఉండేందుకే..**

ఈ కార్యక్రమం ఓట్ల కోసం కాదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఎన్నికలకు ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం, కూటమి క్యాడర్‌ను బలోపేతం చేయడానికే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. "మాకు పోటీ ఎవరూ లేరు... మాకు మేమే పోటీ" అన్న భావనతో లక్ష మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

**కూటమి నాయకులకు 300కు పైగా పదవులు..**

నగరంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకత్వాన్ని కలుపుకుంటూ సుమారు 300 రాజకీయ పదవులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. వాటిలో భాగంగా ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి, 9 రాష్ట్ర డైరెక్టర్ పోస్టులు, ఆర్యాపురం బ్యాంకులో 13 మంది డైరెక్టర్లు, జాంపేట బ్యాంకులో 15 మంది నాయకులకు అవకాశాలు, చాంబర్‌లో 24 మందికి గౌరవం, 14 ఎండోమెంట్స్ కమిటీల్లో 142 మందికి పదవులు, అర్బన్ హెల్త్ సెంటర్లలో చైర్మన్ పోస్టులు ఇలా అన్ని కూటమి పార్టీల నాయకత్వాన్ని సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నామని వివరించారు.

**సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5.07 కోట్ల సహాయం..**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఇప్పటి వరకు రూ.5,07,81,071 విలువైన 596 చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. ఇంకా రూ. 2.8 కోట్లు విలువైన 138 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు అవుతున్నాయని, జూన్ 12న వాటి పంపిణీ కూడా చేపడతామని ప్రకటించారు.

**పవన్ కళ్యాణ్ పర్యటన వివరాలు..**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పర్యటనకు సంబంధించి మీడియా మిత్రులు వివరాలు అడగ్గా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పందించారు. సోమవారం పుష్కర ఘాట్ నుంచి బోటు ద్వారా కోటిలింగాల రేవు, నల్లా ఛానల్ ప్రాంతాల్లో గోదావరి కాలుష్యం, పుష్కర పనులను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పుష్కర పనులపై సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు.

**డిజిటల్ మహానాడు ఏర్పాట్లు..**

ఈ నెల 27, 28 తేదీల్లో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటీలో 10 క్లస్టర్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇంచార్జులు, కుటుంబ సాధికారత సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున జిల్లా మహానాడు నిర్వహించకుండా స్థానికంగా డిజిటల్ విధానంలో కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

**పుష్కర ఘాట్ పనుల కాంట్రాక్టర్‌పై ఆగ్రహం..**

కొత్తగా వేస్తున్న స్టోన్స్ జారుతున్నాయని అడగ్గా కాంట్రాక్టర్ తమతో ఇష్టానుసారంగా మాట్లాడారన్న విషయాన్ని కొందరు మీడియా మిత్రులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకురాగా మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంట్రాక్టర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది కూటమి ప్రభుత్వం... మీడియాతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి... మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు. రాజస్థాన్ నుంచి తెచ్చిన స్టోన్స్ నీరు పడితే జారుతున్నాయని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి మాత విగ్రహం ఎదురుగా ఫౌంటెన్ ఏర్పాటు అవసరమా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె కూడా అసహనం వ్యక్తం చేశారని తెలిపారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు మజ్జి రాంబాబు, నక్కా చిట్టిబాబు, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, ఉప్పులూరి జానకీ రామయ్య, నిమ్మలపూడి గోవింద్, బుడ్డిగ రవి, కొల్లి బుజ్జి, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, సయ్యద్ అప్పర్సీ, జక్కంపూడి అర్జున్, శెట్టి జగదీష్, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, అరుగు ధన్‌రాజ్, మళ్ల వెంకటరాజు, కోసూరి చండీప్రియ, దాస్యం ప్రసాద్, ఈతలపాటి రవి, కేబుల్ మురళి, బేసరి చిన్ని, జవ్వాది విజయలక్ష్మి, మీసాల నాగమణి, బోను ఈశ్వరి, తుల్లి పద్మ, కానేటి కృపామణి, మోతా నాగలక్ష్మి, బత్తుల కిరణ్‌బాబు, విశ్వనాథరాజు, అక్కిరెడ్డి ప్రసాద్, బాషా లిమ్రా, కోర్పు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# మన ఆరోగ్యాన్ని మనమే కాపాడు కోవాలి

- డాక్టర్. అభిలాష్

**కాకినాడ (మనసులో మాట) మే 24**

మారిన ప్రజల జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా రుగ్మతలకు గురువుతున్నందున మన ఆరోగ్యాన్ని మనమే కాపాడు కునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిజిహెచ్ లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ టి. అభిలాష్ అన్నారు . స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, మారిన ఆహారపు అలవాట్లతో అనారోగ్యం తో మరణించే వారి సంఖ్య రోజుకి పెరుగుతుందన్నారు. సాధ్యమైనంత వరకు కల్తీ లేని ఆహారం తీసుకోవాలన్నారు.నిత్యం నడక వంటి వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటే జబ్బులు రావని లేకుంటే శరీరం లోపల రకరకాల అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఈ వేసవికాలంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్ అభిలాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ ,ప్రసాద్ నాయుడు, సూర్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు, శ్రీ వాణి, కుమార యాదవ్, యనమల రామం, కొమ్మూరి శ్రీనివాసరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

## డీవీఎంసీ సభ్యుడు అర్ధాల కుమార్ కి సత్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

తూర్పు గోదావరి జిల్లా విజిలెన్స్అండ్ మోనటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యుడిగా నియమితులైన అర్ధాల కుమార్ బాబును బీజేపీ జాతీయ నాయకుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సత్కరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు అమలు జరిపే విధానాన్ని పరిశీలించడానికి తూర్పు గోదావరి జిల్లాలో ఏర్పాటు చేసిన డీవీఎంసీ కమిటీ సభ్యుడిగా బీజేపీ ఎస్సీ సెల్ కు చెందిన అర్ధాల కుమార్ బాబుని సభ్యునిగా నియమించిన సందర్బంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కుమార్ బాబు ని సత్కరించి ఎస్సీ ఎస్టీ చట్టం అమలుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ఎస్సీ ఎస్టీల కోసం అమలు చేస్తున్న పథకాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డీవీఎంసీ సభ్యుడు అర్ధాల కుమార్ బాబు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన డీవీఎంసీ సభ్యుడిగా నియమించడంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆశీస్సులతోనే ఈ పదవి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తగరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ పురందేశ్వరిపై వెంటనే సీబీఐ విచారణ జరపాలి

- **ఏపీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు**
- **రాజమండ్రి కోటగుమ్మం సెంటర్ లో బహిరంగ చర్చకు సిద్ధమా?**

**రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 24:**

రాజమహేంద్రవరం ప్రజలను మోసం చేస్తూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో లేని ప్రాజెక్టులను తన వ్యక్తిగత ప్రచార పిచ్చి కోసం, కమీషన్ల కోసం, కోట్లాది రూపాయల డబ్బులతో తీసుకొస్తున్నట్టు ప్రచారం చేయడం రాజకీయ మోసమని ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు ధ్వజమెత్తారు. ఎంపీ పదవి అడ్డు పెట్టుకుని అవినీతికి పాల్పడటం, అక్రమంగా డబ్బు సంపాదించాలను కోవడం దుర్మార్గమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. జేటీ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఎంపీ పురందేశ్వరి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేవు... బడ్జెట్ లేదు... పరిపాలనా ఆమోదాలు లేవు... అయినా కోట్లాది రూపాయల పనులు, ప్రాజక్టులు తన దగ్గర సిద్ధంగా ఉన్నాయని మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ప్రజల అమాయకత్వం తో ఆటలాడటమేనన్నారు. "ప్రజా ప్రతినిధి పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లాభాలు పొందాలని చూడటం అర్గనైజ్డ్ క్రైమ్ కాదా...?" అని జేటీ ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలతో రాజమండ్రి ప్రజల ఆశలను దోచుకోవడం సిగ్గుచేటన్నారు. త్వరలోనే సీబీఐ, ఈడీ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు, ఎస్పీ, విచారణ సంస్థలకు తన వద్దనున్న అధారాలతో ఫిర్యాదు చేస్తానని, దమ్ముంటే కోటగుమ్మం జంక్షన్ దగ్గరకు నేను ఒక్కడినే వస్తానని మీరు మీ



కార్యకర్తలు కలసి రావచ్చని.. మీకు అఫర్ ఇస్తున్నా అని ఎంపీ పురందేశ్వరికి సవాల్ చేశారు. ఎప్పుడైనా డేటు టైమ్ చెబితె బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ప్రజలని మోసం చేసి హీరోలా తిరిగే నాయకుల అసలు రంగు బయటపడాలని, ఈ వ్యవహారంపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండు చేశారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలు, సోషల్ మీడియా ప్రచార ఖర్చులు, నిధుల మూలాలపై కూడా విచారణ జరపాలని కోరారు."రాజమండ్రి ప్రజలను ఎవ్వరూ తమ రాజకీయ ప్రయోగాల కోసం వాడుకోలేరు... ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారు" అని జేటీ హెచ్చరించారు. ప్రజలను మోసం చేసే రాజకీయ దళారీలకు చెక్ పెట్టాలని, తప్పుడు ప్రచారాలపై వెంటనే సీబీఐ దర్యాప్తు జరపాలని ఆ ప్రకటనలో జేటీ రామారావు డిమాండు చేశారు.

# అమలాపురంలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**అమలాపురం( మనసులోమాట) మే24:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 11 గంటలకు అమలాపురం మెయిన్ రోడ్డులో ఉన్న చందనా బ్రదర్స్ షాపింగ్ మాల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు పలు కీలక అంశాలపై పట్టణ సీ ఐ వీరబాబు అవగాహన కల్పించారు. మహిళల రక్షణ, వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి, అపరిచిత లింకులు, ఓటీపీలు పంచుకోకుండా ఉండేందుకు పాటించాల్సిన నియమాలు సీఐ వీరబాబు వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం సురక్షిత ప్రయాణంపై సీఐ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అమలాపురం పట్టణ ఎస్ఐ ఎన్. కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యత అని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్నా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అలాగే చందన బ్రదర్స్ ప్రతినిధి శ్రీధర్, మాల్ సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు.





# విశ్వ విద్యాలయ వేసవి శిక్షణ ముగింపు ఉత్సవం

- **ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

రాజమహేంద్రవర నగరంలో తొలి విశ్వ విద్యాలయం శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం వేడుక వాతావరణంలో ముగిశాయి. విఖ్యాత నాట్య పండితుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ వద్ద ఆంధ్ర నాట్యంలో శిక్షణ పొందిన కళాకారిణుల ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పుష్పాంజలి, వినాయక కౌతం, శ్రీశైల శబ్దం, అన్నమయ్య కీర్తనలకు పావని శుభ, ఆరుషి దుర్గాంబికా, డీ నవ్యశ్రీ, జయ శివ, దుర్గా జాహ్నవి, ఆశ్రిత, చంద్రకళ, మోక్షిత, జోషికా సాయి, నందిత శ్రీ, జ్ఞాన అక్షర, రూపశ్రీ, నందన్ లు హావ భావాలతో ప్రదర్శించిన నాట్యాలు ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య మునిరత్నం నాయుడు, రిజిస్టర్ శ్రీనివాస్ తదితరులు విశ్వ విద్యాలయం పక్షాన సప్పా దుర్గా ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఆంధ్ర నాట్యం ప్రదర్శించిన సప్పా శిష్యులు అందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు.



## నేడు యదావిధిగా పీజీఆర్ఎస్ ద్వారా

# అర్జీల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం(మనసులోమాట) మే :24**

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక మీ కోసం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతు న్నట్టు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్, గోదావరి భవన్ నందు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయి లో రెవెన్యూ క్లినిక్ లు నిర్వ హించనున్న ట్లు వివరిం చారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్ లలో అందజేయాలని సూచించారు. అర్జీదా రులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని..నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆ ప్రక టన ద్వారా సూచించారు.

## విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు నుండి

## మా ప్రాణాలు కాపాడండి బాబోయ్...

**కాకినాడ (మనసులో మాట) మే 24**

విద్యుత్, కేబుల్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగ చేస్తున్న కాకినాడ మెహర్ నగర్ జి.పి.టి కాలనీలో విద్యుత్, కేబుల్ వైర్లు రోడ్డుపై చాలా తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు, ముఖ్యంగా పిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతీ రోజూ ఈ మార్గంలో ప్రయాణించే వారికి ఈ వైర్లు ఇబ్బందిగా మారుతున్నాయి.బలమైన గాలులు లేదా వర్షాల సమయంలో ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇంత పెద్ద ప్రమాదకర సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు కనీసం భాద్యత తో స్పందించక పోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లను సరిచేయాలని స్థానికులు కాకినాడ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న

# సమస్యలు పరిష్కరించాలి

- విజయవాడ జోనల్ అధ్యక్షులు చిరంజీవి

**అమలాపురం( మనసులోమాట) మే24 :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎపి ఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి సత్తిబాబు అధ్యక్షతన అమలాపురంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విజయవాడ జోనల్ అధ్యక్షులు జి చిరంజీవి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కామ్రేడ్ చిరంజీవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాలుగు డిపోలలో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలు పరిష్కరించడంలో స్థానిక అధికారులు చొరవ చూపడంలేదని,ముఖ్యంగా డిజిటల్ చార్టు ప్రతి సంవత్సరం మార్చాలని ఆదేశాలు ఉన్నప్పటికీ చార్టులు అమలుకు చొరవచూపడం లేదనీ,అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం వలన ఓ ఆర్ పెరిగి ప్రయాణికులకు బస్సులు సరిపోయే పరిస్థితి లేనందున ఉన్న బస్సులనే ట్రిప్పులు పెంచి అందుబాటులోకి తేవాలని యాజమాన్యానికి సూచించినా పట్టించుకోవడం లేదన్నారు, ఒక బస్సుకి 120 మంది ప్రయాణికులు ఉన్నప్పటికీ కూడా బస్సులు ఆపడం లేదని డిపో స్పేర్ పెట్టడం జరుగుతుందని వాపోయారు,ఒక్కో డిపోలో ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా ప్రభుత్వ సిక్ లపై వేధింపులు అధికామయ్యాయని,ఇంటికి వెళ్లి మరీ ఉద్యోగులను బెదిరిస్తున్నారని,ఇలాంటి ఉద్యోగుల వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. దీనిపై అవసరం అయితే విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి దృష్టికి తీసుకెళతామన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లాల్లో ఉన్న నాలుగు డిపోల అధ్యక్ష కార్యదర్శుల తో సహా డిపో కమిటీలు పాల్గొని,నూతనంగా జిల్లా కు వచ్చిన జోనల్ అధ్యక్షులను డిపోలో ఉన్న జోనల్ జాయింట్ సెక్రటరీ కె వి ఎస్ నారాయణ ను జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో జిల్లా కార్యదర్శి మేడిద శ్రీనివాసరావు తోపాటు అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



## మా స్కూల్ పై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం

- ప్రిన్సిపాల్ విక్కీ సింగ్

**ఎటపాక (మనసులో మాట ), మే 24:**



పోలవరం జిల్లా కూనవరం మండలం లోని టేకుల బోరు గ్రామం లో ఉన్న మా పాఠశాల విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ పై కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేయడం జరుగుతుంది అని అటువంటి దుస్ప్రచారాలు నమ్మవద్దు అని పాఠశాల ప్రిన్సిపాల్ విక్కీ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు పోలవరం డబ్బులు వచాయి ప్రిన్సిపాల్ విక్కీ సింగ్ కేరళ వెళ్లిపోయారు ఇంకా రారు పాఠశాల మూసివేయడం జరిగింది అని దుష్ప్రచారం చేయడం జరుగుతుంది కావున తల్లిదండ్రులు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మరాదు విక్టోరియా మాంటీస్సోరి హైస్కూల్ టేకులబోరు గ్రామంలో ( పోలవరం జిల్లా ) యధావిధిగా నిర్వహించడం జరుగుతుంది.అలాగే మా పాఠశాలకు ఎటువంటి బ్రాంచ్ లు లేవు కేవలం టేకులబోరు లో మాత్రమే ఉందిఅని అన్నారు.పాఠశాల యందు జూన్ 5 నుంచి అడ్మిషన్స్ ప్రారంభం నర్సరీ నుండి పదవ తరగతి జరుగుతున్నాయని మీ పిల్లల బంగారు భవిష్యతకు భరోసా మన విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ అని అన్నారు. పోలవరం నిర్వహితులు ఈ ప్రాంతం విడిచి వెళ్లే వరకు పాఠశాల యాదవిధిగా నిర్వహించడం జరుగుతుంది పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకటనలోతెలిపారు.

## కాకినాడ లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదిన వేడుక...



**కాకినాడ (మనసులో మాట) మే 24**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షుడు అడపా జగదీష్, జిల్లా ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల సూర్యప్రసాద్ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు మండపాక నాగబాబు తదితరులు స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేకు కట్ చేసి దానితో పాటు స్వీట్స్కూడా పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్ద మార్కెట్ సెంటర్లో బాటసారులకు మజ్జిగ,చల్లని త్రాగునీరు పంపిణీ చేశారు.అలాగే అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ ద్వారా పేదలకు చికెన్ బిర్యాని, మహిళలకు చీరలు,ఐదు కేజీలు రైస్ బస్తాలు పంపిణీ చేశారు. సుబ్బు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యప్రభ కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . కాగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇటీవఈల తన తనయుడు అమెరికా లో విద్యాబ్యాసం చేస్తున్న కారణం గా ఆమె ఇటీవల అమెరికా వెళ్లారు. ప్రస్తుతం ఆమె అక్కడే ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక శ్రీనివాస్ మండపాక సాయిరాం కాలాడి వెంకటేష్ పేర్ల సత్తిబాబు నవీన్ సంతోష్ శ్రీధర్, కర్రి వీరబాబు తదితరులు పాల్గొన్నారు



## రాజమండ్రిలో భారీ అగ్ని ప్రమాదం..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 24:**

తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం నగరంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక 39 వ వార్డులో మున్సిపాలిటీ బీచింగ్ గోడౌన్ లో మంటలు ఒక్కసారిగా ఎగసి పడ్డాయి. సమాచారం అందుకోగానే ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు 500 బస్తాల బ్లీచింగ్, 400 వరకు పొడి చెత్త, తడి చెత్త డబ్బాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. మున్సిపల్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రాజమహేంద్రవరం నగరంలోని అన్ని ప్రాంతాలకు ఈ గొడౌన్ నుంచే పారిశుధ్యం నిమిత్తం బ్లీచింగ్ సరఫరా చేస్తారు. చుట్టు పక్కల ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించడం, మరోవైపు పెద్ద ఎత్తున మంటలు కారణంగా స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేశారు.





# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **కుతుకులూరు పీహెచ్సీ డాక్టర్ డి. దుర్గాప్రసాద్**

**అనపర్తి ( మనసులో మాట), మే 24:**

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలో బయట తిరిగితే వడదెబ్బకు గురవడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కుతుకులూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ డి. దుర్గాప్రసాద్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా ఉండాలని సూచించారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించాలని శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడివస్త్రంతో పలుమార్లు తుడవాలన్నారు. రానున్న రెండు రోజుల్లో వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సూపర్వైజర్స్ అన్నారు. పలు మెయిన్ రోడ్లలోనూ ప్రజలు తిరిగే ముఖ్య కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

# ఘనంగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజా పుట్టినరోజు వేడుక

**రౌతులపూడి, (మనసులో మాట) మే 24:**

మండలంలోని రౌతులపూడి ములగపూడి గ్రామాల్లో ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రౌతులపూడిలో రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టిసూర్య భాస్కర బాబు ఆధ్వర్యంలో ములగపూడి లో మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతూ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రౌతులపూడిలో దివ్యాంగుల ఉపాధి శ్రామికుల సమక్షంలో యువనేత పైల అశోక్ కేక్ కట్ చేసి సత్య ప్రభరాజాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రామికులకు స్వీట్లు పంపిణీ నిర్వహించారు. ములగపూడి లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సమక్షంలో మండల అధ్యక్షుడు తమరల సత్యనారాయణ చంద్రమౌళి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా వరుపుల సత్యప్రభ రాజా పనిచేస్తున్నారని రాజన్న ఆశయాలు నెరవేర్చడంలో ముందున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత లు పైల వేణుగోపాల్, ఇట్టమ్ శెట్టి అశోక్, రాజవరం తెలుగుదేశం నాయకులు చింతకాయల రాజబాబు, రౌతులపూడి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బండారు సత్యనారాయణ, ఎంపీటీసీ 2 బీజారాజు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు

- **ప్రతి క్లస్టర్లో పండగ వాతావరణం లో మహానాడు**
- **కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**కాకినాడ (మనసులో మాట) మే 24**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు అని, నాలుగు దశాబ్దాల తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా, రాజకీయ వ్యూహాలకు వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందన పొదుపులో భాగంగా మహానాడు 2026 ను ప్రతి నియోజకవర్గం నందు క్లస్టర్ వారీగా నిర్వహించకోవడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ సిటీ నియోజక వర్గం నందు మే 27, 28 వ తేదీలలో క్లస్టర్ వారీగా పది ప్రాంతాల నందు నిర్వహించు మహానాడు ఏర్పాట్లను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం మహానాడు అని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం మే 28 వ తేదీ సందర్భంగా ప్రతి ఏటా మే 27, 28, 29 తేదీలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో జరిగే అతి పెద్ద రాజకీయ వేడుక తెలుగుదేశం పార్టీ నిర్వహించే వార్షిక ఉత్సవమే మహానాడు అని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇందన పొదుపు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మహానాడు 2026 ను మే 27, 28 వ తేదీలలో ప్రతి నియోజకవర్గము నందు క్లస్టర్ వారీగా నిర్వహించడం జరుగుతుందని, కాకినాడ నగరం నందు 10 క్లస్టర్ల లో పది ప్రాంతాలు క్లస్టర్ 1 కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ హాల్, శ్రీనగర్, క్లస్టర్ 2 వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్, సాంబమూర్తి నగర్, క్లస్టర్ 3 లలిత ఫంక్షన్ హాల్, వార్ఫ్ రోడ్, క్లస్టర్ 4 ఎం ఎం ఫంక్షన్ హాల్, జే. రామారావు పేట, క్లస్టర్ 5 వి ఎల్ గ్రాండ్, జగన్నాధపురం, క్లస్టర్ 6 పైండా శ్రీనివాస చలమయ్య కళ్యాణమండపం, క్లస్టర్ 7 సూర్య కళామందిరం, క్లస్టర్ 8 శ్రీరస్తు కన్వెన్షన్ హాల్, రామారావు పేట, క్లస్టర్ 9 క్షత్రియ పరిషత్ కల్యాణ మండపం, క్లస్టర్ 10 పెద్దిరెడ్డి కన్వెన్షన్, భానుగుడి నందు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘనంగా మహానాడును నిర్వహించడం జరుగుతుందని, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అందించు సందేశాలు, తీర్మానాల, కొరకు ప్రతి క్లస్టర్ నందు లైవ్ టెలికాస్ ఎల్ ఈ డి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మే 27 వ తేది న పార్టీ సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పరిపాలన, మరియు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం జరుగుతుందని, మే 28 న స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు పలు తీర్మానాలు ను ఆమోదించడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్, ఒమ్మి బాలాజీ, పలివెల రవి అనంత కుమార్, చింతలపూడి రవి, పంతాడి రాజు, ఎస్ కే రహీమ్, చింతా పేర్రాజు, అమన్ జైన్, మల్లీపూడి నాగ దీపిక, ఎం ఏ తాజుద్దీన్, బోనెపల్లి శ్రీనివాస్, పల్లా సురేష్, ఎండీ ఖాన్, మల్లాడి ఏడుకొండలు, కొనాడ ప్రకాష్, ఓలేటి రత్నసాగర్, బొడ్డు సద్గురు, తదితరులు పాల్గొన్నారు





# కోనసీమలో నిప్పుల కొలిమి

**అమలాపురం( మనసులోమాట) మే24:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఆదివారం నిప్పులు కొలిమిగా తయారైంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ వేడితో జనాలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సుమారు 46 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జన సంచారం లేక రోడ్లన్నీ నిర్మాణాస్యంగా మారాయి. ఉదయం నుండి ప్రజలు ఇళ్ళకే పరిమితమయ్యారు. భానుడు భగభగలతో మూగజీవాలు పశుపక్షాదులు ఎండవేడిని తట్టుకోలేక గిలగలలాడాయి. ఇదే ఉష్ణోగ్రతలు మరో వారం రోజులు పాటు ఉంటాయని వాతావరణ అధికారులు హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత అధిక వేడిలో బయట తిరిగితే కచ్చితంగా వాడగాల్పులకు గురై ప్రణాపాయస్థితిలు ఏర్పడతాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ అధికంగా మంచినీరు త్రాగాలని అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళవలసి వస్తే కూడా వాటర్ బాటిల్ లేదా మజ్జిగతోపాటు తలకు టోపి,రుమాలు,కాటన్ దుస్తులు

# నియోజకవర్గం వైయస్ఆర్సీపీ పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశం



**అనపర్త (మనసులో మాట), మే 24:**

అనపర్తి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశాన్ని, మే 26వ తేదీ మంగళవారం బలబద్రపురంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీ ఉదయం 9:30 గంటలకి సమావేశం ప్రారంభం అవుతుందని ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు వైయస్ఆర్సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం పార్లమెంటరీ వైయస్ఆర్సీపీ కన్వీనర్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్ లతో పాటు, రాష్ట్రస్థాయి పార్టీ పోలింగ్ బూత్ కమిటీల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొంటారని, ఈ సమావేశంలో రానున్న ఓటర్ల జాబితా సవరణ "సర్"కార్యక్రమం పై అవగాహన కల్పించి బూత్ కమిటీ కన్వీనర్లకు నాయకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, శుక్రవారం అనపర్తి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి పేపకాయల రాంబాబు, అనపర్తి బిక్కవోలు రంగంపేట పెదపూడి మండలాల కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), నల్లా శ్రీనివాసరావు, గుత్తుల వెంకటరమణ, రంగంపేట మండల పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీల విభాగం కార్యదర్శి బొడ్డు ముత్యాలరావు, అనపర్తి మండల బూత్ కమిటీల ఇంచార్జ్ కొండేటి భీమేశ్వర స్వామి, సింగంపల్లి మాజీ సర్పంచ్ తుట్టా శివశంకర్, సింగంపల్లి సోమిశెట్టి అప్పారావు, అనపర్తి నియోజకవర్గం పార్టీ బూత్ కమిటీల కన్వీనర్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కౌడ సేవలను విస్తరించాలి...

- చైర్మన్ గా తలాటం ప్రమాణ స్వీకారం

**కాకినాడ (మనసులో మాట) 24**

కౌడ సేవలు అందరికీ అందేలా ప్రతీ సంవత్సరం అభివృద్ధి చేస్తానని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం నాగ సత్యనారాయణ (సత్య) తెలిపారు.కౌడ చైర్మన్గా తలాటం సత్య ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కాకినాడ కుళాయి చెరువులో ఆదివారం గోదావరి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ ఇంకా ప్రజాప్రతినిధులు హాజరై సత్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశం వస్తుందని అందువల్ల కార్యకర్తలు అందరూ మనో ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. ఈ పదవి చాలాకాలంగా ఎవరికి వస్తుందో అనే ఆశగా ఎదురు చూశారని చివరికి అధిష్టానం కట్ట బెట్టిందన్నారు. కౌడ అభివృద్ధికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని చైర్మన్ సత్య అన్నారు. ఈ పదవి రావడానికి కారణమైన వారందరికీ సత్య ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి కొండబాబు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, డిసిసి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, నాయకులు వేగుళ్ళ లీలా కృష్ణ, పెండెం దొరబాబు, ముత్తా నవీన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, పిల్లి అనంతలక్ష్మి, నురుకుర్తి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటరమణ తదితరుల తో పాటుగ భారీ సంఖ్య లో కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన

- ఏలేశ్వరం ఎం.పి .పి గొల్లపల్లి

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 24**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదినం సందర్భంగా పెద్దనాపల్లి గ్రామ ప్రజలందరి మధ్యలో ఆదివారం ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికి పంచి, శుభాకాంక్షలు తెలిపారు. ఏలేశ్వరం మండల ఎం పి పి అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ రథ సారథి నిరంతరం ప్రజలతో మమేకమై అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని మరింత ఉన్నతమైన స్థాయిలో పరిపాలన కొనసాగిస్తూ ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లేలా ఆ భగవంతుని కోరుతున్నానని గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దనాపల్లి గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్.సీ.సీ క్యాడెట్లకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు




**కాకినాడ (మనసులో మాట) మే 24**

యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచే లక్ష్యంతో ఆదివారం కాకినాడ జేఎన్టీయూ, అల్యూమ్ని ఆడిటోరియంలో ఎన్.సీ.సీ క్యాడెట్లకు డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఈగల్ టీమ్ అధికారులు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాడెట్లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు క్షణికానందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సమాజంలో క్రమ శిక్షణకు మారుపేరైన ఎన్‌సీసీ క్యాడెట్లు డ్రగ్స్ నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలని, తమ కళాశాలల్లోనూ, స్నేహితుల్లోనూ దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.డ్రగ్స్ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా 1972 టోల్ ఫ్రీ నెంబర్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడుతాయని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని జిల్లా నుండి పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పిలుపు నిచ్చారు.

# 27, 28 తేదీల్లో క్లస్టర్ స్థాయిలో జరుగనున్న మహానాడును విజయవంతం చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేయడానికి ఇదొక మంచి అవకాశం
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట )మే 24**

ఈ నెల 27,28 తేదీల్లో క్లస్టర్ స్థాయిలో జరగనున్న మహానాడును విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆదివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తల తో మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి క్లస్టర్ స్థాయిలో మహానాడు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో, క్లస్టర్ స్థాయిలో చేయాల్సిన పనులను చర్చించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశంగా ఆయన అభివర్ణించారు. క్లస్టర్ వారీగా పార్టీని బలోపేతం చేసుకోవడానికి, తెలుగుదేశం పార్టీని స్థానిక ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి , క్లస్టర్ పరిధిలో ఈ రెండు సంవత్సరాల కాలంలో జరిగిన మంచి చెడులను చర్చించుకోవడానికి ఈ మహానాడు ద్వారా వీలవుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో విధ్వంసం జరిగిందని, వ్యవస్థలు కుప్పకూలాయని, వాటి నుంచి కోలుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని అందరికీ వివరించాలన్నారు. గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలకు మంచి చేస్తూనే పార్టీని సైతం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ దఫా 'స్త్రీ శక్తి థీమ్' తో మహానాడును నిర్వహించుకుంటున్నామని, కనుక మహిళలను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా పెద్దఎత్తున ప్రోత్సహించాలన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న కుటుంబ సాధికార సారధి దగ్గరి నుంచి బూత్ ఇంఛార్జ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ, క్లస్టర్ కమిటీ సభ్యులు మహానాడులో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జెస్, యూనిట్ ఇంచార్జెస్, గ్రామ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏలేశ్వరంలో ఎమ్మెల్యే సత్య ప్రభ జన్మదిన వేడుక

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 24**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల టీడీపీ పట్టణ కార్యాలయం లో వరుపుల సత్యప్రభ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వర పట్టణ పార్టీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు మూది నారాయణ స్వామి, యువ నాయకుడు బొదిరెడ్డి గోపి అధ్వర్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు మధ్య ఘనం గా నిర్వహించారు. హ్యాపీ బర్త్డే ఎమ్మెల్యే మేడమ్ అంటూ నినాదాలు చేసారు . ఆమె పుట్టినరోజు సందర్భంగా భారీ కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఏలేశ్వరం పట్టణ ప్రజల తరపున ఆమె కు శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గట్టెం పెదకాపు, మామిడి లలిత, రుచి రమేష్, ఎండగుడి నాగబాబు, పెంద్ర శ్రీను, కోణాల వెంక



# యధావిధిగా నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు...

- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) మే 24**



మే నెల 25వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలో పీజీఆర్‌ఏ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రివెన్స్ హాలులోను, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వివేకానంద హాలు లోను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాల కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.ఇన్.వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపం లోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాల లో కూడా సమర్పించ వచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు



## ఘనంగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజా పుట్టినరోజు వేడుక.

**రౌతులపూడి, (మనసులో మాట) మే 24:**

మండలంలోని రౌతులపూడి ములగపూడి గ్రామాల్లో ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రౌతులపూడిలో రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టిసూర్య భాస్కర బాబు ఆధ్వర్యంలో ములగపూడి లో మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతూ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రౌతులపూడిలో దివ్యాంగుల ఉపాధి శ్రామికుల సమక్షంలో యువనేత పైల అశోక్ కేక్ కట్ చేసి సత్య ప్రభరాజాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రామికులకు స్వీట్లు పంపిణీ నిర్వహించారు. ములగపూడి లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సమక్షంలో మండల అధ్యక్షుడు తమరల సత్యనారాయణ చంద్రమౌళి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా వరుపుల సత్యప్రభ రాజా పనిచేస్తున్నారని రాజన్న ఆశయాలు నెరవేర్చడంలో ముందున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత లు పైల వేణుగోపాల్, ఇట్టమ్ శెట్టి అశోక్, రాజవరం తెలుగుదేశం నాయకులు చింతకాయల రాజబాబు, రౌతులపూడి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బండారు సత్యనారాయణ, ఎంపీటీసీ 2 బీజారాజు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బహిర్భూమికి వెళ్ళి ఆపై మృతదేహంగా కనిపించిన సంఘటన ఆదివారం తాడేపల్లిగూడెం (M) కడియద్దలో చోటు చేసుకుందని రూరల్ పోలీసులు తెలిపారు. శనివారం రాత్రి బహిర్భూమికి వెళ్లిన కంకిపాటి విశ్వేశ్వరరావు (60) తిరిగి రాలేదని, గ్రామంలో గాలించిన ఆచూకీ కానరాలేదు. అయితే ఆదివారం ఉదయం గ్రామంలోని చెరువులో మృతదేహంగా కనిపించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృదయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# ఘనంగా రెండోరోజు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ బీజేపీ శిక్షణ శిబిరం

**అమలాపురం( మనసులోమాట) మే24:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ బీజేపీ శిక్షణ మహాభియాన్ శిబిరాన్ని అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీలో రెండవరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, సీనియర్ నాయకులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, కాలేపు సాయి పాల్గొని తమ కాలాంశాల ద్వారా బీజేపీ నాయకులకు ప్రశిక్షణ నిర్వహించారు. వారు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముందుగా సమావేశ ప్రాంగణం నందు ఎగ్జిబిషన్ వీక్షించి, జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మ పార్టీ 'చరిత్రవికాసం' గురించి వివరించారు కాలాంశం కి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీజేపీ పూర్వ పార్టీ జన సంఘ్ పార్టీ స్థాపించిన నాటినుంచి ఆ పార్టీ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ గురించి వివరించి ,1975 లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన తరువాత జరిగిన పరిణామాలు గురించి నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. 1977 వరకు జరిగిన ఎమర్జెన్సీ లో ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురయ్యారో, జనతా పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులు పెట్టారో వివరించారు. ఆ సంవత్సరం లో జరిగిన ఎన్నికలలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. 1980 లో ఆ ప్రభుత్వం పతనం అయ్యాక 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. 1984 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 2 సీట్లు మాత్రమే గెలిచిందని, 1989 లో 86 సీట్లు, 1990 లో లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన రథయాత్ర విజయవంతం అవ్వడం, 1996 లో 161 సీట్లతో అధికారం లోకి వచ్చి 13 రోజుల పాటు వాజ్ పేయి ప్రధానిగా చేసి ప్రభుత్వం కూలిపోయింది. అనంతరం 1998 లో 182 సీట్లతో మళ్ళీ 13 నెలల పాటు ఉన్న ప్రభుత్వం మళ్ళీ అస్థిరత తో 1999 లో మళ్లీ 182 సీట్లతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు ప్రధానిగా వాజ్ పేయి ఉన్నారు. అనంతరం 2004, 2009 ఎన్నికలలో పరాజయం పాలై 2014 లో మోడీ ప్రభంజనంతో బీజేపీ అఖండ విజయం సాధించి పూర్తి మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. 2019, 2024 లో కూడా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారన్నారు. ప్రజల ఆకాంక్ష అయోధ్య రామాలయం నిర్మించిన ఘనత బీజేపీ దే అన్నారు. ప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు సలాది వీరబాబు, చీకరమిల్లి శ్రీనివాసరావు, కొప్పనాతి దత్తాత్రేయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అనకాపల్లి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి డి.రమా వర్మ, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, ఆర్వీ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల పుల్లయ్య నాయుడు, పలువురు రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి వెంకన్న అన్నదాన పథకానికి శిక్షణారూ లక్ష విరాళం

**కొత్తపేట మనసులో మాట మే 24**

ఏడు శనివారం వెంకన్న గా పేరు గాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించి అన్నదానం పథకానికి రూ, 1,00,116 విరాళాన్ని రాజమండ్రి చెందిన పరుచూరి గోపాలకృష్ణ, లక్ష్మీ దంపతులు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు స్వామి చిత్రపటం అందచేశారు.





## ఓటర్ జాబితా పారదర్శకతే కీలకం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...
- మండపేటలో వైఎస్సార్‌సీపీ బి ఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ పై శిక్షణ....

**మండపేట (మనసులో మాట) మే 24**

ప్రజాస్వామ్యంలో ఓటర్ల జాబితా పారదర్శకతే కీలకం అని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్పష్టం చేశారు.మండపేటలో వైఎస్సార్‌సీపీ బి ఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ పై కీలక శిక్షణ సమావేశం స్థానిక కాపు కళ్యాణ భవన్ లో శనివారం నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు విస్తృత స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ప్రొజెక్టర్ ద్వారా పీపీటీ ప్రెజెంటేషన్‌తో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలోని మెళకువలను రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు వివరించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని బి ఎల్ ఏ లకు సూచన చేశారు. అక్రమ చేర్పులు, తొలగింపులు గుర్తిస్తే వెంటనే బి ఎల్ ఓ లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇతర పార్టీల అక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా పారదర్శకతే కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. 2026 ఎన్నికల నేపథ్యంలో జాబితాలో ఒక్క అక్రమ ఓటు కూడా ఉండకుండా చూడాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు.అర్హులైన ఒక్క ఓటర్ కూడా జాబితా నుండి తొలగించకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, వైసిపి టాస్క్ ఫోర్స్ సభ్యులు ఒమ్మి రఘురాం, తోరం గౌతమ్, గొల్లపల్లి డేవిడ్, జిల్లా వైసిపి బూత్ కమిటీ అధ్యక్షులు చీకట్ల కిషోర్, వైఎస్సార్సీపీ స్టేట్ బూత్ కమిటీ కార్యదర్శి మార్గని గంగాధరం, బి.వి.ఆర్. చౌదరి, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు వంటెద్దు వెంకన్న నాయుడు, రాష్ట్ర వైసిపి కార్యదర్శి కర్రి పాపారాయుడు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు సహా భారీ సంఖ్యలో బి ఎల్ ఏ లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుండి తొలగించి, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం జరుగుతుందన్నారు.

## అచ్యుతాపురంలో చిన్నారుల క్రికెట్ టోర్నమెంట్

**గోకవరం (మనసులో మాట), మే 24 :**

గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో కొత్తపల్లి వీరబాబు (చిన్న) ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహించారు. ఈసందర్భంగామండలంలోనిగాదెలపాలెం,అచ్యుతాపురంతదితర 5 గ్రామాల చిన్నారుల క్రికెట్ టీంలు పాల్గొన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులకు వీరబాబు క్రికెట్ పోటీ నిర్వహించి ప్రోత్సహించారు.మూడు రోజులుపాటు నిర్వహించిన ఈటోర్నమెంట్లోగాదెలపాలెంటీం విన్నర్స్‌గా,అచ్చుతాపురంటీంరన్నర్స్‌గానిలిచారు. ఈసందర్భంగాఆదివారంకొత్తపల్లి వీరబాబు గాదెలపాలెం విన్నర్స్ టీంకు (ప్రధమ), అచ్చుతాపురం రన్నర్స్ (ద్వితీయ) టీంకు ట్రోఫీ అందజేశారు.



ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల చిన్నారులు పాల్గొన్నారు

# యానాం రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల సందడి

- ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం
- 20 ఏళ్ల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- గురువులకు ఘన సత్కారం

**యానాం (మనసులో మాట), మే 24:**



యానాం రిసార్ట్స్ లో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేసారు. తాళ్లరేవు మండల పరిధిలోని పిల్లంక సాగి సావిత్రి రామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో 200506వ సంవత్సరంలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులందరూ సుమారు 20 ఏళ్ల అనంతరం యానాం రిసార్ట్స్ కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. రోజంతా ఆట పాటలతో, ఆనందంగా గడిపారు. తోటి స్నేహితులతో కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేస్తారు.. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దాట్ల దేవదానం రాజు, పూళ్ల రామలింగేశ్వర శర్మ, లక్ష్మణశాస్త్రి, నారాయణమూర్తి, శ్రీనివాస్, సూరిబాబు, ప్రకాష్ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు, రామచంద్రమూర్తి తదితరులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేసారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు, కళైమామని అవార్డు గ్రహీతలు, దేవదానం రాజు, పిఆర్ఎల్ స్వామి మాట్లాడుతూ నేటితరం విద్యార్థినీ, విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుందని తద్వారా నైతిక విలువలు అడుగంటి పోతున్నాయన్నారు. పూర్వ విద్యార్థులు తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం పలు కవితలతో అలరించారు. ఓల్డేజ్ హోం, మొబైల్ ఫోన్, ఏఐ టెక్నాలజీలపై పిఆర్ఎల్ చెప్పిన వ్యంగ్య కవితలు అందరినీ కడుపుబ్బ నవ్వించాయి. పలువురు విద్యార్థులు సంగీత, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను కూడా కలుసుకోవడం మధురానిభూతిని కలిగించిందని ఆనందరం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



# దొంగతనం కేసులో పట్టుబడిన రాకేష్

- . రాకేష్ ఇచ్చిన సమాచారంతో బయటపడ్డ పలు దొంగతనాలు

**అనపర్తి (మనసులో మాట), మే 24:**



పలు దొంగతనాలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న జిల్లెల రాకేష్ తన పాపం పండి గ్రామస్తులకు దొరకడంతో పోలీసులు రాకేష్ ను అదుపులోకి తీసుకోగా, మరింత సమాచారం బయటకు రావడం జరిగింది. పోలీసులు రాకేష్ ను విచారించగా ఆ సమాచారంతో మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఆరా తీయడంతో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా డి.ఎస్.పి బి విద్య అనపర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అనపర్తిలో పట్టుబడిన జిల్లెల్ల రాకేష్ ఇచ్చిన సమాచారంతో ఏడు పోలీస్ స్టేషన్లో పరిధిలో 13 దొంగతనాలు బయటపడ్డాయని తెలిపారు. మండపేట కు చెందిన చెల్లూరి జగదీష్ కుమార్, చెల్లూరి వీరేంద్ర కుమార్, పెనుగొండకు చెందిన ద్వారపూడి సత్యనారాయణను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా 13 కేసుల్లో నేరాలు అంగీకరించారని వారిచ్చిన సమాచారం మేరకు రూ. 57 లక్షల విలువైన 380 గ్రాముల బంగారు ఆభరణాలు, 6.5 వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని డి.ఎస్.పి తెలిపారు. అనపర్తి, కడియం, అంగర పోలీస్ స్టేషన్లో రెండేసి కేసులు చొప్పున, అంగర, తాడేపల్లిగూడెం, పెనుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్క కేసు ఛేదించడం జరిగిందని డి.ఎస్.పి బి విద్య వివరించారు. నేరస్తులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు డి.ఎస్.పి తెలిపారు. కేసుల పరిష్కారంలో ఎంతో చొరవ చూపిన అనపర్తి సిఐ సుమంత్, ఎస్ఐ శ్రీను నాయక్, ఏఎస్ఐ పి రఘు, పీసీలు ఎస్ వెంకట్రావు, జీ తమ్మారావు, వి త్రిమూర్తులు, బి సత్యనారాయణను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించినట్టు డీఎస్పీ బి విద్య తెలిపారు.



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**పిఠాపురం,(మనసులో మాట) మే 25:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో గల పాడా కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రజా వేదికకు పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల డివిజనల్, మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని పీడీ ఆదేశించారు. పాడా కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి నేరుగా రాలేని అర్జీదారులు, తమ సమస్యలపై ఉన్న అర్జీలను ప్రభుత్వం కేటాయించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో ఫిర్యాదులను సమర్పించండి: కలెక్టర్



**ఏలూరు, మే, 24(మనసులో మాట)**

ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల 25వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.

ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) సేవలను ఈ నెల 25వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు.

అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:

☐ https://meekosam.ap.gov.in

ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సిపిఐ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ బోడ. వజ్రం మృతి....

**చింతలపూడి(మనసులో మాట) మే 24:**



సిపిఐ చింతలపూడి మండల కమిటీ సభ్యులు బోడ వజ్రం (82) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులు ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వసంతరావు మాట్లాడుతూ బోడ. వజ్రం 1973వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం తీసుకున్నారని, ఆయన వ్యవసాయ కార్మిక కుటుంబం నుంచి వచ్చారని,కూలి పని చేసుకుని జీవించేవారని ఆయన తెలిపారు. ఆయన కమ్యూనిస్టు పార్టీలో వచ్చేనాటికే కమ్యూనిస్టు పార్టీ పాత చింతలపూడి గ్రామంలో బలంగా ఉండేదని అన్నారు.1975 సంవత్సరంలో గాంధీనగర్ కాలనీలో పేదలకు ఇళ్ల స్థలాల పోరాటంలో మాదాసు. శేషగిరిరావు, కాశిల తో కలిసి పోరాటం చేసి పేద ప్రజలకు పట్టాలి ఇప్పించారని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘంలో బాధ్యతలు తీసుకుని పనిచేశారని ఆయన తెలిపారు. చింతలపూడి మండల పరిధిలో పాత చింతలపూడి, గనిజర్ల, ఎర్రగుంటపల్లి, రేచర్ల, వెంకటాపురం గ్రామంలోని అటవిపంజర భూములు పేద ప్రజలకు పంచిపెట్టాలని జరిగిన పోరాటానికి నాయకత్వం వహించారని ఆయన అన్నారు. ఆయన గతంలో ఎంపీటీసీగా ఎన్నికయి, పేదలకు అండగా ఉంటు తన బాధ్యత నిర్వర్తించాడని తెలిపారు. చింతలపూడి పొందపడకల ఆస్పత్రి, బస్సు డిపో కోసం పోరాటం చేశారని ఆయన తెలిపారు. తమ్మిలేరు జలాశయం ఎత్తిపోతల పథకం పెట్టి చింతలపూడి పెద్ద చెరువు సాగు, త్రాగునీరు అందించాలని ఆందోళనలో ఆయన పాల్గొన్నారని ఆయన అన్నారు. పాత చింతలపూడి కి చెందిన చెరువుల అభివృద్ధికి స్మశాన వాటిక కోసం కృషి చేశారని ఆయన తెలిపారు. చింతలపూడి,లింగపాలెం కామవరపుకోట, టీ నర్సాపురం మండలంలో పేద ప్రజలకు అటవి బంజర భూముల పట్టాలు ఇప్పించే పోరాటంలో పాల్గొన్నారని ఆయన అన్నారు. పాత చింతలపూడి కమ్యూనిటీ హాల్ సిపిఐ ఎంపీ అజీజ్ భాషా నిధులు మంజూరు చేయించి కమ్యూనిటీ భవన నిర్మాణం చేయించారని ఆయన తెలిపారు. చింతలపూడి చుట్టుప్రక్కల పేదలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్యం అందేలా చూశారని ఆయన అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో చింతలపూడి మండలానికి చెందిన గణిజర్ల, వెంకటాద్రి గూడెం, వెంకటాపురం,కాంతంపాలెం, పాత చింతలపూడి కి చెందిన పేద ప్రజలకు పట్టాలిప్పించారని ఆయన తెలిపారు. సుదీర్ఘకాలంగా సిపిఐ కమిటీ సభ్యులుగా, జిల్లా కౌన్సిల్ మెంబర్గా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. చింతలపూడి లో సిపిఐ పార్టీ పిలుపు నందుకొని వనసంరక్షణ సమితుల నిర్మాణంలో కీలకంగా వ్యవహారించారు. వివాదరహితుడు, పార్టీలకు అతీతంగా పనిచేసి వివాడారాహితుడుగా మంచి పేరు తెచ్చుకున్న ఏకైక వ్యక్తి బోడ వజ్రం అన్నారు. ఆయన పార్థివ దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి మామిళ్ళపల్లి. వసంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి. వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి. శ్రీనివాస్ డాంగే, ఉప్పులూరి. హేమ శంకర్, సిపిఐ చింతలపూడి మండల కార్యదర్శి తొర్లపాటి.బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల. గురవయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత.కృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు టీవీఎస్ రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి. రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్లు బొడ్డు. వెంకటేశ్వరరావు, జగ్గవరపు.ముత్తారెడ్డి పలువురు నివాళులర్పించారు. అనంతరం సిపిఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని పార్టీ లాంఛనాలతో ఖననం చేశారు.

## గ్రంథాలయ వేసవి శిబిరంలో ఆధ్యాత్మిక పుస్తకాలపై బోధ

**ఏలూరు, మే 24(మనసులో మాట)**



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాగ్రంథాలయసంస్థ ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం సమ్మర్ క్యాంప్ ఎంతో వినోదాత్మకంగా శిక్షణ తరగతులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఈరోజు ముందుగా చిన్నారులకు ప్రతి ఆదివారం చదవడంమాకిష్టం కార్యక్రమంలో భాగంగా నాల్గవ ఆదివారం కథలు చెప్పడం కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ సిబ్బంది పుస్తకపఠనంలోని నీతికథలనుబోధించి కథల్లోని నీతినుచిన్నారులచేత చెప్పించడం జరిగింది. అనంతరం ప్రముఖ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అనగాని శ్రీ రామచంద్రమూర్తి రిసోర్స్ పర్సన్ గా పాల్గొని చిన్నారులకు "ధర్మనిష్ట" అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చెబుతూ వాటిలోని పురాతన నీతికథలనుబోధిస్తూ నీతినీ చిన్నారుల చేత వివరించారు. అనంతరంతల్లిదండ్రులను ఎలాగౌరవించుకోవాలి అనే వాటిపై శిక్షణ అందించారు. అనంతరం ఆంధ్రాడైరీ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ చలసాని వెంకట సురేంద్ర (పెప్సి) రిసోర్స్ పర్సన్ గా పాల్గొని చిన్నారులకు ఆకర్షించే సరదాఆటలు ఆడించారు. అనంతరం ప్రతి ఆదివారం మాదిరిగానే ఏదో ఒక పోటీలు నిర్వహించడంలో భాగంగా ఈ ఆదివారం చిన్నారుల చేత గ్రంథాలయ సిబ్బంది మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మ్యూజికల్ చైర్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డిప్యూటీ లైబ్రేరియన్ నారాయణరావు చేతులమీదుగా బహుమతులను అంద జేశారు. అనంతరం డాక్టర్ తునుగుంట్ల శ్రీరామ్మూర్తి (USA) లో ఉంటున్న వారి జన్మదినోత్సవం సందర్భంగా చిన్నారులకు స్నాక్స్ పంచి పెట్టారు. ఈ శిక్షణ తరగతులను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ నారాయణ రావు పాల్గొని పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది బి రమేష్ బాబు,ఎండి అస్లాం పాషా,బీవీఎస్ లక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యదర్శిగా జక్కంపూడి

**అమలాపురం, మే24 (మనసులో మాట )**

ఆదుర్రు గ్రామానికి చెందిన జక్కంపూడి శ్రీనివాసు (వాసు)ను అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం వైయస్సార్సిపి కార్యదర్శిగా నియమించారు. దీనికి సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నుంచి శనివారంఆదేశాలు వెలువడ్డాయిఅని ఆయన ఆదివారం తెలిపారు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తానని వాసు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, పి.గన్నవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ కు వాసు కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ పశువుల రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎటపాక సర్కిల్ పోలీసుల ప్రత్యేక నిఘా-
- ఎటపాక సర్కిల్ సీఐ వి . కృష్ణ



**ఎటపాక,( మనసులో మాట ) మే 24:**

పోలవరం జిల్లా ఎటపాక మండల పోలీస్ సర్కిల్ పరిధిలో బక్రీద్ పండుగ సందర్భంగా ఎవరైనా పశువుల అక్రమ రవాణా కొనసాగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎటపాక సర్కిల్ సీఐ వి. కృష్ణ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అమిత్ భర్దర్ ఆదేశములు మేరకు భక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం మరియు చట్ట విరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు అడ్డతీగల సర్కిల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. హైకోర్టు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెక్ పోస్టులు, ప్రధాన రహదారుల మరియు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. పశువుల అక్రమ రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

# సుశర్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు (మనసులో మాట), మే 24:**

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి అవార్డు అందుకున్న ప్రముఖ కవి, వక్త యామిజాల సుబ్రహ్మణ్య శర్మ (సుశర్మ) కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. ఇటీవల సుశర్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు నన్నయభట్ట పీఠానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన మృతి కళారంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పి సుబ్బారావు, మన్నె రత్నకుమారి, తాతపూడి మారుతి రావు , ఎలుబూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వ హైందవ పరిషత్ పిఠాపురం, కాకినాడ జిల్లా నూతన కమిటీల ప్రమాణ స్వీకారం

- •ధర్మ పరిరక్షణకు కృషి చేస్తామని నూతన బాధ్యుల ప్రతిజ్ఞ

**పిఠాపురం, (మనసులో మాట ) మే 24:**



పిఠాపురంలోని జైగణేష్ స్వామి ఆలయంలో విశ్వ హైందవ పరిషత్ పిఠాపురం పట్టణ,కాకినాడ జిల్లా నూతన కార్యవర్గ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు దువ్వా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సూర్య అకోండి, కార్యదర్శి మణికుమార్ ఆధ్వర్యంలో నూతన బాధ్యులకు పదవీ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు హిందూ ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత, సేవా కార్యక్రమాల ద్వారా హిందూ సమాజాన్ని బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆలయ పండితులు వీరికి వేద ఆశీర్వచనం అందించారు.

కాకినాడ జిల్లా అధ్యక్షులుగా ఓబ్ సింగ్ డియోరా, ఉపాధ్యక్షులుగా కనకరాజులు బాధ్యతలు స్వీకరించారు. పిఠాపురం కమిటీ గౌరవ అధ్యక్షులుగా రేపాక రమేష్, అధ్యక్షులుగా కొండేపూడి శివనారాయణ, ఉపాధ్యక్షులుగా చక్రవర్తుల వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు . ప్రధాన కార్యదర్శిగా గుదిమెళ్ళ వెంకటేష్, కార్యదర్శిగా ధనాల వెంకటరమణ, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా కొమ్మూరి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. యువ విభాగానికి సోటుసింగ్ డియోరా (అధ్యక్షులు), రాయవరపు నాగ ఆర్యన్ (ఉపాధ్యక్షులు) ఎంపికవగా, మహిళా విభాగానికి కంచపు చిట్టమ్మ (అధ్యక్షురాలు), మేడిబోయిన సత్యగౌరి (ఉపాధ్యక్షురాలు) బాధ్యతలు చేపట్టారు.

సేవా విభాగం కన్వీనర్‌గా కంచపు పోలా సుబ్రహ్మణ్యం, లీగల్ సెల్ అడ్వైజర్‌గా ముమ్మడి శ్రీనివాసరావు, గోరక్ష కన్వీనర్‌గా బర్రె గోవిందరాజులు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఐ సోనాబాబు, జే వరప్రసాద్, జి దొరబాబు, ఆర్ గోవిందరాజులు, ఏ గోపాల్, వి చంద్రశేఖర్, జి వెంకట సత్యనారాయణ, ఈపూరి మధు బాధ్యతలు స్వీకరించారు హిందూ ధర్మ వ్యాప్తికి, పరిరక్షణకు విశ్వ హైందవ పరిషత్తు కృషి చేస్తుందని సంఘ సభ్యులు తెలిపారు.

# మహానాడు విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- నియోజకవర్గంలో 10 క్లస్టర్ల ఆధ్వర్యంలో మహానాడు ఏర్పాటుకు చర్యలు
- సీనియర్ కూటమి నాయకుడు వాసంశెట్టి సత్యం పిలుపు

**కాజులూరు మనసులో మాట మే 24**



కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సీనియర్ కూటమి నాయకుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కోలంక విగ్నేశ్వర కన్వెన్షన్ హాల్లో క్లస్టర్ ఇంచార్జ్ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ఎనిమిది గ్రామాలకు సంబంధించి 27,28 తేదీలలో నియోజకవర్గ పరిధిలో మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాన్ని 10 క్లస్టర్లుగా విభజించి ప్రతి క్లస్టర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారని పేర్కొన్నారు.

మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సమావేశాలు నిర్వహిస్తూ మహానాడు ప్రాధాన్యతను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వేదికగా మహానాడు నిలవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి యువత, మహిళలు, రైతులు, పార్టీ శ్రేణులు అందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. మహానాడు సందర్భంగా వచ్చే అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతి, తాగునీరు, పార్కింగ్, భోజన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌కు బాధ్యులను నియమించి కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ మహానాడు విజయవంతానికి అందరూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డి సి లు దాట్ల విజయ గోపాలరాజు, పేపకాయల బాబ్జి, తెదేపా అధ్యక్షుడు చవ్వాకుల నారాయణ మూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు దాట్ల బుచ్చిబాబు, బొక్కా ఆదినారాయణ, దుర్గారావు, నందికొల్ల అన్నవరం, కుడిపూడి కొండ, నీటి సంఘాల అధ్యక్షులు రాయుడు కొండ, బొండా కృష్ణ, బూరెల పెదకాపు, నామా సూరిబాబు, గుబ్బల అర్జున్, భూపతిరాజు రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ కు వ్యక్తి మృతి....ప్రభుత్వం ఆదుకోవాలి...

**మండపేట (మనసులో మాట) మే 24**

ఎండ ధాటికి ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం నుండే భానుడు తన ఉగ్ర ప్రతాపాన్ని చూపాడు. సైకిల్ పై తన భార్యకు భోజనం ఇవ్వడానికి వెళ్ళి వస్తూ వడదెబ్బ కు గురై వ్యక్తి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండపేట మండలం ఇప్పనపాడు లింగరాజు పేట కు చెందిన తిరుసూల సత్యనారాయణ(50) మండపేట పాత వేర్ హౌస్ గొడన్ ( కొత్త ప్రభుత్వ ఆసుపత్రి) ఆవరణ లో ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయం లో పనిచేస్తున్నాడు. అతని భార్య వీర ద్వారపూడి లో స్వీట్ షాప్ లో పనిచేస్తుంది. ఈ నేపథ్యం లో ఆదివారం ఆమె కు భోజనం క్యారేజ్ ఇచ్చి వచ్చేందుకు సైకిల్ పై ఇప్పన పాడు తన ఇంటి నుండి బయలు దేరాడు. ద్వారపూడి వెళ్ళి భార్య కు క్యారేజ్ ఇచ్చి తిరిగి ఇప్పన పాడు తన ఇంటికి సైకిల్ పై బయలుదేరాడు. కాగా లింగరాజు పేట లో తమ ఇంటి సమీపం లో వచ్చేసరికి ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. వడదెబ్బ కు ప్రాణం గాల్లో కలిసిపోయింది. అక్కడవున్న వారు తక్షణమే పి ఎం పి కి చూపించారు. అప్పటికే ప్రాణం పోయిందని వైద్యులు చెప్పారు. కాగా మృతుడికి పావని అరుణా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరికి వివాహాలు అయ్యాయి. భార్య భర్త పనిచేసుకుని జీవనం సాగిస్తున్నారు. కుటుంబ ఆధారం కోల్పోవడం తో ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.



## బీసీవైలో ముమ్మరంగా చేరికలు



- **గొల్లప్రోలు మండలం**

**పిఠాపురం , (మనసులో మాట) మే 24:**

భారత చైతన్య యువజన పార్టీ బలోపేతమే లక్ష్యంగా గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో ఆదివారం చేరికల కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం బేతా యేసు ప్రకాష్ తన అనుచరులతో కలిసి బీసీవై పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శీరం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ విచ్చేసి బేతా యేసు ప్రకాష్ సహా పలువురు నాయకులు కి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్న బీసీవై పార్టీ సిద్ధాంతాలను నమ్మి విద్యావంతులు పార్టీలోకి రావడం శుభపరిణామన్నారు. రాబోయే రోజుల్లో పిఠాపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు జి.వి.ఎస్. ఎన్ రాజు, మూర్కుత్తే శివ, యూత్ కన్వీనర్ పీతల రాజా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కు పిఠాపురం టీడీపీ నేతల శుభాకాంక్షలు



**పిఠాపురం,( మనసులో మాట) మే 24:**

ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పి. భరతభూషణ్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని ఆర్టీసీ భవన్ ఆవరణలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాదగయ క్షేత్ర మాజీ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్ ఇతర నాయకులు చైర్మన్ భరతభూషణ్‌ను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పిఠాపురంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి మరియు పురుహూతికా అమ్మవార్ల పవిత్ర చిత్రపటాన్ని భరతభూషణ్‌కు బహుమతిగా అందజేశారు.

## ఏడిద లో వడగాల్పులు తో వృద్ధురాలు మృతి....

**మండపేట (మనసులో మాట) మే 24**

మండపేట మండలం ఏడిదలో ఆదివారం వడ గాల్పులు కు వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏడిద అంబేద్కర్ కాలని కి చెందిన బూరిగ కన్నమ్మ (80) వడగాల్పులు కు మృతి చెందారు. ఆమె భర్త సుబ్బారావు గతంలో మృతి చెందారు. ఆమె కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు బురిగ ఆనందరావు వద్ద ఉంటున్నారు.

# పేదవారికి రూ 20కే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన

- **గోకవరం మండలం బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్నదొర**

**గోకవరం (మనసులో మాట), మే 24 :**



మండల కేంద్రం గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని వీర్లంకపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్నదొర ఆధ్వర్యంలో మండల కోశాధికారి ముమ్మిడి వరపు రామకృష్ణ సమక్షం లో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో సంవత్సరానికి రూ 20 కట్టి పీఎం ఎస్బి వై ఇన్సూరెన్స్ బీమాలో భాగంగా పెద్ద ఎత్తున దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రతి పేదవాడికి అండగా భారతీయ జనతా పార్టీ ఆలోచనకు నిదర్శనమే పీఎం ఎస్బి వై పథకమని ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడమే లక్ష్యంగా కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు గోకవరం మండల సీనియర్ నాయకుడు మట్ట మంగరాజు సూచనల మేరకు గోకవరం మండలంలో ఉన్న ప్రతి పంచాయతీకి, ప్రతి గ్రామానికి, ప్రతి గడపకి, ప్రతి వ్యక్తినీ ఈ పథకంలో చేర్చడానికి ఆదివారం మొట్టమొదటిగా వీర్లంకపల్లి గ్రామంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే మండలం మొత్తం ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

**పేదవారికి రక్షణగా నిలిచేదే పి ఎం ఎస్ బి వై**

పేదవాడి దగ్గర నుండి కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా రక్షణ కల్పించినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ ఆపద కలిగితే అండగా నేనున్నాను అని భరోస ఇచ్చే విధంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రూపకల్పన చేయడం జరిగిందని, సంవత్సరానికి రూ 20 కట్టి పీఎం ఎస్బి వై ఇన్సూరెన్స్ బీమా తీసుకున్న వారికి ఏదైనా యాక్సిడెంట్ ల్ గా కాలు గాని, చెయ్యి గాని విరిగిపోయి పనిచేయకపోతే రూ 25 వేల నుండి లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవుతుందన్నారు. అలాగే ప్రాణ హాని జరిగితే రెండు లక్షల వరకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఇవ్వబడుతుందన్నారు. ఈ పథకానికి లబ్ధిదారుని ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తప్పనిసరిగా ఇవ్వవలసి ఉంటుందన్నారు. మీరు చెల్లించే రూ 20 రూపాయలు బ్యాంకు అకౌంట్ ద్వారానే జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి చిన్నబాబు, నంగిరెడ్డి అంజి, నంగిరెడ్డి త్రినాథ్, పుప్పాల వీరబాబు, నంగిరెడ్డి రామచంద్రరావు, మహిళలు పాల్గొన్నారు

# దొంగతనం కేసులో పట్టుబడిన రాకేష్





- **. రాకేష్ ఇచ్చిన సమాచారంతో బయటపడ్డ పలు దొంగతనాలు**

**అనపర్తి (మనసులో మాట), మే 24:**

పలు దొంగతనాలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న జిల్లెల రాకేష్ తన పాపం పండి గ్రామస్తులకు దొరకడంతో పోలీసులు రాకేష్ ను అదుపులోకి తీసుకోగా, మరింత సమాచారం బయటకు రావడం జరిగింది. పోలీసులు రాకేష్ ను విచారించగా ఆ సమాచారంతో మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఆరా తీయడంతో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా డి.ఎస్.పి బి విద్య అనపర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అనపర్తిలో పట్టుబడిన జిల్లెల్ల రాకేష్ ఇచ్చిన సమాచారంతో ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 దొంగతనాలు బయటపడ్డాయని తెలిపారు. మండపేటకు చెందిన చెల్లూరి జగదీష్ కుమార్, చెల్లూరి వీరేంద్ర కుమార్, పెనుగొండకు చెందిన ద్వారపూడి సత్యనారాయణను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా 13 కేసుల్లో నేరాలు అంగీకరించారని వారిచ్చిన సమాచారం మేరకు రూ. 57 లక్షల విలువైన 380 గ్రాముల బంగారు ఆభరణాలు, 6.5 వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని డి.ఎస్.పి తెలిపారు. అనపర్తి, కడియం, అంగర పోలీస్ స్టేషన్లో రెండేసి కేసులు చొప్పున, అంగర, తాడేపల్లిగూడెం, పెనుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్క కేసు ఛేదించడం జరిగిందని డి.ఎస్.పి బి విద్య వివరించారు. నేరస్తులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు డి.ఎస్.పి తెలిపారు. కేసుల పరిష్కారంలో ఎంతో చొరవ చూపిన అనపర్తి సిఐ సుమంత్, ఎస్ఐ శ్రీను నాయక్, ఏఎస్ఐ పి రఘు, పీసీలు ఎస్ వెంకట్రావు, జీ తమ్మరావు, వి త్రిమూర్తులు, బి సత్యనారాయణను జిల్లా ఎస్పీ నరసింహా కిషోర్ అభినందించినట్టు డీఎస్పీ బి విద్య తెలిపారు.

# పి జి ఆర్ ఎస్ కు హాజరయ్యే ప్రజలకు కలెక్టర్ సూచనలు

**ఏలూరు, మే, 24(మనసులో మాట)**



వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ meekosam.ap.gov.in ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు.

మనసులో మాట

# ఆకు రౌడీ చేష్టలకు భయపడేది లేదు

- **గత 15 ఏళ్లలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ చేసింది శూన్యం**
- **కూటమి నాయకులు**

**నూజివీడు(మనసులో మాట)మే 24:**



వైసిపి నాయకులు నిర్వహించిన మామిడి,మొక్కజొన్న రైతుల సమీక్షా సమావేశంలో మాజీ శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు మాట్లాడిన మాటలకు సమాధానంగా నూజివీడు మంత్రివర్యుల కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడారు. రైతుల కోసం సభ పెట్టి రైతుల గురించి మాట్లాడకుండా ఒక రౌడీలా ప్రవర్తించడం మీకే చెల్లిందని అన్నారు. తల్లికి చెల్లికి అన్నం పెట్టని వారు రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తానంటే ప్రజలు నమ్మే అంత అమాయకులు కాదని ఎద్దేవా చేశారు. మీరు గతంలో చేసిన దౌర్జన్యాలు, అరాచకాలు ముట్టి మాఫియా లను ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పాలడుగు వెంకటరావు, కోటగిరి హనుమంతరావు లకు వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అని ప్రశ్నించారు.? మీ రాజకీయ జీవితం భ్రష్టు పట్టింది.... వచ్చే ఎన్నికల్లో మీకు సీటు లేదు, మీరు ఎమ్మెల్యే అయ్యేది లేదు అని విమర్శించారు. లక్ష కోట్లు దోచుకున్న దొంగ మీకు గురువు ఎలా అయ్యాడని ప్రశ్నించారు. తల్లికి చెల్లికి అన్నం పెట్టనివారు మీకు గురువా అందరూ దొంగలే అని, పార్టీ దొంగల పార్టీ అని, రౌడీల పార్టీ అని మరోసారి నిరూపించుకున్నందుకు ధన్యవాదాలు అని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యకర్తలపై నాయకులపై అనేక కేసులు పెట్టి వేధించిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. మా మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గురించి మాట్లాడుతున్నారు కదా మీరు సంపాదించిన మీ ఆస్తిని దానం చేస్తే మా మంత్రివర్యులు మేము కూడా దానం చేయడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. మేము గతంలో మామిడి రైతులు గురించి వాళ్లు పడుతున్న ఇబ్బందుల గురించి ఎంతమంది అధికారులు కలిసి, మాకు రావలసిన హక్కులను రైతులకు కావలసిన సబ్సిడీ పొందాము. కానీ మీరు ఇలా రోడ్డుమీద పడి రౌడీయిజం చేస్తూ ప్రజల రెచ్చగొట్టడం సమంజసంగా ఉందా అని ప్రశ్నించారు. వ్యవసాయ యంత్రాలు,పనిముట్లకు వివిధ కేటగిరి వారిగా సామాజిక వర్గాలకి 70 శాతం 90% సబ్సిడీ రుణాలు అందించి రైతులను కూటమి ప్రభుత్వం ఎంతగానో ఆదుకుంటుందని గుర్తు చేశారు. మీరు పాలించిన 15 సంవత్సరాల్లో మామిడి రైతులు ఎన్నోసార్లు ఇబ్బంది పడ్డారని, మీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ధాన్యం కొన్న 24 గంటల్లో డబ్బులు జమ చేస్తుందని,రైతులకు మీ ప్రభుత్వంలో మీరు చేసినది శూన్యం, మీ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో, రైతులకు చుక్క నీళ్ళు లేకుండా ఎంత ఇబ్బంది పడ్డారో మీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నూజివీడు పట్టణ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మార్ అప్పారావు కాలనీ ప్రజలు ఎప్పటికీ మౌలిక సదుపాయాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, కాలనీ వాసులకు మీరు ఏమి చేశారని ప్రశ్నించారు. మీరు 15 ఏళ్లగా చేయని పట్టణ అభివృద్ధి కేవలం రెండు ఏళ్లలో సుమారు.రూ. 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులుచేశామని పేర్కొన్నారు. గతంలో మీరు శంకుస్థాపన చేసి మధ్యలో నిలిపేసిన సిసి రోడ్లు మేము పూర్తి చేశామని గుర్తు చేశారు. నూజివీడు పట్టణంలో త్రిబుల్ ఐటీ నిర్మించామని చెప్పుకుంటూ,మౌలిక సదుపాయాలు నిర్మించకుండా,మురుగునీటి వ్యవస్థ నిర్మించకుండా చుట్టుపక్కల ప్రజలను నానా ఇబ్బందులు పెడుతూ అనారోగ్యాలకు గురిచేసి ఇబ్బంది పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. మౌలిక వసతులు సదుపాయాలు నిర్మించి మురుగు నీటి వ్యవస్థని నిర్మించి పైపులైన్లు వేసి శాశ్వత పరిష్కారం చేసింది మా మంత్రివర్యులని అన్నారు. మంత్రివర్యులు రాష్ట్రమంతా పర్యటించాలని ఒక నూజివీడు పట్టణానికి మంత్రి కాదని కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మీరు మాట్లాడుతున్నారని,ఎద్దేవా చేశారు. పట్టణంలో మూడున్నరకోట్లతో డ్రైనేజీ, రోడ్లు,మరియు సెంట్రల్ లైటింగ్, పనులు ప్రారంభించింది మేము కాదా అని,ఇవి మీ కళ్ళకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. మూడున్నర కోట్లతో మురుగునీటి పైప్లైన్ వ్యవస్థ త్రిబుల్ ఐటీ కి నిర్మించింది కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. మంత్రివర్యులు ఒక బీసీ నాయకుడని ఆయన నాయకత్వంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని దాన్ని చూచి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అవాకులు చవాకులు పేలుకుతున్నారని తీవ్రంగా విమర్శించారు. మీరు అవాస్తవాలు మాట్లాడుకుంటూ పోతే రానున్న 2029 ఎన్నికల్లో 11 నుంచి సున్నా కి మీ సీట్లు పడిపోతాయని గుర్తు చేసుకోండి అని అన్నారు. అదేవిధంగా ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రఘు మాట్లాడుతూ ఒక అబద్ధాన్ని పదేపదే మాట్లాడి నిజం చేసే ప్రయత్నంలో వైసిపి పార్టీ పి, ఎచ్, డి,చేసిందని బాబాయి శవాన్ని బాత్రూం లో దాచి పెట్టి ఛానల్ లో తెలుగుదేశం పార్టీ వారు చంపారని చెపుతూ మామీద నెట్టే ప్రయత్నంగా ఎన్నో రోజులు దుష్ప్రచారం చేశారని గుర్తు చేశారు. మీ ప్రభుత్వం గతంలో డ్రిప్ ఇరిగేషన్, వివిధ వ్యవసాయ పనిముట్లు, రాయితీలను నిలిపివేసి, ఒక చుక్క నీరు కూడా ఇవ్వకుండా రైతులను ఎండకట్టింది మీరు కాదా అన్నారు. మీ చరిత్ర పెద్ద గొప్పది కాదని కోటగిరి హనుమంతరావు ని వెన్నుపోటు పొడిచి పార్టీ మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. నేను రౌడీ అని ఒప్పుకుని నిజం చెప్పినందుకు అనేక ధన్యవాదాలు అని హాస్యంగా ఖండించారు. మీ పుత్ర రత్నం చాలా గొప్ప నాయకుడని పగలల్లా, పడుకుని రాత్రిపూట నగరమంతా తిరుగుతూ ఎన్నో అరాచకాలు చేస్తున్నట్లు మీ పార్టీ నాయకులే అవాక్కవుతున్నారని భయపడుతున్నారు అని గుర్తు చేశారు. వై, ఎస్, ఆర్, సి,పి. పార్టీ నాయకుడు తమ చెల్లికి తల్లికి న్యాయం చేయనోడు రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ 2029 గెలిచేది కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేసుకోమని అన్నారు. నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఎద్దేవ చెసారు. 2014 19 లో చింతలపూడి ప్రొజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి రైతులను కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు.నిధులను పక్కదారి పట్టించి మింగేసింది మీరని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ ఎస్టీ సప్లై ను మరియు వ్యవసాయ పనిముట్ల రాయితీలను అందించి రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం,కూటమి ప్రభుత్వం అని తెలిపారు. నూజివీడు రైతులను ఆదుకుంటున్న ఏకైక మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ఎందుకంటే గతంలో రైతుల పొలాలు ఎండగట్టిన మీరు, అదే రైతులను అన్ని విధాలు ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి నూజివీడు నియోజవర్గంలో చెరువులను వీటితో నింపి రైతులకు సాగునీరు అందించిన ఘనత మన మంత్రివర్యులు కొలుసు పార్థసారదని గుర్తు చేశారు.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యన్నారాయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయాలు ఖండిస్తూ వాళ్లకి నివాళులర్పిస్తూ మాట్లాడిన మాటలు మంత్రివర్యులు ఎవరిని ఉద్దేశించి మాట్లాడారు,మీరు మాట్లాడుతూ 2029 లో మేము వస్తే ఫుట్బాల్ ఆడుతామని అన్న దానికి సమానంగా మమ్మల్ని ఏమి చేయలేరు అన్న మాటని వక్రీకరించి పక్కదారి పట్టించి మంత్రివర్యులను దుర్భాషలాడడం మంచి పరిణామం కాదని అన్నారు. 2029లో మేము నెగ్గిన నెగ్గకపోయినా మీకు అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చిన మంత్రివర్యులు దాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. 2029 లో వచ్చే ఎన్నికలలో గెలుపు ఓటములు ప్రజలే తెలుస్తారని, ప్రజలు అంతిమ ప్రభువులని అప్పటివరకు వేచి ఉండాలని అన్నారు. ఇలా రౌడీయిజం చేసి బెదిరిస్తే ప్రజలు ఊరుకోరని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అన్నారు. ముసునూరు దళిత నాయకుడు బాబీ మాట్లాడుతూ దళితులను అక్కున చేర్చుకున్నది అభివృద్ధి పథంలో నడిపేది చట్టసభల్లో ప్రవేశాలు కల్పించింది, ఒక్క తెలుగుదేశం పార్టీ అని, మిగిలిన పార్టీలు దళితులను ఒక ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేసిన పార్టీలని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రముఖులు అన్నే నాని మాట్లాడుతూ దువ్వెనతో మీసాలు దువ్వుతే జడిచేది ఎవరూ లేరని అన్నారు. రౌడీయిజం,మీరు చేసే అరాచకాలు చూచి ఉండలేకే మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ మా పార్టీలో చేరుతున్నారని మా నాయకుడి వద్దకు పరుగులు తీస్తున్నారని గుర్తు చేశారు. మీ చరిత్ర అంత గొప్పదేమి కాదని మీరు అనేక పార్టీలు మారారని తెలిపారు. నూజివీడు త్రిబుల్ ఐటీ తెచ్చామని చెప్పుకుంటున్న మీరు ఎంతోమంది కాళ్లు పట్టుకుని నూజివీడుకు తరలించారని, కాని దాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసారని గుర్తుచేశారు. మంత్రివర్యుల తండ్రి గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఘాటుగా విమర్శించారు. మంత్రివర్యులు మీ తండ్రి గురించి ఏమీ మాట్లాడలేదని మీ అధినాయకుడు గురించి మాట్లాడరని దాన్ని మీరు పక్కదారి పట్టించి కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని ఇది మంచి పరిణామం కాదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోహిణీ ప్రభావం.... భగభగ మండే ఎండలు....

- **అధిక ఉష్ణోగ్రత....**
- **పిట్టల్లా రాలుతున్న జనం....**
- **వృద్ధులు చిన్నారులకు ఇబ్బందులు...**
- **వేడిమి లో తిరగొద్దు....**

**మండపేట (మనసులో మాట) మే 24**

రోహిణి కార్తె సోమవారం నుండి ప్రారంభం కానుంది.కాగా దీని ప్రభావం మాత్రం ఆదివారం నుండే కనిపించింది. భగభగ మండే ఎండ తీవ్రంగా ఉంది. మండపేట లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. ఈ వడ గాల్పులు కు జనం పిట్టల్లా రాలుతున్నారు.ముఖ్యం గా మహిళలు,వృద్ధులు, చిన్నారులు, గర్భిణ లు, బాలింతలు, దీర్ఘ కాల రోగులు అవస్తలు పడుతున్నారు. మండపేట కలువ పువ్వు సెంటర్, కేపీ రోడ్డు, మెయిన్ రోడ్డు, వల్లూరి వారి రోడ్ జన సంచారం లేక బోసి పోయాయి. ఉదయం నుండి సూర్యుడు తన ప్రతాపం చూపిస్తూ ఉన్నాడు. వేడి గాలి వీస్తుంది. కూలీ పనులు చేసే వారు నీడ లో కొద్ది సేపు విశ్రమించి తిరిగి పనులు చేసే పరిస్థితి ఉంది. ఎట్టి పరిస్థితుల్లో వారం రోజుల పాటు ఎండలో తిరగొద్దని వైద్యులు చెబుతున్నారు. గతం లో కన్నా ఈ సమ్మర్ లో హిట్ ఎక్కువగా ఉందని చెబుతున్నారు. 42 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉన్నా అది 49 డిగ్రి లను తలపిస్తుందని చెప్పారు. ఏదైనా అత్యవసర పనులు ఉండే ఉదయం 7 కు ముందు రాత్రి 7 కి తరవాత బయటకు రావాలని సూచిస్తున్నారు. చల్లని మజ్జిగ తరచుగా తీసుకుంటే మంచిదని పేర్కొన్నారు. మాంసాహారం కు దూరం గా ఉండాలని, కూరగాయలు తినడం ఉత్తమమని చెబుతున్నారు. ఇక సోమవారం రోహిణి ఎంట్రీ ఎలా ఉంటుందో అని జనం బెంబేలెత్తుతున్నారు.

## ఠాపురంలో వార్డుల విభజన అశాస్త్రీయం



- వైసిపి మాజీ కౌన్సిలర్ల ధ్వజం
- •కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

**పిఠాపురం,(మనసులో మాట) మే 24:**

పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా చేపట్టిన 36 వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు విమర్శించారు. ఈ మేరకు వారు మున్సిపల్ కమిషనర్ నామ కనకారావును కలిసి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వార్డుల పునర్విభజన జరగాలే తప్ప, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న సీనియర్ కౌన్సిలర్ల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని, అందరికీ ఆమోదయోగ్యంగా ఈ ప్రక్రియను తిరిగి చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు, మాజీ కౌన్సిలర్లు తలిశెట్టి వెంకటేశ్వరరావు, బోను దేవా, పెదపాటి నాగేశ్వరరావు, పెదపాటి రాజేష్ కుమార్, బోనాసుల శివ, ఎస్ లలితా దేవి, అరిగేలా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాపవరం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత





**అనపర్తి (మనసులో మాట)మే 24:**

అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కాపవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన, ఇద్దరు విద్యార్థులు 10వ తరగతి పునర్ పరిశీలన లో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు పి గోపాల కృష్ణారావు తెలియజేశారు. గత నెలలో విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో సాంఘిక శాస్త్రంలో, మా విద్యార్థులు జి వి వి సత్యనారాయణ కు 30 మార్కులు, కె వి వి శ్రీ సత్య సాయికి 21 మార్కులు వచ్చి పరీక్ష తప్పినట్లు ఫలితాలు వచ్చాయి. దీనిపై పునర్ పరిశీలన కు దరఖాస్తు చేస్తే ఇద్దరూ 35 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ఎడ్యుకేషన్ బోర్డు నుండి వర్తమానం అందిందని ఈ ఫలితాలతో మా కాపవరం పాఠశాలలో, ఒక్కరు మినహాయించి మిగిలిన అందరూ ఉత్తీర్ణత సాధించడం ద్వారా 95 శాతం ఉత్తీర్ణత ఫలితాన్ని పొందామని సంతోషం వ్యక్తపరిచారు. పునర్ పరిశీలన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

# బిజెపి బలోపేతానికి పునాది కార్యకర్తల ప్రశిక్షణ

- 28,29 తేదీలలో కైకలూరులో జిల్లా ప్రశిక్షణ
- బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్

**నూజివీడు(మనసులో మాట) మే 24:**



ఈ నెల 28,29 తేదీలలో పార్టీ శ్రేణులకు కైకలూరులో జిల్లా స్థాయి ప్రశిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు బిజెపి ఏలూరు జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు. ఆదివారం స్థానిక మాటూరి ఫంక్షన్ హాలులో నూజివీడు నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో 7 నియోజకవర్గాలలోని 34 మండలాల నుంచి వివిధ స్థాయిలలో పార్టీలో బాధ్యులుగా ఉన్నవారు ప్రశిక్షణ ఆపేక్షితులుగా పాల్గొంటారన్నారు. వీరికి వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచే పలు అంశాలపై తర్ఫీదునివ్వటం జరుగుతుందన్నారు.ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం,చేపట్టవలసిన కార్యక్రమాలు,పార్టీ ఆవిర్భావం ,సిద్ధాంతం,చరిత్ర వంటి అంశాలతో పాటు ఎన్డీయే కూటమి నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలన విధానాలు,సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. నూజివీడు నియోజకవర్గం పరిధిలోని 4 మండలాలు టౌన్ నుంచి పార్టీ అధ్యక్షులతో పాటు నలభై మందిని ఈ ప్రశిక్షణ తరగతులకు ఎంపిక చేసినట్లు విక్రమ్ కిషోర్ తెలిపారు.జూన్ నెలలో పర్యావరణ దినోత్సవం,ప్రధాని మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పై విస్తృత ప్రచారం,అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఓటరు లిస్ట్ సవరణ కార్యక్రమంలో బిజెపి శ్రేణులను ప్రతీ పోలింగ్ బూత్ స్థాయిలో బి.ఎల్.ఓ 2 లుగా నియమించి ప్రతి ఇంటికి వెళ్ళేవిధంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ,కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కట్నేని కృష్ణ ప్రసాద్,బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు,శివరాజు వసుంధరదేవి,కొండయ్య సత్రం ఛైర్మన్ మాటూరి ప్రసాద్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డా నాగరాజు,ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టారు నూజివీడు రూరల్,ముసునూరు,ఆగిరిపల్లి,చాట్రాయి మండలాల అధ్యక్షులు నక్కా నాగ శివ,బదుగు శ్రీకాంత్,సోంగా రంగారావు,ఓబిళ్లనేని రాజా,పార్టీ నాయకులు కుంపటి రంగారావు ,మానూరు ప్రసాద్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దద్దనాల రవికిశోర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మార్లమ్మ జాతరలో కోలాట నృత్య ప్రదర్శన





**తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 24 :**

తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మార్లమ్మ వారి ఆలయం వద్ద జాతరలో భాగంగా ఆదివారం రాత్రి కోలాట నృత్య ప్రదర్శన నిర్వహించారు. కోలాట గురువు టివి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం టీవీ రమణను గ్రామ పెద్ద కట్టా జానకి రామయ్య, ఆలయ కమిటీ సభ్యులు చిటికెన తిరుపతిరావు, సిద్ధా వీర్రాజు, ఏపూరి సత్యనారాయణ, కొండలరావు, గుద్ద సుబ్బారావు సన్మానించారు.

# నందమూరులో 200 మందికి వైద్య సేవలు

**తాడేపల్లిగూడెం, (మనసులో మాట), మే 24 :**



తాడేపల్లిగూడెం మండలం నందమూరి గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జనసేన, రక్ష భారత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సమీక్ష ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాబ్ ఆసుపత్రి ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం 25 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, నాయకులు దార్లంక రాము, అరసాల వీర వెంకట సత్యనారాయణ, చిలకా శ్రీను, అరసాల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ నుండి తగిన జాగ్రత్తలు తీసుకోండి

**ఏలూరు, మే, 24 :**

వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ meekosam.ap.gov.in ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు.

## రాయితీపై వ్యవసాయ యంత్రాలు:



- **దరఖాస్తుకు మే 26 చివరి గడువు**

**పిఠాపురం, (మనసులో మాట) మే 24:**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు పొందాలనుకునే రైతులు ఈ నెల 26వ తేదీ మంగళవారం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు స్వాతి సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.దరఖాస్తు ప్రక్రియ, అర్హతల కోసం రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఆధునిక యంత్రాల వల్ల సాగు ఖర్చు తగ్గి, సమయం ఆదా అవుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు వివరించారు.

## మాండవ్య మహా ముని స్నాన ఘట్టం.....

- **ప్లాస్టిక్ వ్యర్థాల మయం....**
- **స్వచ్ఛ మండపేట కు సాక్ష్యం...**
- **పట్టించుకొని పుర పాలకం...**
- **ప్రత్యేక అధికారి దృష్టి సారించాలి...**

**మండపేట (మనసులో మాట ) మే 24**

మండపేట పెద్ద కాల్వ రేవు దుస్థితి పై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. మాండవ్య మహా ముని తపస్సు ఆచరించిన ప్రదేశం అది. ముని పేరిట ఇక్కడ స్నాన ఘట్టం ఏర్పాటు చేశారు. గోదావరి పవిత్ర జలాలు గల గల పారుతూ ఉంటాయి. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధ లతో ఇక్కడ పుణ్య స్నానాలు ఆచరిస్తూ ఉంటారు. ఇంత ప్రసిద్ధి చెందిన రేవు లో ఇప్పుడు దుర్వాసన తో నిండి ఉంది.కాల్వలు బంద్ చేయడం తో నీరు లాగేసింది. ఇపుడు ఎప్పటి నుంచో పేరుకుపోయిన చెత్త దర్శనమిస్తుంది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. సాధారణం గా కాలువ తెరిస్తే ఈ చెత్త అంతా నీళ్లు లో కొట్టుకు పోయి సంద్రం లో కలుస్తుంది. కాగా ఈ వ్యర్థాలు తొలగిస్తే పర్యావరణ పరిరక్షణ చేసినట్టు అవుతుందని ప్రజలు చెబుతున్నారు. ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్న పుర పాలక సంఘం కు ఈ చెత్త కనిపించక పోవడం యాదృచ్ఛికమే. మండపేట కౌన్సిల్ సమయం ముగిసిన తర్వాత ఇక్కడ రాజమహేంద్రవరం మునిసిపల్ ఆర్ డి నాగ నర సింహారావు బాధ్యతలు చేపట్టారు. అప్పుడప్పుడు ఆయన ఇక్కడికి వస్తున్నారు. కాగా ఆయన దృష్టి కి సమస్యలు వెళ్లడం లేదు. దీంతో స్వచ్ఛ మండపేట అని హడావిడి చేసే పుర అధికారులకు ఈ పెద్ద కాల్వ వ్యర్థాలు కనిపించడం లేదా అంటూ ప్రజలు సెటైర్లు వేస్తున్నారు.

# భవిష్యత్తులో పానీ పట్టు యుద్ధం తప్పదా??!

- **గోదావరి - కావేరి నదుల అనుసంధానం వెనుక**
- **మోదీ - అమిత్ షాల భారీ రాజకీయ కుట్ర ..**
- **-టవీకే పార్టీ అధికార భయం మోదీ సర్కార్ కు వరంగా మారనుంది..**
- **రెండు కొత్త ప్రతి పాదనలతో ఆంధ్ర రాష్ట్రం ఏడారిగా మారబోతోంది..**
- **తెలంగాణా రైతాంగం తీవ్రంగా నష్ట పోతుంది..**
- **పవన్ కళ్యాణ్ ను పరామర్శించిన మోదీ ఆంతర్యం వెనుక దాగిన జల వివాద రాజకీయ కుట్రలు..**
- **ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆరోపణలు**

**రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 24:**



ముఖ్యమంత్రుల బలహీనతలే రాజకీయ అస్త్రంగా నేడు మోదీ మార్కు రాజకీయం నడుస్తోందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఆదివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆర్పీసీ వారాంతపు సమావేశానికి మేడా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ, రాష్ట్ర రాజకీయాలలో జరుగుతున్న మార్పులు, భవిష్యత్తు వ్యూహాలపై చక్కని విశ్లేషణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణా జలవనరులపై మోదీ, అమిత్ షా లు రాజకీయ కుట్రలు చేస్తున్నారని, గోదావరి జలాలను కావేరీ జలాలకు అనుసంధానం చేసి కర్ణాటక రాజకీయాలు మోదీ సర్కార్ వైపు తిప్పుకోవటమే నదులు అనుసంధాన రాజకీయ కుట్ర అన్నారు. అభివృద్ధి, ఉపాధి మార్గాల వైపు దృష్టి సారించకుండా ప్రజల ఆలోచనలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి, కావేరి నదులు అనుసంధానంతో ముందుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు జరిగే మేలుపై శాస్త్రీయ పరమైన చర్చ జరగాలన్నారు. రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా రెండు తెలుగు రాష్ట్రాల జనవనరుల భవిష్యత్తును అంధకారం చేసే పనిలో మోదీ రాజకీయాలు సాగిస్తున్నారని విమర్శించారు. నదులు అనుసంధానం జరిగితే స్థానిక రాష్ట్రాలకు నష్టం లేకుండా ఇతర రాష్ట్రాలకు ప్రయోజనం వుండే విధంగా వుండాలని, ప్రజలు నష్టపోయే విధంగా జల వివాదాలకు ఆజ్యం పోయకూడదని హితవు పలికారు. నేటి రాజకీయాలు అన్నీ స్వపక్షం, విపక్షం ఒకే విధంగా సొంత ప్రయోజనాల బాటలో నడుస్తున్నాయని మేడా ఆవేదన వ్యక్తం చేశారు. పోలమూరు, రంగారెడ్డి ఎత్తి పోతలు, పోలవరం, నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు లకు రెండు తెలుగు రాష్ట్రాలు అంగీకరిస్తూ సమస్య పరిష్కరించుకోవాలని.. కొత్త ప్రతిపాదన తీసుకొచ్చిన కేంద్ర జల సంఘం గోదావరి కావేరి అనుసంధానం అంటూ రెండు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వ వైఖరి అనేక అనుమానాలకు తావు ఇస్తోందని మేడా సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడు టీవీకే విజయ్ పార్టీ అధికార భయం మోదీ అమిత్ షా లకు ఒక వరం వలే వుందన్నారు. మోదీ సర్కార్ రాజకీయ వ్యూహాలన్నీ బీజేపీ పార్టీ ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ప్రధాన అజెండాగా అంతర్గత రాజకీయాలు సాగిస్తున్నారని విమర్శించారు. మోదీ రాజకీయాలకు ప్రపంచ ప్రైవేట్, కార్పొరేట్ దిగ్గజాలు కొమ్ము కాస్తున్నాయని, మోదీ పేరుకు మాత్రమే బీజేపీ అని, స్వభావం అంత బహుళ జాతి సంస్థలకు

" నిఘామాన్ " వలే వారికి విశ్వాస సేవలు అందిస్తూ భారత దేశానికి తీవ్రమైన నష్టం చేస్తున్నారన్నారు. తమిళనాడులో టీవీకే విజయ్ పార్టీ అధికారం మోదీ దయా దాక్షిణ్యాల పై నడవటానికి ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి రహస్య హామీ పత్రం కుదుర్చుకున్నారనటంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో యావత్ సహజ వనరులన్నీ కార్పొరేట్ దిగ్గజాలకు దాసోహం చేయించటమే మోదీ అమిత్ షా ల రాజకీయ అంతర్గత కుట్ర అని మేడా ఆరోపించారు. తమిళనాడులో జెండా మాత్రమే టీవీకే పార్టీదని, అజెండా మొత్తం మోదీ కనుసైగ లోనే నడుస్తోందని మేడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రాజకీయాలకే కొత్త గాని ప్రజలను నమ్మించి మాయ చేయటంలో ప్రత్యేక శిక్షణ తోనే రాజాకీయ ఆరంగేట్రం చేసారనటంలో ఏ మాత్రం అనుమానం లేదన్నారు. ముఖ్యమంత్రి విజయ్ గెలుపు వెనుక మోదీ ఆశీస్సులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయ వ్యూహం ప్రధాన ముడి సరుకు అని చాలా మందికి తెలియదన్నారు. మోదీ అమిత్ షా లు ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు , తెలంగాణాలో చంద్రబాబు అనుంగ శిష్యుడు ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కు గాడ్ ఫాదర్..ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నదులు అనుసంధానం పేరుతోను కర్ణాటక రాష్ట్రంలో రాజకీయ పాచికలు పారించే విధంగా భవిష్యత్తు రాజకీయాలకు మార్గం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం కొత్తగా రెండు ప్రతిపధనలను ఎందుకు తెరపైకి తెచ్చిందో చెప్పేందుకు మోదీ సర్కార్ సిద్దపడగలదా అని మేడా సూటిగా ప్రశ్నించారు. మొదటి ప్రతిపాదనగా తెలంగాణా లోని సమ్మక్క, సారక్క బారేజి నుంచి కావేరి వరకు గోదావరి జలాలను అనుసంధానం.. అదే సమయంలో పోలవరం నుంచి బనకచర్ల మరో అనుసంధానం..

రెండవ ప్రతిపాదనగా పోలవరం నుండి కావేరి ఆనకట్ట వరకు నదుల అనుసంధానం.. ఇందులో 123 టీఎంసీల నికర జలాలు తమిళనాడుకు కావేరి అనుసంధానంలో కేటాయింపులు చూపిన 41 టీఎంసీ లు కలిపి 164 టీఎంసీలు పోలవరం నుండి మళ్ళించేలా ప్రణాళికలో గల కుట్రలో ప్రధాన భాగమని మేడా తేల్చి చెప్పారు. అదే సమయంలో సమ్మక్క సారక్క బారేజి నుంచి నాగార్జున సాగర్ వరకు 45 టీఎంసీ లు సాగర్ లో కలపకుండా జలాలు తరలించి తెలంగాణా రాష్ట్రం వాడుకునే విధంగా మరో ప్రతిపాదనతో రెండు తెలుగు రాష్ట్రాలు భవిష్యత్తులో నీటి సమస్యలతో యుద్ధాలు జరిగే విధంగాను, తమిళనాడు, కర్ణాటకలో గోదావరి, పోలవరం జలాలతో మోదీ రాజకీయ శాసనం సాగే విధంగా కొత్త ప్రతిపాదనలతో నదుల అనుసంధానం పాచికాల క్రీడకు సద్ద పడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. హైదరాబాద్ వేదికగా పవన్ కళ్యాణ్ ను పరామర్శించే కుంటిసాకును ఆసరాగా చేసుకుని చంద్రబాబు, లోకేష్ ల సాక్షిగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్య చర్చలు జరగటం నిజం కాదా.. కాదని నిరూపించే దమ్ము వారికి వుందా అని ప్రశ్నించారు. తెలంగాణా , ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రుల రాజకీయ బలహీనతలే మోదీ సర్కార్ కు ఒక వరం అని, కుంభకోణాలను ప్రోత్సహించేది, వాటిని బూచిగా చూపి బాంచన్ అనిపించుకునేది మోదీ సర్కార్ ప్రత్యేక మార్కు రాజకీయం అని, కేంద్ర జల సంఘం తీసుకొచ్చిన రెండు కొత్త ప్రతిపాదనలపై నిపుణులుతో చర్చ జరిపించకపోతే ఆంధ్రప్రదేశ్ నీటి ఏద్దడితో ఎడారిగా మారుతుందని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వృధా అవుతుందన్నారు. ఇప్పటికే కృష్ణా గోదావరి ఎక్కువ శాతం ఎండి పోతోందని, కృష్ణా నదికి ఎక్కువ శాతం గోదావరి జాలాలే ఆధారంగా మారాయన్నారు. కేంద్ర జల సంఘం కొత్త ప్రతిపాదనలను రెండు తెలుగు రాష్ట్రాలు ఐఖ్యతతో ఎదుర్కోక పోతే తెలంగాణా రైతంగం తీవ్రంగా నష్ట పోతుందని మేడా హెచ్చరించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, రైతులు నీటి సమస్యలతో కటకటలాడి పోయే ప్రమాద పరిస్థితులు వెంబడిస్తాయన్నారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు మౌనం విడిచి రెండు తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు ను కాపాడుకోవటానికి ఉమ్మడి కార్యాచరణ లకు సిద్ధపడాలని ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

సభకు ఆర్పీసీ సీనియర్ నేత మేడిచర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో ఆర్పీసీ నేతలు ఎండీ హుస్సేన్, దుద్దే త్రినాద్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, దోషి నిషాంత్, ముప్పన రమేష్, మాసా లక్ష్మి, చల్లా శివ దుర్గా రావు, మాసా ప్రమీల, లంక వీర వెంకట సత్య నారాయణ, దోషి సుజల్, నాగూరి సింహాచలం, మాసా అప్పాయమ్మ, చల్లా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





మనసులో మాట

KANCHARLA

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

సోమవారం 25 మే 2026 పేజీలు 16


# కూటమి పాలనపై..
# జగన్ వ్యూహ యుద్ధం..!!

- కూటమి ఫెయిల్యూర్స్‌ని ఎండగట్టేందుకు జిల్లా సభలు
- దుమ్ముదులుతోన్న వైసిపి సోషల్ మీడియా
- నగదు బదిలీ పథకాలపైనే ప్రధానాస్త్రాలు
- కూటమి వాగ్దానాలపైనే ప్రధాన గురి
- వైసిపి,కూటమి పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని చూపుతోన్న జగన్
- పాలక పార్టీ మైనస్‌ను క్యాష్ చేసుకునే వ్యూహం
- పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతోన్న చంద్రబాబు సర్కార్

**మనసులో మాట, బ్యూరో, అమరావతి :**

వైసిపి అధినేత జగన్ వైఖరి మారింది. పాలక పక్షంను ఇరుకున పెట్టందుకు వ్యూహాత్మకంగా యుద్ధం కు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనేక అంశాలపై మాట్లాడిన జగన్ రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి దించుతున్నారని వ్యాఖ్యానించారు.తనపై గ్లోబెల్స్ ప్రచారాన్ని చేసిన టిడిపి మీడియా ఇప్పుడేమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఇదిలావుండగా, కూటమి ప్రభుత్వంపై తానే కాకుండా పార్టీ కేడర్‌కూడా వ్యాఖ్యానించాలని చెబుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా కమిటీలను ప్రకటించిన వైసిపి ఆయా నేతలకు దిశా నిర్దేశం చేసింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేలోగా పార్టీని బలోపేతం చేయాలని భావిస్తోంది. 2019 నుంచి 2024 వరకు జరిగిన అన్నీ స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన విధంగానే రానున్న కాలంలో పార్టీని తిరుగులేని శక్తిగా ఆవిష్కరించాలని అధినేత సూచించినట్లు తెలుస్తోంది. గత వైసిపి,కూటమి పాలనలో జరిగినవ్యత్యాసాన్ని తెలిపే విధంగా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. అందుకు

..మిగతా 2లో





పిల్లలూ... ప్రశాంతంగా రాయండి...

## ఉత్తీర్ణత సాధించండి

నేటి నుండి పది సప్లమెంటరీ పరీక్షలు

10

# ఓటరులారా
# జర జాగ్రత్త...




- "సర్" వచ్చేస్తుంది.
- జూన్ 15 నుండి జూలై 14 వరకు పరిశీలన.
- సెప్టెంబర్ 22 తుది జాబితా

4




# ఎస్సీ జాబితానే
# ఏకైక లక్ష్యం..

- దాచేపల్లి రౌండ్ టేబుల్ లో గర్జించిన రజకులు
- రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన రజక నేతలు
- మన గర్జనతో ప్రభుత్వాలు కదలాలి
- ఏ ప్రభుత్వమైనా రజకులను నిర్లక్ష్యం చేస్తోంది
- రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల జనాభా ఉంది
- రజకుల పోరాటానికి మంద కృష్ణ మాదిగా మద్దతు ఉంది

2

మనసులో మాట,బ్యూరో ఛీఫ్, అమరావతి :దంతో పోరుకు సిద్ధమవుతున్నాయి. అందరిది ఒకటే ఎజెండా..పార్టీలకు అతీతంగా సాగుతోన్న ఐక్యతా పోరాటంలో ఎంతదాకైనా వెళ్ళి సమస్య సాధనే లక్ష్యంగా పోరాటం చేయాలని నేతలందరు ముక్త కంఠంతో నినదించారు. దీనికి మంద కృష్ణమాదిగను స్పూర్తిగా తీసుకోవాలని నిర్ణయించారు. 30 ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఒకే ఎజెండాతో పోరాటం చేసి సాధించిన ఉద్యమకారుడు మందకృష్ణమాదిగ. అలాంటి వ్యక్తులను స్పూర్తిగా తీసుకుని రజకుల ఏకైక లక్ష్యమైన ఎస్సీ హోదాను సాధించుకుందాం వందల గొంతుకలు నినదించాయి.




# ప్రజల సమస్యలా? అధికారుల ఆధిపత్యమా?

**గుంటూరు, మే 24, (మనసులో మాట)**

ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ వ్యవస్థ అనేది ప్రభుత్వ పరిపాలనకు వెన్నెముకలా భావించబడుతుంది. భూముల రికార్డులు, ఆదాయ ధృవపత్రాలు, పాస్‌బుక్లు, వారసత్వ హక్కులు, భూ వివాదాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి అనేక కీలక అంశాలు రెవెన్యూ శాఖ పరిధిలోకి వస్తాయి. కానీ కాలక్రమేణా ఈ వ్యవస్థ ప్రజలకు సేవ చేయాల్సింది పోయి, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిరిగించే యంత్రాంగంగా మారిందనే విమర్శలు పెరుగుతున్నాయి.

"సచివాలయం వచ్చిందిగానీ... సమస్యల పరిష్కారం ఎక్కడ?"

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టిన తర్వాత రెవెన్యూ సేవలు గ్రామస్థాయికి చేరతాయని ప్రభుత్వం ప్రకటించింది. కానీ భూ సమస్యలు, ఆన్‌లైన్ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు మాత్రం ఇంకా అలాగే కొనసాగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

**ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు:**

భూ రికార్డుల్లో పొరపాట్లు ఆన్‌లైన్‌లో పేర్లు కనిపించకపోవడం పాస్‌బుక్ జారీ ఆలస్యం వారసత్వ హక్కుల బదిలీల్లో అవినీతి ఆరోపణలు రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి

**డిజిటల్ వ్యవస్థలు... కానీ ఫలితం ఎక్కడ?**

ప్రభుత్వం "డిజిటల్ రెవెన్యూ పరిపాలన" పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చింది. ధరణి తరహా వ్యవస్థలపై చర్చలు జరిగినప్పటికీ, భూ రికార్డుల సమగ్రత ఇంకా ప్రశ్నార్థకంగానే ఉందని నిపుణులు చెబుతున్నారు.

**విమర్శలు:**

సర్వర్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు ఒక సమస్య పరిష్కారం కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితిమధ్యవర్తుల ప్రాబల్యం పెరగడం చిన్న రైతులు న్యాయం కోసం తిరగాల్సిన పరిస్థితి

**రెవెన్యూ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా?**

ప్రజల్లో ఎక్కువగా వినిపించే విమర్శ "లంచం లేకుండా పని జరగదు" అన్నదే. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఫైల్ కదలాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనని ఆరోపణలు వస్తున్నాయి.

**ప్రజల్లో వినిపిస్తున్న అభిప్రాయాలు:**

అర్జీ పెట్టినా స్పందన లేదు "ఆఫీసు చుట్టూ తిరిగినా ఫైల్ ముందుకు కదలదు మధ్యవర్తి లేకపోతే పని అసాధ్యం" ఇవి ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారుతున్నాయి.

**భూ ఆక్రమణలు — అధికార యంత్రాంగం వైఫల్యమా?**

రాష్ట్రంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల కబ్జాలు, ఫేక్ డాక్యుమెంట్లతో భూముల బదిలీలు పెరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ శాఖ పర్యవేక్షణ బలహీనపడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.రాజకీయ ప్రభావంతో భూవివాదాలు రికార్డుల మార్పిడి ఆరోపణలు కోర్టుల చుట్టూ తిరుగుతున్న సామాన్యుడు

**రైతుకు రెవెన్యూ వ్యవస్థ సహాయకరమా?**

రైతు భూమి సమస్యతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లినప్పుడు త్వరగా పరిష్కారం లభించడం అరుదుగా మారిందని గ్రామీణ ప్రాంతాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**రైతుల ఆవేదన:**

పంట రుణాల కోసం రికార్డులు సరిగా లేక ఇబ్బందులుభూమి సర్వేలకు ఆలస్యంపాత రికార్డులు డిజిటలైజేషన్‌లో తప్పులు

**సంస్కరణలు అవసరమే నా...?**

రెవెన్యూ శాఖలో పారదర్శకత పెరగాలి అవినీతి నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి భూ రికార్డుల శుద్ధి అత్యవసరం ప్రజలకు సమయపాలనతో సేవలు అందించాలి. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడి ఉంది. కానీ ప్రస్తుతం అది ప్రజలకు న్యాయం అందించే వ్యవస్థగా కాకుండా, సమస్యలతో నిండిన పరిపాలనా వ్యవస్థగా మారిందనే విమర్శలు పెరుగుతున్నాయి.

# కూటమి పాలనపై.. జగన్ వ్యూహ యుద్ధం..!!

**(మొదటి పేజీ తరువాయి)**

అనుగుణంగా నియోజకవర్గాలలో చేయాల్సిన కార్యచరణనను కూడా నేతలకు సూచించినట్లు సమాచారం అందుతోంది. రాష్ట్రంలో 21 శాతంగా ఉన్న పేదలు ఉంటే సుమారు లక్ష మందిని లక్ష్యంగా చేసుకుని జిల్లా కేంద్రంలో సభలను నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది. జిల్లాలో నిర్వహించే సభలలో పాలక పార్టీ చర్యలను ప్రజలకు వివరించాలని సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాలక పార్టీ చేసిన, చేస్తున్న ఆగడాలపై కూటమి ప్రభుత్వంపై ఆరోపణాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో పేదలకు వైసిపి పాలనలో అనేక పథకాలు పేదల కోసం పెట్టామని వీరు వాటిని తీసివేసే విధంగా కూటమి సర్కార్ వ్యవహరిస్తోందని పేదలను ఆకట్టుకునే వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిని పరిగణలోకి తీసుకున్న వైసిపి సోషల్ మీడియా పల్లె జన బాహుళ్యంలోకి చేరుకునే విధంగా ప్రచారం నిర్వహిస్తూ హంగామా చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**కోటి పేద కుటుంబాలపైనే గురి:**

రాష్ట్రంలో కోటి పేద కుటుంబాల పైన ప్రధానంగా వైసిపి గురి పెట్టినట్లు సమాచారం అందుతోంది. కూటమి ఏడాది పాలనలో ఏ వాగ్ధానాలను విస్మరించిందో వివరించనుంది.సుమారు 21 శాతం పేదలను ఆకట్టుకునేందుకు వైసిపి అధినేత అనేక సంక్షేమ కార్యక్రమాలకు వారి అకౌంట్లలోకి నగదు చెల్లించిన విషయాన్ని గుర్తు చేయాలని భావిస్తున్నారు.

**టిడిపి,వైసిపి పాలనకు వ్యత్యాసం తెలపాలని ఆదేశం:**

వెసిపి చేసిన పాలనకు ఇప్పటి వరకు కూటమి పాలనలో జరిగిన వ్యత్యాసం గురించి ప్రజలకు వివరించాలని ద్వితీయశ్రేణి కేడర్‌కు అధిష్టానం ఆదేశించినట్లు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వాలంfవటీర్ల వ్యవస్థ ఎలాగుండే పూసకుచ్చినట్లు వివరించాలని ఆదేశాలు ఉన్నాయి. అదే విధంగా ఫెన్షన్ను నేరుగా ఇంటికే వచ్చి ఇస్తున్న విధానంపట్ల ఫించన్ దారులు చూపిస్తున్న మమకారం వైసిపికి మైలేజి కొచ్చింది.స్వయం ఉపాది కింద లబ్దిదారులకు లక్షల్లో సాయం అందించే వారు. అదే విధంగా కార్పోరేషన్ల ద్వార రూ.లక్ష నుంచి రూ.25 లక్షల వరకు రుణాలు అందించే వారు. సుమారు 27 రకాల సంక్షేమ కార్యక్రమాలను అందించే వారు. ఇదిఇలావుండగా, వైసిపి ప్రభుత్వం వ్యక్తిగత సాయం అందించడమేకాకుండా,సాంప్రదాయ సంక్షేమ పథకాలను రద్దు చేసింది. ప్రతి కుటుంబానికి వ్యక్తిగతంగా పథకాల సాయం అందే విధంగా చర్యలు తీసుకున్న విషయాన్ని కూడా పజ్రలకు వివరించాలని అధినేత ఆదేశాలు ఇచ్చినట్లు చెపుతున్నారు.

# ఎస్సీ జాబితానే ఏకైక లక్ష్యం..

**అమరావతి బ్యూరో, (మనసులో మాట)**

ఆదివారం పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజకుల ఐక్యతా రౌండ్ సమావేశం టూ జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి అనేక మంది నేతలు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు. రౌండ్ సమావేశానికి జాతీయ రజక సమాఖ్య సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు అక్కినపల్లి బాలయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జాతీయ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు అన్నవరపు నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేశామన్నారు. మానవుల జీవన విధానంలో రజకులది ముఖ్యమైన భాగమన్నారు. ఒక్కొక్క జాతికి ఒక్కొక్క విధానం మానవుల జీవనంలో ఉందన్నారు. అందులో సతం అధిక బాగం రజకులదేనని ఆయన చెప్పుకొచ్చారు. గృహంలో తల్లిదండ్రులు చేయలేని పనులను రజకులు చేస్తున్నారన్నారు. అంటు బట్టల దగ్గరనుంచి శరీరంపై ఉన్న అనీన బట్టలను రజకులే శుబ్రం చేసే స్థాయి రజకులది అన్నారు. ఈ తరుణంలో వారిని అంటరాని విధాననాన్ని పాటిస్తున్న రజకులను ఎస్సీ జాబితాలో ఎందకు చేర్చరన్నారు. ఎస్సీ హోదానే ఏక లక్ష్యంగా రజకులందరు ఐక్యతా పోరాటాలు చేయాలనన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేసే ప్రతీ ఆందోళన కేంద్రప్రభుత్వం దృష్టి వెలుతుందని తెలిపారు.ఇప్పటికే తాము చేసిన ఆందోళనలు ప్రభుత్వం దృష్టికి వెళ్ళాయనన్నారు.రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్యయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు దాటినా రజకులు అనన్నీ రంగాలలో అభివృద్ధి సాధించలేకపోయారన్నారు. ప్రభుత్వాలు సైతం రజకులను విస్మరిస్తున్నారన్నారు. అదివారం సామవేశం పెడితేను సమావేశాలకు వస్తామన్న భావన రజకులలోని ప్రతి ఒక్కరిలో ఉందనన్నారు. మన సమస్యల సాధన కోసం ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఆదివారమైనా..సోమవారమైనా హజరుకావాల్సి ఉందనన్నారు. సమస్యను పోరాట పంధాలో చూడాలన్నారు. రానున్న రోజుల్లో అమరావతిలో లక్ష మందితో సభ నిర్వహించాన్న భావన ఉందన్నారు. రాష్ట్రంలో రజకులు సుమారు 36 లక్షల మంది ఉన్నారన్నారన్నారు. దామాషా ప్రకారం రాజకీయ పదవులు సుమారు 6 నుంచి 7 ఎమ్మెల్యే పదవవులు ఉండాలి. కాని చట్ట సభలో కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారన్నారు. దీనిని బట్టి తెలియడం లేదా రజకులంటే ప్రభుత్వాలకు ఎంత చుకలనో తెలుస్తోంది.రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర




అధ్యక్షుడు పొత్తూరు షణ్ముకం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉద్యమం కొనసాగించాలన్నారు. ఒకరు టిడిపి, మరోకరు వైసిపి ,ఒంకొకరు ఇతర పార్టీ అంటూ ఉద్యమాలకు రావడం లేదన్నారు. పారీటలు కూడా తెలివిగా నడుస్తున్నాయన్నారు. అనీన పార్టీలలో కులానికి ఒక అనుబంద సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నాయన్నారు.పార్టీలు తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాకుండా అధికారం వచ్చిన తరువాత వాటిని పర్చిపోతున్నాయన్నారు.ప్రస్తుత టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా చూస్తానని, అవసరమైతే కేంద్రం తగువు లాడతానని చెప్పారు. కాని ఇంత వరకు వాఇపై ఊసే లేదన్నారు. వడ్డెరలకు 15 శాతం మైనింగ్‌లో రాయితి కల్పించారు. అదే విధంగా నాయిబ్రాహ్మణులకు టిటిడిలో చోటు కల్పించారన్నారు. యాదవులు రాజకీయ పదవులు ఇస్తున్నారు. కాని రాష్ట్రంలో 36 లక్షల మంది రజకులు ఉన్నా వారిని పటిటంచుకోలేదన్నారు. ఇప్పటికి మూడు తరాలుగా అంటే ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ యువగళంలో రజకులకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. కాని వాటిని అమలు పరచలేదన్నారు. మన అమాయకత్వాన్ని పరిగణలోకి తీసుకుని రజకులకు సంక్షేమానికి కృషి చేయడం లేదన్నారు. అనందరం భౌవిష్యత్తు కార్యాచరణను రపకటించారు. త్వరలోనే మూడవ రౌండ్ టేబుల్ సమావేశాన్ని తిరుపతిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్ర్యకమంలో రజక చైతన్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాకినాడ రామారావు ,రాజమండిర నారాయణ,పోకల వెంకటేశ్వర్లు,గంధం అప్పాజి, లాయర్ నాగేశ్వరరావు,లాయర్ శ్రీనివాసరావు, మాస్టర్ లక్ష్మినారాయణ,వియలక్ష్మి,కల్లేపల్లి శైలజ, పొదిలి శ్రీనావాసరావు,భగత్, టి భాస్కర్ ,సిహెచ్ రామకోటేశ్వర రావు. కె సత్యనారాయణ, కోయ రామారావు,పిడుగురాళ్ళ సురేష్ తదితరులు ప్రసంగించారు.



## చలనచిత్ర దర్శకులు మెహర్ రమేష్ ను సత్కరించిన మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట మే 24 మనసులో మాట**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టెలివిజన్ మరియు రంగస్థల అభివృద్ధి కార్పోరేషన్ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ప్రముఖ చలనచిత్ర దర్శకులు మెహెర్ రమేష్‌ను చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు, ప్రముఖ ప్రదాత మండలనేని చరణ్ తేజ విజయవాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా చరణ్ తేజ నూతన వైస్ చైర్మన్‌కు హృదయపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో చలనచిత్ర, రంగస్థల రంగాల అభివృద్ధికి మెహెర్ రమేష్ తన అనుభవంతో మరింత వన్నె తెస్తారనే ఆశాభావాన్ని మండలనేని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.



## వార్డుల పునర్విభజనపై ఫిర్యాదు

- **అభ్యంతరం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి**

**చీరాల మే 24 ( మనసులో మాట)**

పురపాలక సంఘంలో వార్డుల పునర్విభజన ప్రక్రియ శాస్త్రియ బద్దంగా జరగలేదని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆరోపించారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డేనియల్ జోసెఫ్ ను కలసి ఫిర్యాదు పత్రం అందజేసిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. నిబంధనల ప్రకారం మున్సిపాలిటీలో జనాభా ప్రాతిపదికన వార్డుల పునర్విభజన చేపట్టాల్సి ఉందన్నారు.ముఖ్యంగా ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, వార్డుల సరిహద్దులు పకడ్బందీగా విభజించాల్సివుందన్నారు.అయితే అందుకు విరుద్ధంగా ఈ పునర్విభజన ప్రక్రియ సాగిందన్నారు. అధికారులు అభ్యంతరాలు తెలియజేయాలంటూ విడుదల చేసిన ముసాయిదాలో ఆయా వార్డులలోని జనాభా ,ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం,వార్డుల సరిహద్దులను తెలియజేయలేదన్నారు. తాము వార్డుల పునర్విభజనకు వ్యతిరేకం కాదని, ప్రస్తుతం అశాస్త్రీయ పద్ధతిలో జరిగిన పునర్విభజన ప్రక్రియను రద్దు చేసి శాస్త్రీయ పద్ధతిలో పునర్విభజన చేపట్టాలని ఆమంచి ఫిర్యాదులో కోరారు.

# హామీలు గాలికొదిలి నిరుద్యోగులను నట్టేట ముంచారు

- **సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల. నాగేశ్వరావు**

**గుంటూరు మే 24 (మనసులో మాట)**



అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల.నాగేశ్వరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు.దేశం లో 3 వ సారి అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ నిరుద్యోగులను మోసం చేసిందని,అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ,అదానీలకు అప్పగించాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు, నిరుద్యోగ యువత ఆవేదన నేడు కాక్రోచ్ అనే పేరుతో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో “బాబు ష్యూరిటీ – జాబు గ్యారంటీ” పేరుతో ప్రతి ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల.నాసర్జీ మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ, గ్రూప్స్, పోలీస్, రెవెన్యూ, హెల్త్, విద్యుత్ తదితర శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ నియామక ప్రక్రియ నత్తనడకన సాగుతోందని, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత ఆతృతగా ఎదురుచూస్తోందన్నారు. మరోవైపు ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తూ, స్థానిక యువతకు మాత్రం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల ద్వారా యువతను చౌక కార్మికులుగా మార్చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో యువత పరిస్థితి మరింత దయనీయంగా మారి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యువత ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే విస్మరించడం తగదని, వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బాధితులను పరామర్శిస్తున్న కాపు జేఏసీ నాయకులు

- **సంఘటన బాధితులను పరామర్శించిన కాపు జేఏసీ**

**భట్టిప్రోలు మే 24 మనసులో మాట**



వేమూరు నియోజకవర్గం కొల్లూరులో జరిగిన ఘర్షణలలో గాయాల పాలైన కాపు సామాజికవర్గానికి చెందిన బాధితులను కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ పరామర్శించారు. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఉప్పు జానకిరామయ్య, బాలు, రాము నారాయణ, రాము వెంకటలక్ష్మిలను ఆయన కలిసి ధైర్యం చెప్పారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం వేమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్(సి.ఐ) కొల్లూరు.భట్టిప్రోలు యస్.ఐలనుకలసి ఘటనకుసంబందించినపూర్తివివరాలనుఅడిగితెలుసుకొన్నారు, బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు చందు జనార్ధన్ వెంట,బశెట్టి ప్రసాద్, ఓతుకోలు మార్కండేయులు, అరవ హరిబాబు, కొల్లూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, బి వెంకటరామయ్య, తాడిశెట్టి బాలాజీ, మత్తి నాగరాజు, సనకా శివయ్య, ఉప్పు భాస్కర్, రవితేజ, కంకణాల రవి తదితరులు ఉన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, న్యాయం జరిగే వరకు పోరాడుతామని చందు జనార్ధన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఎండ తీవ్రత 45 డిగ్రీలు దాటవచ్చు... జాగ్రత్తలు పాటించండి

**గుంటూరు, మే 24 (మనసులో మాట ):**

వాతావరణ సూచనలు మేరకు జిల్లాలో ఎండ తీవ్రత 45 డిగ్రీలు దాటవచ్చని, ప్రజలు అందరూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రానున్న ఐదు రోజులలో వేసవి తీవ్రత (హీట్ ఇండెక్స్) అధికంగా ఉంటుందని సూచించిందని అన్నారు. 41□ సెల్సియస్ నుండి 50□ సెల్సియస్ వరకు ఎండ వేడిమి ఉండవచ్చని తెలియజేసిందన్నారు. వడ దెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

అత్యవసర పనులు ఉంటే మినహా ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపి, తలపాగా వంటివి ధరించాలన్నారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజలకు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జన కూడళ్ల వద్ద నీడను ఏర్పాటు చేయాలని సూచించారు.



ఉపాధి హామీ, భవన నిర్మాణ, ఇతర బహిరంగంగా చేసే శ్రమతో కూడిన పనులను చల్లగా ఉండే ఉదయం, సాయంత్రం సమయాలకు మార్పు చేయాలని ఆదేశించారు. వడదెబ్బ తినకుండా జాగ్రత్తలు చేపట్టాలని, అత్యవసర సమయాల్లో సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి తగిన వైద్య సేవలను పొందాలని సూచించారు.



# నాగార్పమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెదకాకాని, మే 24. మనసులో మాట:

పెదకాకాని మండలం పరిధిలో ని నంబూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నాగార్పమ్మ జాతర మహోత్సవం శాస్త్ర ఉత్సవంతో అత్యంత వైభవోత్సవంగా జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ నాగార్పమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని. ఈ సందర్భంగా అమ్మ వారికీ సారె ఇచ్చిన పొన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకు మార్ . అమ్మ వారిని గ్రామంలో ఉన్న రైతులు ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం ఈ జాతరలో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ సుమారు 15 వేల మందికి అన్నదాన వితరణ జరిగినది.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అనగనగా ఒక రాత్రి నాటికలో సన్నివేశం

నాదెండ్ల మే 24, మనసులోమాట,

నాదెండ్ల మండలంలోని, సాతులూరు నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో భారతీ కళావేదికపై నాలుగవ జాతీయ స్థాయి నాటిక పోటీలు రెండవ రోజైనా సోమవారం రాత్రి 7 : 30 నిమిషాల నుండి నాటిక ప్రదర్శనలో ప్రారంభం అవుతాయని కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి నడింపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మొదటి ప్రదర్శన ఐలాపురి కల్చరర్ అసోసియేషన్ ఏలూరు వారి అనగనగా ఓ రాత్రి, రెండవ ప్రదర్శన ఎన్ఎంఆర్ క్రియేషన్ అనకాపల్లి వారి మలి సంధ్య, మూడవ ప్రదర్శన ఆరాధ్యుల ఆర్ట్స్ తెనాలి వారి విజేతలు, అనంతరం సాతులూరు చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు సభా కార్యక్రమాలు సుమధుర గీతాలు గొట్టిపాటి రామారావు, పాటిబండ్ల ఓఎన్ఆర్ బృందం జ్యోతి ప్రజ్వలం జయతి వైద్యశాల డాక్టర్ లక్ష్మీ కందుల సభాధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులు గుంటూరు ప్రముఖ ఆడిటర్ చిట్టిపోతు రామాంజనేయులు, విశిష్ట అతిథులు కరటూరి కళ్యాణ రాజ (జూనియర్ పవన్ కళ్యాణ్), ఆత్మీయ అతిథులు నరసరావుపేట లైఫ్ లైన్ వైద్యశాల డాక్టర్ పేరం రాజా ఆనంద రెడ్డి, నరసరావుపేట జయంతి వైద్యశాల డాక్టర్ రామ్ కందుల, ఎన్టీఆర్ పురస్కార గ్రహీత ఎస్ఎం భాష రంగస్థలం సినీ నటుడు దర్శకుడు పాల్గొంటారని వెంకటేశ్వర తెలిపారు.

# ఓటరులారా జర జాగ్రత్త...

- "సర్" వచ్చేస్తుంది.
- జూన్ 15 నుండి జూలై 14 వరకు పరిశీలన.
- సెప్టెంబర్ 22 తుది జాబితా.

సత్తెనపల్లి మే 24 (మనసులో మాట)

ప్రత్యేక సమగ్ర సవరణను (SIR) వచ్చేస్తుంది. దేశంలో ఓటర్ల జాబితాను శుద్ధి చేసి, మరింత సమగ్రంగా, పారదర్శకంగా తయారు చేయాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ప్రక్రియనే సర్ అంటారు. ఇది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించడం, అర్హులైన వారిని జాబితాలో చేర్చడం, మరణించినవారు, వలస వెళ్లినవారు, నకిలీ లేదా అనర్హ ఓట్లను తొలగించడం వంటి పనులతో సాగుతుంది. ఓటర్లు జాగ్రత్తగా ఉండండి. ఎన్నికల కమిషన్ 16 రాష్ట్రాల్లో మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో జూన్ 15వ తారీకు నుండి జులై 14 వరకు ఓటర్ల జాబితాలో సవరణ కార్యక్రమం చేపడుతుంది. ఇది వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత లక్షల సంఖ్యలో పేర్లు తొలగించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షల ఓట్లు తొలగించినట్లు, బిహార్ తర్వాత కొనసాగిన ప్రక్రియలో తాత్కాలిక జాబితాల్లో భారీ మార్పులు జరిగాయని కథనాలు వెల్లడించాయి. ఇతర రాష్ట్రాల విషయంలో కూడా పెద్ద ఎత్తున తొలగింపులు జరిగాయని వార్తలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో 2.89 కోట్లు, కేరళలో 24.08 లక్షల, తమిళనాడులో 97.37 లక్షల, రాజస్థాన్‌లో 41.85 లక్షల, మధ్యప్రదేశ్‌లో 42.75 లక్షల, ఛత్తీస్‌గఢ్‌లో 27.34 లక్షల, గుజరాత్‌లో 73.7 లక్షల, అస్సాంలో 10.56 లక్షల ఓట్లు తొలగించినట్లు వివిధ నివేదికలు తెలిపాయి. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జూన్ 5 నుంచి 14 వరకు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ, ప్రాథమిక సిద్ధత పనులు జరుగుతాయి. ఆ తర్వాత జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల సేకరణ, జాబితా సవరణ చేపడతారు. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, కొత్త నమోదు దరఖాస్తులను జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు స్వీకరిస్తారు. వాటి పరిశీలన, పరిష్కారం సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తున్నారు. ఏపీలో ఈ SIR ప్రక్రియలో లక్షలాది ఓటర్ల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు వెళ్లి వివరాలు సేకరించనున్నారు. రాష్ట్రంలో 4.16 కోట్లకుపైగా ఓటర్లు ఉన్నట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి, దీంతో ఈ సవరణ ప్రక్రియకు భారీ ప్రాధాన్యం ఏర్పడింది.\ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల సహకారం, ఓటర్ల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపింది. చనిపోయినవారు, డూప్లికేట్ పేర్లు, వలస వెళ్లిన వారు వంటి అనర్హుల పేర్లు తొలగించి, కొత్త అర్హ ఓటర్లను చేర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ముఖ్య తేదీలుజూన్ 5-14: సిబ్బంది శిక్షణ, సిద్ధత పనులు మొదలు పెడతారు.

జూన్ 15-జూలై 14: ఇంటింటి సర్వే, వివరాల సేకరణ చేపడతారు.

జూలై 21: ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తారు.

జూలై 21-ఆగస్టు 20: అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరిస్తారు.

సెప్టెంబర్ 18: అభ్యంతరాల పరిష్కారం పూర్తికావడం.

సెప్టెంబర్ 22: తుది ఓటరు జాబితా విడుదల చేస్తారు. కాబట్టి ఓటర్లు అవగాహనతో ఉండి, సర్ ఓట్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొని తమ ఓట్లను ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది.

# పెట్రోల్,డీజిల్ పై పెంచిన రేట్లు తగ్గించాలని వైసిపి నాయకులు చేసిన ధర్నా అట్టర్ ప్లాప్...... గాడిపర్తి పూర్ణయ్య



కారంపూడి, మే 24, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :-

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై పెంచిన రేట్లను వెంటనే తగ్గించి ప్రజలపై భారాన్ని తొలగించాలని వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన ధర్నాలు అట్టర్ ప్లాప్ అయ్యాయని, వారి ధర్నాలను ప్రజలు పట్టించుకోలేదని కారంపూడి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య ఎద్దేవ చేశారు. వైఎస్ఆర్సిపి అధికారంలో ఉండగా రేట్లు పెంచని వస్తువంటూ లేదని, ఇష్టారాజ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను సర్వనాశనం చేసి, మరలా ఇప్పుడు ప్రజల మీద తమకేదో మమకారం ఉన్నట్లుగా గుండెల బాదుకుంటూ ధర్నాలు,దంటు పుల్లలంటూ కొత్త డ్రామాలకు తెరతీసారని విమర్శించారు. ఇండియాలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్, డీజిల్ రేట్లు ఎక్కువగా ఉంటానికి మీరు కాదా కారణమని ప్రశ్నించారు?. వైఎస్ఆర్సిపి అధికారంలో ఉండగా రోడ్లు చెస్సులని, రోడ్ల రిపేరు నిమిత్తమని లీటర్ పెట్రోల్,డీజిల్ పై రెండు రూపాయలు పెంచింది మీరు కాదా అని అన్నారు. పెట్రోల్పై పెంపకం ద్వారా సాలీనా 2000 కోట్లు ఆదాయం వస్తుందని,వాటితో రోడ్లు మరమ్మత్తులు చేపిస్తామని కోతల కోసిన కోతల రాయుడు మీ జగన్ కాదా అని సూటిగా ప్రశ్నించారు?. పెట్రోల్, డీజిల్ పై పెంచిన రెండు రూపాయల ద్వారా వచ్చిన డబ్బులన్నీ ఏం చేశారని, రోడ్లకు ఎప్పుడైనా మరమ్మత్తులు చేశారని, ఏదో ఒక రూపేనా దోపిడీ చేయడం తప్ప అభివృద్ధి పనులను గురించి తమరు ఎప్పుడైనా ఆలోచించారా అని, ఇప్పుడు తగుదునమ్మా అంటూ మండుటెండలలో కార్యకర్తలను ఇబ్బందులు పెడుతూ తమ మెహర్బానీ చూపించుకున్నారే తప్ప, వీరు చేసిన ధర్నాలకు ప్రజాస్పందనలేదని ఎద్దేవా చేశారు. రోడ్ల మరమ్మత్తులు నిమిత్తమని పెట్రోల్,డీజిల్ పై పెంచిన సాలీనా రెండు వేల కోట్ల రూపాయలను దిగమింగి, రోడ్లను గుంతల మయం చేసి తాను మాత్రం పది కిలోమీటర్ల దూరం కూడా హెలికాప్టర్లో తిరిగిన మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ప్రజలు గుర్తుకొచ్చారా అని విమర్శించారు. సిగ్గు లేక జగన్మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునిచ్చిన, ఎగ్గు లేకుండా వైసిపి నాయకులు మాత్రం ఎలా రోడ్లు ఎక్కారని ఘాటుగా విమర్శించారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో విధ్వంసమే కానీ అభివృద్ధి అనేది ఏ రోజైనా ప్రజలు చూశారా అని అన్నారు. సిగ్గు,ఎగ్గు లేని జోగి రమేష్ మత్తు దిగలేదేమో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు ప్రత్యేక విమానాల్లోనూ, హెలికాప్టర్లోను తిరుగుతూ ఇందన పొదుపని ప్రజలను పిచ్చి వాళ్ళం చేస్తున్నారని పిచ్చివాగుడు వాగుతున్నాడని అన్నారు. ప్రతిదానికి కమ్యూనిటీ ముద్ర వాడుకుంటూ,బీసీ నని చెప్పుకునే జోగి రమేష్ తన సొంత కమ్యూనిటీకి చెందిన పిల్లవాడిని, మహా నాయకుడు అని నెత్తిన పెట్టుకొని ఊరేగుతున్న జగన్ మోహన రెడ్డి కమ్యూనిటీకి చెందిన కొంతమంది పెట్రోల్ పోసి తగలబెట్టినప్పుడు కమ్యూనిటీ అని ,బీసీ లమని చెప్పుకునే జోగి రమేష్ ఎక్కడ దాక్కున్నాడని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఇంధన పొదుపు మీద ప్రకటన ఇవ్వగానే తమ కాన్వాయిలో కారులను తగ్గించుకొని, అవసరమైనప్పుడు మాత్రమే కాన్వాయ్ ని వాడుకునే ఈ ముగ్గురి మనస్తత్వం ఎక్కడ? ఇదే ఇంధనం మీద చెస్సుల మీద చెస్సులు వసూలు చేసి, వేలాది కోట్ల రూపాయలను దోచుకున్న ఈ వైసీపీ నాయకులు ఎక్కడ అని ఎద్దేవ చేశారు. తమ దరిద్రపు పాలనలో రోడ్లను చెరువులుగా మార్చి వాహనాలలో ఆ రోడ్లపై తిరగటానికి భయపడిన మీ నాయకుడు జగన్ పది కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్ వాడిన సంగతి మర్చిపోయావా రమేష్ అని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అభివృద్ధిలో పాల్పంచుకొని ప్రజలకు దగ్గర అయితే 2029 సార్వత్రిక ఎన్నికలలో అయినా ఇప్పుడు వచ్చిన 11 సీట్లు ప్రజలు ఇస్తారేమో మీ అదృష్టాన్ని పరిరక్షించుకోండని ఎద్దేవ చేశారు.

# గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కన్వీనర్ గా బి.శ్రీను నాయక్

నరసరావుపేట మే 24 (మనసులో మాట)::



ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కమిటీ ని సిపిఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిన్న ఏర్పాటు చేయడం జరిగింది. పల్నాడు జిల్లా గిరిజన సమాఖ్య కన్వీనర్ గా బి. శ్రీను నాయక్ నియమించడం జరిగింది.9 మందిని కమిటీ సభ్యులుగా తీసుకోవడం జరిగింది. వారిలో కోయా శీను, వాకుడావతు శివుడు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, రమావతు సురేష్ నాయక్, కేతావతు రంగనాయకులు, వాకుడావతు నాగేశ్వరరావు, సి.హెచ్ నాగరాజు, లక్ష్మా నాయక్, భూక్య నరసింహా నాయక్ లు ఉన్నారు. ఈ నియామకం పై పలువురు గిరిజన నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు హర్ష వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కన్వీనర్ గా ప్రకటించినందుకు గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ నాయకులకు, సిపిఐ జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సమాఖ్య బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల కమిటీలతోపాటు జిల్లా మహాసభ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.



# కొల్లూరు ఆంజనేయస్వామి గుడి వద్ద నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ప్రారంభించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ (అచ్చంపేట)మే 24 మనసులో మాట

బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెం వద్ద గల కొల్లూరు ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రారంభించారు. గుడికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గుడి వద్ద తాగునీటి సౌకర్యం కల్పించినందుకు భక్తులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గుడిలో ఆగని 'అజ్ఞాత' మాఫియా అరాచకం సీఎం చంద్రబాబు ఈవోను మార్చినా లొంగని అధికారులు అమ్మవారి ఆలయాన్ని రక్షించేదెవరు?

జగయ్యపేట
మే 24 మనసులో మాట

పెనుగంచిప్రోలు గ్రామంలోని:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. సాక్షాత్తు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇక్కడి అవినీతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, గత ఈవో (ఈవో) పై సస్పెన్షన్ వేటు వేసినా ప్రస్తుత అధికారుల తీరులో పైసా మార్పు రాలేదు. ప్రతి చిన్న విషయాన్ని వివాదం చేస్తూ, భక్తుల నమ్మకాలతో చెలగాటమాడుతున్నారు.మీడియా సాక్షిగా ఇచ్చిన పాట మళ్లీ రద్దు ఇటీవల అధికారులు బహిరంగంగా వేలం పాటలు నిర్వహిస్తామని అధికారికంగా ఒక తేదీని ప్రకటించారు. చెప్పినట్లుగానే ఆ రోజు వేలం పాటలు పెట్టి, ఇద్దరు వ్యక్తులకు సదరు పాటను కేటాయించినట్లు మీడియా మిత్రులకు సైతం స్వయంగా సమాచారం ఇచ్చారు. కానీ సీన్ కట్ చేస్తే.. తెరవెనుక నడిచిన మంత్రాంగంతో ఆ పాటను వెంటనే రద్దు చేశారు. అంతటితో ఆగకుండా, "మీరు మళ్లీ మొదటి నుంచి పాట పాడాల్సిందే" అంటూ బాధితులకు అధికారులు హుకుం జారీ చేయడం కలకలం రేపుతోంది. ఎవరా 'అజ్ఞాత చక్రవర్తి'?* *అధికారులు ఎందుకు జోల పాడుతున్నారు? ఈ భారీ బహిరంగ వేలంపాటల వెనుక ఉండి మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్న ఆ అజ్ఞాత వ్యక్తి ఎవరు? నియమ నిబంధనలను తుంగలో తొక్కి దేవాలయంలో అతను ఎందుకు చక్రం తిప్పుతున్నాడు? సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశాల కంటే ఆ అజ్ఞాత వ్యక్తి చెప్పే మాటలకే అధికారులు ఎందుకు జోల పాడుతున్నారు? అని భక్తులు, స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. నీతి, నిజాయితీని పూర్తిగా గంగలో కలిపేసి, సదరు అజ్ఞాత లీడర్ చేతిలో అధికారులు కీలుబొమ్మలుగా మారారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అమ్మవారి ఆలయాన్ని రక్షించేది ఎవరు ?ఆలయ పవిత్రతను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు కొమ్ముకాస్తుంటే, ఇక అమ్మవారి ఆలయాన్ని రక్షించేది ఎవరు? ఏ చిన్న పని చేయాలన్నా అవినీతి, వివాదాలు లేకుండా చేయలేరా? అని భక్తులు మండిపడుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి ఆలయంలో ప్రక్షాళన చేసినా మారని ఈ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు కఠిన విచారణ జరిపి, ఆ అజ్ఞాత వ్యక్తిని, అతనికి సహకరిస్తున్న అధికారులను వెంటనే బరితెగించిన అవినీతి లూటీల నుంచి క్లియర్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చదలవాడ.. మతిస్థిమితం లేని మహిళకు అండ!

- తీవ్రమైన ఎండలో అలమటిస్తున్న లక్ష్మి అనే మహిళ గుర్తింపు
- తక్షణమే స్పందించి వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించిన శాసనసభ్యులు
- కుటుంబ సభ్యులను గుర్తించి, ఆర్థిక సాయం అందించి అప్పగించిన ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ

నరసరావుపేట మే 24 (మనసులో మాట):::



నరసరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు చదలవాడ అరవిందబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రోడ్డుపై ఎండలో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఓ మతిస్థిమితం లేని మహిళను చూసి చలించిపోయిన ఆయన, ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చడమే కాకుండా ఆర్థిక సహాయం అందించి పెద్ద దిక్కుగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ముగించుకుని తన నివాసానికి వెళ్తుండగా స్థానిక ఫ్లైఓవర్ శారదాంబ థియేటర్ సమీపంలో తీవ్రమైన ఎండలో మతిస్థిమితం లేని స్థితిలో ఓ మహిళ ఇబ్బంది పడుతుండటాన్ని గమనించారు. వెంటనే ఆయన తన వాహనాన్ని ఆపి, నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. శాసనసభ్యుల పిలుపుతో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వన్ టౌన్ ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ సదరు మహిళను సురక్షితంగా స్టేషన్‌కు తరలించి ఆమె పూర్తి వివరాలు సేకరించేందుకు ప్రయత్నించారు. సదరు మహిళను రామిరెడ్డిపేటకు చెందిన లక్ష్మిగా గుర్తించిన పోలీసులు సమాచారాన్ని ఆమె తల్లిగారికి చేరవేసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఆ కుటుంబం ఉన్న దీన స్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు బాధితురాలి తల్లికి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ ఆధ్వర్యంలో లక్ష్మిని ఆమె కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. సమాచారం అందిన వెంటనే బాధ్యతాయుతంగా స్పందించి, మానవతా దృక్పథంతో వ్యవహరించిన వన్ టౌన్ పోలీస్ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఆపదలో ఉన్న తమ బిడ్డను ఆదుకుని, ఆర్థిక సాయంతో పాటు సురక్షితంగా తమకు అప్పగించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు కి వన్ టౌన్ పోలీసులకు బాధితురాలి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలియజేశారు.

# పి.జి.ఆర్.ఎస్ కు ప్రాధాన్యత

- పి.జి.ఆర్.ఎస్ కు టోల్ ఫ్రీ నంబర్ 1100

గుంటూరు, మే 24( మనసులో మాట) :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ తెలిపారు. ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1100 ఏర్పాటు చేసి అర్జీల పరిస్థితి తెలుసుకునే ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు తమ దరఖాస్తులను పి.జి.ఆర్.ఎస్ తో పాటు "మీకోసం" వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోను సమర్పించవచ్చని తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ తో పాటు నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి నెల నాలుగవ శనివారం ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పి.జి.ఆర్.ఎస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## వడగాలికి గొంతు ఎండిపోయి
# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నాదెండ్ల మే 24, మనసులోమాట,**

నాదెండ్ల వడ దెబ్బకు గొంతు ఎండిపోయి గుర్తుతెలియని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఆర్ వెంకటేశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా కు చెందిన పేరు తెలియని వ్యక్తి (45) గణపవరం లో చెట్ల కింద ప్లాట్ఫారాలపై నివాసం ఉంటూ గ్రామంలో ప్లాస్టిక్ బాటిల్స్, వ్యర్థాలు ఏరుకొని వాటిని అమ్ముకొని జీవిస్తూ ఉన్నాడు. రోజు మాదిరిగానే రోజు మాదిరిగానే ప్లాస్టిక్ బాటిల్స్ పెడతారు ఉదయం 10 గంటల సమయంలో ఒక దుకాణంలో విక్రయించి కలకత్తా చెన్నై జాతీయ రహదారికి సమీపంలో ఉన్న శివ స్వాతి కాటన్ మిల్లు పక్కన ఉన్న టైర్ల దుకాణం వద్ద చెట్టు నీడలో పనుకున్నాడు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్థానికులు అతనిని నిద్రలేపే యత్నం చేయగా అప్పటికే అప్పటికే అతను మృతి చెందినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా గొంతు ఎండి మృతి చెందినట్లు గుర్తించి స్థానికుల సమాచారం మేరకు వివరాలు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాల తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు.





## నాదెండ్ల మండలం సంక్రాంతి పాడు గ్రామంలో జిల్లా పరిషత్
# ఉన్నత పాఠశాల యందు స్కూల్ బిల్డింగ్ పనులు

**నాదెండ్ల మే 23, మనసులోమాట,**

నాదెండ్ల మండలం సంక్రాంతి పాడు, గ్రామంలో గత కొన్ని రోజుల నుండి స్కూల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ జరుగుతున్నది. దీని అభివృద్ధికి పూర్వ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు, మరియు, సంక్రాంతి పాడు తోట వెంకటసుబ్బయ్య మాస్టారు ,ఈ స్కూల్లో ఎన్నో రోజులు ఉపాధ్యాయుడిగా పని చేసి ఉన్నారు, అంతేగాక స్కూలు సంబంధించి స్కూల్ డెవలప్మెంట్ కొరకు, ఎన్నో సేవలు చేసి ఉన్నారు, వెంకటసుబ్బయ్య మాస్టారు ప్రస్తుతం మన మధ్య లేకపోయినా,తన వారసుడైన తోటరాము, మాస్టర్ లేని లోటు తీరుస్తూ గ్రామంలో స్కూలుకు సంబంధించిన ఏ అవసరమైన తోట రాము తన సాయిశక్తుల, స్కూల్ డెవలప్మెంట్ కొరకు తన వంతు సహాయం చేయుచున్నారు, అలాగే గ్రామం పెద్దలైనటువంటి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు సాంబశివరావు, అధ్యక్షతన, పూర్వ విద్యార్థులతో కలిసి స్కూలు డెవలప్మెంట్ సంబంధించిన అవసరాలు ఏవేమన్నావో ఎలా చేయాలో ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులతో,చర్చించి వారి యొక్క అభిప్రాయాలను సేకరించి, స్కూల్ అవసరాలని వారితో చర్చించి,స్కూల్ డెవలప్మెంట్ కొరకు ఎంతగా సహాయం చేసి ఉన్నారు, అంతేగాక ప్రస్తుతం హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న సార్ కూడా, వారి వంతు కృషి, పట్టుదలతో, గ్రామ పెద్దలతో మాట్లాడి అందరిని కలుపుకుంటూ, ముందు సాగిపోవుచున్నారు, గతంలో ఈ స్కూలు చుట్టుపక్కల గ్రామాలకు అనగా, గోరిజవోలు, జంగాలపల్లె, చిరుమామిళ్ల, సొలస, నుదురువాడు, సింగ్ ఇస్కాన్ పేట, మొదలగు గ్రామాల నుండి, విద్యార్థినీ విద్యార్థులు, నడుచుకుంటూ రావడం జరిగింది, ప్రస్తుత కాలంలో కూడా, సింగ్ స్కాన్ పేట, నుండి, పదిమంది విద్యార్థులు దాకా వస్తున్నారు, ఈ విద్యార్థులు నిమిత్తము తోట రాము, స్వచ్ఛందంగా పిల్లలు స్కూలు రాకపోకలకు ఒక ఆటో, కొనిచ్చారు, ఇలా ఈ స్కూలు కు ప్రతి,ఒక్క పూర్వ విద్యార్థులు. గ్రామ నాయకులు, గ్రామ కార్యకర్తలు, గ్రామ పెద్దలు స్కూల్ డెవలప్మెంట్ వరకు పాటుపడుతున్నారు,



## ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య

**చీరాల మే 24( మనసులో మాట):**

సమస్యలను పరిష్కరించే క్రమంలో ఆర్యవైశ్యులకు అన్నివేళలా అండగా ఉంటానని శాసన సభ్యులు మద్దులూరు మాలకొండయ్య అన్నారు. ఆదివారం స్థానిక కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఐ.వి.ఎఫ్ ఇంటర్నేషనల్ వైస్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా కమిటీల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గంచే శాసనసభ్యులు కొండయ్య తోపాటు కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్య అతిథి బాపట్లఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఇంటర్నేషనల్ వైస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులకు వెన్నుదండగా ఉంటున్న ఎమ్మెల్యే మద్దులూరిని ఆర్యవైశ్య పెద్దలు శాలువాతో సత్కరించి ఆర్యవైశ్య ఆత్మబంధువు బిరుదు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులు చూపిన ప్రేమ, ఆదరణ ఎన్నటికీ మరువలేనని అన్నారు. వ్యాపారాలకి ప్రసిద్ధిగాంచిన చీరాల పట్టణంలో ఆర్య వైశ్యుల పాత్ర ప్రముఖంగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపార వ్యవహారాలలో ప్రభుత్వం నుండి చేయవలసిన అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వ ప్రతినిధిగా ముందు ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు మరియు ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## కొరివి పార్వతి కుమారుడు పుల్లయ్యకు సీఎంఆర్ఎఫ్
# చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

- **ముఖ్యమంత్రి కార్యాలయం అందించే ఆర్థిక సాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



**నాదెండ్ల మే 24,మనసులోమాట,**

నాదెండ్ల,వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వైద్య ఖర్చులకోసం వచ్చిన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు అన్నారు. ఈ ఆర్థిక సహాయంతో అనారోగ్యానికి గురైన వారు కార్పొరేట్ వైద్యశాలకు వెళ్లి మెరుగైన వైద్య సౌకర్యం పొందవచ్చు అన్నారు. మండలంలోని అప్పాపురం గ్రామానికి చెందిన కరసాల వెంకయ్యకు 80,092/ రూపాయలు, చందవరం కు చెందిన గొట్టిపాటి వెంకట మోహన్ రావుకు 1,04,842/ రూపాయలు, చందవరం గ్రామానికి చెందిన గొంటు హనిమిరెడ్డికి 32,848/ రూపాయలు, గణపవరం గ్రామానికి చెందిన షేక్ నాగూరువలి కి 41,084/ రూపాయలు, గణపవరం గ్రామానికి చెందిన సుజాత విన్యా సౌమ్య 26,065/ రూపాయలు, గణపవరం గ్రామానికి చెందిన ఇనుగంటి మరియా మార్గెట్ 73,946/, గోరిజవోలు కు చెందిన చెన్నమనేని వెంకట్రావు 71,664/, కనపర్రుకు చెందిన గరికపాటి శంకర్రావు 1,25,780/, సాతులూరు గ్రామానికి చెందిన గోనుగుంట్ల సురేష్ కు 1,33,628/, సాతులూరు గ్రామానికి చెందిన కొరివి పార్వతికి 69,758/, సాతులూరు గ్రామానికి చెందిన కనమర్లపూడి శివ పార్వతికి 48,228/ రూపాయలు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చులకోసం నిధులు మంజూర చేయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు జవాజి మదన్మోహన్, ఏ వన్ చికెన్ సెంటర్ అధినేత ఈదర సాంబశివరావు, మండవ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ధరణిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

- డాక్టర్ బండ్ల ధరణికి ఘన సన్మానం,

**నాదెండ్ల మే 24,మనసులోమాట,**

నాదెండ్ల మండలంలోని,సాతులూరు గ్రామానికి చెందిన నడింపల్లి వెంకటేశ్వరరావు మేనల్లుడు వసంత సూపర్ స్పెషాలిటీ డెంటల్ వైద్యశాల డాక్టర్ బండ్ల రామచంద్ భార్య డాక్టర్ ధరణి విశాఖపట్నం జిల్లా సింహాచలం అప్పన్న స్వామి దేవాలయం కమిటీ సభ్యురాలుగా ఎన్నికయింది. ఈ సందర్భంగా గత రెండు రోజుల క్రితం కమిటీ సభ్యురాలుగా చైర్మన్ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు సమక్షంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. సందర్భంగా చిలకలూరిపేట ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఆదివారం ధర నేనే శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు . సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ ధరణి మంచితనాన్ని గుర్తించటంతోనే సింహాచలం అప్పన్న స్వామి దేవాలయ కమిటీ సభ్యురాలుగా ఎంపిక చేశారు అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం చిలకలూరిపేట నియోజకవర్గానికి సాతులూరు గ్రామానికి గర్వకారణం అన్నారు. అనంతరం ధరణిని రామచంద్ ను పుల్లారావు సత్యనారాయణ సన్మానించి మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో ఏ వన్ చికెన్ సెంటర్ అధినేత ఈదర సాంబశివరావు, మండవ హనుమంతరావు, నడింపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కుప్పాల సుబ్బారావు మరణం పార్టీకి తీరని లోటు

- శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట మే 24 మనసులో మాట**

చిలకలూరిపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పాల సుబ్బారావు గారు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని 38వ వార్డ్, కొండ్రుపాడు లోని వారి స్వగృహం వద్ద ఉంచిన పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026కు సిద్ధం

- ఎరువుల పంపిణీ కార్డ్ ద్వారా పంటకు ఎంత యూరియా, డి.ఏ.పి ఎరువులు అవసరమో ముందుగానే సూచించి పంట వేసిన రోజు నుండి మూడు దఫాలుగా అందించడం జరుగుతుంది.





**గుంటూరు, మే 24( మనసులో మాట) :**

జిల్లాలో ఖరీఫ్ 2026కు సిద్ధంగా ఉన్నామని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ జిల్లాలో జూన్ రెండవ వారంలో ప్రారంభం కానుందన్నారు. ఈ సంవత్సరం “ఎల్ నినో” వల్ల వర్షపాతం కొంత తగవచ్చని అంచనా ఉందని, అయితే ప్రస్తుతానికి పరిస్థితులు సాధారణంగా ఉందని చెప్పారు. 2025 26 ఖరీఫ్ లో విస్తారంగా కురిసిన వర్షాలు, పుష్కలంగా కాలువల ద్వారా నీటి లభ్యత కారణంగా రికార్డు స్థాయిలో 96,192 హెక్టార్లలో వ్యవసాయ పంటలు సాగు కాగా వరి 66,103 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందని వివరించారు. ఖరీఫ్ 2024 సీజన్ కంటే 9,314 హెక్టార్లు అధికమన్నారు. ఇప్పటికీ కృష్ణా నదిలో సరిపడ నీటి లభ్యత దృష్ట్యా జులై మొదటి వారంలో పంట సాగుకు నీరు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించిందని, ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా జిల్లాకు ఖరీఫ్ కు 18,600 క్వింటాళ్ళు వరి విత్తనాలు అవసరంకాగా, ఏపి సీడ్స్ (APSEEDs), ప్రైవేట్ సంస్థల ద్వారా ఖరీఫ్ కు కావలసిన వరి విత్తనాలు జూన్ మొదటి వారంలోనే రైతులకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. జిల్లాకు 1.5 లక్షల బి.టి ప్రత్తి విత్తన సంచులు అవసరం కాగా, ఇప్పటికే జిల్లాకు కావలసిన విత్తనాలు అందుబాటులోకి తేవడం జరిగిందని చెప్పారు. నాణ్యమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉండేలా జిల్లాలోని అన్ని విత్తన ఉత్పత్తి కేంద్రాల తనిఖీలు ఇప్పటికే పూర్తి చేశామని పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా నమూనాల సేకరణ జులై మొదటి వారానికి పూర్తి చేసే విధంగా వ్యవసాయ అధికారులు విత్తన నమూనాలు తీయడం జరుగుతుందని తెలిపారు. భూసారం పెంచడానికి ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం పచ్చిరొట్ట పంట విత్తనాలు పంపిణీ ప్రారంభించ 1,639 క్వింటాళ్ళు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులోకి తేవడం జరిగిందని వివరించారు. పి.యమ్.డి.ఎస్ ( ఋతు పవనాలకు ముందుగా పొడి దుక్కి సాగు విధానం) విధానంలో జిల్లాలో 18,637 విత్తన సంచులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విధానంలో నాటిన పంటను ఫలసాయం కొరకు, ఋతు పవనాలు ఆశాజనకంగా ఉన్నచోట్ల పచ్చి రొట్ట పంటగా కూడా మార్చడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ 2026కు జిల్లాకు 57 వేల టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరం కాగా ఇప్పటికే జిల్లాలో 63 శాతం ఎరువులు 12,588 టన్నుల యూరియా, 4,931 టన్నుల డి.ఏ.పి.,16,207 టన్నుల కాంప్లెక్స్, 1,180 టన్నుల పొటాష్, 1,464 టన్నుల సూపర్ పాస్పేట్ వెరసి 36,371 టన్నుల ఎరువులు నిల్వ చేయడం జరిగిందని చెప్పారు. గత సంవత్సర అనుభవం దృష్ట్యా ఎరువుల పంపిణీ కార్డులు మే నెలాఖరు లోగా రైతు సేవ కేంద్రాల ద్వారా వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆద్వర్యంలో పంట సాగుచేసే రైతులకు ఇవ్వటానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎరువుల పంపిణీ కార్డ్ ద్వారా రైతులు జిల్లాలో తాము వేసిన పంటకు ఎంత యూరియా, డి.ఏ.పి ఎరువులు అవసరమో ముందుగానే సూచించి పంట వేసిన రోజు నుండి మూడు దఫాలుగా అందించడం జరుగుతుందన్నారు. కౌలుదారులకు కూడా ఎరువుల పంపిణీ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే వ్యవసాయ యంత్ర పరికరాల నిమిత్తం రూ.3.04 కోట్ల మజూరు కాగా, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ ఆరంభంలోగా పరికరాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు కార్డుల జారీ కూడా రైతు సేవ కేంద్రాలలో జరుగుతుందని, ఆత్మ (ఏ.టి.ఎం.ఏ) ద్వారా సమతుల్య ఎరువుల వాడకం, “ఎల్ నినో” పరిస్థితులలో చేయపట్టదగిన సాగు విధానాలపై శిక్షణ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఖరీఫ్ 2026 సాగుకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పనిముట్లు, వ్యవసాయ రుణాలు, నీటి పారుదల కాలువల మరమ్మతులు, సమయోచిత సాంకేతిక సూచనలు, నూతన సాగు విధానాలపై అవగాహన కార్యక్రమాల ప్రాణాళికలతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ ఖరీఫ్ 2026 కు ప్రణాళికా బద్ధంగా సంసిద్ధతతో ముందుగు సాగుతోందని వివరించారు.

## ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’, రెవెన్యూ క్లినిక్ రద్దు



**నరసరావుపేట మే 24 (మనసులో మాట):**

పల్నాడు జిల్లాలో రోజురోజుకూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రేపు ఉదయం (మే 25, సోమవారం) కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించాల్సిన ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ , రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం అసాధారణంగా వీస్తున్న తీవ్రమైన వడగాల్పులు, రికార్డు స్థాయిలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా, సుదూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల ఆరోగ్య భద్రతను దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. కావున సోమవారం జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు, అర్జీదారులు ఎవరూ కలెక్టరేట్‌కు రావద్దని, ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఇంచార్జ్ కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అత్యవసరమైతే తప్ప ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ బయట తిరగవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిరంతరం మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుంటూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని, వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు పాటించాలని కోరారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన సరైన పోషకాలు ఇవే..!



మగువలు ప్రతి వయసులోనూ తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇంటి బాధ్యతల్లో పడి సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే మహిళలు.. ఈ పోషకాలను తమ మెనూలో చేర్చుకోవడం ద్వారా నిత్యం ఉత్సాహంగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబం అంతటి ఆరోగ్యాన్ని చూసుకునే మహిళలు, తమ పోషణ విషయంలో మాత్రం తరచుగా అశ్రద్ధ చూపుతుంటారు. వయసుతో పాటు వచ్చే శారీరక మార్పులు, హార్మోన్ల అసమతుల్యతను తట్టుకోవాలంటే సరైన ఆహారం తీసుకోవడం అనివార్యం. మహిళా లోకం తమ డైట్‌లో తప్పనిసరిగా చేర్చుకోవాల్సిన ముఖ్యమైన పోషకాలు ఇవే..

### 1. ప్రోటీన్.. కండరాల పటుత్వానికి..

కండరాల నిర్మాణానికి, శరీరానికి అవసరమైన శక్తిని అందించడానికి ప్రోటీన్ ఎంతో అవసరం.

వనరులు..

పప్పుధాన్యాలు, గుడ్లు, జున్ను (పన్నీర్), సోయా, చికెన్.

ప్రయోజనం..

ఇది శరీర దృఢత్వాన్ని పెంచుతుంది మరియు త్వరగా అలసిపోకుండా కాపాడుతుంది.

### 2. ఐరన్ రక్తహీనతకు చెక్..!

భారతీయ మహిళల్లో రక్తహీనత (Anemia) అనేది ప్రధాన సమస్య. శరీరంలో రక్తం పెరగడానికి, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగడానికి ఐరన్ కీలకం.

వనరులు:

పాలకూర వంటి ఆకుకూరలు, బీన్స్, రాజ్మా, ఖర్జూరం మరియు ఎర్ర మాంసం.

ప్రయోజనం:

నీరసం, తల తిరగడం వంటి సమస్యలను నివారించి రోజంతా చురుగ్గా ఉంచుతుంది.

### 3. కాల్షియం & విటమిన్-డి: ఎముకల బలానికి..

వయసు పెరిగే కొద్దీ మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గి 'ఆస్టియోపోరోసిస్' వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కాల్షియం..

పాలు, పెరుగు, బాదం, ఆకుకూరల్లో లభిస్తుంది.

విటమిన్ డి..

ఇది ఎముకలు కాల్షియాన్ని గ్రహించడంలో సహాయపడుతుంది. సూర్యరశ్మి, పుట్టగొడుగులు, పాలు దీనికి ప్రధాన వనరులు.

### 4. విటమిన్ సి..చర్మ సౌందర్యం.. రోగనిరోధక శక్తి..

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్‌సి ముందుంటుంది.

వనరులు..

ఉసిరి, నారింజ, కివీ, స్ట్రాబెర్రీ, నిమ్మజాతి ఫలాలు.

ప్రయోజనం..

ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించడంతో పాటు చర్మంపై ముడతలు రాకుండా కాపాడుతాయి.

### 5. ఫైబర్.. జీర్ణక్రియ మెరుగుదలకు..

మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడానికి ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. వనరులు..

ఓట్స్, బ్రౌన్ రైస్, తాజా పండ్లు,కూరగాయలు.

ప్రయోజనం..

ఇవి బరువును నియంత్రించడమే కాకుండా శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతాయి. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి వీలు కలుగుతుంది.



# పిస్తా క్యాండీ చేసి చూడండి!

పోషకాల చిరునామా పిస్తా. వీటితో క్యాండీ చేస్తే.. జిహ్వాకు పసందైన రుచి, ఒంటికి బోల్డంత బలం. దీని తయారీ కూడా సులువే..

కావలసినవి:

పిస్తా - కప్పు,
పంచదార - ముప్పావు కప్పు,
పాలు - టేబుల్ స్పూన్,
యాలకుల పొడి - పావు స్పూన్,
నెయ్యి - రెండు స్పూన్లు,
కుంకుమపువ్వు - కొద్దిగా,
నిమ్మరసం - పావుస్పూన్

తయారీ:

పిస్తా పప్పులను దోరగా వేయించాలి. చల్లారిన తర్వాత జార్‌లో వేసి కాస్త కొంచెం బరకగా ఉండేలా గ్రైండ్ చేసి పక్కనుంచాలి. అడుగుభాగం మందంగా ఉన్న గిన్నెలో పావు కప్పు నీళ్లు, పంచదార వేసి మరిగించాలి. పంచదార కరిగాక.. సెగ తగ్గించి, పాలు పోసి సన్న సెగ మీదుంచాలి. పైకి తేలే మలినాలను తీసేయాలి. తీగ పాకం వచ్చిన తర్వాత నిమ్మరసం, పిస్తా పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు, ఒకటిన్నర స్పూన్ల నెయ్యి జతచేసి.. అడుగంటకుండా కలియబెడుతూనే ఉండాలి. పాకం చిక్కబడి.. పాత్ర నుంచి విడిపోతున్నప్పుడు దించేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన ప్లేట్‌లో సమంగా సర్దాలి. కాస్త వేడి తగ్గాక.. చతురస్రంలా లేదా నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి. పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని సీసాలోకి తీసి.. రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేసుకోవాలి. ఇవి మూడు వారాలు నిలవుంటాయి. రుచిగా ఉండే ఈ క్యాండీలు పిల్లలకు ఎంతో నచ్చుతాయి.





# పిల్లలూ... ప్రశాంతంగా రాయండి... ఉత్తీర్ణత సాధించండి

**గుంటూరు, మే 24( మనసులో మాట) :**

సోమవారం నుండి ప్రారంభం కానున్న సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులు అందరూ పరీక్షలను ప్రశాంతంగా రాయండి... ఉత్తీర్ణత సాధించండి అంటూ జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, అప్పుడే పరీక్షలు బాగా రాయగలరని సూచించారు. పరీక్షలు రాస్తున్న 3 వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆకాక్షించారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో కీలకమని, నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అందుకే రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు తరగతులు ఏర్పాటు చేశారని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి శ్రమించారని, తల్లిదండ్రులు పిల్లల ఉత్తీర్ణత కోసం ఎదురు చూస్తున్నారని, పరీక్షలు బాగా రాసి విజయదుందుభి మోగించి కానుకగా అందించాలని, వారి కళ్ళల్లో ఆనందం చూడాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి ఉన్నత విద్యను అందుకోవాలని జీవితంలో ఉత్తమ స్థానంలో నిలిచి సమాజానికి సహాయం చేసే స్థాయిలో ఉండాలని స్ఫూర్తిని నింపారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఎంతో మంది జీవితంలో ఉన్నత స్థానాలు సాధించారని ప్రేరణ కల్పించారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి ప్రశాంతంగా నిద్రపోయి ఉదయం లేచి పరీక్షలకు వెళ్లి ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. 18 పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్ పదవ తరగతి విద్యార్థులతో పాటు, ఓపెన్ స్కూలింగ్ ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు రాయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుటకు ఆర్.టి.సి బస్సులు వేశారని, పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉందని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ తో పాటు అత్యవసర మందులను సిద్ధంగా ఉంచడం జరిగిందని చెప్పారు. వేసవి తీవ్రత రీత్యా కొద్దిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# వైద్య సేవలో తరిస్తున్న డాక్టర్ వజ్రాల శివకుమార్ కు ప్రశస్థి పత్రం అందజేత

**తెనాలి మే24(మనసులో మాట)**

రోగికి చికిత్స చేసి ప్రాణ రక్షణ చేసే వైద్యుడు భగవంతుని కరుణకు ప్రతిరూపమని భారతీయ సంస్కృతి చెబుతుందని మహాత్మ సేవా శాంతి ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి పేర్కొన్నారు. ఆదివారం విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ వజ్రాల శివకుమార్ కు రోగుల పాలిట సంజీవని ప్రశస్థి పత్రం బహుకరించారు. ఈ సందర్భంగా వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం తమ అల్లుడైన విజయభాస్కర్ కు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయని, డాక్టర్ శివకుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యం అందించడం తో విజయ భాస్కర్ కోరుకున్నారని తెలిపారు. అందుకే వైద్యో నారాయణో హరి అంటారని అటువంటి వైద్య సేవలో తరిస్తున్న ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ వజ్రాల శివకుమార్ వైద్యం ద్వారా కొన్ని వేల మందికి ప్రాణాలు నిలిపి,కుటుంబాలకు రక్షణ, అభయం కల్పించారనటంలో అతిశయోక్తి లేదని అందుకే వారి అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రోగుల పాలిట సంజీవని ప్రశస్థి పత్రం బహూకరించడం జరిగిందని శ్రీ మహాత్మా సేవా శాంతి ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి తెలిపారు.

# క్లస్టర్ల వారీగా మహానాడు విజయవంతం చేయాలి ఎమ్మెల్యే ఆనందబాబు

- -భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశం

**భట్టిప్రోలు మే 24 మనసులో మాట**

మహానాడు-2026 కార్యక్రమాలను వేమూరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు అన్నారు.భట్టిప్రోలు మండలం పార్టీ సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ మహానాడు-2026 డిజిటల్/వర్చువల్ వేడుకల నిర్వహణపై తెలుగుదేశం పార్టీ ఫోనులో విధిగా పాల్గొనాలన్నారు.
తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాలను ఈ ఏడాది పార్టీ అధినేతల ఆదేశాల మేరకు హైబ్రిడ్ విధానంలో ఈ కార్యక్రమాలు వర్చువల్ రూపంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడు కార్యక్రమాలను మే 27, 28 తేదీలలో ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా క్లస్టర్ స్థాయిలో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించిన విషయం ను ఆయన గుర్తు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూ, దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ "నా దేశం - నా బాధ్యత"అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో దేశ ఆర్థిక వ్యవస్థపై ఏర్పడుతున్న ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పొదుపు చర్యలు అత్యవసరమని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈసారి మహానాడును డిజిటల్/వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. క్లస్టర్,యూనిట్,బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలని ఆదేశించారు. మహానాడును కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ప్రతి ఇంటిపై రెండు రోజుల ముందుగానే తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అగ్ర నాయకత్వం నుంచి కార్యకర్త స్థాయి వరకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని,ప్రతి క్లస్టర్లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మహానాడు కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చరిత్ర,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు, సిద్ధాంతాలను యువతకు తెలియజేసే విధంగా ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించాలని సూచించారు. మహిళలకు తెలుగుదేశం పార్టీ ఇస్తున్న ప్రాధాన్యం, బీసీలకు పార్టీ కల్పించిన రాజకీయ గౌరవం,రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్న ప్రతిపక్షాల కుట్రలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.
"కార్యకర్తే అధినేత" అనే భావన మహానాడులో ప్రతిఫలించాలన్నారు. ఈ సమావేశంలో మహానాడు నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.మండల స్థాయిలో కాకుండా క్లస్టర్ స్థాయిలోనే కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.రోజూ ఉదయం 9 గంటల నుంచే రెండు రోజుల మహానాడు కార్యక్రమాలు ప్రారంభించాలని తీర్మానించారు.
9వ క్లస్టర్ వెల్లటూరు గ్రామంలోని శ్రీ సిద్ధిగణపతి స్వామి వారి కళ్యాణ మండపంలో నిర్వహణ జరుగుతుందన్నారు.
10వ క్లస్టర్ భట్టిప్రోలు గ్రామంలోని వి. కన్వెన్షన్లో నిర్వహణ జరుగుతుందని ఆయన తెలిపారు.
ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు వాకా శేషుబాబు, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుత్తిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మూటరు పుణ్య శ్రీనివాస కుమార్,భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్పర్సన్ పరుచూరి రమేష్,కనపర్తి సుందరరావు,పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







## సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని వెనకనుంచి ద్విచక్ర వాహనం ఢీ ఒకరు మృతి

**వేటపాలెం మే 24 మనసులో మాట**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లి సమీపంలోని జాతీయ రహదారి 216పై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా సైకిల్‌పై ఇంటికి వెళ్తున్న ధోనిపూడి రమేష్ (45)ను వెనుక నుంచి వచ్చిన గ్లామర్ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు రమేష్ రొయ్యల చెరువుల వద్ద కూలీ పనులు ముగించుకొని సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బైక్‌పై ఉన్న వ్యక్తి కూడా కిందపడటంతో కాలుకు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. గాయపడిన వ్యక్తిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. వేటపాలెం ఎస్సై జనార్దన్, సీఐ సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు ధోనిపూడి రమేష్ పొట్టి సుబ్బయ్యపాలెం నివాసి కాగా, ప్రస్తుతం తన కుమార్తె లక్ష్మి వద్ద నివసిస్తున్నట్లు సమాచారం.



## చనిపోయిన వారి వారసులకు ఉద్యోగం కల్పించాలి

**గుంటూరు మే 24 (మనసులో మాట)**

కార్మికులువిధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యం తదితర కారణాలతో మరణిస్తే ,వారివారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుజ్జనగుండ్ల శానిటరీ కార్యాలయం వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ అనారోగ్య కారణాలవల్ల చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న పద్ధతిని నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం దుర్మార్గమని అన్నారు అలాగే గుంటూరు నగరపాలక సంస్థలో ఆప్కాస్ నందు పనిచేస్తూ మరణించిన కార్మికుల వారసులకు ఉద్యోగం అవకాశం కల్పించాలని అనేక పోరాటాల ఫలితంగా ఇప్పటికీ బ్యాంకుల ద్వారా జీతాలు సాధించుకోగలిగాం, గతంలో కాంట్రాక్టర్లు మారిన వర్కర్లు మారకుండా అదే డివిజన్లో పనిచేసే విధంగా కొనసాగించగలిగాం 15 క్యాజువల్ లీవులు తెచ్చుకోగలిగం,పదవి విరమణ వయసు 60 నుండి 62 కు పెంచాలని గతంలో లాగా 62గ కొనసాగించాలని డిమాండ్ చేశారు పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న బట్టలు కుట్టు కూలీ నూనెలు సబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లాలో గ్రామీణ వైద్యులకు

# 'అధునాతన ప్రథమ చికిత్స' శిక్షణ

- ప్రాణాలు కాపాడటంలో ప్రథమ చికిత్స అత్యంత కీలకం: రెడ్ క్రాస్ సొసైటీ
- ఎం.ఏ.ఎం. కళాశాల ప్రాంగణంలో శిక్షణా శిబిరం ప్రారంభం



**నరసరావుపేట మే 24 (మనసులో మాట)::**

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ వైద్య సాయం అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ఎం.ఏ.ఎం. వైద్య కళాశాల ప్రాంగణంలో గ్రామీణ వైద్యుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్" (అధునాతన ప్రథమ చికిత్స శిక్షణా కార్యక్రమం) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు, వైస్ చైర్మన్ కె.ఎం.ఎస్.వి. శ్రీనివాస గుప్తా, మరియు కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్నాడు రెడ్ క్రాస్ చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా ప్రమాదం లేదా హఠాత్తుగా తీవ్ర అనారోగ్యం సంభవించినప్పుడు రోగిని పట్టణాల్లోని ఆసుపత్రులకు తరలించడానికి పట్టే సమయం (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదన్నారు. ఆ క్లిష్ట సమయంలో గ్రామీణ వైద్యులు సరైన అవగాహనతో అందించే ప్రథమ చికిత్సే రోగి ప్రాణాలను నిలబెడుతుందని స్పష్టం చేశారు. రెడ్ క్రాస్ సంస్థ సమాజ హితం కోరి ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలను జిల్లా వ్యాప్తంగా నిరంతరం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ కె.ఎం.ఎస్.వి. శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను గ్రామీణ వైద్యులు నిరంతరం అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించే సమయంలో సాంప్రదాయ పద్ధతుల కంటే శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం ద్వారా రోగికి జరిగే ప్రాణ నష్టాన్ని, ఇతర శారీరక నష్టాలను సమర్థవంతంగా నివారించవచ్చని వారు సూచించారు.ఈ శిక్షణా శిబిరంలో ముఖ్య శిక్షకులుగా వ్యవహరించిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బి.ప్రసాద్ గ్రామీణ వైద్యులకు వివిధ అత్యవసర పరిస్థితులు, వాటికి అందించాల్సిన చికిత్సలపై ప్రాక్టికల్‌గా, డెమోల ద్వారా అద్భుతమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా హఠాత్తుగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వచ్చిన వ్యక్తికి గుండెపై ఒత్తిడి తెస్తూ, కృత్రిమ శ్వాస అందించి ప్రాణం ఎలా కాపాడాలో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) పద్ధతిని ప్రత్యక్షంగా చేసి చూపించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు విపరీతమైన రక్తస్రావాన్ని ఎలా అరికట్టాలి, ఎముకలు విరిగినప్పుడు రోగికి మరింత గాయం కాకుండా ఆసుపత్రికి ఎలా తరలించాలో వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఎదురయ్యే విషసర్పాలు, కీటకాల కాటుకు గురైన వారికి ఎలాంటి భయాందోళనలు కలిగించకుండా, స్థానికంగా చేయాల్సిన తక్షణ అత్యవసర చికిత్స ఏమిటనేది వివరించడంతో పాటు, బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం) లేదా ఫిట్స్ వచ్చినప్పుడు రోగి నాలుక కరుచుకోకుండా, శ్వాస ఆడటానికి ఏ పొజిషన్‌లో పడుకోబెట్టాలి అనే విషయాలను ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ శిక్షణా శిబిరంలో పల్నాడు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొని అత్యవసర వైద్య పద్ధతులపై తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మహానాడును విజయవంతం చేయాలి..

- క్లస్టర్ మహానాడుకు భారీగా తరలిరావాలి..
- ప్రతి కార్యకర్త పాల్గొనాలి



**అచ్చంపేట, మే 24 (మనసులో మాట):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడును విజయవంతం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మొదట నెల్లూరులో అంగరంగ వైభవంగా మహానాడు నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భావించినప్పటికీ, ఈసారి క్లస్టర్ విధానంలో కొత్త పద్ధతిలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో మహానాడు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలంలో మూడు క్లస్టర్లు, పెదకూరపాడు మండలంలో రెండు క్లస్టర్లు, అచ్చంపేట మండలంలో రెండు క్లస్టర్లు, బెల్లంకొండ మండలంలో ఒక క్లస్టర్‌తో పాటు మొత్తం పది క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాలు జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1850 క్లస్టర్లలో మహానాడు నిర్వహించేందుకు పార్టీ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలో కూడా ఎన్నడూ లేని విధంగా నిర్వహించబడుతున్న కార్యక్రమమని, గిన్నిస్ బుక్ రికార్డులో చోటు దక్కే అవకాశమూ ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నెల 27, 28 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త తమ తమ క్లస్టర్ కేంద్రాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు. పసుపు రంగు దుస్తులు ధరించి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ వేదికల వివరాలను క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ నాయకులు, మండల నాయకులు తెలియజేస్తారని చెప్పారు.పార్టీ ఐడీ కార్డులు వెంట తీసుకురావాలని, గ్రామ పార్టీలు, మండల పార్టీలు, బూత్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, గతంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు సహ ప్రతి ఒక్కరూ మహానాడులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతి కార్యకర్త తమ ఫోన్ డీపీల్లో నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడు, నందమూరి తారక రామారావుల తో దిగిన ఫోటోలను ఉంచుకోవాలని సూచించారు. ప్రతి తెలుగు వాడి పండుగగా భావించే మహానాడును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు.

# విద్యుత్తు డిమాండుకు అనుగుణంగా సేవలు మెరుగుపర్చుకోవాలి

- విద్యుత్తు సమస్యలపై ప్రజలకు ఓర్పుగా సమాధానం ఇవ్వండి
- విద్యుత్తు సమస్యలపై అధికారులతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి మే24(మనసులో మాట):**
వేసవికాలం ఉష్ణోగ్రతలు నానాటికీ పెరుగుతున్నాయి.గత మే నెలతో పోలిస్తే, ఈ ఏడాది వేసవి ఎండల తీవ్రత చాలా అధికంగా ఉంది. దీనికి తగినట్లుగా విద్యుత్తు వినియోగం భారీ స్థాయిలో నమోదు అవుతోంది. ముఖ్యంగా గృహ విద్యుత్తు వినియోగం అధికం అవుతున్న క్రమంలో దీన్ని విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగా అంచనా వేసి, తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.మండు వేసవిలో రోజంతా కష్టపడి ఇంటికి వచ్చే ప్రజలకు, విద్యుత్తు లేకపోతే వచ్చే అసహనాన్ని విద్యుత్తు శాఖ సిబ్బంది అర్ధం చేసుకొని సేవలు మెరుగుపర్చుకోవాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామంత్రి తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ సూచించారు.తెనాలి నియోజకవర్గ పరిధిలో విద్యుత్తు అంతరాయాలు, వేర్వేరు ప్రాంతాల్లోని సమస్యలు, తీసుకోవల్సిన చర్యలపై ఆదివారం ఉదయం తెనాలి డివిజన్ విద్యుత్తు ఈఈ,డీఈలు, ఏఈలతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గృహ విద్యుత్తు వినియోగం తెనాలి డివిజన్ పరిధిలో అమాంతం పెరిగిన మాట వాస్తవమే.గత ఏడాది వేసవిలో సగటున రోజువారీ 25 లక్షల యూనిట్ల విద్యుత్తు వినియోగం రికార్డుగా నమోదు అయితే,అది ఈ ఏడాది 19వ తేదీన 25.62 లక్షల యూనిట్లు,20వ తేదీన 26.48 లక్షల యూనిట్లు వినియోగం నమోదు అయినట్లు లెక్కలను పరిశీలిస్తే అర్ధం అవుతోంది. నియోజకవర్గంలో విద్యుత్తు వినియోగం ఏ ప్రాంతాల్లో అధికంగా నమోదు అవుతుందో విద్యుత్తు శాఖ సిబ్బంది అంచనా వేయాలి.దానికి అనుగుణంగా అక్కడ సేవలు మెరుగుపర్చాలి. విద్యుత్తు ట్రాన్సఫార్మర్ల సమస్య వస్తే వేగంగా స్పందించాలి. వేసవిలో ట్రాన్సఫార్మర్ల పై కెపాసిటీకి మించి లోడు పడటం సహజం. ఎక్కడైనా సమస్య వస్తే వేగంగా స్పందించేలా పనిచేయండి.ప్రజల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ఓర్పుగా సమాధానం ఇవ్వండి. సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తామన్నది వారికి అర్ధమయ్యేలా చెప్పండి. మరో వారం, పది రోజుల పాటు ఎండలు విపరీతంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు పంపిన క్రమంలో కీలకమైన సమయంలో విద్యుత్తు అవాంతరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. కొల్లిపర మండలంలో ఇటీవల విద్యుత్తు సరఫరాలో ఏర్పడిన అంతరాయం మళ్లీ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి.సబ్ స్టేషన్ ఓవర్ లోడు వల్ల నేలపాడు సబ్ స్టేషన్ కు మార్చే క్రమంలో వచ్చిన అంతరాయాలు పునరావృతం కాకూడదు. కెపాసిటీ సరిపోదని ముందుగా తెలిస్తే, దానికి తగినట్లుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోండి. ప్రస్తుతం నేలపాడు సబ్ స్టేషన్ కు అనుసంధానం చేయడం వల్ల కొత్త ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. మండలం మొత్తం మీద మరోసారి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
విద్యుత్తు సేవలు నిరంతరాయంగా అందేందుకు ఈ కీలకమైన సమయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి.తెనాలి నియోజవర్గానికి ఉన్న 120 మంది విద్యుత్తు సిబ్బందికి కీలకం అయిన సమయంలో సెలవులు ఇవ్వకుండా, సిబ్బందిని డే, నైట్ షిఫ్టుల వారీగా విభజించి విధులు కేటాయించండి. అర్ధరాత్రి వేళ కూడా సమస్య వస్తే వేగంగా స్పందించేలా పనిచేయాలి. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఎమర్జెన్సీ కోటాలో విధులను వినియోగించుకోండి. అవసరం అయితే గతంలో విద్యుత్తు శాఖలో పనిచేసిన కూడా అత్యవసర విధుల్లోకి తీసుకోండి. వారికి గౌరవ వేతనం అందించే ఏర్పాటు చేద్దాం.ఎక్కడా ఈ వేసవిలో విద్యుత్తు సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. సమస్య వస్తే సమాయనుగుణంగా పరిష్కరించాలి.ఇప్పటి వరకు తెనాలి పట్టణానికి శివారు ప్రాంతాల్లోని 15 సబ్ స్టేషన్ల నుంచి మాత్రమే విద్యుత్తు సరఫరా అందేది. సరఫరా లోపాల వల్ల ఒక్కోసారి అవాంతరాలు ఏర్పడేవి. అయితే తెనాలి పట్టణంలోని కొత్తపేట పాత ఆస్పత్రిలో రూ.10 కోట్ల నిధులతో, 8ఎంవీ కెపాసిటీతో సబ్ స్టేషన్ త్వరలో రాబోతోంది. దీని వల్ల తెనాలి పట్టణ విద్యుత్తు సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. త్వరలోనే దీని నిర్మాణాన్ని మొదలుపెట్టి అతి తక్కువ సమయంలోనే అందుబాటులోకి తీసుకొస్తాం. కొత్త ట్రాన్సఫార్మర్ల సమస్య ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకుండి. తెనాలి పట్టణంలోని విద్యుత్తు వినియోగం అధికం అయిన ప్రాంతాల్లో ప్రస్తుతమున్న 63 కెవీ కెపాసిటీ ట్రాన్సఫార్మర్లను తొలగించి,100 కెవీ అధిక కెపాసిటీ ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయండి. తెనాలి పట్టణంలో 5 హెవీ లోడ్ కెపాసిటీ ట్రాన్ ఫార్మర్లు, తెనాలి మండలంలోని జాగర్లమూడి, కట్టేవరంలో 100 కెవీ ట్రాన్సఫార్మర్ల ఏర్పాటు వెంటనే పూర్తి కావాలి. తెనాలి నియోజకవర్గం మొత్తం మీద 30 వరకు ట్రాన్సఫార్మర్లు సిద్ధంగా ఉన్నాయి. ఇంకా ట్రాన్సఫార్మర్లు అవసరం అయితే విద్యుత్తు అధికారులు నా దృష్టికి తీసుకొస్తే, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాను. అలాగే మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని చెట్లు, కొమ్మలు తొలగింపు ప్రక్రియను ప్రజలకు అనువైన సమయాలను ఎంచుకొని చేస్తే మంచిది.ప్రజల నుంచి వస్తే సమస్యలకు ఓర్పుగా సమాధానం ఇవ్వండి. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి అని విద్యుత్తు అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. కాన్ఫరెన్సులో తెనాలి డివిజన్ విద్యుత్తు ఈఈ సత్యనారాయణ, డీఈలు రాజశేఖర్, అశోక్ కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

## రక్షిత తాగునీటి ట్యాంక్ నిరుపయోగం.. డాబా నీళ్లకే ప్రజల ఆధారం



**అచ్చంపేట, మే 24 – మనసులో మాట:**
అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామంలో రక్షిత తాగునీటి ట్యాంక్ ఏడాదికిపైగా నిరుపయోగంగా మారడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రోడ్ పనుల సమయంలో తాగునీటి పైప్‌లైన్‌ను తొలగించినప్పటికీ, పనులు పూర్తయ్యాక తిరిగి పైప్‌లైన్ ఏర్పాటు చేయకపోవడంతో గ్రామానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు ప్రస్తుతం డాబా నీళ్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలంలో తాగునీటి సమస్య మరింత తీవ్రమైందని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. గ్రామంలో ఉన్న రక్షిత నీటి ట్యాంక్ ఉపయోగంలోకి తీసుకువచ్చి, వెంటనే పైప్‌లైన్ పునరుద్ధరించి తాగునీటి సరఫరా ప్రారంభించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ గుడ్ న్యూస్

- సూపర్ లగ్జరీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం!
- పల్నాడు జర్నలిస్టుల పాస్‌లు విజయవాడ వరకు అనుమతి
- డిపోల్లో గేట్ మీటింగ్‌లు, నోటీసు బోర్డుల ద్వారా సిబ్బందికి ఆదేశాలు
- పల్నాడు జిల్లా రవాణాధికారి కార్యాలయం ఉత్తర్వులు


ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
నోటీసు

**నరసరావుపేట మే 24 (మనసులో మాట):**
జర్నలిస్టుల బస్సు పాస్‌ల అనుమతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.హెడ్ ఆఫీస్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సదుపాయాన్ని మరింత సులభతరం చేస్తూ పల్నాడు జిల్లా రవాణాధికారి కార్యాలయం అధికారిక నోటీసు విడుదల చేసింది.

**ఉత్తర్వుల్లోని ముఖ్యమైన అంశాలు**
ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన (గుంటూరు, పల్నాడు, బాపట్ల) జర్నలిస్టుల 'జిల్లా పాస్‌ల'ను ఇకపై సూపర్ లగ్జరీ బస్సుల వరకు ఉచితంగా అనుమతించనున్నారు. పల్నాడు జిల్లాకు చెందిన జర్నలిస్టుల జిల్లా పాస్‌లను విజయవాడ వరకు కూడా ఉచితంగా అనుమతించాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ నూతన నిబంధనలపై క్షేత్రస్థాయిలో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు మరియు ఇతర ఆర్టీసీ సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించనున్నారు.అందుకోసం అన్ని డిపోలలోని నోటీసు బోర్డులపై ఈ ఉత్తర్వులను ప్రదర్శించాలని అలాగే గేట్ మీటింగ్‌ల ద్వారా సిబ్బంది అందరికీ ఈ విషయాలను స్పష్టంగా తెలియజేయాలని పల్నాడు జిల్లా రవాణాధికారి కార్యాలయం మే 22, 2026 నాటి నోటీసులో పేర్కొంది. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చికెన్, మటన్ ఎక్కువగా తింటే బీపీ పెరుగుతుందా..?

- మాంసాహార అలవాట్లపై వైద్యుల హెచ్చరికలు – యువతలో పెరుగుతున్న రక్తపోటు సమస్యలు



**అచ్చంపేట, మే 24 మనసులో మాట:** ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోతున్నాయి. ఒకప్పుడు పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే మాంసాహారం తీసుకునే ప్రజలు ఇప్పుడు వారంలో మూడు నుంచి నాలుగు సార్లు చికెన్, మటన్ వంటి మాంసాహారాన్ని తీసుకోవడం సాధారణంగా మారింది. ముఖ్యంగా యువత ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో చికెన్ ఫ్రై, గ్రిల్ చికెన్, షావర్మా, మటన్ బిర్యానీ వంటి పదార్థాలను అధికంగా తీసుకుంటున్నారు. అయితే ఈ అలవాట్లు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్యుల అభిప్రాయం ప్రకారం చికెన్, మటన్ పూర్తిగా హానికరమైనవి కాకపోయినా వాటిని అధిక పరిమాణంలో, ఎక్కువ నూనె, మసాలాలతో తీసుకోవడం వల్ల రక్తపోటు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ముఖ్యంగా మటన్‌లో ఉండే అధిక కొవ్వు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయేలా చేస్తుందని, దీని ప్రభావం గుండెపై పడుతుందని వైద్యులు వివరిస్తున్నారు. అలాగే చికెన్ వంటకాలలో అధికంగా ఉపయోగించే ఉప్పు, నూనె, మసాలా పదార్థాలు శరీరంలో సోడియం స్థాయిని పెంచుతాయి. దీని వల్ల రక్తప్రసరణపై ఒత్తిడి పెరిగి బీపీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం చిన్న వయసులోనే యువతలో బీపీ, గుండె సంబంధిత సమస్యలు పెరగడానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది రాత్రి వేళల్లో ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం, శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. దీనికి తోడు మాంసాహారం అధికంగా తీసుకోవడం గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే బీపీ, షుగర్, గుండె సమస్యలతో బాధపడుతున్నవారు మటన్‌ను తగ్గించి, తక్కువ నూనెతో వండిన చికెన్ మాత్రమే పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వైద్యుల ప్రకారం వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే మాంసాహారం తీసుకోవడం మంచిదని, అదే సమయంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. రోజూ సరిపడా నీరు తాగడం, నడక, వ్యాయామం చేయడం ద్వారా బీపీ సమస్యలను చాలా వరకు నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి పెరుగుతుండటంతో చిన్న పిల్లల నుంచే అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆహార అలవాట్లపై శ్రద్ధ పెట్టాలని, బయట ఆహారాన్ని తగ్గించి ఇంటి వంటకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రుచి కన్నా నియంత్రణ ముఖ్యమని, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోకపోతే భవిష్యత్తులో అధిక రక్తపోటు, గుండెపోటు, ఊబకాయం వంటి సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పిల్లి కూనకు పాలిస్తున్న శునకం



**తెనాలి మే24(మనసులో మాట):** తల్లి ప్రేమకు అవధులు లేవు, జాతి భేదాలు లేవు అని నిరూపిస్తోంది బ్రూనో అనే పేరు గల డాష్ హౌండ్ జాతికి చెందిన శునకం. పట్టణానికి చెందిన సమాజ సేవకులు, జంతు ప్రేమికుడు తన్నీరు శివశంకర్ కు రెండు నెలల క్రితం తల్లి లేని పిల్లి పిల్ల రోడ్డుమీద దొరికితే దానిని జాగ్రత్తగా ఇంటికి తీసుకువెళ్లి దాని ఆలనాపాలన చూడటం జరుగుతోంది. ఇంతలో వారి ఇంట్లోనే ఉంటున్న పెంపుడు శునకం బ్రూనో కి పిల్లి పిల్లకు మధ్య మంచి సాన్నిహిత్యం ఏర్పడడం జరిగింది. ఇదే సమయంలో తల్లి పాల కోసం వెతుకుతున్న పిల్లి పిల్ల ఆ శునకాన్ని తల్లిగా భావించి దాని చనులను చీకటం ప్రారంభించింది. అప్పటివరకు గర్భం దాల్చని పిల్లలను కనని ఆ శునకం పిల్లి కూన పాలు చీకుతుంటే ఏమీ అనకుండా అక్కున చేర్చుకొని ముద్దు చేస్తూ ఉన్న తరుణంలో అనూహ్యంగా ఆ శునకం చనుల నుండి పాలు రావడం ప్రారంభమైంది. అప్పటినుండి రెండు నెలలుగా ఆ పిల్లి కూన శునకంపాలు తాగుతూ దానినే తల్లిగా భావిస్తూ కలిసిమెలిసి జీవిస్తున్నాయి. ఇప్పుడు ఆగర్భ శత్రువులు అయిన పిల్లి,కుక్క రెండూ కలిసి మెలిసి తిరుగుతూ చూపరులను ఆశ్చర్యపోయేలా ఆకట్టుకుంటున్నాయి.

# రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో కేటా మోహను వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్



**రేపల్లె మే 24మనసులోమాట:** పొన్నూరు నియోజకవర్గంలోని మామిళ్ళపల్లి లో మొక్కజొన్న రైతులు ధర్నా చేస్తున్న నేపథ్యంలో సంఘీభావం తెలిపేందుకు రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీతమోహన్ను పొన్నూరు పోలీసులు అడ్డగించి దౌర్జన్యంగా పోలీస్ జీపులోకి బలవంతంగా ఎక్కిస్తూ పోలీసులు అత్యుత్సాహం చూపించిన నేపథ్యంలో పీట మోహన్ కు భుజము కాళ్లు చాతిలో నొప్పి రావడంతో రేపల్లె ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు అనంతరం మెరుగైన చికిత్స పొందేందుకు గుంటూరు జి జి హెచ్ కు వెళ్తున్నట్లు మోహన్ కృష్ణ తెలియజేశారు వీరి వెంట రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి చిమాట బాలాజీ పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- నడవలేని,మంచాలకు పరిమితం అయ్యి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎవ్వరు కూడా పి జి ఆర్ ఎస్ కు తీసుకురాకండి
- పి జి ఆర్ ఎస్,కు ద్విచక్ర వాహనాల పై వచ్చే వారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి
- -"మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,



**రేపల్లె ,మే24మనసులోమాట :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతం లో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు. అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ పై పన్ను తగ్గించాలి




**తెనాలి మే 24(మనసులో మాట):** పెరిగే ధరలకు హద్దే లేదు ఏలే వాడికి బుద్దే లేదు అన్నట్లు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరల పెంచి జనం నడ్డి విరుస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు గత పది రోజులు లో ఇది మూడోసారి అని పేర్కొన్నారు. దీనివలన భవిష్యత్తులో నిత్యవసర వస్తువులు ధరలు తోపాటు అన్ని రకాల సరుకులు ధరలు పెరుగుతాయని ఇది ప్రజలకు మరింత భారం కలిగి పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పై వేస్తున్న పన్నులను తగ్గించాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భావం కలిగి ఉండాలి



**రేపల్లె మే 24 మనసులోమాట:** దైవం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో ఉండాలని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు ఆదివారంరేపల్లె నియోజక వర్గం రేపల్లె రూరల్ మండలం అడవిపాలెం గ్రామం లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి సంబరాలలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్న వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు మోపిదేవి శ్రీనివాస రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తి మానవులలో లేకపోతే అనేక అనర్ధాలు జరుగుతూ ఉంటాయి అన్నారు ప్రతి ఒక్కరు దైవం పట్ల భయము భక్తి కలిగి ఉండాలని సూచించారు దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించారు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు సంబరాల్లో పాల్గొనేందుకు తరలిరావడంతో గ్రామంలో పూర్తి పండుగ వాతావరణం నెలకొంది శ్రీనివాసరావు Sach వైఎస్ఆర్ సీపీ నాయకులు చదలవాడ శ్రీనివాసరావు బేతపూడి కోటేశ్వరరావు రాంబాబు అంబటి నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "గోమాత"ను గౌరవిద్దాం సామరస్యాన్ని కాపాడదాం

**నందిగామ మే 24 మనసులో మాట :** జర్నలిస్ట్ ఖుద్దుస్ ఖాన్ బక్రీద్ రోజు ఆవుల కుర్బానీ వద్దు, మేకలుగొర్రెలతోనే త్యాగం చేద్దాం : ముస్లిం సోదరులకు విజ్ఞప్తి. ఈ నెల 28న జరుపుకోనున్న పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా నందిగామ డివిజన్ జర్నలిస్టు ఖుద్దుస్ ఖాన్ ముస్లిం సోదరులకు సోషల్ మీడియా ద్వారా బహిరంగ విజ్ఞప్తి చేశారు. "ఖుర్బానీ కోసం దయచేసి ఆవులను కొనవద్దు. మేకలు, గొర్రెలు, పొట్టేళ్లను కొని ఖుర్బానీ ఇవ్వండి. మన హిందూ సోదరులు ఆవులను తల్లిగా, గోమాతగా పూజిస్తారు. వారి మనోభావాలను మనం గౌరవించి మత సామరస్యానికి పాటుపడదాం" అని ఆయన కోరారు.



**త్యాగానికి అసలైన అర్థం:**
"బక్రీద్ అంటేనే త్యాగానికి ప్రతీక. ఆ త్యాగం జంతువును వధించడంలోనే కాదు, మన సాటి సోదరుల మనోభావాలను గౌరవించడంలోనూ ఉంది. మనం హిందూ సోదరులను గౌరవించడమే అసలైన త్యాగం" అని అన్నారు. "ఒక మతం వారు పవిత్రంగా భావించే దాన్ని మరో మతం వారు గౌరవిస్తేనే దేశంలో ఐకమత్యం ఉంటుంది. ఇస్లాం కూడా ఇతర మతాలను, వారి ఆచారాలను గౌరవించమనే బోధిస్తుంది. దేశంలో శాంతి, సామరస్యం నెలకొనేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని ఆయన పిలుపునిచ్చారు.

# అన్నప్రసాద వితరణ కు స్టీల్ టేబుల్స్, స్టూల్స్ విరాళం

**పెదకాకాని, మే 24. మనసులో మాట:** శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనమునకు భక్తులు కూర్చొని అన్నప్రసాదము స్వీకరించుటకు స్టీల్ టేబుల్స్, స్టూల్స్ దాతల సహాకారముతో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. పెదకాకాని వాస్తవ్యులు పెద్ది వేంకటేశ్వర జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని నగరాజకుమారి ఆదివారం ఉదయం 16 స్టీల్ టేబుల్స్ మరియు 64 స్టూల్స్ ధర్మకర్త మండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రావు ద్వారా ఆలయమునకు అందించినట్లు ఆలయ ఉపకమీషరు తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహాకారములు అందిచవలసినదిగా భక్తులకు ఆలయ చైర్మన్ కోసూరి పూర్ణచంద్రావు, ఉప కమీషనరు గోగినేని లీలా కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కొమ్మూరు మల్లికార్జునరావు, దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# "సర్" పూర్తి కాకుండా వార్డుల పునర్విభజన సమంజసమేనా?

- పునర్విభజనకు ఓటర్ల సంఖ్యే కదా మూలం.
- సర్ ప్రక్రియలో అనేక రాష్ట్రాల్లో కోట్లలో, లక్షల్లో ఓట్లు తగ్గుతున్న విషయం విదితమే కదా.
- అధికారులు ఈ విషయంపై ఎందుకు దృష్టి సారించలేదు.



**సత్తెనపల్లి మే 24 (మనసులో మాట):**
సత్తెనపల్లి మున్సిపాలిటీ మే నెల 18 వ తారీఖున వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్ ఇచ్చింది. వారం రోజుల్లోపు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని నోటిఫికేషన్లో పేర్కొంది. అయితే ఈ విషయంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఓటర్ల ప్రతిపాదికనే వార్డుల విభజన ఉంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఓటర్ల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, పునర్విభజన ద్వారా వార్డులను పెంచాలని సత్తెనపల్లి మున్సిపాలిటీ నోటిఫికేషన్ ఇచ్చిన మాట వాస్తవమే. అయితే ఇక్కడే కొన్ని ముఖ్య విషయాలపై అధికారులు దృష్టి సారించలేదని ప్రజలు అనుకుంటున్నారు. మరో 20 రోజుల్లో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ద్వారా చనిపోయిన ఓట్లు, రెండుసార్లు నమోదైన ఓట్లు, వేరే ప్రాంతాల్లో నివసిస్తూ ఇక్కడ పొందిన ఓట్లు, నకిలీ ఓట్లు తొలగించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ జులై 15 కి ముగుస్తుంది. సర్ పక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తుంది. మరి ఈ విషయంపై అధికారులు దృష్టి ఎందుకు పెట్టలేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పుడు ఉన్న ఓటర్ల ఆధారంగా ఒకవేళ వార్డుల పునర్విభజన చేస్తే, సర్ ద్వారా ఓట్లు తగ్గినప్పుడు వార్డులలో ఓటర్లు నిష్పత్తిలో తేడా వస్తుంది.

**అప్పుడు మళ్లీ వార్డులు తగ్గిస్తారా?**
అప్పుడు ఏం చేస్తారనే సందేహాలు అనేక మంది స్థానికుల్లో కలుగుతున్నాయి. సర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, తుది ఓటర్ల జాబితా ప్రకటించిన తర్వాత వార్డుల పునర్విభజన జరిగితే బాగుంటుందని, అప్పుడు పునర్విభజన చట్టం ద్వారా అన్ని వార్డుల్లో ఒకే నిష్పత్తిలో ఓటర్ల ఉంటారనేది ప్రజా సంఘాలు, పాలక, ప్రతిపక్ష పార్టీ నాయకుల ఆలోచన. ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి వార్డుల పునర్విభజనను సర్ ప్రక్రియ పూర్తయిన తరువాత చేపడితే అన్ని విధాల ఆమోదయోగ్యంగా ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే ప్రతిపక్ష వైయస్సార్సీపి అభ్యంతరం తెలిపింది. ఏది ఏమైనా వార్డుల పునర్విభజనకు మూలం ఓటర్లు కాబట్టి ఓటర్ల జాబితా వార్డుల వారిగా స్పష్టంగా తెలిసిన తరువాతే పునర్విభజన చేపట్టటం మంచిది అనేది మేధావులు . ఆలోచన ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోసమేరుపు ఏమిటంటే వార్డుల పునర్విభజన పక్రియలో ప్రజాభిప్రాయలను తీసుకోకపోవటంతో పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు.

## దాతల సహకారంతో భక్తులకు మజ్జిగ పంపిణీ



**పెదకాకాని, మే24. మనసులో మాట:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు ఆదివారం ఉదయ పెదకాకాని గ్రామ వాస్తవ్యులు అరిగెల ధరణి కుమార్ ధర్మపత్ని భువనేశ్వరి దంపతుల సహకారంతో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బండారు మల్లేశ్వరి, కొమ్మూరి మల్లికార్జునరావు, దాతలు పాల్గొన్నారు.

## పిల్లలూ... ప్రశాంతంగా రాయండి... ఉత్తీర్ణత సాధించండి



- **నేటి నుండి పది సప్లమెంటరీ పరీక్షలు**

**గుంటూరు, మే 24 (మనసులో మాట):** సోమవారం నుండి ప్రారంభం కానున్న సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులు అందరూ పరీక్షలను ప్రశాంతంగా రాయండి... ఉత్తీర్ణత సాధించండి అంటూ జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, అప్పుడే పరీక్షలు బాగా రాయగలరని సూచించారు. పరీక్షలు రాస్తున్న 3 వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో కీలకమని, నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అందుకే రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు తరగతులు ఏర్పాటు చేశారని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి శ్రమించారని, తల్లిదండ్రులు పిల్లల ఉత్తీర్ణత కోసం ఎదురు చూస్తున్నారని, పరీక్షలు బాగా రాసి విజయ దుందుభి మోగించి కానుకగా అందించాలని, వారి కళ్ళల్లో ఆనందం చూడాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి ఉన్నత విద్యను అందుకోవాలని జీవితంలో ఉత్తమ స్థానంలో నిలిచి సమాజానికి సహాయం చేసే స్థాయిలో ఉండాలని స్ఫూర్తిని నింపారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఎంతో మంది జీవితంలో ఉన్నత స్థానాలు సాధించారని ప్రేరణ కల్పించారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి ప్రశాంతంగా నిద్రపోయి ఉదయం లేచి పరీక్షలకు వెళ్లి ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. 18 పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్ పదవ తరగతి విద్యార్థులతో పాటు, ఓపెన్ స్కూలింగ్ ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు రాయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుటకు ఆర్.టి.సి బస్సులు వేశారని, పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉందని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ తో పాటు అత్యవసర మందులను సిద్ధంగా ఉంచడం జరిగిందని చెప్పారు. వేసవి తీవ్రత రీత్యా కొద్దిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల ఆరోగ్య రక్షా కవచం.. ముఖ్యమంత్రి సహాయ నిధి : ప్రత్తిపాటి

- **33 మంది లబ్ధిదారులకు రూ.21.10 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట మే 24 మనసులో మాట:** పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే రక్షణ కవచంగా ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల, రూరల్ మండలాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు రూ. 21.10 లక్షల సీఎం.ఆర్.ఎఫ్ నగదు చెక్కుల్ని స్వయంగా అందచేశారు. అనంతరం వారినుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంజీవని ప్రాజెక్టుతో, భవిష్యత్ లో ప్రజలెవరూ ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితులే ఉండవన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ వైద్యసేవలు.. ప్రతి వ్యక్తికి మేలైన ఆరోగ్యం అందించేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సాధారణ వైద్యుల స్థానంలో ఏఐ డాక్టర్లను చూస్తామని, మనకు వచ్చే రోగాలు, వ్యాధులను ముందే పసిగట్టి, మన శరీర తత్వానికి అనుగుణంగా వైద్యం చేసే విధానం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా వ్యవస్థతోనే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి : ప్రత్తిపాటి





- **-కట్టుబడివారిపాలెం-యడవల్లి మధ్య రూ.60లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.**
- **-కట్టుబడివారిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**చిలకలూరిపేట మే 24 మనసులో మాట :** గ్రామాల అభివృద్ధికి రోడ్లే కీలకమని, మంచి రవాణా వ్యవస్థ ఉన్నప్పుడే ప్రజల ఆర్థిక ప్రమాణాలు, జీవన విధానం మెరుగుపడతాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం నుంచి యడవల్లికి రూ.60 లక్షలతో వేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కట్టుబడివారిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన డ్రైన్లు, సీసీ రోడ్డును ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజలు ప్రాణాలు పోతున్నా, కనీసం రోడ్లపై ఉన్న గుంతలు కూడా పూడ్చలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తిచేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన రోడ్లతో పాటు..గ్రామాలు, మండల కేంద్రాలను అనుసంధానించే ప్రతి రోడ్డూ నిర్దేశిత వ్యవధిలోగా పూర్తయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు గుంజి శ్రీనివాసరావు, గంగా శ్రీనివాసరావు, చెన్నంశెట్టి ఏడుకొండలు, చెన్నంశెట్టి సాంబశివరావు, నాగాంజి, వీరాంజనేయులు, నాగార్జున, కొత్తపల్లి వాసు, ముత్యాల రామారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి కార్తె ప్రారంభం.. ఎండల తీవ్రతపై ప్రజలకు హెచ్చరిక




**అచ్చంపేట, మే 24 (మనసులో మాట):** నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే కాలాన్ని రోహిణి కార్తెగా పిలుస్తారు. ఈ సమయంలో ఎండలు భగ్గుమంటూ ఉండటంతో "రోహిణి కార్తెలో రోకండ్లు పగిలే ఎండలు" అనే నానుడి ప్రజల్లో ప్రాచుర్యంలో ఉంది. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు కొనసాగనుంది. ఇప్పటికే ఉగాది నుంచి క్రమంగా పెరుగుతున్న ఎండ తీవ్రత రోహిణి కార్తెలో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలులు, ఉక్కపోత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వేసవి కాలంలో శరీరం త్వరగా అలసటకు గురవుతుందని, వడదెబ్బ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా మట్టికుండ నీళ్లు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, పండ్ల రసాలు, రాగిజావ వంటి శీతల పానీయాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. అలాగే మసాలా పదార్థాలు, అధిక నూనెతో చేసిన వేపుళ్లు, పచ్చళ్లు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహారాలను తగ్గించాలని సూచిస్తున్నారు. తేలికపాటి ఆహారం తీసుకోవడం, తెల్లటి పలుచని దుస్తులు ధరించడం, అవసరమైతే గొడుగు లేదా టోపీ ఉపయోగించడం మంచిదని చెబుతున్నారు. ఇక రైతులు కూడా వ్యవసాయ పనుల సమయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. అడవుల్లో, పొలాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ప్రజలు అవసరం లేకుండా ఎండలో తిరగకుండా, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## బాంబుల ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు ప్రమాదం.. కోర్టు ఉద్యోగి మృతి







**వేటపాలెం మే 24 మనసులో మాట:** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం అక్కయ్యపాలెంబాంబుల ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు ప్రమాదం.. కోర్టు ఉద్యోగి మృతి బాపట్ల జిల్లా వేటపాలెం మండలం అక్కయ్యపాలెం సమీపంలోని బాంబుల ఫ్యాక్టరీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చీరాలకు చెందిన కోర్టు ఉద్యోగి మృతి చెందాడు. మృతుడు సిరిగిరి శ్రీనివాసరావు (తండ్రి సాంబశివరావు), మేదర, కొత్తపేట, చీరాలకు చెందినవాడు. ఆయన పర్చూరు కోర్టులో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. మృతుడు తన స్నేహితుడి మోటార్ సైకిల్‌పై వెనుక కూర్చొని వేటపాలెం వైపు నుంచి చీరాల వైపు వస్తుండగా, అక్కయ్యపాలెం సమీపంలోని బాంబుల ఫ్యాక్టరీ వద్ద రిపేరుకు గురై రోడ్డుపై నిలిపి ఉంచిన మరో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వెనుక కూర్చొని ఉన్న శ్రీనివాసరావు కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని బాంబుల ఫ్యాక్టరీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చీరాలకు చెందిన కోర్టు ఉద్యోగి మృతి చెందాడు. మృతుడు సిరిగిరి శ్రీనివాసరావు (తండ్రి సాంబశివరావు), మేదర, కొత్తపేట, చీరాలకు చెందినవాడు. ఆయన పర్చూరు కోర్టులో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. మృతుడు తన స్నేహితుడి మోటార్ సైకిల్‌పై వెనుక కూర్చొని వేటపాలెం వైపు నుంచి చీరాల వైపు వస్తుండగా, అక్కయ్యపాలెం సమీపంలోని బాంబుల ఫ్యాక్టరీ వద్ద రిపేరుకు గురై రోడ్డుపై నిలిపి ఉంచిన మరో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వెనుక కూర్చొని ఉన్న శ్రీనివాసరావు కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముగ్గు వివాదం.. తంగెడలో ఘర్షణ

**దాచేపల్లి, మే 24, ( మనసులో మాట):** దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో ముగ్గు వేసే విషయంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నట్లు దాచేపల్లి సీఐ రాజేష్ తెలిపారు. పక్కపక్క ఇళ్లలో నివసిస్తున్న దూరపు బంధువుల మధ్య చిన్నపాటి వివాదం చెలరేగి ఘర్షణకు దారితీసిందన్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాల్లో నిజం లేదని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్షలు గానీ, ఎవరి మీద ప్రత్యేక కేసులు గానీ నమోదు కాలేదని సీఐ స్పష్టం చేశారు. గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. చిన్న విషయాన్ని పెద్దది చేసుకుని పరస్పరం గొడవకు దిగడం బాధాకరమని, గ్రామస్తులు సంయమనంతో వ్యవహరించాలని పోలీసులు సూచించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని సిఐ రాజేష్ వెల్లడించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన కన్నా



**సత్తెనపల్లి మే 24 (మనసులో మాట):** సత్తెనపల్లి పట్టణం కాకతీయ కల్యాణ మండపం నందు యెల్లినేడి వారి రిసెప్షన్ వేడుకకు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యేల్లినేడి రామస్వామి, పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని హర్షి దాతు ఎం.ఎస్.ఎం.ఈ పార్కుకు ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపన




**యడ్లపాడుమే 24 మనసులో మాట:** మండలం లోని కొండవీడు గ్రామ రెవెన్యూ పరిధిలోని అగ్ని హర్షిదాతుఎమ్.ఏస్.ఎం.ఇ పార్క్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ఉదయం 10:30 లకు వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారని ఇన్చార్జి తహసిల్దార్ అనురాధ తెలిపారు. కొండవీడు రెవిన్యూ పరిధిలోని కొండవీడు గ్రామ శివారు కాటూరి మెడికల్ కాలేజీ వెనక అగ్ని హర్ష ధాతు ఎం ఎస్ ఎం ఈ పార్కు కు కేటాయించిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ఇన్చార్జి తాసిల్దార్ అనురాధ తెలిపారు.

# మనసులో మాట

KANCHARLA

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

ఆదివారం 25 మే 2026 పేజీలు : 16




# జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మండల కార్యాలయాల్లో తహసిల్దార్లు ఎంపీడీవోలు ఇతర మండల అధికారులు వినతులు స్వీకరిస్తారు
- ఆర్డీవో కార్యాలయాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని స్వీకరిస్తారు

2లో




మిగతా 2లో

- కొరవడిన వేసవి సౌకర్యాలు
- ఉపాధి హామీ కూలీలు అవస్థలు
- కూలీలకు అందని పరికరాలు

బాలాయపలి (మనసులో మాట):- మండుతున్నా ఎండలు ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనిచేసేచోట సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం ఉదయాన్నే వెళ్లి ఉష్ణోగ్రతలు పెరిగేలోపు పనులు ముగించుకొని రావాలని చెబుతున్నారు. అలాగైతే రోజుకూలి గిట్టుబాటు కాదని కూలీలు పేర్కొంటున్నారు. ఎండలకు గడ్డపారలు, సామగ్రి వేడెక్కి చేతులు బొబ్బలు వస్తున్నాయంటున్నారు. మార్చి నుంచి జూన్ రెండో వారం వరకు ఎండలు తీవ్రంగా ఉంటాయి.

## జాతీయ స్థాయి సాహితీ పురస్కారాన్ని అందుకున్న పలమనేరు బాలాజి



లోపలేదో కదులుతున్నట్టు- కవితా సంపుటికి జాతీయ సాహిత్య పురస్కారాన్ని అందుకున్న పలమనేరు బాలాజి జాతీయస్థాయి ఉత్తమ కవితా పురస్కారాన్ని అందుకున్న పెద్ద పంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి

3లో



5లో

## రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి

## సిడిసిఏఆధ్వర్యంలో తిరుపతి కార్పొరేట్ క్రికెట్ లీగ్



- ఐపీఎల్ తరహాలో మ్యాచులు నిర్వహణ
- ఏడు కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారం
- పోటాపోటీగా జరిగిన ఎంపిక ప్రక్రియ
- ఆక్షన్ ద్వారా 22 టీంల నుంచి 8 టీంల ఎంపిక
- వయసుతో సంబంధం లేకుండా క్రికెట్ కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం - ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్

2 లో

## ఎన్‌సీసీ విద్యార్థినులకు విస్తృత అవగాహన కార్యక్రమం

పోక్సో చట్టం, మహిళల హక్కులు, లీగల్ లిటరసీపై ప్రత్యేక అవగాహన.

మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్‌లు, బాల్య వివాహాల నివారణపై విద్యార్థినులకు సూచనలు.

లక్ష్యసాధనతో చదువులు, ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలపై విద్యార్థినులకు ప్రేరణ.

## తిరుపతి జిల్లాలో యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు -2026 నిర్వహణ

2లో





5లో

## నరకంగా మారిన రాత్రి ప్రయాణం

# జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ఎండ తీవ్రత దృష్ట్యా అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టరేట్ కు రావాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24

ఈ నెల 25 వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పి జీ ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాలయాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినితలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. ద

నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండుటేండలో ఉపాధి కూలీలు

**అందని పరికరాలు :-**

ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు ప్రభుత్వమే పరికరాలు అందించేది. గడ్డపారలు, పారలు, ఇనుప తట్టలు, జంగిల్ కటింగ్ కోసం గొడ్డళ్లు, కొడవళ్లు ఇచ్చేవారు. క్రమక్రమంగా అధి కారులు పరికరాలను ఇవ్వడం కూడా మానేశారు. ప్రభుత్వం నుంచే రావడం లేదని చెబుతున్నారు. దీంతో కూలీలే పరికరాలు సొంతంగా కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసింది. దీనిలో వేసవి భత్యం ప్రస్తావన లేకపోవడంతో ఈ ఏడాది నుంచి కూలీలు వేసవి భత్యానికి కూడా నోచుకోకుండా పోయారు. తాగునీటి సదుపాయం కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**మండుటెండలో మాడాల్సిందేనా?**

వేసవి ఎండలు మండుతున్నాయి. ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనిచేసేచోట సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం ఉదయాన్నే వెళ్లి ఉష్ణోగ్రతలు పెరిగేలోపు పనులు ముగించుకొని రావాలని చెబుతున్నారు.

**తాగు నీటికి రూ 5 ఎక్కడా :-**

ప్రభుత్వం కూలీలకు తాగునీటి సీసాలు తెచ్చు కోవడం కోసం గతంలో రోజుకు రూ.5 అదనంగా చెల్లించేది. ఈ సంవత్సరం నుంచి వాటిని కూడా ఎత్తేశారు.ఇక మజ్జిగ కూలీలకు అందించడంలో జాప్యం.అధి కారులు స్పందించి వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని పనిచేసే చోట నీడ, ఇతర సదుపాయాలు కల్పించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

**గుడారాల జాడేలేదు :-**

ఉపాధి హామీ కూలీలు పనిచేసి ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరడానికి, మధ్యాహ్నం భోజన సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైన గుడారాలను ప్రభుత్వమే గతంలో పంపిణీ చేసింది. వాటిని క్షేత్ర సహాయకులు పనిచేసే చోటుకు తీసుకెళ్లి కూలీలకు నీడకోసం గుడారం వేయించేవారు. అయితే ప్రభుత్వం రెండేళ్ల కిందట క్షేత్ర సహాయకులను విధులను నుంచి తొలగించి.. తరవాత మళ్లీ తీసుకుంది. అయితే గతంలో ఇచ్చిన గుడారాలు ఏమయ్యాయో క్షేత్ర సహాయకులకే తెలియడం లేదు. అలాగే పనిచేసే చోట కూలీలకు గాయాలైతే ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్లు ఇచ్చారు. అందులో గాయాలకు కట్టుకట్టడానికి మందులు, దూది, బ్యాండేజ్ ఉండేది. వడదెబ్బకు గురైన వారికి తాగించడానికి ఓఆర్ఎస్ పాకెట్లు ఉండేవి. ఆ కిట్ల జాడ లేకుండా పోయింది. 2015–16వ సంవత్సరంలో మెడికల్ కిట్లు ఇచ్చారు. తరవాత వాటి పంపిణీని విస్మరించారు.

# ఎన్‌సీసీ విద్యార్థినులకు విస్తృత అవగాహన కార్యక్రమం

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీమతి శ్రీలత గారి ఆధ్వర్యంలో సీఐ శ్రీ తమిమ్ అహ్మద్ వారు, ×ు అదనపు ఏజేసీజే కోర్టు తిరుపతి ఏపీపీ శ్రీమతి సుజాత గారు మరియు శక్తి టీమ్ సభ్యులతో కలిసి తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ శిబిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 600 మంది విద్యార్థినులకు పోక్సో చట్టం, మహిళల హక్కులు, లీగల్ లిటరసీ అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినులు స్పష్టమైన లక్ష్యంతో చదువులు కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ ఉద్యోగాల ప్రాధాన్యత, ప్రస్తుతం మరియు భవిష్యత్తులో అందుబాటులో ఉన్న వివిధ ఉపాధి అవకాశాల గురించి వివరించి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు చట్టాలపై అవగాహన ప్రతి మహిళకు రక్షణ కవచంగా నిలుస్తాయని తెలియజేశారు.

# సిడిసిఏ ఆధ్వర్యంలో తిరుపతి కార్పొరేట్ క్రికెట్ లీగ్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిరుపతిలో కార్పొరేట్ క్రికెట్ లీగ్ నిర్వహించేందుకు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆదివారం కపిల తీర్థం రోడ్డులోని పాయ్ వైస్రాయ్ హోటల్లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ క్రికెట్ విజయ్ పర్యవేక్షణలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీంల ఎంపిక ప్రక్రియకు విశేష స్పందన లభించింది. ఊహించని విధంగా 22 టీంలు ఈ పోటీలో పాల్గొనా ్నయి. అత్యధికంగా టీమ్లు రావడంతో నిర్వహించిన ఆక్షన్ లో 8 టీం లను ఎంపిక చేయడం జరిగింది. ఉత్కంఠంగా జరిగిన ఈ ఆక్షన్ లో తిరుపతి హోటల్స్, రమణ లాజిస్టిక్స్ జివిఎస్సిఎస్ టీచర్స్, జేశాప్, ఏపీ సిపిఎస్ఈఏ, జెఎస్ఈఈ, వార్డ్ సచివాలయం, ఎస్.సి.యు జట్లు చోటు దక్కించుకున్నాయి. చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గేట్ కాలేజ్ అధినేత వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పక ఆడాలన్నారు. 30 సంవత్సరాలు పైబడి కూడా క్రికెట్ ఆడాలనే ఆసక్తి ఉన్నవారికి సీడీసీఏ ఇంత మంచి అవకాశం కల్పిస్తుండడం నిజంగా అభినందనీయమన్నారు. జిల్లాలోని క్రికెట్ క్రీడాకారుల అభివృద్ధికి అసోసియేషన్ కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) మాట్లాడుతూ తిరుపతిలో మొట్టమొదటిసారిగా సిడిసిఏ ఆధ్వర్యంలో ఇంత మంచి టోర్నీ నిర్వహి చడం ఆనందంగా ఉందన్నారు. తాము క్రికెట్ ఆడే సమయంలో మంచి క్రికెట్ ఆడలేకపోయాం అనుకునే క్రీడాకారులకు ఇది మంచి సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ టోర్నీలో 30 సంవత్సరాలు పూర్తయిన వారికి మాత్రమే అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. అంతేకాక మ్యాచ్లను 7 కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహిస్తుండడం వలన వారి ఆటను మరింతమంది ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మ్యాచ్ లన్ని ఐపీఎల్ తరహాలో ఇంటర్నేషనల్ రూల్స్ ప్రకారం నిర్వహించనున్నామన్నారు. సిడిసిఏ చేసిన మొదటి ప్రయత్నంలోనే 22 టీంలు ఇందులో పాల్గొనడం నిజంగా అభినందనీ యమన్నారు. టోర్నీలో 8 టీములకు మాత్రమే అవకాశం ఉన్నందున ఆక్షన్ ద్వారా 8 టీం లను ఎంపిక చేయడం జరిగిందని రానున్న రోజుల్లో మరిన్ని టీములకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ 8 టీములను రెండు పూల్ గా వేసి లీగ్ పద్ధతిలో మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సిడిసిఏ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్, కోశాధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంత గొప్ప టోర్నీ నిర్వహించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారుల అభ్యున్నతికి తమ అసోసియేషన్ ఎప్పుడు కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఏసిఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ సహకారంతో తిరుపతిలో సిపిఎల్ –1 ఎంతో విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా ప్రస్తుతం వాయల్పాడు సిడిసిఏ క్రీడా మైదానంలో సిపిఎల్ –2 కూడా ఎంతో గొప్పగా జరుగుతున్నదని పేర్కొన్నారు. అదే తరహాలో తిరుపతి క్రికెట్ లీగ్ ను కూడా నిర్వహిస్తున్నామని ఈ టోర్నీలో ఆడిన ప్రతి ఒక్కరు ఎంతో సంతృప్తిని పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరి సహకారంతో ముందు ముందు మరిన్ని టోర్నీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్, కోశాధికారి శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీధర్ కుమార్, రవి, సభ్యులు సత్య శ్రీనివాస్, రమణ, మార్కండేయులు, అంపైర్ కమిటీ సుదర్శన్, రామకృష్ణ,ఉదయ్ కుమార్, జీవన్, ప్రసాద్, కోచ్లు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి సాహితీ పురస్కారాన్ని అందుకున్న పలమనేరు బాలాజి



పలమనేరు మే 24 ( మన సులో మాట) :జీవితం యాం త్రికంగా మారిపోయి మనుషు ల మధ్య మాటలు కరువవు తున్న పరిస్థితిలో, మానవ సంబంధాల సంరక్షణ, మానవ జీవితంలోని విలువైన అనుభూ తులు, జ్ఞాపకాల పరిరక్షణ, భూమిని ,ప్రకృతిని కాపాడుకో వడం, ఉత్తమ సమాజ నిర్మా ణం ప్రధానంగా కొనసాగిన కవిత్వం లోపలేదో కదులుతున్నట్టు అని పురస్కార ప్రధానోత్సవ నిర్వాహకులు పి .శ్రీనివాస గౌడ్, జీవి రత్నాకర్, డాక్టర్ జెల్ది విద్యాధర్ తెలిపారు.

జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యుత్తమ కవితా సంపుటిగా ఎంపికైన"లోపలేదో కదులుతున్నట్టు" కు గాను శనివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏటూరి వెంకయ్య నాయుడు, శకుంతల స్మారక జాతీయ సాహిత్య పురస్కారాన్ని కవి, రచయిత, సాహిత్య విశ్లేషకులు, పెద్ద పంజాని ఎంపీడీవో పలమనేరు బాలాజి అందుకున్నారు.కవి గాయకుడు,వాగ్గేయకారుడు తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న, ఎస్ వి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రముఖ కవి బిక్కి కృష్ణ అధ్యక్షత వహించిన ఈ పురస్కార ప్రదానోత్సవ సభలో సుప్రసిద్ధ సాహితీవేత్తలు యాకూబ్, నాళేశ్వరం శంకరం శీలా సుభద్రాదేవి, వంగాల సంపత్ రెడ్డి, సుంకోజి దేవేంద్రాచారి కలిమి శ్రీ తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారం తర్వాత జాతీయ స్థాయిలో మరో పురస్కారాన్ని కూడా తన కవిత్వానికి పలమనేరు బాలాజి అందుకోవటం పట్ల రచయితల సంఘాలు, సాహిత్య సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు ప్రశంసించారు.

# కుటుంబంలోని పిల్లలకు భగవద్గీత పై మక్కువ పెంచాలి.. దేవత నాగరాజు



ధర్మవరం మే 24 (మనసులో మాట) కుటుంబంలోని పిల్లలకు భగవద్గీత పై మక్కువ పెంచాలని దేవతా నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ దత్త భగవద్గీత సెంటర్ వేసవి సెలవులలో హిందూ ధర్మాన్ని ప్రోత్సహించడంలో శ్రీకృష్ణ దత్త భగవద్గీత సెంటర్ ఒక అడుగు ముందుకు వేసింది అని తెలిపారు.వేసవి సెలవులు పిల్లలకు భగవద్గీత పై మక్కువ పెంచి భగవద్గీతలో ముఖ్య అంశాలు పిల్లల చేతభగవద్గీత కంఠస్థం చేయించి వారి సంస్థ నుండి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన పిల్లలు పెద్దలకు ప్రశంస పత్రాలు అందజేశారు. నేటి పిల్లలు భవిష్యత్ తరాలకు ఈ భగవద్గీత ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు ధర్మవరంలో సెమీ నారాయణ స్వామి గుడిలో జరగడం సంతోషదాయకం అని తెలియజేశారు శ్రీకృష్ణ దత్త భగవద్గీత సెంటర్ నిర్వాహకురాలు లత కుమారి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసునుండే భగవద్గీత నేర్పడం నాకు అనుభవమని పెద్దలకు కూడా ఆన్లైన్ ఆఫ్లైన్ లలో భగవద్గీత నేర్పుతానని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందింప చేస్తానని తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో 48 మంది పిల్లలు పెద్దలు భగవద్గీత నేర్చుకొని ప్రశంస పత్రాలు అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ శిక్షణ పొందిన విద్యార్థులచే భగవద్గీత పట్టణం చేయించారు.

# ఈ నెల 27 28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## రాజంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు





రైల్వే కోడూరు మనసులో మాట ప్రగతి మే 23 తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్, కూడ చైర్మన్ శ్రీ ముక్కా రూపానందరెడ్డి గారి నివాసం ముక్కవారిపల్లెలో ఆదివారం మహానాడు కార్యక్రమం సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబ డింది. ఈ సమావేశానికి టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీ దామలచర్ల సత్య , రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.జోనల్ కోఆర్డినేటర్గా ఎన్నికైన అనంతరం తొలిసారిగా విచ్చేసిన శ్రీ దామలచర్ల సత్య గారిని శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు, శ్రీ ముక్కా రూపానందరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి ఘనంగా సత్కరిం చారు. అనంతరం శ్రీ దామలచర్ల సత్య మరియు శ్రీ రూపానందరెడ్డి గారు కలిసి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.తదుపరి జరిగిన సమావేశంలో 27,28 తేదీలలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...

"మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ స్ఫూర్తిని గుర్తు చేసే మహోత్సవం. ప్రతి కార్యకర్త ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు."ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది" అని కొనియాడారు. "టీడీపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ గారు యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ భవిష్యత్ రాజకీయాలకు నూతన దిశను చూపిస్తున్నారు" అని అభినందించారు.

"ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక గూడూరు హాషిమ్ బాబా దర్గా..



**ఘనంగా గంధమహోత్సవం..**

**ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న మత గురువులు..**



గూడూరు( మనసులో మాట ) మే 24: పట్టణంలో వెలసి ఉన్నటువంటి హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో మత గురువుల ప్రత్యేక ప్రార్ధనలతో పూలు విద్యుద్దీప అలంకరణములతో నందలూరు ఫకీర్ల జరబు విన్యాసములతో శనివారం రాత్రి జరిగింది ఈ గంధ మహోత్సవానికి గూడూరు పట్టణానికి చెందిన వారే కాకుండా తమిళనాడు తెలంగాణ నుండి కూడా భక్తులు విచ్చేశారు దర్గా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రియాజ్ అహ్మద్ సారధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేశారు ముందుగా అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఇంటి నుండి గంధాన్ని ఊరేగింపుగావించి దర్గా వద్దకు చేర్చి ప్రత్యేక ప్రార్ధనలు మత గురువుల ప్రార్ధనల అనంతరం గంధాన్ని హజ్రత్ వారి సమాధికి లేపనం చేశారు దర్గా పెద్ద ముజావర్ మగ్దూమ్ ప్రత్యేక దువా ఫాతేహ జరిపిన అనంతరం దర్గా ఆవరణంలో వజ్రాల తాహిర్ ఫ్రూట్ మర్చంట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ మత సామరస్యానికి నిదర్శనం గూడూరు గంధమహోత్సవం అని అన్నారు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దర్గాను సందర్శించుకుంటూ ఉంటారని ఒకరికొకరు సోదర భావంతో కలిసి మెలసి గంధమహో త్సవంలో పాల్గొంటారని ఆనందం వ్యక్తం చేశారు, దర్గాకు విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరూ క్షేమంగా వారి వారి ఇళ్లకు వెళ్లాలని వారు అనుకున్నవి అల్లాహ్ దయవలన నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. దర్గా ముజావర్ మత గురువు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గూడూరు పట్టణంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ బాబా వారి దర్గా నందు బక్రీద్ మాసంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేని బాబా వారి గ్రంథం జరుగుతుందని ఈ గంధమహోత్సవానికి దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ ల సూచనల మేరకు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవం జరిగిందని ముఖ్యంగా మిత్రుడు తాహిర్ పండ్ల వ్యాపారి వారికి దర్గా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్,లయన్ రియాజ్ అహ్మద్,మగ్దూమ్,ఇలియాజ్ అహ్మద్, హఫీజ్ అహ్మద్, షానవాజ్,షిరాజ్ అహ్మద్, షబ్బీర్,యస్దాని, సందాని బాష,గోల్డెన్ గౌస్, సైదులు, మత గురువులు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి,ఖదీర్ అలీ షా చిష్టి ఉల్ ఖాదరి, దిల్దార్ అలీషా బాసిత్ తమిళనాడు, మజహర్ అలీషా అబ్దుల్లా,గౌస్ మస్తాన్ ఖాదరి,రహమాన్ అలీషా తిరుపతి,ఫర్మాన్ అలీ షా, సలీం చిష్టి,నూర్ అలీ షా, హైదర్ అలీ షా, అబ్దుల్లా, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు -2026 నిర్వహణ

**నిర్వహణను పరిశీలించి పర్యవేక్షించిన జిల్లా పరిశీలకులు శేషగిరి బాబు ఐఏఎస్**

**తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్ పి లు**







తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24 తిరుపతి జిల్లా కేంద్రం లో నిర్వహించిన యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు -2026 ను జిల్లా పరిశీలకులు శేషగిరి రావు, ఐ ఏ ఎస్., పరిశీలించారు.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖూజ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు - 2026 సందర్భంగా ఆదివారం తిరుపతి లోని శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల, ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షల కోసం తీసుకున్న పకడ్బందీ చర్యలు, సదుపాయాల కల్పనపై జిల్లా కలెక్టర్ ఆరా తీసి సజావుగా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ నరసింహులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారు. ఈ పరీక్షలకు ఉదయం 64.01 పర్సెంట్, సాయంత్రం 63.11 పర్సెంట్ అభ్యర్థులు హాజరయ్యారు.

# గ్రామాలను వణికిస్తున్న రెండు గజరాజులను బందించాలలి



పలమనేరు మే 24( మనసులో మాట) : పలమనేరు రూరల్ మండలంలోని పెంగరగుంట పంచాయతీలోని మొసలి మడుగు.బండమీద ఇళ్ళుఏటి గడ్డ.ఇందిరానగర్. చిన్న కుంట.క్రిష్ణాపురం. కాలవపల్లి.ఊసర పెంట.తదితల గ్రామాలపై గత వారం రోజులుగా రెండు జంట ఏనుగులు విడివిడిగా వచ్చి గ్రామాలను వణికిస్తున్నాయి.వాటిని మళ్ళించడానికి ప్రయత్నిస్తున్న అటవి శాఖ అధికారులతోపాటు ట్రాకర్స్ లతోపాటు రైతులపై కూడా క్రూరంగా తిరగబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి

అడవి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక సోలార్ ఫెన్సింగ్ కొత్తగా వేసిన హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ లను కూడా అనేక చోట్ల విరిచేసి పంటపొలాలపైకి చొరబడి వస్తున్నాయి. రాత్రి మొసలి మడుగు గ్రామానికి చెందిన మునస్వామి నాయుడు, చంద్రమ్మ అనే రైతులకు చెందిన కోత దశలో ఉన్న 3 ఎకరాల మామిడి తోటలోకి ప్రవేశించిన జంట ఏనుగులు తోటలోని కాయలను తిని కొమ్మలను విరిచేసి తోట చుట్టూ వేసిన రాతి కూసాలను విరిచేసి నష్టపరచడమే కాకుండా పక్కనున్న ఇద్దరు బండమీద గ్రామానికి చెందిన వెంకటేష్.సుబ్రహ్మణ్యం అనే ఇద్దరు రైతులు కౌలుకు తీసుకుని రెండు ఎకరాల చెరకు పంటను సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగిన

చెరకు పంటను తిని తొక్కిసలాడి ధ్వంసం చేసి పక్కనున్న రైతు సురేంద్ర నాయుడు మామిడి తోటలోని కొమ్మలను విరిచేసి తోట చుట్టూ వేసిన రాతికూసాలను విరిచేసి చుట్టుపక్కల చాలా మంది రైతుల పంటలను కూడా ధ్వంసం చేశాయి.నిన్న రాత్రి జంట ఏనుగులు విడివిడిగా వచ్చి ఇందిరానగర్ కాలనీకి ఆనుకుని ఉన్న కన్నయ్య అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న ఒక ఎకరంపైన వరి పంటను ధ్వంసం చేసి పొలం చుట్టూ వేసిన ఫెన్సింగ్ లను విరిచేసి నష్టపరచింది.ఇంకో ఒంటరి ఏనుగు ఏటి గుడ్డ.క్రిష్ణ పురం గ్రామాల మీదుగా వెళ్ళి మామిడి వరి.అరటి.తదితర పంటలను నష్టపరచింది. అదేవిధంగా మొన్న రాత్రి పెంగరగుంట గ్రామానికి చెందిన వెంకటపతి గౌడు అనే రైతు చెరువు క్రింద వ్యవసాయ భూమిలో పురుగుల షెడ్డు నిర్మించుకుని అందులో పశువులను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న సమయంలో తెల్లవారుజామున ఒంటరి ఏనుగు వచ్చి వరి పంటను ధ్వంసం చేస్తూ పశువుల వద్దకు వచ్చి భయభ్రాంతులకు గురి చేసింది.అదేవిధంగా గత వారం రోజులుగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భువనేశ్వరి అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న ఒక ఎకరంపైన వరి పంటను ధ్వంసం చేసి పక్కనే ఉన్న ఈమెకు బంధువైన ముని రాజులు అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న ఎకరం వరి పంటను ధ్వంసం చేసి బోరు మోటారు. పైపులను పొలం చుట్టూ వేసిన రాతికూసాలను విరిచేసి నష్టరిచాయి. ఈ శబ్దానికి పొలం వద్ద నివాసముంటున్న రైతులు నిద్రిస్తున్న సమయంలో లేచి పరుగులు పెడుతూ భయభ్రాంతులకు గురౌవుతున్నారు. ఇదేవిధంగా చాలా మంది పిల్లా పాపలతో పొలాల వద్ద ప్రతి నిత్యం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

వీటి వలన పంటనష్టాలతోపాటు ప్రాణనష్టాలు కూడా జరుగుతున్నాయని రైతులు భావిస్తున్నారు. ఈ జంట ఏనుగులను అడవి లోనికి మళ్ళించడానికి అటవి శాఖ అధికారులతోపాటు ట్రాకర్స్ కూడా ప్రతి రోజూ వీళ్ళు టీములు గా ఏర్పడి ఎంతో శ్రమపడి

ప్రాణాలకు తెగించి అష్టకష్టాలు పడుతూ రాత్రంతా నిద్రలేని రాత్రులు గడుపుతున్నా ఏదో ఒక వైపున వచ్చి ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట వచ్చి వారం రోజులుగా సమీప గ్రామాలను వణికిస్తున్న ఈ జంట ఏనుగులను వెంటనే బందించాలని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.లేని పక్షంలో కుంకీ ఏనుగుల ప్రాజెక్టు వద్ద ధర్నాలు చేపడతామని గ్రామస్తులు తెలిపారు.

## శ్రీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు రూ.50,116/లు విరాళం



గుర్రంకొండ మనసులో మాట మే 24 : అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయ అభివృద్ధి పనులకు గాను వైస్సార్ కడప జిల్లా,బుగ్గలపల్లి కు చెందినట్టి భక్తులు బి.రెడ్డయ్య,రూ.50,116/లు ,విరాళంగా అందించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం దాతలచే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, ఆశీర్వాదము అందజేశారు. ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వాయల్పాడు ఆలయ ఖాతా కు జమ చేయ బడునని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆలయ చైర్మన్ లంకి పల్లి రాజన్న నాయుడు,ఈవో మంజుల ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



పలమనేరు మే 24 (మనసులో మాట) : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన ఆదివారం గంగవరం మండలంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా... చౌడేపల్లి వద్ద ఉన్న గంగమ్మ గుడికి వెళ్లిన గజేంద్ర( 30) సౌమ్య(19) దర్శనం చేసుకుని వస్కోట కు కారులో వెళుతుండగా మదర్ తెరిసా కళాశాల వద్ద పలమనేరు నుండి పుంగునూరు వైపు వెళుతున్న కారు ఎదురెదురుగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న గజేంద్రకు గాయాలు ఏర్పడ్డాయి. అతన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు అతనికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మరో కారులో ఉన్న వ్యక్తి అక్కడి నుండి పరారైపోయారు. అనంతరం ఈ సమాచారాన్ని గంగవరం పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్టీ కాలనీలోని సమస్యలు పరిష్కరించండి

**- సామాజిక సేవా కార్యకర్త**



పలమనేరు మే 24( మనసులో మాట) :మా బతుకులు ఇంతేనా ఎప్పుడు చీకటి బతికు మారుమూల గ్రామమైన అడవి సమీపంలో మా గ్రామం ఉంది .ఉన్నతాధికారులు వస్తారు. వెళ్లి పోతారు..? మా సమస్యలు ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదువివరాల్లోకెళ్తే....పెద్దపంజాణి మండల పరిధిలోని కోగలేరుఎస్టి గ్రామంలో జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవా కార్యకర్త చిన్న గ్రామస్తులతో మాట్లాడుతూ.....వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వాళ్ల సమస్యలు వాళ్ళ మాటల్లోనే విన్న వినండి వాళ్ల గ్రామం అడవి సమీపంలో జీవిస్తున్నారు. ఏనుగులు విష సర్పాలు గ్రామంలోకి వస్తున్న ఇంతవరకు మా గ్రామంలో వీధిలైట్లు వెల్లడం లేదన్నారు. మాప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని బతుకుతున్న మన్నారు. గిరిజనుల బతుకులు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సార్ స్పందించి మా సమస్యలు పరిష్కారం చేయాలని కోరి ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో బాలరాజు,రామకృష్ణ,మణి,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## డివిజన్లో గల రోటరీక్లబ్ సేవలు మరింత విస్తృత పరచాలి.. అసిస్టెంట్ గవర్నర్ నరేందర్ రెడ్డి.



ధర్మవరం మే 24 (మన సులో మాట) డివిజన్లో గల రోటరీ క్లబ్ సేవలు ఆయా క్లబ్ కమిటీ వారు మరింత విస్తృత పరిచి సేవా కార్యక్ర మాలను పటిష్టం చేయా లని అసిస్టెంట్ గవర్నర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ హాల్లో రోటరీ క్లబ్ డివిజన్లోని హిందూపురం, తాడిపత్రి, అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో రోటరీ క్లబ్ యొక్క అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా రోటరీ క్లబ్ యొక్క సేవలు ఎంతో మంచి గుర్తింపుతో మంచి ప్రాధాన్యతతో, మంచి అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. రోటరీ క్లబ్ సేవలు సమాజమునకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టాలని, తద్వారా రోటరీ క్లబ్ మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని వారు తెలిపారు. తదుపరి ఆయా మండల రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు వచ్చిన సమస్యలపై వారు వివరణ ఇస్తూ, తగిన మార్గదర్శకాలను కూడా చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద ఇటువంటి శిక్షణా తరగతులు మాకెంతో ఉపయోగపడిందని ఆయా మండలాల క్లబ్, అధ్యక్ష కార్యదర్శులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం క్లబ్ అధ్యక్షులు నాగభూషణం తోపాటు జై సింహా కొండయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

## శేషగిరి బాబు ఐఏఎస్ కి సాదర స్వాగతం పలికిన - జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖూాజ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు - 2026 నిర్వహణ తిరుపతి జిల్లా పరిశీలకులు శ్రీ శేషగిరి బాబు ×ూా గారు తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఆదివారం ఉదయం తిరుపతి లోని పద్మావతి అతిథి గృహంలో యూ.పి.ఎస్.సి జిల్లా పరిశీలకులు శ్రీ శేషగిరి బాబు ఐ.ఏ.ఎస్ జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు.

## మన్నేముత్తేరిలో వేపాకు తోరణాలు.. చాటింపుల హోరు..

### ఘనంగా మదిలేటి అమ్మవారి ఉత్సవాల అంకురార్పణ..

**మన్నేముత్తేరిలో మొదలైన ఆధ్యాత్మిక శోభ..**

**శ్రీ మదిలేటి అమ్మవారి పొంగళ్ల ఉత్సవాలు ప్రారంభం..**



సూళ్లూరుపేట (మనసులో మాట) మే 24 తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నేముత్తేరి గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోతోంది. ఈ నెల 31వ తేదీ (ఆదివారం) జరగనున్న శ్రీ మదిలేటి అమ్మవారి పొంగళ్ల ఉత్సవాలకు ఆదివారం ఘనంగా అంకురార్పణ జరిగింది. వారం రోజుల ముందే గ్రామంలో భక్తి వాతావరణం రసకట్టింది. ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఊరి పొలిమేరల వరకు వేపాకు తోరణాలతో సుందరంగా ముస్తాబు చేశారు. గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ తొలిరోజు 'చాటింపు' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా అంబళ్లు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఊరంతా భక్తి శ్రద్ధలతో పాల్గొనడంతో మన్నేముత్తేరిలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఉపాధి కూలీలు మృతులకు, 20 లక్షలు

**క్షతగాత్రులకు, ఐదు లక్షలు, ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలి -సిఐటియు డిమాండ్**



తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 24 పెనగలూరు మండలం, యలకచర్ల గ్రామంలో, గత నెల 16వ తేదీ ఉపాధి కూలీలు, ట్రాక్టర్, బోల్తాలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం, 53 మంది తీవ్రమైన గాయాలపాలై క్షతగ్రాత్రులైనారని, వారి ఆదుకోవడంలో, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ,ట్రాక్టర్లో పరిమితికి మించి కూలీలని 65 మందినీ ఎక్కించడమే ప్రమోదానికి కారణం అన్నారు. ప్రమోద సంఘటన జరిగి, నెలరోజులు దాటిన, కూటమి ప్రభుత్వంగాని, నాయకులు గాని, అధికారులు కానీ, ఏమాత్రం పట్టించుకోలేదని, ఆరోపించారు. తక్షణం ప్రభుత్వం, మృతి చెందిన కుటుంబాలకు, 20 లక్షలు, క్షతగాత్రులు, గాయపడిన వారికి ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల్లో ఇద్దరు, పగడాల పెంచలయ్య, కోనేరు వెంకటయ్య, చనిపోయారని, 53 మందికి, కాళ్లు చేతులు, వెన్నుపూస, తీవ్రమైన గాయాలు, తగిలి, కనీసం ఏడాదిపాటు, ఎటువంటి పని చేయలేని, పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రెక్కాడితే డొక్కాడని, కూలీలకు, ఏడాదిపాటు, మాస్టర్ వేసి ఆదుకోవాలని కోరారు. ప్రమాదాన్ని కారకులపై చర్య తీసుకోవాలన్నారు. గత ఏడాది, మామిడి కాయలు లారీ, రెడ్డిపల్లి చెరువు కట్ట కింద మృతులకు సిఐటియు పోరాటా ఫలితంగా, ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించిందని, గుర్తు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వంగానే, అధికారులు గానీ, ప్రభుత్వం గాని పట్టించుకోలేదన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా సోమవారం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, పందికాళ్ళ మనీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, ఓబిలి పెంచలయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కష్ట సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బంధులా మారింది

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**

**బత్తలపల్లి, తాడిమర్రి మండలాల వారికి రూ.4.38లక్షల చెక్కులు అందజేత**

**23నెలల్లో రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ సాయం అందిందన్న శ్రీరామ్**



ధర్మవరం మే 24 (మనసులో మాట) ముఖ్యమంత్రి సహాయనిధి కష్ట సమయంలో ఆపద్బంధులా మారిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన నియోజకవర్గంలోని బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 8మందికి రూ.4.38 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో కొందరు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు పొందుతున్నారని.. ఇలాంటి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటం గమనించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో నా ద్వారా 404మందికి రూ.2.59కోట్లు సాయం అందిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి సాయం అందించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలు ఆరోగ్యం విషయంలో ఇబ్బందులు పడుతున్నారంటే వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు...

# రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి

**అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**చెరువు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**హంద్రీనీవా ద్వారా చెరువుకు నీరు అందించేలా ప్రణాళికలు**



కనగానపల్లి మే 24 (మనసులో మాట) మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం ఆమె చెరువు మరమ్మతు పనులను పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె శనివారం పరిశీలించారు. చెరువు కట్ట (బండ్) పనులు పూర్తి అయ్యాయని మిగిలిన పనులు అనగా రివిట్మెంట్ మరియు మరువ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆ పనులు కూడా పూర్తి చేస్తే చెరువుకు నీరు ప్రతి ఏటా అందుతుందన్నారు.

# మహానాడు అందరికీ ఆదర్శంగా నిలిచేలా చేద్దాం..
## ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్.

ధర్మవరం మే 24 (మనసులో మాట) మహానాడు కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచేలా చేయాలని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తాడిమర్రి, బత్తలపల్లి మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు.పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారి వర్చువల్ విధానంలో నిర్వహించబోతున్న మహానాడు కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచేలా చేద్దామని.. పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈనెల 27, 28తేదీల్లో నిర్వహించబోయే మహానాడుకి సంబంధించి వివరాలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి కరోనా సమయంలో మినహా మిగిలిన అన్ని సార్లు మహానాడు కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించుకున్నామన్నారు. అయితే ఈసారి ఆర్థిక మాంద్యం దృష్ట్యా ప్రధాన మంత్రి మోదీ పిలుపు మేరకు మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఇది చాలా మందికి కొంత బాధ కల్గించినా.. అధినేత నిర్ణయం, భవిష్యత్ దృష్ట్యా మనం వర్చువల్ విధానంలో నిర్వహించుకుందామన్నారు. ప్రతి యేటా ఎంతో ఘనంగా నిర్వహించుకునే మహానాడుని ఎందుకిలా జరుపుకుంటున్నారని ప్రజలు అనుకున్నప్పుడు వారికి కూడా ఆర్థిక మాంద్యం గురించిన సందేశం చేరాలన్నారు. భవిష్యత్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ పొదుపు చర్యలు చేపట్టాలనే



సందేశాన్ని ఇవ్వాలన్నారు. తాడిమర్రి మండలంలో ఒకే చోట నుంచి కార్యక్రమం ఉంటుందని.. బత్తలపల్లి మండలంలో రెండు చోట్ల కార్యక్రమం ఉంటుందన్నారు. అక్కడ ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలన్నారు. మరోవైపు మనకు ఎన్ని బాధలు ఉన్నా.. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజల వైపు నిలవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందుకే జూన్ నుంచి ప్రజా బాట పట్టాలని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనం మళ్లీ రంగంలోకి దిగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మన పార్టీ గెలిచే విధంగా కృషి చేద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# పరిపూర్ణుడు ఏటుకూరి ప్రసాద్ - సీపీఐ జాతీయ నేత నారాయణ







తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24

ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అగ్రనేత, విశాలాంధ్ర దినపత్రిక పూర్వ సంపాదకులు డాక్టర్ ఏటుకూరి ప్రసాద్ సంపూర్ణ జీవితాన్ని ఆవిష్కరించిన మహావ్యక్తి అని సీపీఐ జాతీయ కంట్రోల్ మిషన్ ఛైర్మన్ డాక్టర్ కె.నారాయణ కొనియాడారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య, కృష్ణారెడ్డి భవన్ లో జరుగుతున్న అరసం 20వ రాష్ట్ర మహాసభల ముగింపు రోజైన ఆదివారం డాక్టర్ ఏటుకూరి ప్రసాద్‌కు రచయితలు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ... ఏటుకూరి ప్రసాద్ మరణం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. అరసం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న తరుణంలోనే ఏటుకూరి తుదిశ్వాస విడవడం అత్యంత బాధాకరమని, ఇది చాలా విషాదకరమైన విషయమని పేర్కొన్నారు. అయితే, ఎంతో మంది రచయితలు, మేధావులు ఒకేచోట చేరిన సమయంలో ఆయనకు నివాళులు అర్పించే అవకాశం రావడం ఒక అదృష్టంగా భావించవచ్చున్నారు. ఏటుకూరి ప్రసాద్ చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసమే పని చేశారని నారాయణ గుర్తుచేశారు. మనిషిగా జన్మించాక జీవితానికి ఒక సార్థకత ఉండాలని, ఆ సార్థకతను ఏటుకూరి పూర్తిగా సాధించారన్నారు. ఆయన జీవితం పరిపూర్ణమైనదని, సమాజ శ్రేయస్సు కోసం నిత్యం పరితపించిన ఒక గొప్ప వ్యక్తి ఆయన అని శ్లాఘించారు. ఏటుకూరి జీవితం నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని నారాయణ స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పుట్టా హరినాథరెడ్డి మాట్లాడుతూ... ఏటుకూరి ప్రసాద్‌కు విశాలాంధ్ర పత్రికతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఆయన మరణం విశాలాంధ్రకు తీరని లోటని పేర్కొన్నారు. పత్రికకు ఆయన ప్రతియేటా ఆర్థిక సాయం అందించేవారని, సమాజ బాగు కోసం నిత్యం తపించేవారని చెప్పారు. సాహితీ లోకానికి ఏటుకూరి చేసిన కృషి అనన్య సామాన్యమైనదని, ఒక సంపాదకుడిగా విశాలాంధ్ర పత్రిక అభివృద్ధికి ఆయన ఎంతో శ్రమించారని, అద్భుతమైన సంపాదకీయాలు రాసేవారని కొనియాడారు.

### అనారోగ్యంలోనూ నిరంతర సాహిత్య సేవ: వల్లూరి శివప్రసాద్

అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ... ఏటుకూరి ప్రసాద్ ఒక విజ్ఞానగని అని అభివర్ణించారు. పుస్తకాల ప్రచురణ కోసం ఆయన తన సొంత డబ్బును వెచ్చించేవారని గుర్తుచేశారు. చివరి దశలో ఆరోగ్యం సహకరించకపోయినా సాహిత్య సేవను మాత్రం ఆపలేదని చెప్పారు. అరసం సంస్థకు ఆర్థికంగా ఎంతో అండగా నిలిచారని, ఆయన మరణం అరసం సంస్థకు కోలుకోలేని దెబ్బ అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆధునిక భారతీయుడు ఏటుకూరి: రాచపాళెం

అరసం రాష్ట్ర అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఏటుకూరి ప్రసాద్ నిజమైన ఆధునిక భారతీయుడు అనిపించుకున్నారని అన్నారు. సమాజంలో వేళ్లూనుకున్న డీ-క్లాసిఫికేషన్, డీ-క్యాస్టియిజం, మతతత్వం వంటి రుగ్మతలను పూర్తిగా జయించిన మహావ్యక్తి ఏటుకూరి అని ప్రశంసించారు. సమర్థవంతమైన సంపాదకుడు, గేయ రచయిత: పెనుగొండ ఈ నివాళి కార్యక్రమంలో మొదటగా అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఏటుకూరి ఎంతో గొప్ప రచయిత అని కొనియాడారు. తన జన్మభూమిపై ఉన్న మక్కువతో 'ఏటుకూరు' పేరుతో ఒక ప్రత్యేక సంకలనాన్ని తీసుకువచ్చి, ఆ ప్రాంతానికే అంకితమిచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పూర్వం యువజన పత్రికను ఆయన ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని, ఆయన ఒక గొప్ప గేయ రచయితగా, అద్భుతమైన సంకలనకర్తగా గుర్తింపు పొందారని వివరించారు. అరసం రచయిత శరత్ మాట్లాడుతూ.. ఏటుకూరి ప్రసాద్‌తో తనకున్న వ్యక్తిగత, సాహిత్య అనుబంధాలను భావోద్వేగంతో నెమరువేసుకున్నారు. ఈ నివాళి కార్యక్రమంలో అరసం నాయకులు సాకం నాగరాజు, యువశ్రీ మురళి, గంటా మోహన్, నెమిలేటి కిట్టన్నలతో పాటు సీపీఐ నేతలు రామానాయుడు, మురళి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, విశాలాంధ్ర తిరుపతి బ్యూరో డాక్టర్ ఎండీ ప్రసాద్, వలిపి శ్రీరాములు, పెద్ద సంఖ్యలో రచయితలు, మేధావులు పాల్గొని ఏటుకూరి ప్రసాద్‌కు అక్షర నివాళులు అర్పించారు.

# సూళ్లూరుపేట చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్



సూళ్లూరుపేట(మనసులో మాట) మే 24

సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఈరోజు తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ ఆర్వీ కుమార్ దర్శించుకున్నారు. స్థానిక టిడిపి నాయకులవ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడు ఏజీ కిషోర్ ,డైరెక్టర్ మురళి రెడ్డి, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలెంబెట్టి బుజ్జయ్య, తిరుపాలు, పోతయ్య, వెంకటేశ్వర్ల రెడ్డి లు సహాయంతో ఆలయానికి చేరుకున్న ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి స్వాగతం పలికారు. స్థానిక నాయకులు మరియు భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే మా లక్ష్యం..
## క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)



ధర్మవరం మే 24 (మనసులో మాట) పేదల ఆరోగ్యమే మహా లక్ష్యము అని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు ( చిట్టి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 123వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయ సహకారములతో ఈ చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 280 మందికి నిష్ణాతులైన డాక్టర్లచే వైద్య చికిత్సలు అందించి, ఒక నెలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంపు చివరి దాతలుగా కీర్తిశేషులు ఉక్కిశిల చౌడమ్మ, కీర్తిశేషులు ఎర్రప్ప జ్ఞాపకార్థం వీరి కుమారులు ఉక్కిశిల దేవకి దేవి, ఉక్కిశిల వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరములో నిష్ణాతులైన వైద్యులు వివేక కుళ్లాయప్ప, సతీష్ కుమార్, జై దీపు నేత, విట్టల్, ప్రణయ్, వినయ్ లచే రోగులకు వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం శిబిర దాతలను ఆలయ కమిటీ తరపున ఘనంగా సన్మానించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ తోపాటు మామిళ్ళ అశ్వత నారాయణ, చందా జయ చంద్ర, పెద్దకోట్ల భాస్కర్, పెద్దకోట్ల విజయ్, బండి నాగరాజు, కాచర్ల నారాయణస్వామి, బంధనాదం చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్ లో ప్రయాణం చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



ధర్మవరం మే 24 (మనసులో మాట) ప్రభుత్వ వాహనాలలో ఇంధన పొదుపు చేయాలన్న ఆదేశాల మేరకు ధర్మవరం పురపాలక సంఘ కమిషనర్ వెంకటరమణయ్య తన వద్ద ఉన్న ద్విచక్ర వాహనంలో తెల్లవారు జామున 5 గంటల నుంచి 8 గంటల వరకు మాస్టర్ కార్యాలయ తనీఖీలు, వాళ్లు వార్డులలో కార్మికులు ఏ విధంగా పనిచేస్తున్నారు? ఏవైనా సమస్యలు ఉన్నాయా? అన్న వాటిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడక్కడ వార్డు ప్రజలతో కాలువ శుభ్రత, వాటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ పరిశుభ్రతలో ఏదైనా లోపాలు వస్తే ప్రజలు నేరుగా కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## ఘనంగా జరిగిన ఫిట్ ఇండియా ఉద్యమం.. రైల్వే ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు.



ధర్మవరం మే 24 (మనసులో మాట) పట్టణంలోని ధర్మవరం రైల్వే ఆర్పీఎఫ్ కార్యాలయంలో ఫిట్ ఇండియా అనే కార్యక్రమ ంలో భాగంగా కామన్ హెల్త్ క్రీడల ఇతివృత్తంలో చేయబడిన సండే సైకిల్ ప్రచార కార్యక్ర మం యొక్క 75 వ విడతలో భాగంగా ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఎస్ఐపిఎఫ్ కోటీశ్వరరావు, ఏ ఎస్ ఐ పి ఎఫ్, ధర్మవరం ఆర్పీఎఫ్ సిబ్బంది కలిసి పట్టణ పరిధిలో సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శారీరిక దృఢత్వం, ఆరోగ్యమును పెంపొందించడం, అలాగే శారీరక కార్యకలాపాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే అన్న లక్ష్యంతో ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం సామాజిక శ్రేయస్సును కాపాడుకోవడం అనే సందేశాలను ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు.

# నరకంగా మారిన రాత్రి ప్రయాణం

**ఎల్ఈడీ లైట్లు కు ప్రమాదాలకు కారణం**

**లైట్ స్టిక్కర్లు ఎక్కడా! - నిద్రమత్తులో ఆర్టీఓ అధికారులు**



బాలాయపల్లి (మనుసులో మాట):- చీకట పడితే వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్లు జిగేల్ మనడంతో కనురెప్పా పాటు ప్రమాధాలు జరుగుతున్నా సంఘటన అనేకం ఉన్నాయి. ఇక కొత్తగా వచ్చే వాహనాలు ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేకపోవ డంతో. ప్రమాధాలు అధికంగా ఉంటాయి.



గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదు రుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అగ్ని, వాహన ప్రమాదాల నివారణ కొరకు కుజ మూలమంత్ర హోమం



**హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటా సునీల్ కుమార్ స్వామి**

**రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా మండుతున్నాయి**

**ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతున్నా వైనం**

**ఎండలకు ఎక్కువ అవుతున్న అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు**

**అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు నివారణ పై దృష్టి పెట్టిన కోటా సునీల్ కుమార్ స్వామి**

**మే 26 న గూడూరు విజయదుర్గ అమ్మవారి ఉపపీఠం నందులోక కళ్యాణార్థమై విశేష రీతిలో శాంతియుత హోమం, పూజలు**

**అగ్ని, వాహన ప్రమాదాల నివారణ కొరకు కుజ మూలమంత్ర హోమం**

**హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలోకుజ మూలమంత్ర హోమం**

**26 వ తేదీ మంగళవారం సాయంత్రం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం**

**కందులు, చంద్ర, ఎర్ర చందనం పొడి, తేనె, బెల్లం, జాజికాయ,**



**జాపత్రి, లవంగాలు, ఏలుకలు, పరవాన్నం ద్రవ్యాలతో 7వేల పర్యాయాలు కుజ మూలమంత్ర హోమం**

**భక్తులు, ప్రజలందరికి ఆహ్వానం :కోటా సునీల్ కుమార్ స్వామి**

నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 24: రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఉదయం 10 గంటల నుంచే వేడి గాలులు మొదలవుతున్నాయి. ఎండ ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భరించరాని ఉక్కపోతతో ఇబ్బందులు పడుతూ..వేడి సెగలతో వడ దెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా ఎండలకు అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు వల్ల ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. ఈ నేపథ్యంలోహిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటా సునీల్ కుమార్ స్వామి హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే 26 వ తేది మంగళవారం ఉదయంగూడూరు లోని విజయదుర్గ అమ్మవారి ఉపపీఠం నందు అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాల నివారణ కొరకు లోక కళ్యాణార్థమైకుజ మూలమంత్ర హోమం మరియుశ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కోటా సునీల్ కుమార్ స్వామి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు లోనివిజయదుర్గ అమ్మవారి ఉపపీఠం నందు మంగళవారం అనగా 26 మే 2026 ఉదయం ప్రస్తుతం జరుగుతున్న అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాల నివారణ కొరకు లోక కళ్యాణార్థమై విశేష రీతిలో కందులు, చంద్ర, ఎర్ర చందనం పొడి, తేనె, బెల్లం, జాజికాయ, జాపత్రి, లవంగాలు, ఏలుకలు, పరవాన్నం ద్రవ్యాలతో 7000 పర్యాయాలు కుజ మూలమంత్ర హోమం మరియు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణంవిశేష రీతిలో నిర్వహించబడు తున్నదని తెలిపారు.



ఎండలు మండిపోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రత పెరిగింది. కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం బయటకు వెళ్లవద్దని, దాహం వేయకపోయినా మంచి నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం లాంటివి తాగాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తెల్లని కాటన్ దుస్తులు ధరించి, గొడుగు లేదా క్యాప్ వాడాలన్నారు. నీరసంగా ఉంటే ాాా కలిపిన నీటిని తాగాలని సూచించారు . ఈ విశేష కార్యక్రమంలో భక్తులు, ప్రజలందరూ పాల్గొని స్వామివార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి వారి దివ్య కృపకు పాత్రలు కాగలరని కోరారు.

గూడూరు లో...శ్రీ సీతమ్మ జలధార ను సద్వినియోగం చేసుకోండి : కోటా

గూడూరు పట్టణంలో వేసవిలో ఎండలు ఎక్కువ కావడంతోహిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కోటా సునీల్ కుమార్ స్వామి గత 32 రోజుల నుండి శ్రీ సీతమ్మ జలధార పేరుతో గూడూరు లోని మార్కెట్ సెంటర్ సమీపంలో మజ్జిగ పంపిణీ జరుగుతొంది. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తమ ప్రాంతాలలో తప్పని పరిస్థితులలో ఎండలలో ప్రయాణం చేస్తున్న చోదకులకు తాపం తగ్గించే నిమిత్తంగా ఇటువంటి మజ్జిగ చలివేంద్రాలని ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలనికోటా సునీల్ కుమార్ స్వామి పిలుపునిచ్చారు.

# నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీన ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదా రులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం॥ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు.

తిరుపతి: 8712652679
చిత్తూరు: 7993147979
నెల్లూరు: 08612320427
అన్నమయ్య: 9440817449
కడప: 08562242457
కర్నూలు: 7382614308
నంద్యాల: 7382618976
అనంతపురం: 9154790350
శ్రీసత్యసాయి: 9963707847

# దళితుల భూములు ఆక్రమించి, అవమానించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

## తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాలముని హెచ్చరిక

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 దళితులను కులం పేరుతో దూషించడమేకాకుండా దౌర్జన్యంగా వారి భూములు ఆక్రమించిన వారిని వదిలి పెట్టే ప్రసక్తేలేదని, బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాలముని హెచ్చరించారు. మంగళం, బాలకృష్ణాపురంకు చెందిన కీర్తి శేషులు సుబ్రమణ్యం భార్య గుర్రమ్మ, మురుగయ్య కుమారుడు మేకల రమేష్ లు ఆదివారం తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాలముని ని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మంగళం, బాలకృష్ణాపురం గ్రామకంఠానికి చెందిన సర్వే నెంబర్ 15/22లో తమకు చెందిన (గుర్రమ్మ కు చెందిన 3 సెంట్లుభూమి, మేకల రమేష్ కు చెందిన 3 సెంట్లు భూమిని) ఎం.ఎస్.గిరిధర్ రెడ్డి తన అనుచరులతో కలిసి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. కులం పేరుతో దూషించడమే కాకుండా ముఖంపై ఉమ్మేసి బూతులు తిడుతూ తరిమేశారని వాపోయారు. అంతేకాకుండా తమపైనే అక్రమ కేసులు బనాయించి పోలీసుల చేత బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు. తమ భూములను సతీష్ చంద్ర అనే వ్యక్తి కి అమ్మేశారంటూ చెప్పారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కొందరు తిరుపతి అర్బన్ రెవిన్యూ అధికారులు వీరికి అండగా నిలిచి తమకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తమ స్థలంలో అక్రమంగా ఆరంతస్థుల భవన నిర్మాణం జరుగుతోందని ఆయనకు చెప్పారు. దీంతో తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాలముని బాధితులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఇంత అన్యాయం జరుగుతున్నా పోలీసులు, రెవిన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. దళితులకు చెందిన భూమి పై ఎవరికీ హక్కులు ఉండవని అన్నారు. అలాంటిది వారిని కులం పేరుతో దూషించడమేకాకుండా దౌర్జన్యం చేసి, భయపెట్టి, పోలీసుల అండతో వారి స్థలాలను



ఆక్రమించుకోవడం చట్టవ్యతిరేకమైన చర్య అన్నారు. ఎం.ఎస్.గిరిధర్ పై ఇప్పటికే అనేక ఫిర్యాదులు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని తానే స్వయంగా స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెడతానని అన్నారు. అవసరమైతే రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ గారి దృష్టికి అలాగే హోమ్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని బాధితులకు ధైర్యం చెప్పారు.

# డివిజన్ల పునర్విభజన ప్రక్రియ అస్తవ్యస్తం.. ఎం ఎల్ సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 24: నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి డివిజన్ల డిలిమిటేషన్ ప్రక్రియలో తలెత్తుతున్న అభ్యంతరాలను.. కమిషనర్ కి రాతపూర్వకంగా అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని డీలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేయాలని కమీషనర్ ను కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియను నగరపాలక సంస్థ అస్తవ్యస్తంగా జరిపిందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు.వైస్సార్సీపీ సూచించిన విధంగా డివిజన్ సరిహద్దులను మార్పు చేయక పోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వ హించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 25 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.

<u>కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.</u>







తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా ఆదివారం ఉదయం వైకుంఠపురంలోని మార్కెట్ లో నిర్వహించిన పారిశుద్ధ్య పనుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని చెత్తరహితం గా మార్చేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. మే 22 నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి వారం ప్రత్యేక అంశాలపై దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్లు, ప్రధాన రహదారులు, కాలువలు శుభ్రపరిచే పనులు, ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం మునిసిపల్ పార్క్ ను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, విరిగిన ఆట పరికరాలకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ పేటలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం.



పెద్దపంజాణి మే 24(మనసులో మాట): రాయలపేట గ్రామంలోని కె.వి.సి.ఆర్. జెడ్.పి.హెచ్ రాయలపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్ననాటి సంఘటనలను నెమరువేసుకున్నారు.కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణం, ఉద్యోగ రంగాల్లో సాధించిన విజయాలను పంచుకున్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పలువురు సంకల్పించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువులు కూడా విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, జ్ఞాపకాల పంచిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాత ఫోటోలను ప్రదర్శిస్తూ విద్యార్థులు ఆనందంగా గడిపారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు."కాలం దూరం చేసినా స్నేహం మళ్లీ కలిపింది" అంటూ పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళనం జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా నిలుస్తుందని పాల్గొన్న వారు తెలిపారు.

## నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24, శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంవరకు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగరాజు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలలోపేతానికి కృషి చేయాలి-ఉయ్యాల ప్రవీణ్

## రోసనూరులో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ






తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) సూళ్లూరుపేట నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. పెళ్లకూరు మండలం రోసనూరు గ్రామంలో యువత సారథ్యంలో ఉత్సాహంగా ఏర్పాటుచేసిన జనసేన పార్టీ జెండాను ఉయ్యాల ప్రవీణ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పదవులు,స్వార్థం కోసం కాకుండా ప్రజా సేవే పరమావధిగా రాజకీయాల్లోకి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై యువత రాజకీయాల వైపు అడుగులు వేస్తున్నారనడానికి ఈ కార్యక్రమం ఒక నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన సుధీర్,రేవంత్,శివ తదితర రోసనూరు యువకులను ఉయ్యాల ప్రవీణ్ గారు వేదికపై నుండి పేరుపేరునా అభినందించారు.జనసేన పార్టీ ఆవిర్భవించింది కోట్లు సంపాదించుకోవడానికి లేదా కాంట్రాక్టులు చేసుకోవడానికి కాదని, ప్రజల కష్టాల్లో అండగా నిలబడటానికేనని ప్రవీణ్ స్పష్టం చేశారు.రాజధాని లేని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి,యువతకు ఉపాధి కల్పించడానికి,ఒకటవ తేదీనే పింఛన్లు అందించడానికి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం సుమారు 250 మందికి పైగా గ్రామస్తులకు, అభిమానులకు యువత ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. నిజాయితీకి మారుపేరైన జనసేనను,కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతూ రాబోయే తరాల భవిష్యత్తు కోసం నిలబడే ఏకైక పార్టీ జనసేన అని సగర్వంగా చాటి చెబుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేసారు. ఈకార్యక్రమంలో సీనియర్ జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు, మల్లాం విజయ్,ఆవుల రమణ, తొప్పాని బాబు,శంకు సురేష్, శశిధర్,కామిరెడ్డి కేశవులురెడ్డి,నరే భాస్కర్,సుమ తిరావు,తాళ్ల రెడ్డి శ్రీనివాస్,జ్యోతిష్,కుంపటి శ్రీను, సుధీర్,మోహన్,నవీన్, రేవంత్,జమ్మల శ్రీను,నీలం మోహిత్,తాళ్ళ సురేంద్ర, బానుప్రకాష్,రొండా సోమశేఖర్, సందీప్ బూదూరు నాగరాజు, తొండ సూర్య,కుప్పంపాటి వంశీకృష్ణ,వేమబోయిన రాము, సాగి హరి,వినయ్,శివ,సూర్య, భూపతి రాజా,నితీష్,చరణ్, సిద్దు,శ్రీను,రామారావు,కార్తీక్, మనోజ్,హర్ష,వెంకీ, కృష్ణ,తరుణ్, మురళి,సీతారామయ్య, చెన్నయ్య,సోము,కిషోర్,ప్రభు, శ్రీనాథ్,మనోజ్,ఉదయ్,వీర మహిళలు రోహిణి,హేమలత పాల్గొన్నారు.

# ఉప ఖజానా కార్యాలయం చుట్టూ అక్రమ నిర్మాణాలు





శ్రీకాళహస్తి తొట్టంబేడు మే 24 (మనసులో మాట) : మండలంలోని తొట్టంబేడు పంచాయితీ రామచంద్రపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గత ప్రభుత్వంలోనే ఉపఖజానా కార్యాలయ ప్రహరీ గోడ చుట్టూ అక్రమ దుకాణ నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయ స్థలాన్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు గత ప్రభుత్వంలోనే ఇష్టారాజ్యంగా నిర్మాణాలు ఆర్ అండ్ బి రోడ్డును సైతం ఆక్రమించి తాత్కాలిక దుకాణాలు నిర్మించారు.ఉప ఖజానా కార్యాలయం బోర్డు ఉన్న ప్రహరీ గేటు పక్కనే, ప్రహరీ గోడను ఆనుకుని సిమెంట్ ఇటుకలతో తాత్కాలిక రేకుల షెడ్డుల్లు నిర్మించారు. కార్యాలయానికి చెందిన స్థలంలో చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలు కూడా పేరుకుపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల స్థలాలను కాపాడాల్సిన అధికారులే పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఈ అక్రమ నిర్మాణాలపై ఉప ఖజానా అధికారులు ఇంతవరకు స్పందించలేదు.రెవెన్యూ అధికారు లు,వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల స్థలాల పరిరక్షణ, ఆక్రమణల నియంత్రణపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.లేని పక్షంలో ప్రభుత్వ ఆస్తులు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.

# విద్యార్థులకు చేయూత నందించిన మాజీ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ కు జె వి వి ఘనంగా సత్కారం

గూడూరు ( మనసులో మాట ) మే 24: గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో నివాసముంటున్న పారిశ్రామిక వేత్త పొణకా శివకుమార్ రెడ్డి నివాసానికి ఆదివారం జె.వి.వి ప్రతినిధులు చేరుకుని స్వచ్ఛఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మను కలిసి క్రుతజ్ఞతలు తెలిపారు. జెవివి అద్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టాపర్ గా వచ్చిన వారిని గుర్తించి చేతి గడియారాలు, జ్ఞాపికలు,జిప్ ఫైళ్ళు పీ.ఎస్.ఆర్ ట్రస్టు ద్వారా అందించారు.దీంతో జెవివి ప్రతినిధులు కలిసి క్రుతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ అద్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది జెవివి అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా చేస్తామని చెప్పినందుకు సంతోషంగా ఉందని,మరోసారి వారికి క్రుతజ్ఞతలు చెప్పుకుంటున్నామని పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ..ప్రతి ఏడాది తప్పకుండా జెవివి అద్వర్యంలో విద్యార్ధులకు చేతి గడియారాలు,జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందని,ఇదొక మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు.శివాలయంలో ధ్వజస్థంభం ఏర్పాటు చేసే అవకాశాన్ని దేవుడు కల్పించాడని, ఇది కూడా అంతేనని తెలిపారు.విద్యార్దులను ప్రోత్సహించడం తమ బాద్యతగా భావిస్తామని మాట్లాడారు.ఇంకా పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు చెంచు నారాయణ,పురుషోత్తం రావు,రామ్మోహన్, ఆనంద్,ఇబ్రహీం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హంసవాహనంపై సరస్వతి స్వరూపుడై భక్తులను కటాక్షించిన గోవిందరాజస్వామి



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన ఆదివారం రాత్రి శ్రీ గోవిందరాజస్వామివారు సరస్వతి దేవి అలంకారంలో హంసవాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇచ్చి అభయప్రదా తగా వెలుగొందారు. రాత్రి 7 గంట లకు ప్రారంభమైన వాహనసేవ భక్తి పారవ శ్యంతో వైభవంగా సాగింది. వాహనం ముందు వృషభాలు, అశ్వాలు, గజరాజులు నడుస్తుండగా... చెక్కభజనలు, కోలాటాలు, గోవింద నామస్మరణలతో తిరుపతి మాడవీ ధులు మారుమోగాయి. మంగళవా యిద్యాల నడుమ స్వామివారి వాహనసేవను తిలకించిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి దివ్యానుభూతిని పొందారు.

హంసవాహనం -- జ్ఞానానికి ప్రతీక

బ్రహ్మవాహనమైన హంస జ్ఞానానికి, వివేకానికి ప్రతీకగా పురాణాలు పేర్కొంటాయి. పాలను నీటిని వేరుచేసే హంస స్వభావం ఆత్మానాత్మ వివేకానికి సంకేతం. అందుకే పరమాత్మతో ఏకత్వం పొందిన మహనీయులను "పరమహంసులు"గా ఉపనిషత్తులు అభివర్ణించాయి. భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తిని ప్రసాదించేందుకే శ్రీహరి హంసవాహనాన్ని అధిరోహిస్తాడని ఆధ్యాత్మిక గ్రంథాలు వివరిస్తున్నాయి. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనుంజయులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి జోనల్ కో ఆర్డినేటర్

### దామాచర్ల సత్య ను కలసిన డాక్టర్ 'కోడూరు' అండ్ కోలి



తిరుపతి జిల్లా బ్యూరో మే 24(మనసులో మాట): తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన దామచర్ల సత్య ను ఆదివారం తిరుపతిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై దామచర్ల సత్యతో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సమన్వయం వంటి అంశాలపై కూడా మాట్లాడారు. అనంతరం ఆయనతో పాటు వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలను దామచర్ల సత్యా కు పరిచయం చేశారు. పరిచయం చేసిన వారిలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శులు పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, వేషాలమ్మ ఆలయ చైర్మన్ కామాటం జగదీశ్ రెడ్డి, టి ఎన్ పాలెం సింగిల్ బిండ చైర్మన్ నరేష్ రెడ్డి, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు విశ్వనాథం, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజారాం, టిడిపి సీనియర్ నాయకులు కె.వి రమణ, పార్టీ నాయకుల విశ్వనాథం హేమావతి సూర్యకుమారి బాలాజీ నందగోపాల్ నాయుడు వెంకటరత్నం లు ఉన్నారు

## ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కు స్వాగతం - సీపీఐ నేత డాక్టర్ నారాయణ



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24 రాష్ట్రంలోఅవినీతికే పోటీజరుగుతుందని కాక్రోచ్ పార్టీ" వంటి ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థలకు స్వాగతం పలుకుతు న్నామని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ తెలిపారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు అవకాశం పెరుగుతోందన్నారు. తమిళనాడులో ప్రజలు సంప్రదాయ పార్టీలను కాకుండా కొత్తవారిని ఎన్నుకున్నారని గుర్తుచేశారు. యువత తలుచుకుంటే రాజకీయ మార్పు సాధ్యమేనని శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ఉదాహరణలతో పేర్కొన్నారు. రాష్ట్రంలో అవినీతికే పోటీ జరుగుతోందని తెలిపారు.

## డక్కిలిలో ఏపీఐఐసీఈ పార్కు శంకుస్థాపనకు జిల్లా కలెక్టర్ రాక



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 24 డక్కిలి మండలం సంగనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఏపీఐఐసీఈ (ఇూా ××జ) పార్కు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజాముల వెంకటేశ్వర్ గారు హాజరుకానున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం తహసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంగనపల్లి గ్రామ సమీపంలో పార్కు నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 38 ఏపీఐఐసీఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి సోమవారం వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదే సమయంలో సంగనపల్లిలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పార్కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు.

కార్యక్రమం విజయవంతం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ పార్కు ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## అన్నమయ్య జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన కమిటీ జిల్లా సెక్రెటరీగా పీలేరు తాసిల్దార్ శివకుమార్



పిలేరు మనసులో మాట మే 22 అన్నమయ్య జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన కమిటీని మదనపల్లి లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కమిటీలో స్పోర్ట్స్ అండ్ కల్చరర్ జిల్లా సెక్రటరీగా పీలేరు తాసిల్దార్ శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా సెక్రెటరీ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ సర్వీసెస్ లో ఉద్యోగ పరంగా ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ముందుంటానన్నారు మేజర్ సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కమిటీ తరఫున పరిష్కరిస్తామన్నారు నాకు ఈ పదవి రావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు సహకరించినటువంటి నాతోటి ఉద్యోగస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు

## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం రెండో గేట్ పార్కింగ్ వద్ద నాగశిలా కలకలం







శ్రీకాళహస్తి మే 24 (మనసులో మాట) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం రెండో గేట్ పార్కింగ్ ప్రాంతంలో నాగశిలా కనిపించడం భక్తుల్లో చర్చనీయాం శమైంది. ఎవరో భక్తులు దోష నివారణ పూజలు నిర్వహించిన అనంతరం ఈ నాగశిలాను అక్కడ వదిలి వెళ్లినట్లు స్థానికులు భావిస్తున్నారు. అయితే పూజల అనంతరం విగ్రహాలు, నాగశిలలను ఎక్కడపడితే అక్కడ వదిలేయడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల నిర్వహణపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతూన్నారు.

## శ్రీకాళహస్తిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి







శ్రీకాళహస్తి మే 24 (మనసులో మాట) : శ్రీకాళహస్తి టూ టౌన్ పరిధిలోని ధర్మరాజు గుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ మెట్లపై గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సుమారు 65 సంవత్సరాల వయస్సు గల ఈ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు గోధుమ రంగు మరియు నలుపు రంగు గీతలు ఉన్న ఫుల్ హ్యాండ్స్ షర్ట్, నలుపు రంగు డ్రాయర్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9440900008, 9154141887 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.

# లారీ వెనుక మరో లారీ డీ...

## డ్రైవర్ కు గాయాలు.

### ప్రమాదాల అడ్డగా కొందూరు సత్రం హైవే





నెల్లూరు /మనుబోలు (మనసులో మాట ) మే 24:మనుబోలుకు ఉత్తరంగా జట్ల కొందూరు సత్రం రోడ్డు ప్రమాదాలకు అడ్డగా మారింది. ప్రతిని త్యం ఇక్కడ 16వ నంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యం గా మారాయి. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో జట్ల కొందూరు సత్రం వద్ద అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారి కొందూరు సత్రం ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలకు నిలయమైంది. ఈ ప్రయత్నంలో ఆదివారం ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న లారీ ఢీకొంది. దీనికి సంబంధించిన పూర్వపరాలి ఈ విధంగా ఉన్నాయి. నెల్లూరు నుంచి చెన్నై వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి ఢీకొనడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు.. ఈ సంఘటన మనుబోలు మండలం కొందూరు సత్రం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. కృష్ణపట్నం పోర్ట్ నుంచి ముందు వెళ్తున్న లారీ సడన్ గా ఆగడంతో అదే మార్గంలో నెల్లూరు నుంచి వెనక వస్తున్న లారీ వేగంగా ఢీకొంది. దీనితో లారీ ముందు బాగా నుజ్జు నుజ్జుగా మారింది. డ్రైవర్ కు తీవ్ర గాయాలైనవి. చికిత్స నిమిత్తం గూడూరు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేసి కేసు నమోదు చేశారు.

# తొట్టంబేడులో
# త్రాగునీటి సమస్యకు పరిష్కారం





తొట్టంబేడు మే 24 (మనసులో మాట): తొట్టంబేడు మండలం లోని తొట్టంబేడు పంచాయతీ బీడీ కాలనీలో గత కొంత కాలంగా త్రాగునీటి సమస్య ఏర్పడిందని తెలుసుకున్న స్థానిక నాయకులు తొట్టంబేడు మండల సింగిల్ విండో బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వెంటనే స్పందించి పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టారు.ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన పైపులు బిగిస్తూ, నీటి సరఫరా పునరుద్ధరించే పనులు జరుగుతున్నాయి. సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.గుంత తవ్వి పైప్‌లైన్ మరమ్మతు చేసి నీటి సౌకర్యాన్ని కల్పించారు.

# కాకినాడ ఎం పి తో భేటీ అయినా శ్రీకాళహస్తి జనసేన నాయకుడు నరేంద్ర దండి.

**జనసేన కోసం నరేంద్ర దండి నిరంతర శ్రమ.**

**టెక్నాలజీతో జనసేనకు కొత్త ఊపు.**

**5007 వ్యక్తిగత ఉద్యమి.**

**మెంబర్‌షిప్‌లతో క్షేత్రస్థాయిలో బలంగా కృషిచేసిన నరేంద్ర దండి ని అభినందించిన ఎంపీ.**





తిరుపతి జిల్లా బ్యూరో మే 24 (మనసులో మాట):
యంగ్ ఉ డైనమిక్ లీడర్ జనసేన కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని కాకినాడ లోని వారి నివాసం లో శ్రీకాళహస్తి జనసేన నాయకులు నరేంద్ర దండి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, జనసేన పార్టీ బలోపేతానికి జరుగుతున్న కార్యక్రమాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య నిత్యం ఉంటూ పార్టీ కోసం నరేంద్ర దండి గారు చేస్తున్న అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు.
ముఖ్యంగా టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తూ “5007 వ్యక్తిగత ఉద్యమి సభ్యులతో” కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించి, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ముందంజలో నిలిపిన తీరు ఎంపీ ని ఎంతో ఆకట్టుకుంది. యువతను పార్టీ సిద్ధాంతాలకు దగ్గర చేస్తూ, జనసేన ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్న నాయకుడిగా నరేంద్ర దండిని ప్రశంసించారు.
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలు ప్రతి ఇంటికీ చేరేలా మరింత దూకుడుగా పనిచేయాలని, క్షేత్రస్థాయి లో మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు.దీనికి స్పందించిన నరేంద్ర దండి,ప్రజల విశ్వాసమే నా బలం... జనసేన బలోపేతమే నా లక్ష్యం. పార్టీ ఆశయాలను గ్రామ గ్రామానికీ, ఇంటింటికీ తీసుకెళ్లేందుకు మరింత కష్టపడి పనిచేస్తాను” అని హామీ ఇచ్చారు.ప్రజల నమ్మకం, యువత మద్దతు, సాంకేతిక ఆలోచన, పార్టీపై అంకితభావం, సమర్థ నాయకత్వంతో నరేంద్ర దండి శ్రీకాళహస్తిలో జనసేనకు కొత్త ఊపును తీసుకొస్తున్నారు.

# భక్తులకు మరింత విశ్వాసం పెంచేలా విస్తృత ఏర్పాట్లు

**సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యం**

**-- టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి**



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 24 శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతంగా, భక్తుల్లో విశ్వాసం పెంపొందేలా విస్తృత ఏర్పాట్లు చేపట్టామని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.
వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలకు భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న సమయ నిర్దేశిత సర్వదర్శనం, దివ్యదర్శనం టోకెన్ కౌంటర్లను టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణలతో కలిసి ఆదివారం సాయంత్రం అడిషనల్ ఈవో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తిరుమలలో శ్రీవారి దర్శనం, అన్నప్రసాదం, తాగునీరు, భద్రత తదితర సేవలను సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణునివాసం కేంద్రాలలో సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నామని చెప్పారు.భక్తుల సౌకర్యార్థం ఆ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక వసతులు, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఎప్పటికప్పుడు సమాచారం అందించే విధానం, వర్షాలకు తడవకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి విజిలెన్స్, జిల్లా పోలీసులు, టిటిడిలోని వివిధ విభాగాలు, శ్రీవారి సేవకులు సమన్వయంతో నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.
రోజుకు లక్ష మందికి పైగా భక్తులు తిరుమలకు వచ్చినప్పటికీ, భక్తుల సంఖ్య, దర్శన సమయం, క్యూలైన్ల పరిస్థితి, ముందురోజు దర్శనాల వివరాలు వంటి అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సీజన్‌లో భక్తుల రద్దీ భిన్నంగా ఉంటుందని, అందుకు అనుగుణంగా నిర్వహణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. టిటిడి అధికారిక సమాచారాన్ని ఆధారంగా చేసుకుని భక్తులు తిరుమలకు వస్తే, అందరికీ సమర్థవంతంగా శ్రీవారి దర్శనం కల్పించడం మరింత సులభమవుతుందన్నారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు.పోలీసు, ట్రాఫిక్, టిటిడి విజిలెన్స్ విభాగాలు సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నాయని, భక్తులు కూడా సహకరించాలని కోరారు. భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లో కొందరు ఆటో డ్రైవర్లపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇప్పటికే వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని, అవసరమైతే ఆటోలను సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.భక్తులు సురక్షిత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కొందరి ప్రవర్తన వల్ల తిరుపతికి చెడ్డపేరు రాకుండా చూడాలని సూచించారు.తప్పుడు సోషల్ మీడియా వార్తలను నమ్మవద్దు టిటిడి సివిఎస్వో భక్తులను మోసం చేసే తప్పుడు సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దని టిటిడి సివిఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ సూచించారు. టిటిడి అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, మోసపూరిత చర్యలపై టిటిడి విజిలెన్స్‌కు సమాచారం అందించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన క్యూలైన్లు, భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని, జిల్లా పోలీసులు మరియు టిటిడి విజిలెన్స్ విభాగాలు సమిష్టిగా పనిచేస్తున్నాయని తెలిపారు. అనంతరం శ్రీనివాసం, విష్ణు నివాసం వద్ద ఉన్న సమయ నిర్దేశిత సర్వదర్శనం కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, తిరుపతి పోలీసు అధికారులు, టిటిడి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్య మంత్రి చే జిల్లాలో నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన..

.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడి..



నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే 24: రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి కార్యక్ర మం కింద విజయవాడలోని అంబేద్కర్ ఆడిటోరియం నుండి ఈ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 39 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా, సంబంధిత ఎమ్మెల్యేలు అధ్యక్షులుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కుల వివరాలు :

1. కొవ్వూరు నియోజకవర్గం -- పడుగుపాడు గ్రామంలో 14 ఎకరాలు 47 సెంట్ల విస్తీర్ణంలో
2. కావలి నియోజకవర్గం, దగదర్తి మండలం, ఉలవపాడు గ్రామం పరిధిలో 21 ఎకరాల విస్తీర్ణంలో
3. ఉదయగిరి నియోజకవర్గం, దుత్తలూరు మండలం దుత్తలూరు గ్రామం పరిధిలో 22 ఎకరాలు 43 సెంట్ల విస్తీర్ణంలో
4. గూడూరు నియోజకవర్గం -- కడివేడు గ్రామంలో 20 ఎకరాల విస్తీర్ణంలో

ఈ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం లభించనుందని కలెక్టర్ తెలిపారు.

## 21 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



అన్నమయ్య బ్యూరో మనుసులోమాట మే 24

రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 21 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు,సుండుపల్లె,వీరబల్లి,యర్రావారిపాలెం,ే కవీపల్లి,కలకడ, కలికిరి,పీలేరు,గుర్రంకొండ,పెద్దమండెం,ఎన్.పి.కుంట,చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 21 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు గుర్రంకొండ మండలం నడిమికండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత,ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది గాలివీటి పవనిశ్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆత్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని ఖండిస్తున్నాం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 15వ తేదీన పెట్రోల్ డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరలను పెంచిన కేంద్రం వెంటవెంటనే మరో రెండు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి రూ. 4.80 పైసలు అదనపు భారం ప్రజలపై మోపింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పుడు పెట్రోల్ డీజిల్ ధరలు ఏమాత్రం తగ్గించని మోడీ ప్రభుత్వం, ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధరలు కొంచెం పెరగగానే ధరలను విపరీతంగా పెంచేసింది. దీనికి తోడు సుంకాలు పలు రకాల అదనపు టాక్స్ లతో పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్నారు. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగియగానే ధరల భారాన్ని ప్రజలపై మోపడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం. ఒకవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగగా, మరోవైపు రైతులకు ఎరువులు విత్తనాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజానీకం అధిక ధరల భారంతో తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నరేంద్ర మోడీ కల్పిస్తున్నారు. ప్రజా సంక్షేమం పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందనటానికి ఒకవైపు ధరల పెరుగుదల కారణమైతే, మరోవైపు డాలర్ తో రూపాయి మారకం విలువ పతనమవ్వటం తార్కాణం. మోడీ 12 ఏళ్ల పాలనలో రూపాయి విలువ దిగజారి ఒక డాలర్ కు రూ. 96.25 పైసలు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. రూపాయి మరింత పతనమై ఒక డాలర్ రూ.100కు చేరే పరిస్థితి దాపురించింది. అంతేకాకుండా మోడీ దేశాన్ని అప్పులమయం గావించారు. అన్ని రకాల వస్తువుల ధరలను పెంచారు. నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసారు. నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో దేశానికి ఏం చేశారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. అన్ని రంగాల్లో విఫలమైన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. దాని పర్యవసానమే సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు కోట్లాదిమంది మద్దతు ప్రకటించడం జరుగుతున్నది. ప్రజా శ్రేయస్సు పట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# నంద్యాలలో ఇమ్మాముల సంఘం, జమియేతే ఉలేమా హిందూ ఆధ్వర్యంలో కీలక సమావేశం

- నంద్యాలలో ఇమ్మాముల సంఘం, జమియేతే ఉలేమా హిందూ ఆధ్వర్యంలో కీలక సమావేశం
- బక్రీద్ పండుగను ప్రశాంతంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుపుకోవాలి
- సమయపాలనతో నమాజ్, ఆవు వధపై నిషేధాన్ని గౌరవిస్తూ తీర్మానం



నంద్యాల మనసులో మాట )మే 24: పట్టణంలోని సాయిబాబా నగర్ నందుగల కుబ్రా మసీదులో నంద్యాల జిల్లా ఇమ్మాముల సంఘం మరియు నంద్యాల జమియేతే ఉలేమా హిందూ అధ్యక్షులు అంజాద్ బాషా సిదికి ఆధ్వర్యంలోముఖ్యమైన సమావేశం నిర్వహించారు. రాబోయే పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు అనుసరించాల్సిన విధానాలపై ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సంఘం సంఘం ప్రతినిధులు మరియు మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ రోజున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన సమయపాలన పాటించి నిర్ణీత సమయానికి ఈద్గా లేదా మసీదులకు చేరుకుని నమాజ్ ఆచరించాలని కోరారు. నమాజ్ అనంతరం జరిగే పవిత్ర కుర్బానీ (త్యాగం) ప్రక్రియలో కేవలం పొట్టేళ్లను మాత్రమే కుర్బానీగా సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను మరియు చట్టాలను గౌరవిస్తూ, బక్రీద్ పండుగ సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవులను వధించకూడదని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.ఒకవేళ ప్రభుత్వం ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటిస్తే, తామందరం దానికి పూర్తి మద్దతు ప్రకటిస్తామని ఈ సందర్భంగా పెద్దలు ఒక తీర్మానం ద్వారా వెల్లడించారు.కుర్బానీ అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,

ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఇమ్మాముల సంఘం నిర్వాహకులు, జమియేతే ఉలేమా హిందూ ప్రతినిధులు,

మౌలానా మహబూబ్ బాషా హ హాఫీస్ అబ్దుల్సలాం సాహెబ్ మౌల్విఅబ్దుల్ రవుఫ్ సాహెబ్ హాఫీజ్ అబ్దుల్ రజాక్ అబ్దుల్ రహమాన్ హాఫీజ్ అబ్దుల్ మజీద హాఫీస్ కాజా హాఫీస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు

# ‘లేపాక్షి’కి సాంకేతిక హంగులు

అమరావతి : హస్త కళారూపాలు కేవలం వస్తువులే కాదు ఆయా ప్రాంతాల సాంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు. వారసత్వ ప్రదాతలు హస్త కళాకారులు. చరిత్రకు ఆనవాలుగా నిలిచే హస్త కళలకు, హస్త కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. హస్త కళాకారులకు గౌరవప్రదమైన జీవనం అందిస్తూనే, హస్త కళారూపాలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందుకు సాంకేతికతను సాధనంగా వినియోగిస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో పాటు కళాకారుల గుర్తింపు, సృజనాత్మకతతో వారు రూపొందించే కళా రూపాలను సామాన్య ప్రజలకు సైతం సకాలంలో అందించేలా ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించింది. ఆయా కళారూపాల విశిష్టత, సాంస్కృతి సంప్రదాయలను తెలిపేలా ఏఐ టూల్ ను వినియోగిస్తూ మరో ప్రత్యేక యాప్ ను తీసుకొచ్చింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో హస్త కళలకు ప్రాచుర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాచీన భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలను హస్త కళారూపాల్లో ప్రస్తుత తరానికి హస్త కళాకారులు అందిస్తూ వస్తున్నారు. సరైన ప్రాచుర్యం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో హస్త కళాకారుల జీవనం భారంగా గడుస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో ప్రభుత్వాలు హస్త కళలకు ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. అవి పూర్తిస్థాయిలో హస్త కళాకారులకు భరోసా కల్పించలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అటు కళలను ప్రోత్సాహిస్తూనే, ఇటు హస్త కళాకారులకు మెరుగైన జీవనం అందించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఒకవైపు నేటితరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తూ, లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు కల్పిస్తోంది. మరో వైపు హస్త కళాకారులకు నూతన ఆవిష్కరణలు చేసేలా శిక్షణ అందజేస్తోంది. అదే సమయంలో హస్త కళాకారులు రూపొందించిన కళారూపాలను వినియోగదారుల చెంతకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందుకు తరంగా అనే రియల్ టైమ్ వ్యవస్థను,ఏఐ టూల్ తో కళాక్షి అనే యాప్ ను రూపొందించింది. ఈ రెండింటినీ త్వరలోనే ప్రారంభించి, హస్త కళల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.

### ‘తరంగా’తో లేపాక్షి నిర్వహణ

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో 19 లేపాక్షి షో రూమ్ లున్నాయి. వాటిలో ఢిల్లీ, కోల్ కత్తా, హైదరాబాద్ మినహా మిగిలిన 16 షో రూమ్ లూ ఏపీలోనే ఉన్నాయి. ప్రస్తుతం ఆయా షో రూమ్ ల నిర్వహణలో జిల్లా స్థాయి అధికారుల నేతృత్వంలో సాగుతోంది. ఇకపై అన్ని షో రూమ్ ల నిర్వహణకు రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగేలా తరంగా పేరుతో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించారు. రియల్ టైమ్ లో షో రూమ్ ల నిర్వహణ, స్టాక్ వివరాలు, సిబ్బంది పనితీరు, రోజు వారీ అమ్మకాలు వంటి అంశాలను నేరుగా కమాండ్ కంట్రోల్ ద్వారా ఇకపై పర్యవేక్షించనున్నారు. ఏపీహెచ్డీసీ పరిధిలో అన్ని షో రూమ్ ల్లో హస్త కళారూపాల స్టాక్ తో పాటు వాటి అమ్మకాల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుంటారు. ఏయే ప్రాంతాల్లో ఏయే కళారూపాలకు డిమాండ్ ఉందో గుర్తించి, అందుకనుగుణంగా సప్లయ్ చేస్తుంటారు. ఏ షో రూమ్ ల్లో అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి... ఎక్కడ తక్కువగా ఉన్నాయో గుర్తించి అందుకు తగట్లు చర్యలు తీసుకోడానికి తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఉపయోగ పడనుంది. ముఖ్యంగా సిబ్బంది పనితీరును ఏ రోజుకారోజు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

### అలెర్ట్స్ తో సప్లయ్...

తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థలో మరో ముఖ్య అంశం అలెర్ట్స్. ఒక షో రూమ్ ల్లో స్టాక్ తక్కువగా ఉన్నప్పుడు కమాండ్ కంట్రోల్ ద్వారా ఎరుపు రంగులో అలెర్ట్స్ చూపుతుంది. నిల్వలు తక్కువగా ఉన్నప్పుడు ఆరెంజ్ రంగులో అలెర్ట్స్ చూపుతుంది. ఈ అలెర్ట్స్ తో స్టాక్ పై స్థానికంగా ఉండే షో రూమ్ నిర్వాహాకులతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉండే అధికారులకు కూడా సమాచారం ఎప్పటికప్పుడు అందుతుంది. దీనివల్ల వినియోగదారులకు కళారూపాలను అందివ్వగలుగుతారు. అదే సమయంలో హస్త కళాకారులకు ఆయా కళా రూపాల తయారీకి ఆర్డర్లు అందించే అవకాశం కలుగుతుంది. కమాండ్ కంట్రోల్ ద్వారా ఏయే షో రూమ్ ల్లో స్టాక్ ఎక్కువగా ఉంది గుర్తించి, వాటిని తక్కువ స్టాక్ ఉన్న షో రూమ్ లకు అందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల హస్త కళారూపాల అమ్మకాలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

### వాట్సాప్ లో ఏఐ టూల్ ‘కళాక్షి’ లింక్

ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల డోర్ డెలివరీ మాదిరిగా వినియోగదారుల చెంతకే హస్త కళారూపాలు అందజేయాలన్న సదుద్దేశంతో వాట్సాప్ ద్వారా కళాక్షి పేరుతో సమాచారమంది ంచనున్నారు. ఏఐ టూల్ తో రూపొందించిన ఈ కళాక్షి లింక్ లో హస్త కళా రూపాలు, వాటి తయారీ విధానం, సాంస్కృతి సంప్రదాయ నేపథ్యం వివరించారు. వాటితో పాటు ఆయా కళారూపాలు తయారు చేసే హస్త కళాకారుల గురించి సమాచారం అందిస్తారు. వినియోగదారుడికి కావాల్సిన కళారూపం, వాటి వివరాలను తెలపాలని కోరుతూ సెల్ ఫోన్ లో కళాక్షి వాట్సాప్ లింక్ లో తెలుగులో గాని, ఇంగ్లీష్ గాని టైప్ చేయగానే రెండు మూడు సెకన్ల వ్యవధిలో మొత్తం సమాచారం అందుతుంది. దీనివల్ల హస్త కళా రూపాల ప్రాముఖ్యతతో పాటు హస్త కళాకారుల నేపథ్యం కూడా వినియోగదారులకు తెలుసుకునే సౌలభ్యం కలుగుతుంది. అదే సమయంలో వినియోగదారులకు తమకు కావాల్సిన కళారూపాలను ఇంటి వద్దే ఉండి ఎంచుకునే సదుపాయం కలుగుతుంది.



తద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే హస్త కళారూపాలను డోర్ డెలివరీకి అవకాశం కలుగుతుంది.

### హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం : మంత్రి సవిత

ఏపీలో ఆయా ప్రాంతాల సాంస్కృతీ సంప్రదాయాలను తెలిపే హస్త కళలకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తద్వారా హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుం దన్నారు. ఇందుకోసం తరంగా రియల్ టైమ్ వ్యవస్థ తో పాటు కళాక్షి అనే వాట్సాప్ లింక్ ను కూడా లేపాక్షి ఎండీ విశ్వ, ఆయన బృందం రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీ ాచ్డీసీ) పేరు మీద వెబ్ సైట్ ఉందన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే వారు కోరిన కళారూపాలను అందించాలన్న ఉద్దేశంతో ఏఐ టూల్ కళాక్షి వాట్సాప్ లింక్ ను రూపొందించారన్నారు.
మొత్తం అన్ని లేపాక్షి షో రూమ్ లను రాష్ట్ర స్థాయి నుంచే పర్యవేక్షించడానికి తరంగా ఏఐ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హస్త కళలకు ప్రాచుర్యం కల్పిస్తూ, హస్త కళాకారులకు గౌరవ ప్రదజీవనం అందించాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని తరంగా రియల్ టైమ్ వ్యవస్థతో పాటు కళాక్షి వాట్సాప్ లింక్ద్ ద్వారా నెరవేర్చే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు.

# రాష్ట్రంలో ఎబోలా అలర్ట్.

## అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

అమరావతి: ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలైన కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని స్థాయిల్లో ముందస్తు చర్యలు చేపడుతోంది.విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాల్లో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీ ఆధారంగా స్క్రీనింగ్ చేస్తూ, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వెంటనే క్వారంటైన్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. విశాఖ పోర్టులో కూడా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోంది. రోడ్డు మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వచ్చే వారిపైనా నిఘా పెంచారు.
ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో వచ్చిన అనుభవాలతో ఎబోలా వైరస్ నియంత్రణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న నగరాల్లో ఐసోలేషన్ వార్డులు, టీచింగ్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా 15 పడకల వార్డులు ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన ్రాజు కిట్లు, వైరస్ పరీక్షా కిట్లు కూడా తగినంతగా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. అదేవిధంగా ాచీవీలు, ఆశా వర్కర్లకు వర్చువల్ సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్న ఆయన.. ఎబోలా లక్షణాలు, జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం అందిస్తున్నామని స్పష్టం చేశారు.

ఆఫ్రికా దేశాలకు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత మూడు వారాల్లో ఆఫ్రికా దేశాల నుంచి వచ్చిన వారు ఆరోగ్య పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య అధికారులను సంప్రదించాలని మంత్రి సత్యకుమార్ కోరారు.



# ఎబోలా'పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం!

**● కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు**
**● విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి!**
**● అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు**
**● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

మనుసులోమాట మే 24 అమరావతి :మే 25

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ విస్తృతి, కేసులు, మరణాల నమోదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ముఖ్యశీగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో 'ఏబోలా' వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీచేసిన హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్న ప్రత్యేక మార్గదర్శకాలు, సలహాలు, సూచనల ఆధారంగా 'ఎబోలా' వైరస్ వ్యాప్తి, కేసులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిద్దంగా ఉందని మంత్రి ప్రకటించారు. ఆఫ్రికాలోని కాశీగో, ఉగాండా దేశాల్లో ఎబోలా తీవ్రత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో సదరు దేశాల నుంచి రాష్ట్రంలోనికి వైజాగ్, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా వచ్చే ప్రయాణికులు, పర్యాటకులను (ట్రావెల్ హిస్టరీ ఆధారంగా) వైరస్ నిర్ధారణ పరీక్షలు చేసే విషయంలో ఎయిర్ పోర్ట్ అథార్టీ, సదరు జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వ యంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. వైరస్ లక్షణాలు కలిగిన వారిని వెంటనే క్వారంటైన్ చేసి, పక్కనున్న వారికి కూడా వెంటనే వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. విశాఖ ఓడరేవు అధికారులతో కూడా మాట్లాడి, ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. విమానాల ద్వారా కాకుండా రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారి విషయంలోనూ అవసరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎబోలా వైరస్ పీడిత దేశాల నుంచి దేశంలోని వచ్చే ప్రయాణికుల వివరాలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, ఇందుకు అనుగుణంగా అవసరమైన సమాచారాన్ని సదరు రాష్ట్రాలకు పంపుతోందని తెలిపారు. కొవిడ్ హయాంనాటి అనుభవాలు దృష్టిలో పెట్టుకుని 'ఏబోలా' విషయంలో ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితులు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో-ాచీవీ,-ాంప్తు వర్కర్ల నుంచి స్థాయి నుశీచి అందర్నీ 'వర్చువల్' సమావేశాల ద్వారా అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు.

### ఐసోలేషన్ వార్డులు సిద్ధం!

అంతర్జాతీయ విమానాశ్రయాల నగరాల్లోని టీచింగ్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసే 'ఐసోలేషన్' వార్డుల్లో 15 పడకల చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి వస్తున్న సమాచారాన్ని జిల్లాలకు పంపుతూ అందర్నీ అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. పీపీఈ , వైరస్ నిర్ధారణ పరీక్షల కిట్లు తక్షణ అవసరాలకు సరిపడ ఉన్నాయని తెలిపారు.

### ప్రయాణాలు చేయకపోవడం మంచిది!

కేంద్ర ప్రభుత్వం జారీచేసిన అడ్వయిజరీ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప, కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు ప్రయాణించొద్దని మంత్రి శ్రీ స త్యకుమార్



విజ్ఞప్తిచేశారు. గత మూడు వారాల కిందట ఎబోలో ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన వారు అనారోగ్యంగా ఉంటే జిల్లా అధికారులకు సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి ప్రజలకు సూచించారు. దీనివల్ల అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

### లక్షణాలు!

ఎబోలా (బుండిబుగ్యో) వైరస్ కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాల్లోని అనేకమందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం కష్టం. వైరస్ సోకిన వారికి కొన్నివారాలపాటు లక్షణాలు బయటపడవు. దీనివల్ల ఎక్కువ మందికి తక్కువ వ్యవధిలో సోకే అవకాశం ఉంది. సాధారణ జ్వరం, అకస్మాత్తుగా జ్వరం పెరిగిపోవడం, శరీరం మొత్తం బలహీనంగా అనిపించడం, తీవ్ర తలనొప్పి, గొంతునొప్పి, కండరాల నొప్పులు, రోజురోజుకి నొప్పులు తీవ్రమవుతుండటం, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, కళ్ల ఎర్రబారడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ బారినపడిన వారిలో కనిపిస్తున్నాయి.

# పంట కాలువలను పరిరక్షించుకోవాలి:ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం 24 మే :మనుసులోమాట

పంటకాలువల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో బక్లిస్ డ్రైన్ పూడిక తీత కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు పంట కాలువలు, మురుగు బోదెలు తదితరాలను ఆక్రమిస్తే నీటి పారుదల వ్యవస్థ నాశనమవు తుందని అన్నారు.వందల ఎకరాలు మునిగి పోయి రైతులు తీవ్రంగా నష్ట పోతారని అన్నారు. తాత్కాలిక పరిహారం ఇవ్వటంకంటే సమస్య ను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో ఉండాలని,పంట కాలువలవ్యవస్థ ను పరిరక్షించుకోవాలని అన్నారు.ఈ కాలువలను ఆక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు.అక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గ చివరి ప్రాంతంలో ఉన్న పడమర విప్పర్రు గ్రామం పంట కాల్వల అక్రమణల కారణంగా తరచుగా ముంపునకు గురవుతుందని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా రూ.40 లక్షల అంచనా వ్యయంతో 7కిలోమీటర్ల పొడవున బక్లిస్ డ్రైన్ లో పూడిక తొలగింపు పనులను ఈరోజు ప్రారంభించామని అన్నారు.అత్యంత వేగంగా ఈపనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.వర్షాలు ప్రారంభమయ్యే లోపు పూడిక తీత పూర్తి కాకపోతే ప్రయోజనం ఉండదని అన్నారు.పూడిక తీత ద్వారా తవ్విన మట్టిని ఎవరికి అవసరమైనా తీసుకువెళ్ళవచ్చని తెలియజేశారు.గ్రామంలో



పూర్తిస్థాయిలో ముంపునివారణకు పంది కోడు డ్రైన్ కూడా బాగుచేయవలసి ఉందని అన్నారు. ఈ అంశంపై పొరుగున ఉన్న ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మ రాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళికృష్ణంరాజు లతో చర్చించామని తెలిపారు.త్వరలోనే నిధులు మంజూరవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి,పసల అచ్యుతం, మైలవరపు పెద్దబాబు, పాలూరు వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, గట్టెం నాని, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, శంకు హరి, పసల శ్రీకృష్ణ, కందులపాటి బాలకృష్ణ,శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ విజన్ తో, దేశానికే ఆదర్శంగా నిడమర్రు మోడల్ స్కూల్.....!!!

**● మంత్రి,మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గం,నిడమర్రులో అంతర్జాతీయ ప్రమాణాలతో తొలి మోడల్ స్కూల్**

**● నిడమర్రులో అంతర్జాతీయ ప్రమాణాలతో తొలి మోడల్ స్కూల్ కు నారా లోకేష్ ఆదేశాలమేరకు అంకురార్పణ జరిగి పనులు పూర్తి అయ్యాయి**

**● 5.2 ఎకరాల విస్తీర్ణం లో సుమారు 16కోట్ల రూపాయలతో నిడమర్రు జెడ్పి హైస్కూల్ ప్రాంగణం లో అభివృద్ధి పనులను ఆధునికత జోడించి,ఆధునాతన సౌకర్యాలతో భవనాలు పూర్తి చేశారు**

మనుసులోమాటే 24అమరావతి మే 25:
సౌకర్యాలు ఇలా.. తరగతి గదుల్లో గ్రీన్బోర్డు, చార్ట్ బోర్డులు, డిజిటల్ పాఠాలు వినేలా ఐఎఫ్ఎ ప్యానల్,మోడరన్ టేబుల్స్, ఛైర్స్ ఫుట్బాల్ కోర్టు, దాని చుట్టూ 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఫ్లడ్ లైట్లు, హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాలకు మల్టీస్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం సుమారు 400 మంది విద్యార్థులు వీక్షించే విధంగా యాంపీ థియేటర్ తోపాటు సైన్స్ మ్యూజియం ' చుట్టూ పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా 500 మందికి సరిపడే డైనింగ్ హాల్, తాగునీటి ఆర్వో ప్లాంట్, స్కూల్ పరిసర ప్రాంతాల చుట్టూ 40 సీసీ కెమెరాలు ఇంటర్నేషనల్ ఫిజిక్స్, బయాలజీ బ్లాక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్లు, ఆటల్ టింకరింగ్ ల్యాబ్, గ్రంథాలయం. పూలు, పండ్లు, కూరగాయల మొక్కలతో కిచెన్ గార్డెన్,ప్రత్యేక పార్కింగ్ స్థలం,చిన్నారులకు ఏడు రకాల ఆట పరికరాలతో చిల్డ్రన్స్ పార్కు అధ్యాపకులకు లిఫ్ట్ సౌకర్యం.పాఠశాల ప్రాంగణం - ఈ పాఠశాల మొత్తం 5.02 ఎకరాల స్థలంలో ఉంటుంది. రూ.16 కోట్ల నిధు లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఏ-బ్లాక్లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థుల కోసం 28 గదులు నిర్మించారు.ం ప్రిన్సిపల్ రూం,స్టాఫ్ రూమ్ వంటివి ఏర్పాటు చేశారు. బీ బ్లాక్లో 9 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తారు. ఇందుకోసం 12 గదులు ఉన్నాయి. ఈ బ్లాక్ లో మరుగుదొడ్ల సౌకర్యం కూడా కల్పించారు.
౨ ఒకటి, రెండో తరగతి చిన్నారులను ఆకట్టుకునేలా, చదువుపై ఆసక్తి పెరిగేలా గోడలపై బొమ్మలు వేయించారు.సాంకేతికత



ఆధారిత బోధనతో ఈ పాఠశాల విద్యారంగంలో కొత్త దిశను చూపుతోంది.

# రాష్ట్ర ఎపీఎస్ఎఫ్టీవీటీడీసీ చైర్మన్ గా పి. భరత్ భూషణ్ ప్రమాణ స్వీకారం

మనుసులోమాట మే 24అమరావతి :మే 25
కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, సినీ రంగంపై ఉన్న ప్రేమతో, ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో తనకు పూర్తి సహకారం అందించారని, అందుకు వారికి జీవితకాలం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్ ల సహకారంతో ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర రంగ అభివృద్ధికి, సినీ పరిశ్రమ విస్తరణకు తన వంతు బాధ్యతగా పూర్తి కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిక్కాల మెహర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సినిమా పరిశ్రమ పురోగతి సాధిస్తుందన్నారు. ఒకప్పుడు తమిళనాడు, ఆ తర్వాత హైదరాబాద్కు తరలివెళ్లిన చిత్ర పరిశ్రమను, మళ్లీ ఆంధ్రప్రదేశ్లో ఒక మంచి "ఫిలిం ఫ్రెండ్లీ" వాతావరణం కల్పించేందుకు ఈ బోర్డుని ఎంపిక చేశారని తెలిపారు. రాష్ట్రంలో సినిమా మౌలిక వసతుల అభివృద్ధి చేయడంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని చెప్పారు. గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతోనే తాను ఈ బోర్డులోకి వచ్చానన్నారు.

రాష్ట్ర సినిమాటోగ్రఫీ మరియు సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో కళలు, సినిమా, నాటకం మరియు టీవీ రంగాలకు ఎలాంటి ప్రోత్సాహం లభించలేదని, ఈ రంగాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వంలో రాష్ట్రంలో కళల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

గతంలో నిలిచిపోయిన నంది అవార్డుల ప్రకటన, నంది నాటకోత్సవాలను మళ్లీ ప్రారంభించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ బలోపేతం చేసే విధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ పి. భరత్ భూషణ్, వైస్ చైర్మన్ చిక్కాల మెహర్ రమేష్, బోర్డు డైరెక్టర్ల ఆధ్వర్యంలో తెలుగు సినీ, నాటక, టీవీ రంగాల అభివృద్ధికి సరికొత్త కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. అరకు వ్యాలీ, మారేడుమిల్లి, తిరుపతి, అమరావతి వంటి అద్భుతమైన లొకేషన్లు ఏపీలో ఉన్నాయని, కేవలం తెలుగు చిత్రాలే కాకుండా తమిళ్, బెంగాలీ చిత్రాలు కూడా ఇక్కడ షూటింగ్స్ జరుపుకుంటున్నాయని చెప్పారు. రాష్ట్రంలో షూటింగ్ లొకేషన్లకు కొదవలేదని, అయితే సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్ థియేటర్లు వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడానికి నిర్మాతలు, సినీ పెద్దలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు సినిమా పరిశ్రమకు కీలక కేంద్రంగా ఉన్న విజయవాడకు, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చలన చిత్ర రంగంలో మళ్లీ పూర్వవైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్గా నియమితులైన పి. భరత్ భూషణ్, వైఎస్ చైర్మన్ గా చిక్కాల మెహర్ రమేష్,



సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్. విశ్వనాథన్, కమిటీ డైరెక్టర్లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1975లో ప్రారంభమైన ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర విభజన అనంతరం 2017లో నవ్యాంధ్రలో అంబికా కృష్ణ చైర్మన్షిప్లో తిరిగి ఏర్పాటైన విషయాన్ని గుర్తుచేశారు.

# ఎర్రగూడూరు తెలుగు గంగా బ్రిడ్జిపై నాణ్యత లోపాలు

## -కే.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు)

మనుసులోమాట పాములపాడు:- పాములపాడు:- పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామం వద్ద తెలుగు గంగ బ్రిడ్జిపై నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కే.అంకన్న ఎర్రగూడూరు వద్ద తెలుగు గంగ బ్రిడ్జిపై పి ఎస్ కే కంపెనీ వారు వేసిన నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి రోడ్డును పరిశీలించగా కాంక్రీట్ పోయి, లోపల ఉన్న కడ్డీలు బయటపడి రోడ్డు పాడవుతూ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నన్నూరు చెక్పోస్ట్ నుండి ఆత్మకూరు రైస్ మిల్లుల వరకు పి ఎస్ కే కంపెనీ వారు వేసిన జాతీయ రహదారి నిర్మాణాల నాణ్యతను అధికారులు పట్టించుకోకపోవడం వలన అక్కడక్కడ ఇటువంటి నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డును నేషనల్ హైవే అధికారులు పరిశీలించి, ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో కంపెనీవారు నాణ్యతగా వేసే విధంగా చూడాలని కోరారు.

ఎర్రగూడూరు తెలుగు గంగ బ్రిడ్జి యొక్క ప్రాముఖ్యత జాతీయ మాల మహానాడు కలబండి.అంకన్న మాట్లాడుతూ ఎర్రగూడూరు దగ్గర తెలుగు గంగ బ్రిడ్జి దగ్గర.. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా అనేక వినాయక విగ్రహాలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు వినాయక విగ్రహాలు నిమజ్జనం ప్రతి సంవత్సరం చేస్తారు. మరియు ఇదే నూతన బ్రిడ్జి మీదుగా కర్నూలు నుండి విజయవాడ కి భారీ మెట్రిక్ టన్నుల లోడ్ లతో వస్తూ ఉంటాయి. కాబట్టి ఇలాంటి వి జరిగినప్పుడు. నాణ్యత లోపం వలన ఏదైనా జరగరాని సమస్య జరిగితే బ్రీడ్ కి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు అమాయకపు ప్రజలను ఇలా బ్రిడ్జి లలో ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు.

భానుముక్కల టర్నింగ్ దగ్గర హైవే వారు మూసివేసిన రహదారినీ వెంటనే తొలగించాలి- వారి ప్రయాణాన్ని సురక్షితం చేయాలి ..

భానుముక్కల టర్నింగ్ దగ్గర హైవే వారు నిత్యం భానుముక్కల ప్రజలు అందరూ కలిసి ప్రతి రోజు ప్రయాణిస్తుంటారు. కాబట్టి హైవే వారు మూసినటువంటి రహదారిను వెంటనే తొలగించాలన్నారు. నేషనల్ హైవే అధికారులు, పి ఎస్ కే కంపెనీ వారు ప్రజలు ఇబ్బందులు కలుగ కుండా చూడాలని కోరడమైనది.



అంతేకాకుండా ఎప్పటి నుండో పూర్వం నుండి కూడా ఇక్కడ బస్ స్టాప్ ఉన్నదన్నారు. ఇక్కడ ఒక భానుముక్కల ఒక్కటే కాదు బానకచర్ల , వేంపెంట, వెలుగోడు, నంద్యాల వరకు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారనీ మరియు మజారా గ్రామాలు కలిసి ఉన్నాయన్నారు. కాబట్టి ఇది ఇలాగే ఉంటే బారి ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఈ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి అంకన్న కోరడమైనది.

# సజావుగా యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు..

**- : పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు -2026 నిర్వహణ పరిశీలకులు గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..**





అనంతపురంమనుసులోమాట

అనంతపురం...- జిల్లాలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు పి ఎస్ సి) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు - 2026ని సజావుగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 7 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో జరిగిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనర్ మరియు అనంతపురం జిల్లాలో యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు -2026 నిర్వహణ పరిశీలకులు గంధం చంద్రుడు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జీసస్ నగర్ లోని ఎస్.వి. డిగ్రీ ఽ పిజి కళాశాలలో, జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు కేంద్రాలను, భైరవ నగర్ లోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, క్లాక్ టవర్ సమీపంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో, ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన పరీక్షలను పరిశీలకులు పరిశీలించి పరీక్షల సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.

- అలాగే నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మరియు కెఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షల కోసం తీసుకున్న పకడ్బందీ చర్యలు, సదుపాయాల కల్పనపై జిల్లా కలెక్టర్ ఆరా తీసి సజావుగా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మరియు ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలల్లో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తనిఖీ చేశారు. జిల్లాలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను సజావుగా నిర్వహించడం జరిగింది. అనంతరం జవాబు పత్రాలను తపాలా శాఖ ద్వారా పటిష్టమైన బందోబస్తుతో అనంతపురం నుంచి ఢిల్లీకి తరలించడం జరిగింది అని తెలియజేశారు.

# టెలికాం రంగం అభివృద్ధి దశగా అడుగులు

---టెలికం అడ్వైజరీ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు

---కమిటీ సభ్యులుగా హాజరైన రాయల్ మురళి, ముత్యాల సాయినాథ్



అనంతపురం ఉమనుసులోమాట మ్మడి అనంతపురం జిల్లా ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి.కె పార్థసారథి సూచనల మేరకు టెలికం అడ్వైజరీ కమిటీ సమావేశం నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగింది... ఈ సమావేశానికి టెలికాం జనరల్ మేనేజర్ ముజీబ్బాషా అధ్యక్షత వహించారు... కమిటీ సభ్యులు కంతా రాయల్ మురళి, సాయినాథ్, రామ బ్రహ్మయ్య, రామ్మోహన్ లు కమిటీ సభ్యులుగా హాజరయ్యారు... జిల్లాలో 13వేల ల్యాండ్ లైన్ కనెక్షన్లు ఉన్నాయని జిఎం సభ్యులకు వివరించారు... అలాగే 340 సెల్ టవర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు... అదనంగా 76 సెల్ టవర్లు అవసరమవుతాయని ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వివరించారు... ఈ సందర్భంగా కమిటీ మెంబర్ రాయల మురళి మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఇద్దరు ఎంపీలు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని ఆయన అభినందించారు... ప్రతిపాదనలు కూడా వెంటనే కార్యరూపం దాల్చినున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు... ఏ సెల్ టవర్ అందని మారుమూల గ్రామాలను ఎంపిక చేసి అక్కడ టవర్లు ఏర్పాటు చేస్తే ఆ గ్రామాల అభివృద్ధికి మనము ఎంతో దోహదం చేసిన వారమవుతామని ఈ సందర్భంగా రాయల్ మురళి పేర్కొన్నారు...కొత్తగా గుత్తి మండలం పి. ఎర్రగుడి, కళ్యాణదుర్గం, రొల్ల తదితరచోట్ల సెల్ టవర్లు ఏర్పాటు చేయనున్నారు...

మనసులో మాట
KANCHARLA
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
సోమవారం 25 మే 2026


# పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేస్తాం!

- కేసీఆర్ ప్రజలకు ద్రోహం చేశాడు
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు వేగవంతం
- కులగణనతో వెనుకబడిన వర్గాలకు న్యాయం
- మంత్రి వాకిటి శ్రీహరి

02



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

**75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం**

- ఇప్పటివరకు రూ. 8,749 కోట్ల చెల్లింపులు
- రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోళ్లు
- మే 25 నుంచి 'మహిళా సంక్షేమ వారం'
- మంత్రులు ఉత్తమ్, భట్టి, సీతక్క సమీక్ష




రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, దళారుల చేతిలో రైతులు మోసపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ నుండి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు రూ. 8,749 కోట్ల మద్దతు ధరను నేరుగా అందించామని వెల్లడించారు. ఇదే సమయంలో మే 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా సంక్షేమ వారోత్సవాలను' ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు.

వివరాలు 4లో..



# మంత్రి విశ్వనాథన్‌ను సత్కరించిన సీఎం

తమిళనాడు రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. విశ్వనాథన్ ఆదివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి విశ్వనాథన్‌ను శాలువాతో సత్కరించిన సీఎం రేవంత్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు నిరంతరం కొనసాగుతాయని, పరస్పర సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమిళనాడు మంత్రి విశ్వనాథన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

-హైదరాబాద్, మనసులో మాట ప్రతినిధి

వివరాలు 3లో..

# రేవంత్ రెడ్డికి మోదీ ఆఫర్!

వివరాలు 5లో..



**భవిష్యత్తులో సీఎం పశ్చాత్తాపపడొచ్చు**

## కేంద్ర కేబినెట్‌లోకి ఈటెల, అరవింద్?

### ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ ఒక చాన్స్ ఇచ్చారంటూ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతున్నాయి. మోదీ ఇచ్చిన ఆఫర్ పై భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడొచ్చని, అది ఏక్ నాథ్ షిండే తరహా ఆఫర్ కావచ్చని పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్ విస్తరణ ప్రచారం వేళ పార్టీ అధ్యక్ష పదవి రేసు, అంతర్గత పరిణామాలపై ఆయన స్పష్టతనిచ్చారు.

# సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక



- ప్రజల చుట్టూ తిరిగేవారికే టికెట్లు!
- నేతల చుట్టూ తిరిగితే సీట్లు రావు
- అంబర్‌పేట బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు

03

# బీసీ గురుకుల సీట్ల కేటాయింపు!

**జూనియర్, డిగ్రీ కాలేజీల తొలి దశ ఫలితాలు విడుదల**

**ఈ నెల 30 వరకు కాలేజీల్లో చేరాలి**

**వెబ్‌సైట్‌లో వివరాలు వెల్లడించిన కార్యదర్శి సైదులు**

**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యా సంస్థ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను జూనియర్ ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల అడ్మిషన్ల మొదటి దశ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు వివరాలు వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఫలితాలను, తమకు కేటాయించిన కాలేజీల వివరాలను సంస్థ అధికారిక వెబ్‌సైట్ల ద్వారా పరిశీలించుకోవచ్చని తెలిపారు. పదో తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగానే, ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఈ సీట్లను కేటాయించినట్లు స్పష్టం చేశారు.

**ఈ నెల 30 లోగా చేరాలి**

సీట్లు పొందిన విద్యార్థులు తమకు కావాల్సిన అన్ని రకాల అసలు ధృవీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని కార్యదర్శి సూచించారు. ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత కాలేజీలకు వెళ్లి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువు దాటితే సీటు పొందే అవకాశం కోల్పోతారన్నారు. అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాలు, సందేహాల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఫోన్ నెంబర్ 040-23328266 లో సంప్రదించవచ్చని బడుగు సైదులు తెలిపారు.

# సుడా చైర్మన్‌గా పువ్వాళ్ల దుర్గాప్రసాద్!

**గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఖాదర్ బాబా**

**అభినందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**ఖమ్మం, మే 24 (మనసులో మాట):** స్తంభాద్రి పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వీరిద్దరూ తమ సుదీర్ఘ అనుభవంతో జిల్లా ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తూ ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సంస్థల బలోపేతానికి, వనరుల కొరత లేకుండా చూడటానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మంత్రులతో పాటు తాను కూడా వీరికి నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తల త్యాగాలే పునాది**

గత పదేళ్ల కష్టకాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకుని నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని ఈ ప్రజా ప్రభుత్వం గుర్తుపెట్టుకుంటుందని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. అర్హులైన వారందరికీ భవిష్యత్తులో తగిన గౌరవం, పదవులు కల్పిస్తామన్నారు. నాడు కొందరు నేతలు పార్టీ వీడినా, కాంగ్రెస్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడిన కార్యకర్తల త్యాగాల వల్లే నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం సాధ్యమైందని కొనియాడారు. కార్యకర్తల కష్టాన్ని ఈ ప్రభుత్వం ఎన్నటికీ మరువదని స్పష్టం చేశారు.

# పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేస్తాం!

- కేసీఆర్ ప్రజలకు ద్రోహం చేశాడు
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు వేగవంతం
- త్వరలోనే భూసేకరణ ప్రారంభం
- కులగణనతో వెనుకబడిన వర్గాలకు న్యాయం
- మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించిన కేసీఆర్, ఆ తర్వాత మాట తప్పి పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడని రాష్ట్ర క్రీడలు, పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి ఖచ్చితంగా న్యాయం చేస్తాడన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కలను సాకారం చేయడానికి నిధులు మంజూరు కావడం వెనుక ఎమ్మెల్యే శంకర్ కృషి ఎంతో ఉందన్నారు.

**గత ప్రభుత్వంపై నిప్పులు**

పర్యావరణ అనుమతులు లేకుండా, భూసేకరణ జరపకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసిందని మంత్రి శ్రీహరి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. 58 వేల కోట్లు మంజూరైతే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి, మిగతావి అవినీతికి వాడుకున్నారని ఆరోపించారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు పనుల్లో ముందడుగు వేస్తామని, భూసేకరణ పూర్తి చేసి పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

**కులగణనతో కొత్త వెలుగు**

జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వగా, ఈ విడత అదనంగా మరో రెండు వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీ వేం నరేందర్ రెడ్డికి ఘన సన్మానం!

**హనుమకొండలో కాంగ్రెస్ ఆత్మీయ సభ**

**సీఎం రేవంత్ విజయాల్లో నరేందర్ రెడ్డి పాత్ర కీలకం**

**రాజ్యసభలో ప్రజా గళం వినిపిస్తారు: మంత్రి కొండా సురేఖ**



**హనుమకొండ, మే 24 (మనసులో మాట):** హనుమకొండ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ సెంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది. ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగడంలో, పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించడంలో వేం నరేందర్ రెడ్డి సూచనలు, సలహాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. రాబోయే రోజుల్లో వరంగల్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఆయన మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, నిధుల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రస్తావిస్తూ మంత్రి సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వేం అన్న సాధారణంగా చాలా మౌనంగా ఉంటారు. కానీ సరైన అంశం వచ్చినప్పుడు అనర్గళంగా మాట్లాడే గొప్ప సామర్థ్యం ఆయన సొంతం" అని కొనియాడారు. అదే పట్టుదలతో రాజ్యసభలోనూ తెలంగాణ ప్రజల సమస్యలను, రాష్ట్ర హక్కులను బలంగా వినిపిస్తూ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా రాణిస్తారని ఆశిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# రేవంత్‌పై జీవన్‌రెడ్డి విమర్శలు

**ధాన్యం కొనుగోళ్లపై ఆగ్రహం**

**హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారత్ రాష్ట్ర సమితి జనరల్ సెక్రటరీ జీవన్‌రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందాల పోటీలు, ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై ఉన్న ఆసక్తి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో కనిపించడం లేదని మండిపడ్డారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వర్షాలు పడే అవకాశం ఉండటంతో రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో ప్రభుత్వం ఇతర కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి పెడుతోందని జీవన్‌రెడ్డి విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కాపాడాలంటే రైతులకు న్యాయం చేయాల్సిందేనని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితిపై ప్రభుత్వం నిజమైన దృష్టి పెట్టాలని జీవన్‌రెడ్డి సూచించారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర, సకాలంలో కొనుగోలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. రైతుల సమస్యలను విస్మరిస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.









# తమిళనాడు ప్రభుత్వానికి పూర్తి సహకారం!

- సీఎం రేవంత్, మంత్రి పొంగులేటితో తమిళనాడు మంత్రి విశ్వనాథన్ భేటీ
- ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలపై హామీ

**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహాయసహకారాలు అందిస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి పి. విశ్వనాథన్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ

తమిళనాడు రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. విశ్వనాథన్ జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి విశ్వనాథన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు నిరంతరం కొనసాగుతాయని ముఖ్యమంత్రికి తమిళనాడు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### మంత్రి పొంగులేటి నివాసంలో సన్మానం

అనంతరం మంత్రి పి. విశ్వనాథన్ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పుష్పగుచ్ఛాలు అందజేసి గౌరవించుకున్నారు. వేలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి తమిళనాడు మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న పి. విశ్వనాథన్‌ను శాలువా, పూల మొక్కతో మంత్రి పొంగులేటి ఘనంగా సన్మానించారు.

### 59 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక మైలురాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, తమిళనాడులో దాదాపు 59 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత ప్రజాసేవ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశ్వనాథన్ నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక

- ప్రజల చుట్టూ తిరిగేవారికే టికెట్లు!
- నేతల చుట్టూ తిరిగితే సీట్లు రావు
- అంబర్‌పేట బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- గ్రేటర్ ఎన్నికల వేళ మారుతున్న రాజకీయాలు

**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం వేళ అధికార రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త పథకాలు, నిర్ణయాలు అమలు చేసేందుకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ సరికొత్త వ్యూహాలతో నిరంతరం ప్రజల్లోకి వెళ్తోంది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీలన్నీ పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

### నాయకుల చుట్టూ తిరిగితే లాభం లేదు

అంబర్‌పేట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ టికెట్ల కేటాయింపుపై స్పష్టమైన ప్రకటన చేశారు. కేవలం పెద్ద నాయకుల చుట్టూ, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగే వారికి ఈసారి సీట్లు దక్కవని తేల్చి చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలపై పోరాడే వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరికీ ముందస్తుగా టికెట్ల వాగ్దానాలు చేయలేమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఎవరు ఎక్కువ కష్టపడతారో, పార్టీ సభ్యత్వ నమోదును గట్టిగా చేస్తారో వారిని మాత్రమే అభ్యర్థులుగా గుర్తిస్తామన్నారు.

### సర్వేల ఆధారంగానే సీట్లు

గత ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని ఈసారి బీఆర్ఎస్ ముందస్తుగా అప్రమత్తమైంది. సిట్టింగ్‌ల విషయంలోనూ క్షేత్రస్థాయి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజలతో బలమైన సత్సంబంధాలు ఉన్నవారికే టికెట్లు దక్కుతాయని, పార్టీ పరంగా, ప్రజల పరంగా ఎవరికి ఎక్కువ



ఆదరణ ఉందో సర్వేల ద్వారా తెలుసుకొని... తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై గట్టిగా నిలబడే నాయకత్వానికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సీట్ల విషయంలో ముందస్తుగా ఎవరూ ఆశలు పెట్టుకోవద్దని, పూర్తి స్థాయి సమాచారంతో గెలిచే అవకాశం ఉన్నవారికే సీటు ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతు గోస యాత్ర ప్రారంభం

### వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ కార్యక్రమం

### రేవంత్‌రెడ్డిపై రఘునందన్‌రావు విమర్శలు

### రైతులతో నేరుగా మాట్లాడతామన్న బీజేపీ

**హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రేపటి నుంచి “రైతు గోస – బీజేపీ భరోసా” పేరుతో ప్రత్యేక యాత్ర చేపట్టనున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతుల సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయాలను ప్రత్యక్షంగా పరిశీలించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తోందని రఘునందన్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు జరిగిందని ప్రభుత్వం చెబుతోందని, అయితే నిజంగా ఆ స్థాయిలో కొనుగోళ్లు ఎక్కడ జరిగాయో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన నివేదికలను మాత్రమే నమ్మి ప్రజలకు తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఏదైనా జిల్లాకు వెళ్లి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడితే అసలు పరిస్థితులు తెలుస్తాయని రఘునందన్‌రావు సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియడం లేదన్నారు. వడ్ల కొనుగోళ్లలో ఆలస్యం, తేమ శాతం పేరుతో ఇబ్బందులు, చెల్లింపుల జాప్యం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ యాత్రలో రైతులతో నేరుగా మాట్లాడించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయటపెడతామని ఆయన తెలిపారు. తమ ఉద్దేశ్యం రాజకీయాలు చేయడం కాదని, రైతుల సంక్షేమం కోసం పోరాడటమే లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని రఘునందన్‌రావు విమర్శించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం నిజమైన చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ఈ యాత్రలో పాల్గొని రైతుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్తాయని రఘునందన్‌రావు తెలిపారు. అన్నదాతల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.





# నల్గొండ డాక్టర్ సెల్ చైర్మన్‌గా ఫణి కుమార్!

**ప్రముఖ కార్డియాలజిస్ట్‌కు కీలక బాధ్యతలు**

**నియామక పత్రం అందజేసిన పీసీసీ నాయకత్వం**

**కాంగ్రెస్ శ్రేణుల హర్షం**

**నల్లగొండ, మే 24 (మనసులో మాట):** నల్గొండ జిల్లాకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చకిలం ఫణి కుమార్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ వైద్య, ఆరోగ్య విభాగంలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయనను నల్గొండ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్‌గా నియమిస్తూ పీసీసీ నాయకత్వం అధికారిక నియామక పత్రాన్ని అందజేసింది. డాక్టర్ చకిలం ఫణి కుమార్ వైద్య రంగంలో విశేష అనుభవం కలిగి ఉండగా, పార్టీ ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు, వైద్య రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

- 75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం
- ఇప్పటివరకు రూ. 8,749 కోట్ల చెల్లింపులు
- మే 25 నుంచి 'మహిళా సంక్షేమ వారం'
- మంత్రులు ఉత్తమ్, భట్టి, సీతక్క సమీక్ష




**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ నుండి ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం నుండి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

రాష్ట్రంలో ఈ సీజన్ లో 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి సాగు జరిగిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈసారి 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి రైతులకు కనీస మద్దతు ధర కింద రూ. 8,749 కోట్లను విడుదల చేశామని వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బంది కలగకుండా 21 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. తాలు, తరుగు పేరుతో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి రైతులకు వేగంగా నగదు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన సేకరించాలని ఆదేశించారు. ప్రతికూల, తప్పుడు వార్తలను అధికారులు వెంటనే ఖండించి వాస్తవాలను ప్రచారం చేయాలని సూచించారు.

## వెంటనే నగదు చెల్లింపులు

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో రైతులు ధాన్యం డబ్బుల కోసం నెలల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే చెల్లింపులు జరుపుతోందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. వాయు కాలుష్య నివారణలో భాగంగా వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

## మే 25 నుంచి మహిళా సంక్షేమ వారం

ధాన్యం సమీక్ష అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఉన్నతాధికారులతో కలిసి మరో కీలక సమావేశం నిర్వహించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుండి 30వ తేదీ వరకు 'మహిళా సంక్షేమ వారం' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల స్థాయిల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. మహిళల భద్రత, పోష్ చట్టంపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళా మండల సమాఖ్యల ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. 'ఉల్లాస్' జూతీశీస్త్రతీఖుఎ స్థానంలో కార్యక్రమం, 'అమ్మ మాట – అంగన్వాడి బాట' లాంటి వినూత్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి రాం నారాయణ**

**ఘనంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా 3వ మహాసభ**



**భద్రాద్రి కొత్తగూడెం :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. టియూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ పూర్వ అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విరహాత్ మాట్లాడుతూ 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గలిగిన జర్నలిస్టు యూనియన్ సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఆ నాటి నుండి నేటి వరకు యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన యూనియన్ గా ఉందని, దేశంలోనే నెంబర్ వన్ సంఘంగా ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రం వ్యాప్తంగా ఇప్పటికే 47 వేల అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధి అయిన జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైందని, అలాంటి వృతి కొందరి కారణంగా దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తికే కళాంకాన్ని తెచ్చే కలుపు మొక్కల భరతం పట్టాలని చెప్పారు. సమాజాన్ని జాగృతం చేయాలనే తపన జర్నలిస్టుల మదిలో అనునిత్యం ఉండాలని, అలాంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్ల్యూజే (ఐజేయు) నిత్యం ముందడుగులో ఉంటుందని, వృత్తిలో ఎదురయ్యే ఆటుపోట్లకు జర్నలిస్టులు భయపడకుండా నిజాన్ని నిర్భయంగా బహిర్గతం చేయాలన్నారు. కత్తిమీద సాములాంటిది ఇ జర్నలిస్టు వృత్తని, అలాంటి జర్నలిస్టులు సమాజ మేలుతో పాటు తమ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేయాలని టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కే రామ్నారాయణ అన్నారు. అనగారిన వర్గాల గొంతుకగా జర్నలిస్టులు ఉన్నారని, అలాంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల కోసం యూనియన్ తొలినాళ్ల నుండి రాజీలేని పోరాటం సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నోచుకోక పోవడంతో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్మంతర వద్ద మన గళం వినిపించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డితో కలిసి యూనియన్ అధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించామని, వాటి పరిష్కారానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి సాగుతోందని, నూతనంగా ఏర్పాటైన జిల్లా కార్యవర్గం ప్రతీ మూడునెలలకోసారి సమావేశాలు , సెమినార్లు నిర్వహించుకోవాలని, నానాటికి పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకుని వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు. ఒకప్పుడు ఎంతో గౌరవప్రథమైన జర్నలిజం వృత్తి ఇప్పుడు పరుదులు దాటుతోందని, తద్వారా అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్త సేకరణ విషయంలో నేడు అనేక సవాళ్లను జర్నలిస్టులు ఎదుర్కోవాల్సి వస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీ విషంయంలో పరుదులు విధిస్తోందని, కాని ప్రభుత్వంలోని పెద్దలు ప్రజా ధనాన్ని ఎలాంటి పరుదులు లేకుండా ఇష్టాను సారంగా ఖర్చు ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఎలు సహకరించాలని, రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా యూనియన్ బలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ బివి రమణారెడ్డి , రామారావు, ఆనంద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్‌రెడ్డికి మోదీ ఆఫర్!

- భవిష్యత్తులో సీఎం పశ్చాత్తాపపడొచ్చు
- కేంద్ర కేబినెట్‌లోకి ఈటెల, అరవింద్?
- ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** తెలంగాణ బీజేపీలో రోజురోజుకూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు కేంద్ర మంత్రివర్గంలో, మరోవైపు పార్టీలో మార్పుల దిశగా కసరత్తు జరుగుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ తరుణంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఒక ప్రైవేట్ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ప్రధాని మోదీ ఆఫర్ ఇస్తే ఎవరూ కాదనలేరని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మోదీ ఒక చాన్స్ ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించడం కలకలం రేపుతోంది.

## షిండే తరహా ఆఫర్?

మోదీ ఇచ్చిన ప్రతిపాదన విషయంలో భవిష్యత్తులో రేవంత్‌రెడ్డి పశ్చాత్తాపపడొచ్చని అరవింద్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన రాజకీయ పరిణామాలను గుర్తు చేస్తూ.. సువేందు అధికారి, ఏక్‌నాథ్ షిండేలాగే రేవంత్‌రెడ్డికి కూడా ఆఫర్ ఇచ్చారేమోనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాకపోవడం తమ పార్టీ తప్పేనని, ప్రజలు తమను కోరుకోలేదన్నది నిజమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెద్ద గ్రూప్ లీడర్లు లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని అభిప్రాయపడ్డారు.

## పార్టీ అంతర్గత విషయాలపై క్లారిటీ

రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో ఉన్న అభిప్రాయ భేదాలపై స్పందిస్తూ, పార్టీలో ఇలాంటివి సహజమని, తాను ఎవరిపైనా అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీకి స్థానికంగా ఎలాంటి సీఎం ముఖం అవసరం లేదని, ప్రధాని నరేంద్ర మోదీయే తమ పార్టీకి అసలైన ముఖమని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్ష పదవిని తాను అడిగిన మాట వాస్తవమేనని ఒప్పుకున్నారు. అధిష్ఠానం రెండో పేరు చెప్పమంటే తాను బండి సంజయ్ పేరు సూచించినట్లు వెల్లడించారు. ఒకవేళ తనను అధ్యక్షుడిగా నియమిస్తే పార్టీకి మరింత ప్లస్ అయ్యేదంటూనే, పదవుల కోసం ఆరాటం లేదన్నారు.

## కాంగ్రెస్ మంత్రులకు ఇష్టం లేదు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సగం క్యాబినెట్‌లో క్వాలిటీ లేదని అరవింద్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర పనిచేసేందుకు మంత్రులే ఇష్టపడటం లేదన్నారు. తెలంగాణలో వామపక్ష భావజాలం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. తన తండ్రికి కూడా సీఎం కావాలనే కోరిక ఎప్పుడూ లేదని, ఆయనకు పార్టీ ప్రెసిడెంట్ పదవి పైనే ఆసక్తి ఉండేదని వివరించారు. 49 ఏళ్ల వయసులో తనకు ఎలాంటి వ్యక్తిగత కోరికలు లేవని, ఏ బాధ్యత ఇచ్చినా ప్యాషన్‌తో చేస్తానని అరవింద్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్‌కు కొత్త పారిశ్రామిక విధానం

- హెచ్‌ఐఎల్‌టీపీ ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభం
- కాలుష్య పరిశ్రమల తరలింపుకు చర్యలు
- స్వచ్ఛ నగరంగా మార్చడమే లక్ష్యం

**హైదరాబాద్, మే 24:** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం సచివాలయంలో హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీకు సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. నగర అభివృద్ధికి అనుగుణంగా పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ చేపట్టేందుకు ఈ విధానం కీలకంగా మారనుంది. ముఖ్యంగా హైదరాబాద్ ప్రధాన పట్టణ ప్రాంతంలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను దశలవారీగా తరలించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న నగర పరిధిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. హెచ్‌ఐఎల్‌టీపీ విధానం ద్వారా పరిశ్రమల తరలింపు ప్రక్రియను పారదర్శకంగా, పరిశ్రమలకు అనుకూలంగా అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. పరిశ్రమల యజమానులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ విధానం ద్వారా పరిశ్రమలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నగర కేంద్ర ప్రాంతాల్లో ఉన్న కాలుష్యకారక పరిశ్రమల వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోందని అధికారులు పేర్కొన్నారు. వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వంటి సమస్యలను తగ్గించేందుకు పరిశ్రమలను నగర పరిధి బయటకు తరలించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడంలో ఈ విధానం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల తరలింపుతో పాటు కొత్త పారిశ్రామిక మండలాల అభివృద్ధి, ఆధునిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించినట్లు సమాచారం. నగరంలో జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి ఈ చర్యలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత హైదరాబాద్‌ను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశ్రమల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, నగర సుస్థిర అభివృద్ధి దృష్ట్యా ఈ విధానం కీలక నిర్ణయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.





# మలేషియాలో తెలంగాణ వేడుకలు

- కౌలాలంపూర్‌లో ఘన ఏర్పాట్లు
- ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు
- ఏర్పాట్లను పరిశీలించిన మహేష్ బిగాల

**కౌలాలంపూర్, మే 24:** మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూన్ 6న కౌలాలంపూర్‌లోని మ్యాట్రేడ్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మలేషియాతో పాటు పలు దేశాల నుంచి తెలంగాణ వాసులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలకు భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. కేటీఆర్ పాల్గొననున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను నిర్వాహకులు మరింత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ప్రవాస తెలంగాణ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ బిగాల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక వద్ద మౌలిక సదుపాయాలు, అతిథుల స్వాగత ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా చర్యలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన అనుభవం కల్పించేందుకు బృంద సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆవిర్భావ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంగీత ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన అభివృద్ధిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ వేడుకలు మంచి అవకాశంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రవాస తెలంగాణ సమాజానికి ఈ వేడుకలు గర్వకారణంగా నిలుస్తాయని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో బీఆర్ఎస్ మలేషియా, ఎంవైటీఏ ప్రతినిధులు టీ. మారుతి కుర్మ, తిరుపతి, సందీప్ గౌడ్, నరేందర్ రెడ్డి, అనిల్, జ్యోతి, మోనా, పూర్ణచంద్రరావు, దీపిక తదితరులు పాల్గొన్నారు. తుది ఏర్పాట్లపై మహేష్ బిగాల సంతృప్తి వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బృంద సభ్యులకు సూచించారు.



# భర్త దారుణ హత్య

## జేసీబీతో గొయ్యి తీసి పూడ్చివేత

## తొమ్మిది రోజుల తర్వాత వెలుగులోకి నిజం

**సంగారెడ్డి, మే 24:** సంగారెడ్డి జిల్లాలో సంచలనం రేపిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా మారుతున్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. అనంతరం మృతదేహాన్ని జేసీబీ సహాయంతో గొయ్యి తవ్వించి పూడ్చిపెట్టిన విషయం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అయితే అతని భార్యకు గ్రామానికే చెందిన చింటుతో వివాహేతర సంబంధం ఉన్నట్లు సమాచారం. ఈ విషయం కుటుంబంలో తరచూ గొడవలకు దారితీస్తుండేదని స్థానికులు చెబుతున్నారు. భర్త తమ సంబంధానికి అడ్డుగా మారుతున్నాడని భావించిన ఆమె, ప్రియుడితో కలిసి అతడిని హత్య చేయాలని పథకం వేసినట్లు పోలీసులు వెల్లడించారు. పథకం ప్రకారం ఇద్దరూ కలిసి ముత్యం రెడ్డిని హతమార్చిన అనంతరం నేరాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నించారు. జేసీబీ సహాయంతో గొయ్యి తవ్వించి మృతదేహాన్ని అక్కడే పూడ్చిపెట్టినట్లు విచారణలో తేలింది. తర్వాత భర్త కనిపించడం లేదంటూ భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మొదట్లో కనిపించకుండా పోయిన కేసుగా భావించిన పోలీసులు అనుమానాస్పద పరిస్థితులను గమనించి విచారణను ముమ్మరం చేశారు. భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. ఘటన జరిగిన తొమ్మిది రోజుల తర్వాత నిందితులు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గంగాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. వివాహేతర సంబంధాల కారణంగా కుటుంబాలు నాశనం అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిందితులైన భార్య, ఆమె ప్రియుడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, కేసులో అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## 'రైతు గోసా - బీజేపీ భరోసా' యాత్ర

# విజయవంతం చేయాలి



**యాదాద్రి భువనగిరి, మే 24 :** వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహించే 'రైతు గోసా – బీజేపీ భరోసా' యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర వివిధ మండలాల్లో కొనసాగుతుందని, రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులను తెలుసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, పడమటి జగన్ మోహన్ రెడ్డి, మాయ దశరథ, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఉగ్రవాద అనుమానితుడు అరెస్ట్!

- పాక్ టెర్రరిస్టులతో ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్
- హోటల్ వెయిటర్ ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా..
- బొమ్మ తుపాకులు, మొబైల్ ఫోన్ స్వాధీనం



**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** హైదరాబాద్ శివారులోని మేడ్చెల్‌లో గల ఒక హోటల్‌లో వెయిటర్ ముసుగులో నిరంతరం పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు నెరుపుతున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. మన దేశంలోని కొంతమంది ప్రముఖుల వివరాలను చేరవేస్తున్న సదరు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన జాహేద్ ఫిబ్రవరి నెలలో హైదరాబాద్ మేడ్చల్ ప్రాంతానికి వలస వచ్చాడు. ఇక్కడి ముబారక్ హోటల్ లో వేటర్ పనిలోకి చేరి నివాసం ఉంటున్నాడు. జాహేద్ తన ఇన్‌స్టాగ్రాం ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులతో నిరంతరం టచ్ లో ఉన్నాడు. వారితో తాను పాకిస్తాన్ వస్తానని, ఉగ్రవాద శిక్షణలో పాల్గొంటానని పలుమార్లు కోరినట్లు తేలింది.

### పరీక్షలు పెట్టిన పాక్ ఉగ్రవాదులు

ఈ నేపథ్యంలో అక్కడి పాకిస్తాన్ ఉగ్రవాదులు జాహేద్ కు కొన్ని పరీక్షలు కూడా పెట్టారు. వారు చెప్పిన వ్యక్తుల సమాచారం ఇస్తే పాకిస్తాన్ రావడానికి అవకాశం ఇస్తామని చెప్పడంతో, జాహేద్ కొంతమంది ప్రముఖుల సమాచారంతో పాటు భద్రతకు సంబంధించిన కొన్ని విషయాలను వారికి పంపినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా జాహేద్ ఉగ్రవాదానికి సంబంధించిన వీడియోలను చూడటంతో పాటు తుపాకులతో ఫోటోలు దిగుతూ వాటిని సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ఉగ్రవాదం వైపు ఆకర్షితుడైనట్లు పోలీసులు విచారణలో కనుగొన్నారు.

### నిఘా వర్గాల అప్రమత్తత

జాహేద్ నుంచి ఒక మొబైల్ ఫోన్ తో పాటు రెండు బొమ్మ తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులతో పాటు ఇంటలిజెన్స్, కౌంటర్ ఇంటలిజెన్స్ అధికారులు అప్రమత్తమై ఈ ఉగ్రవాద కోణాన్ని లోతుగా విచారిస్తున్నారు. జాహేద్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న సమాచారంతో పాటు డిలీట్ చేసిన వివరాల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. జాహేద్ మాట్లాడిన పాకిస్తాన్ ఉగ్రవాది ప్రస్తుతం అక్కడ టెర్రరిస్టు కార్యక్రమాలను నిర్వహించడంలో క్రియాశీలకంగా ఉన్నట్లు తెలిసింది. జాహేద్ ను అరెస్టు చేసిన మేడ్చల్ పోలీసులు మరోసారి అతనిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి!

- ఘట్‌కేసర్‌లో 267వ వారం నిత్య పూలమాల కార్యక్రమం
- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రాఘవేందర్
- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు పిలుపు



**ఘట్‌కేసర్, మే 24 (మనసులో మాట):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 267వ వారం నిత్య పూలమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు బి. ప్రభాకర్ రెడ్డి, ఎ. రాఘవేందర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, యువత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన "విద్యను అభ్యసించండి, చైతన్యంతో పోరాడండి, సంఘటితంగా ముందుకు సాగండి" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని, ఎక్కడైనా వీటి విక్రయం లేదా వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



### గృహ సహాయకుల నమోదు తప్పనిసరి

మరో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. రాఘవేందర్ మాట్లాడుతూ, ఇళ్ల యజమానులు తమ గృహ సహాయకుల వివరాలను తప్పనిసరిగా పోలీస్ శాఖ వద్ద నమోదు చేయించి, వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇది సమాజ భద్రతకు ఎంతో అవసరమన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక వర్గానికే కాకుండా దేశంలోని ప్రతి పౌరుడి హక్కులు, సమానత్వం కోసం పోరాడారని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడు లబ్ధి పొందుతున్నాడని, యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఇలాంటి నిరంతర కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ఎం. అరుణ్ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### రాజ్యాంగ పీఠికపై ప్రమాణం

కార్యక్రమ నిర్వాహకులు ఎం. అరుణ్ కుమార్ విచ్చేసిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అందరూ కలిసి భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేశారు. లలిత్ అనే యువకుడు సూక్తి చెబుతూ.. మనస్సును పెంపొందించుకోవడమే మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అనే అంబేద్కర్ మాటలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బండారి రాందాస్, పూట్కూరి అశోక్ గౌడ్, జనరల్ సెక్రటరీ ఈరిటం శ్రీనివాస్, కే. నర్సింగ్ రావు, వైస్ ప్రెసిడెంట్ కడప బిక్షపతి, వడ్డెర సంఘం ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, కే. మహిపాల్, బాలానగరం సురేశ్ గౌడ్, ఈ. జగదీష్, ఎం. రాజు, మహేష్, యెల్లేష్, ఎస్. కృష్ణం రాజు, సి. నిఖిల్, సి. ఉపేందర్, ప్రవీణ్, అఖిల్, అనిల్, లక్ష్మణ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన అన్ను శ్రేయన్!

## జిల్లా బ్యాడ్మింటన్ పోటీల్లో అద్భుత అరంగేట్రం




### అండర్-11 విభాగంలో డబుల్ ధమాకా

### సింగిల్స్, డబుల్స్‌లో విజేతగా నిలిచిన నల్లగొండ బాలుడు



**నల్లగొండ, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని క్లియో స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో అండర్-11 కేటగిరిలో నల్లగొండకు చెందిన బాల క్రీడాకారుడు బొంగు అన్ను శ్రేయన్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. తన అమోఘమైన ఆటతీరుతో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచి డబుల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. తన చురుకైన ఆటతీరు, వేగవంతమైన షాట్లు, అద్భుత సమన్వయంతో ప్రత్యర్థులను మట్టికరిపించిన అన్ను శ్రేయన్ అందరి ప్రశంసలు అందుకున్నాడు. చిన్న వయసులోనే జిల్లా స్థాయిలో రెండు విభాగాల్లో విజేతగా నిలవడం విశేషంగా మారింది.

#### చదువుతో పాటు క్రీడల్లోనూ రాణింపు

నల్లగొండ పట్టణంలోని పెద్దబండ ప్రాంతానికి చెందిన అన్ను శ్రేయన్, కైరాలి ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ముందుకు సాగుతున్న అతడిపై తల్లిదండ్రులు, కోచ్‌లు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు అన్ను శ్రేయన్‌కు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్‌లో ఘనంగా సూపర్ ఫైటర్స్ కప్-2026

## తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో క్రీడాకారుల ప్రతిభ

### వివిధ విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు.. విజేతలకు ట్రోఫీలు, పతకాల ప్రదానం

**కరీంనగర్, మే 24 (మనసులో మాట):** సూపర్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో 'సూపర్ ఫైటర్స్ కప్-2026' తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో చిన్నారులు, యువకులు వివిధ కేటగిరీల్లో పాల్గొని కటా, కుమిటే విభాగాల్లో ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి సెన్సై అన్వేష్ సురభి చీఫ్ ఆర్గనైజర్‌గా వ్యవహరించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేసి అభినందించారు.





# వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**యాదాద్రి భువనగిరి :** స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ఆదివారం సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనం, సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. సహస్ర నామార్చన సేవ, లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# పంట పొలాల్లో అగ్ని జ్వాలలు

**తుంగతుర్తి, మే 24 :** తుంగతుర్తి మండలం వెంపటి గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీప పంట పొలాల్లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు దాదాపు పది ఎకరాల మేర వ్యాపించడంతో రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి వీరేందర్ వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గ్రామస్థుల సహకారంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలను ఆర్పే క్రమంలో ఓ ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. సమీపంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంటలు వ్యాపించకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లేదంటే ధాన్యం రాశులు, వ్యవసాయ సామగ్రి అగ్నికి ఆహుతయ్యే పరిస్థితి ఉండేదని రైతులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే గడ్డి, ఎండిన పంట అవశేషాలు కాలిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఘటనపై స్థానిక అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.



# మావోయిస్టుల డంప్ స్వాధీనం

## గడ్చిరోలి అడవుల్లో మావోయిస్టుల రహస్య స్థావరంపై పోలీసుల దాడి

**గడ్చిరోలి, మే 24:** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టులు అడవుల్లో రహస్యంగా దాచిపెట్టిన ఆయుధాల తయారీ సామగ్రి, పేలుడు పదార్థాల తయారీకి ఉపయోగించే పరికరాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని ఘటనాస్థలంలోనే ధ్వంసం చేశారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి అందిన గోప్య సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో మావోయిస్టులు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు, ఎన్నికల సమయంలో దాడులు, నక్సల్ వారోత్సవాల సందర్భంగా భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఆయుధాలు, పేలుడు పదార్థాలను అడవుల్లో దాచిపెట్టేవారని పోలీసులు తెలిపారు. అయితే జిల్లాలో మావోయిస్టు ప్రభావం గణనీయంగా తగ్గిపోవడంతో ఇలాంటి రహస్య నిల్వలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో భద్రతా బలగాలు విజయవంతమవుతున్నాయని పేర్కొన్నారు. మే 16న నిర్వహించిన "ఆపరేషన్ ఫైనల్ స్ట్రైక్"లో భాగంగా లొంగిపోయిన మావోయిస్టులను విచారించగా, పోమ్‌కెన్--బినగుండా అటవీ ప్రాంతంలో ఆయుధాల తయారీకి సంబంధించిన సామగ్రి దాచినట్లు సమాచారం లభించింది. దీంతో జిల్లా ఎస్పీ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మే 21న ప్రత్యేక సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, ప్రాణహిత విభాగాలకు చెందిన ఆరు బృందాలు, బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్‌కు చెందిన రెండు బృందాలు సంయుక్తంగా అడవిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. మే 22న పోమ్‌కెన్--బినగుండా ఉత్తర అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి తనిఖీలు నిర్వహించగా భారీ మొత్తంలో సామగ్రి బయటపడింది. పోలీసులు లాథ్ మెషిన్, బీజీఎల్ పైపులు, 12 బోర్ పైపులు, ఇన్వర్టర్, జనరేటర్, బ్యాటరీలు, గ్రైండింగ్ మరియు డ్రిల్లింగ్ యంత్రాలు, జిగ్‌సా కట్టింగ్ మెషిన్, ప్రెజర్ పంప్, సోలార్ ప్యానెల్స్, 20 అడుగుల ఫుట్‌బాల్ పైప్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు సాహిత్యాన్ని కూడా గుర్తించి ఘటనాస్థలంలోనే ధ్వంసం చేశారు. ఈ ఆపరేషన్‌ను జిల్లా ఎస్పీ ఎం. రమేష్ పర్యవేక్షణలో అదనపు ఎస్పీలు కార్తిక్ మధిరా, గోకుల్ రాజ్ జీ, డీఎస్పీ (ఆపరేషన్స్) విశాల్ నగర్‌గోజే మార్గదర్శకత్వంలో ప్రత్యేక బృందాలు విజయవంతంగా పూర్తి చేశాయి. ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కుక్కల దాహం తీర్చేందుకు నీళ్ల తొట్టెలు!

- ఎంఎంసీ ఆధ్వర్యంలో వాటర్ బౌల్స్ పంపిణీ
- పాల్గొన్న పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ అశోక్
- మూగజీవాల రక్షణకు జాగృతి సంస్థ వెన్నుదన్ను



**ఎల్బీనగర్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బి.ఎన్.రెడ్డి డివిజన్ వైదేహినగర్ వివేకానంద పార్క్ ఆరతి గ్రంథాలయం వేదికగా మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ఆధ్వర్యంలో సిమెంట్ వాటర్ బౌల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వైదేహి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి సభాధ్యక్షతన, జాగృతి అభ్యుదయ సంఘం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) డాక్టర్ ఎస్. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ, కుక్కలు సహజంగా విధేయతతో కాపలాగా ఉంటాయని, దొంగల భయం నుండి మనల్ని కాపాడతాయని అన్నారు. వాటికి దాహం వేసినప్పుడు చిర్రెత్తుకొచ్చి మనుషులను కరవకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నీళ్ల తొట్టెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒకవేళ పొరపాటున కుక్క కరిచినా ప్రథమ చికిత్సగా ఆ గాయాన్ని వెంటనే ఫోర్స్ ఫుల్ వాటర్‌తో కడగడం వల్ల వైరస్ విస్తరించే ప్రమాదం తగ్గుతుందన్నారు. తదుపరి వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగిన చికిత్స చేయించుకోవాలని సూచించారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు, హాస్పిటల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్ల వద్ద సంచరించే కుక్కలను పట్టుకెళ్లి స్టెరిలైజేషన్ చేసి వాటికి షెల్టర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ లక్ష్యాలకు జాగృతి అభ్యుదయ సంఘం వారధిగా ఉండటం అభినందనీయమన్నారు.



### మారుతున్న పట్టణ వాతావరణం

హయత్ నగర్ సర్కిల్ వెటర్నరీ అధికారి డాక్టర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, ఒకప్పుడు ఓపెన్ డ్రైన్లు, నీటి కుంటలు ఉండటం వల్ల అందులో నీళ్లు తాగి కుక్కలు బ్రతికేవని, ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో అన్నీ క్లోజ్డ్ డ్రైన్లు కావడం వల్ల వాటికి కృత్రిమంగా నీరు, ఆహారం అందించాల్సి వస్తోందని అన్నారు. సభాధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, కాశీకి వెళ్లినా విధిగా మొదట కాలభైరవుడి దర్శనం తర్వాతనే కాశీ విశ్వనాథుని దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని, ఈ సంప్రదాయం ప్రకృతితో మనిషి అనుబంధాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా డాగ్ బౌల్స్‌తో పాటు పలు ఔషధ మొక్కలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్, డైరెక్టర్ శరత్ నలమార, జాగృతి జీవిత సభ్యులు యద్దనపూడి పద్మజ, కే.వి.రమణయ్య, శ్రీవాత్సవ, శ్రీసాయి ధనుష్, జంతు పోషకులు పద్మావతి, వైదేహి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జగన్ మోహన్ రెడ్డి, శివరాం ప్రసాద్, ఎన్. వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో కాకతీయ గణపతిదేవుని శిల్పం!

- తోటపల్లి శివాలయంలో గుర్తింపు
- తెలంగాణలోనే ఇది మొదటిదంటున్న పరిశోధకులు
- పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 24 (మనసులో మాట ప్రతినిధి):** తెలుగు నేలను సా.శ.1199 నుండి సా.శ.1262 వరకు ఏకచత్రాధిపత్యంగా పాలించిన కాకతీయ చక్రవర్తి గణపతిదేవుని చారిత్రక శిల్పం సిద్దిపేట జిల్లా తోటపల్లిలో వెలుగుచూసింది. పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఈ అరుదైన శిల్పాన్ని గుర్తించారు. గ్రామీణులకు చారిత్రక కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా వారు నంగునూరు, కొండపాక, తోటపల్లి, లకుడారం గ్రామాలను సందర్శించారు. ఈ క్రమంలో బెజ్జంకి మండలం తోటపల్లిలోని కాకతీయుల కాలపు శివాలయం రంగమండపంలో ఈ శిల్పాన్ని కనుగొన్నారు. ఇది ముమ్మాటికి కాకతీయ గణపతిదేవుడు, ఆయన భార్య సోమలదేవి, రాచగురువు విశ్వేశ్వర శివాచార్యుల శిల్పమేనని వారు స్పష్టం చేశారు. రాజగురువు సమక్షంలో చక్రవర్తి గణపతిదేవుడు శివదీక్ష తీసుకుంటున్న దృశ్యం ఈ శిల్పంలో అద్భుతంగా చెక్కబడి ఉందని పరిశోధకులు వివరించారు. చక్రవర్తి తన రాచరికపు చిహ్నాలను పక్కన పెట్టి, తలపై శిఖ, వంటిపై రుద్రాక్షమాలలు ధరించి శివలింగానికి పుష్పాభిషేకం చేస్తున్నట్లు ఇందులో ఉంది. అలాగే ప్రత్యేక కేశాలంకరణతో ఉన్న రాణి సోమలదేవి పూజలో నిమగ్నమై ఉండగా, చక్రవర్తికి కుడివైపున గోళకి మఠాధిపతి, రాజగురువు విశ్వేశ్వర శివాచార్యుడు నిలబడి పూజలు చేయిస్తున్నట్లు కనిపిస్తోంది. వీరి తలలపై రాజలాంఛనాలైన ఛత్రాలు, ఎడమవైపున వింజామర వీస్తున్న పరిచారిక శిల్పాలు ఉన్నాయి. ఈ ఆలయం పూర్తిగా కాకతీయ వాస్తు శైలిలో నిర్మితమైందని వారు పేర్కొన్నారు.

### పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

సుమారు 60 ఏళ్లకు పైగా వైభవంగా పాలించిన కాకతీయ గణపతిదేవుని శిల్పం తెలంగాణలో లభించడం ఇదే మొదటిసారి అని పరిశోధకులు తెలిపారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ శిల్పం వివరాలను రాష్ట్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారసత్వ ప్రేమికులు సింహాద్రి వెంకట్రామరెడ్డి, ఆలయ పూజారులు కైలాసపతి, కవిత, గ్రామస్తులు ముక్తా బీరయ్య, బిలమేని సంపతి, దయ్యాల ఐలేష్, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు అహోబిలం కరుణాకర్, సామలేటి మహేష్ పాల్గొన్నారు.